Issued on 14-2-'62

Volume V

No. 4

23rd March, 1961
(Thursday)

2nd Chaitra 1883 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Announcement	
re: Constitution of the House Committee ...	431-
Adjournment Motion :	
re. Statement made by the Minister for Irrigation, Maharashtra, relating to the allotment of waters to Srisailam and Pochampad projects. ...	431-532
Point of information	
re: Ananthararamakrishnan Committee Report ...	432-444
Annual Financial Statement (Budget) for 1961-62 :	
Voting of Demands for Grants :	
Demand No. XXVII—Civil Works—Rs. 8,71,46,200 Demand No. XLIV—Capital Outlay on Civil Works Rs.4,82,76,200 (Passed) ...	445-467
Demand No XXVIII—Electricity—Rs. 7,05,83,800 Demand No. XLV—Capital Outlay on Electricity Schemes —Rs. 9,56,48,300 (Not concluded) ..	467-503
Government Resolution ·	
re: Uniform legislation to control the use of lands adjoining National Highways (Adopted) ..	503-511
Government Bills :	
The Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960 (Referred to the Regional Committee) ...	511-514
The Andhra Slum Improvement (Acquisition of Land) (Andhra Pradesh Extension and Amendment) Bill, 1961 (Referred to the Regional Committee) ..	514-515
The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960 (Referred to the Regional Committee) ...	515-527
The Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961 (Passed) ...	527-534
The Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960 (Passed) ...	534-550
Appendix I Electricity Demands Nos. XXVIII and XLV ...	551-559
Appendix II ,, ,, ,, ...	560-569

NOTE: *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Thirty-fifth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 23rd March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

ANNOUNCEMENT

re Constitution of the House Committee.

Mr. Speaker : I have to announce to the House that the following Members have been nominated to the House Committee for 1961-62

1. Sri L. Lakshmana Das,
2. Sri N. C. Seshadri,
3. Srimati A. Kamala Devi,
4. Sri Choudary Satyanarayana,
5. Sri J T. Fernandez,
6. Sri P. Gunnaiah,
7. Sri K. L. Narasimha Rao.

I nominate Sri L. Lakshmana Das to be Chairman of the House Committee.

ADJOURNMENT MOTION

re Statement made by the Minister for Irrigation, Maharastra, relating to the allotment of Waters to Srisailam and Pochampad Projects

మిస్టర్ స్పీకర్ (శ్రీ) ఎన్ సి శేషాద్రిగారు adjournment motion యిచ్చారు It reads thus

"I hereby give notice of my intention to ask for leave to move a motion for the adjournment of the business of the Assembly under Rule 63 of the Andhra Pradesh Legislative Assembly Rules for the purpose of discussing a definite matter of urgent public importance, namely :—'The statement made by the Maharastra Irrigation Minister on the floor of the Maharastra Legislative Assembly, relating to the allotment made by our Government with regard to the Srisailam and Pochampad projects, which news item is published in all the important newspapers of today'."

ఇవ్వాళ రేపు Electricity, Irrigation Demand ఉన్నది దానిలో సమాధానం చెప్పవచ్చు. మీరు కూడా paper లో చూచి ఉంటారు. మీరు notice ను తీసుకుంటే చాలు. వేరె adjournment motion అవసరం లేదు. I disallowed the adjournment motion as the matter will be discussed in the budget debate

POINT OF INFORMATION

re: *Anantaramakrishnan Committee Report*

Mr. Speaker . What about Anantharamakrishnan Report ?

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం - రిజర్వుడ్) 15 వ తేదిన నేను ఒక short notice question యిచ్చాను. ఇంతవరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ I am not responsible. ప్రశ్నలు రావాలి, admit కావాలి, మంత్రులు పంపాలి, చాల ఉన్నాయి. ఏతైనంతవరకు తెప్పిస్తాను.

విద్య, మోటార్ రవాణాశాఖల మంత్రి (శ్రీ ఎస్. బి పి పట్టాభిరామారావు) : Road Transport Corporation ఉన్నది 1950 Government of India Act ప్రకారం అది autonomous body.

మిస్టర్ స్పీకర్ ఆ Corporation ను ఏర్పాటు చేసినది ఎవరు ?

శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు : Electricity Board మాదిరిగా Government of Andhra Pradesh ఏర్పాటు చేసినది

మిస్టర్ స్పీకర్ : దానికి డబ్బు ఎవరు ఇస్తారు ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: ప్రజలు ఇస్తారు.

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ ఇస్తుందా?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: గవర్నమెంటు ఇస్తుంది.

మిస్టర్ స్పీకర్: ప్రజలు డైరెక్టుగా ఇవ్వలేరుకదా?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: Bus fares అన్నీ వసూలు చేసేది వాళ్ళుకదా?

మిస్టర్ స్పీకర్: Act ప్రకారం ఇస్తే ఇస్తారు. బస్సులు కొత్తవి కావాలి. అందుకు గవర్నమెంటు అప్పులు ఇవ్వాలి. Bus fares తోనే కొనగలరా? గవర్నమెంటు పెట్టుబడి పెడుతున్నారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: మనవి చేస్తున్నాను. ఈ ప్రకారంగా ఏర్పాటు అయినటువంటి Corporation అది Efficient గా పనిచేస్తున్నదా? ఏమైన లోట్లు ఉన్నాయా అని తెలుసుకోడానికి వారు ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

మిస్టర్ స్పీకర్: ఎవరు ఏర్పాటు చేశారు? గవర్నమెంటు ఏర్పాటు చేశారా?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: మేము చేయలేదు. వారే ఏర్పాటు చేసుకున్నారు. అదే అనంతరామకృష్ణ కమిటీ. వారు ఒక report ఇచ్చారు. Corporation వారు ఆ రిపోర్టులోని recommendations ను ఎంతవరకు చేయగలము, ఏమి చేయడానికి వీలులేదు అని పరిశీలన చేస్తున్నారు. నేను నిన్న కూడ Vice Chairman ను contact చేశాను.

మేము పరిశీలన చేస్తున్నాము. చాల తొందరగా చేస్తున్నాం. Far reaching consequences ఉన్నటువంటి recommendations ఉన్నాయి. అవన్నీ చూసి వారి repot మా అభిప్రాయాలు రెండూ మీ ఎదురుగుండా పెడితే ఉపయోగం ఎక్కువగా ఉంటుందని ఆశిస్తున్నాను. Report వచ్చి కొద్ది రోజులే అయింది. మేము తప్పకుండా పెడతాము, time యివ్వమని అడిగారు.

Mr. Speaker: So the Government did not appoint the Committee.

Sri S B.P. Pattabirama Rao : It is not a Government Committee. It is only a Corporation Committee. కాని వారు పెడతాము అంటున్నారు. పెట్టము అనడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు డబ్బు యిస్తున్నారు. మీరు లేనిదే అక్కడ ఏమి జరగదు. కనుక మీకు వస్తుంది మీకు వచ్చినప్పుడు Assembly కి హక్కు ఉంటుంది.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : ఆ రిపోర్టుతో పాటు వారి యొక్క అభిప్రాయాలు కూడ కలిపి పంపిస్తాము అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : Corporation ను manage చేసేది ఎవరు ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : Directors ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : 'Directors appointed by the Government' ఉన్నారు ; Secretary ఉన్నారు. Executive Head ఒకఆయన ఉన్నారు. ఆయనక్రింద ఉద్యోగస్థులు ఉన్నారు Management ను గురించి వాళ్ళకు వాళ్ళే ఒక కమిటీని వేసుకున్నారు. వాళ్ళ opinions తో మన దగ్గరకు రావాలి. వచ్చినతరువాత discuss చేయాలి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : వారి అభిప్రాయం చెప్పుతున్నారు. అది న్యాయంగా ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, దీనిని ఒక Act ప్రకారంగా గవర్నమెంటు form చేసినది. కమిటీని వేయడానికి గవర్నమెంటుకే అధికారం ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : ఇది గవర్నమెంటు వేసిన కమిటీయా ? Corporation వేసిన కమిటీయా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Corporation వేసిన కమిటీ.

మిస్టర్ స్పీకర్ : అయితే ఏమి లేదు. There is an end of the matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Act ప్రకారం కమిటీ వేయడానికి అధికారం లేదు.

మిస్టర్ స్పీకర్ : పోనీయండి. మనం ఏం చేస్తాము. అనలే రాదు. మీ దగ్గరకు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అందువల్ల ఏ కాగితం అక్కడ ఉన్నప్పటికీ గవర్నమెంటు వెంటనే తీసుకువచ్చి పెట్టాలి.

మిస్టర్ స్పీకర్ : ఎందుకు తీసుకురావాలి ? రానక్కరలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను చదివి వినిపిస్తాను

"Every Corporation shall furnish to the State Government such returns, statistics, accounts and other information with respect to its either property and godowns or in regard to any proposed schemes as the State Government may from time to time require."

మిస్టర్ స్పీకర్ : దాని అర్థం ఏమిటంటే— ఏటా వారియొక్క Statements వీరికి పంపిస్తూ ఉంటారు ఇంత లెక్క అయింది ఇంత ఖర్చు అయింది Budget యింత అని. అంతకు తప్ప అందులో ఎక్కువేమి లేదు మధ్య మధ్య కమిటీ వేసుకుంటే గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు. The Corporation is an autonomous body గవర్నమెంటు డబ్బు యిస్తున్నారు కనుక గవర్నమెంటుకు లోబడి ఉన్నది. "మనం డబ్బు యిస్తున్నాము. ఏమి అవుతున్నది. సరిగా పనిచేస్తున్నారా ? లేదా, మన Directors ఏమైనారు" అనే anxiety తో గవర్నమెంటు కమిటీ వేస్తే వేయవచ్చు. The Government Committee means Assembly Committee అప్పుడు Assembly దగ్గరకు రావాలి. వాళ్ళే వేసుకుంటే అది వచ్చినదాకా గవర్నమెంటు ఏమి చేస్తుంది ?

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : On a point of submission, Sir. ఇది ఒక అటానమస్ బాడీ. అయితే గవర్నమెంటు యీ డైరెక్టర్సును nominate చేసింది. అలాగే కేంద్రప్రభుత్వం క్రింద అనేక కార్పొరేషన్స్ వున్నాయి, వాటి క్రింద అనేక కమిటీ లున్నాయి టెక్నికల్‌గా డైరెక్టర్సే ఆ కమిటీలను నియమిస్తారు. కాని ఆ డైరెక్టర్సును నామినేట్ చేసింది ప్రభుత్వం - యీ విషయం మరచి పోకూడదు అందువలన మంత్రిగారు యీ కమిటీని వేయమని సూచన చేశారా ? ఎందుకంటే - ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమీ లేకుండా యీ అటానమస్ బాడీస్ function చేయవు. దీని functions ఎలా వున్నాయి; లాభనష్టాలు ఏవిధంగావున్నాయి; యింకా యీ పరిపాలన మరింత శక్తివంతంగా చేయాలంటే ఏం చేయాలి-అనే మొదలైన విషయాలు పరిశీలించడానికి యీ కమిటీని నియమించారు. దీని నియామకంలో ప్రత్యక్షంగా ప్రభుత్వానికి సంబంధం లేకపోయినా-ప్రభుత్వానికి దీని రిపోర్టు తప్పనిసరిగా submit చేయాలి. Submit చేయడానికి వారుకూడ ఒప్పుకున్నారు. అయితే ఎప్పుడు దానిని శాసనసభముందు ప్రవేశపెట్టాలనేదే ఇప్పటి సమస్య. వారిరికమెండేషన్సుతో ప్రవేశపెట్టాలా, అనేదొకటున్నది. ఇప్పుడు మనం బడ్జెటును చర్చిస్తున్నాం.

జనరల్ అడ్మినిస్ట్రేషను సంబంధించిన విషయాలుకూడ చర్చించబోతున్నాం. అప్పుడైనా అది రావచ్చును. మనకు ఈ వాక్కు ఉన్నదనే విషయాన్ని వారు అంగీకరించారు. తప్పనిసరిగా వస్తుంది. అయితే ఎప్పుడు వస్తుందనేదే ప్రస్తుతం మనకు ఉన్నది. అది మీరు నిర్ణయించవలసి యున్నదని నేను అనుకుంటున్నాను. ఇప్పుడు గనుక అది మన ముందుకు వచ్చినట్లయితే మనంకూడ కొన్ని suggestions ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దీనిపై శాసనసభ ఏమనుకుంటున్నదో వారు తెలుసుకోనవచ్చు. ఆ తరువాత తిరిగి బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆలోచించుకోనవచ్చును. అసలు ఏదైనా policy ని రూపొందించే వాక్కు ప్రభుత్వానికి ఉంది. దానిని అసలు జరిపేది బోర్డు ఆఫ్ డైరెక్టర్సు గనుక ప్రభుత్వము తన వాక్కును వదులుకోరాదని నేను మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. ఒక ఇంత కాలం అయిన తరువాతకూడ ఇంకా consider చేయడానికి time కావాలనడం సరియైన విషయం కాదు. ఇదేమీ సెక్యూరిటీకి సంబంధించినదికూడ కాదు. అటానమస్ బాడీ అన్నంత మాత్రాన వారి రిపోర్టు సమర్పించకుండా ఉండడానికి వీల్లేదు. వారి అభిప్రాయాలతో మనము ఏకీభవించిన విశేష జనరల్ అడ్మినిస్ట్రేషన్‌తో కాబట్టినా దీనిని మేము చర్చించే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

***శ్రీ పి. రాజగోపాలనాయుడు:** ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ దీనిపై మీ రూలింగును నేను కోరుతున్నాను. ఇందులో రెండువిషయాలున్నాయి. మొదటిది - కార్పొరేషను తనకు తానుగా కమిటీని నియమించినప్పుడు దాని రిపోర్టు సభముందు పెట్టాలా అనేది. రెండవది - యీలాంటి కార్పొరేషన్సు ఎక్కువగా ఏర్పడివున్నాయి గనుక, పబ్లిక్ కు సంబంధించిన డబ్బు అందులో వుంది కాబట్టి వాటియొక్క యాన్యువల్ రిపోర్ట్సు బడ్జెటుతో పాటుగాని, తరువాతగాని శాసన సభముందు సమర్పించాలా ? అనేది. ఇంతకు ముందు ఆటానమస్ బాడీస్ అనే పేరుతో అనేక కార్పొరేషన్సు, Joint Stock Companies ఏర్పడి వున్నాయి. అది నియమించిన కొన్ని కమిటీలు ఉన్నాయి. ఈ సమయంలో శ్రీ అంబప్రసాద్ గారు తమ వ్యాసంలో వ్రాసిన కొన్ని వాక్యాలు ఉదహరిస్తాను.

In the essay 'The Theory and Practice of the Public Corporation in a Democracy' Sri Amba Prasad, Reader in History, Delhi University, says: "Parliamentary Control: The position in India and England is constitutionally and legally almost the same. The legislature creates the corporation by its own statute and has the power to expand, contract, quash or vary its

powers by an amending piece of legislation. Moreover, under a parliamentary system of Government, Ministers are in turn responsible to Parliament and so, to the extent the Minister enjoys powers over the public corporation, there is ultimate parliamentary control.

Besides the above ways, parliamentary control is exercised through (a) questions; (b) through annual reports and statement of accounts, (c) through chance debate; and (d) through committees of Parliament, standing, *ad hoc* or special.

Parliament at the end of every year, and in some cases in India, even earlier, gets an opportunity to have a full debate on the corporation's policies and operation. The report debated upon should not only be complete but comprehensive also and show the improvements made during the year under report. The writer of the report should also be careful not to lose essential information in a mass of detail as few can afford the time to digest the mass of unnecessary detail. Further, the Minister may require the report to supply information on certain matters or submit accounts in a certain form. For instance, he may insist that the report should contain a statement of salaries.

In addition to these debates on annual reports, chance debates may also arise at any time in three different ways, viz., (a) regulations may be required by statutes to be subject to affirmative or negative resolutions; (b) on the Supply Day the Opposition can select a public corporation for debate; and (c) adjournment motions may be moved by individual members."

ఈ విధంగా పార్లమెంటు కంట్రోలు ఉంది. కనుక దీనిపై తమ రూలింగ్‌ను నేను కోరుతున్నాను. అసలు విధిగా అది శాసనసభముందు పెట్ట వలయునా? అనే ప్రశ్నకు 'పెట్టవలయును' అని నేను భావిస్తున్నాను తమ రూలింగు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, ఇటువంటి కార్పొరేషనులు యిప్పటికీ మన స్టేటులో రెండు, మూడు ఉన్నాయి రాజమండ్రి పేపరుమిల్లుకు సంబంధించికూడ ప్రభుత్వ డబ్బుతో ఏర్పాటు చేయబోతున్నారు. అటువంటి వాటికి సంబంధించిన రిపోర్టులన్నీ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలని Act లో కూడ ఉన్నది. అందులో అభిప్రాయ భేదంలేదు.

"Every corporation shall furnish to the State Government such returns, statistics, accounts and other information with respect to its property or activities or in regard to any proposed scheme as the State Government may from time to time require."

కేవలం returns అనేకాదు. Returns గాని, information గాని, కార్పొరేషన్ ఏక్టివిటీస్‌గాని extend చేయడమైనా, re-organise చేయడమైనా, administration ను ముందుకు తీసుకుపోవడానికైనా చేసే ప్రతిదీ స్టేటు గవర్నమెంటుకు తప్పకుండా రిపోర్టు చేయాలి "Every activity of the Corporation must be reported to the State Government" అని స్పష్టంగా ఉన్నది. "Every Corporation shall furnish to the State Government" అన్నప్పుడు automatic గా ప్రభుత్వం అసెంబ్లీకి responsible కాబట్టి యీ House కు తప్పనిసరిగా అందజేయవలసి వుంటుంది అట్లా కాకపోతే మనం యిచ్చే డబ్బు మీద మన House కు control లేకుండపోతుంది. ప్రజల డబ్బు ప్రభుత్వం డబ్బు invest చేయబడుతుంది. అందువల్ల కార్పొరేషను వ్యవహారాలన్నీ మనకు తప్పనిసరిగా రావలసియున్నది మన Accounts Committee కూడ check up చేస్తుంది. Auditor General చూచినవి మళ్ళీ మన ఎకౌంట్సు కమిటీ check up లోకి వస్తాయి అందువల్ల కార్పొరేషనులు గాని, ప్రభుత్వ డబ్బుతో నడిచేవి మరేవైనాగాని regular గా సభవారికి రావాలనేది ఒక మనవి. ఇది చాల ముఖ్యమైనది గవర్నమెంటు డైరెక్షన్సు ననుసరించి కార్పొరేషను ఒక కమిటీని వేసి వుండవచ్చు కాని వారిచ్చే రిపోర్టు చాల ముఖ్యమైనది. అది తప్పనిసరిగా obligatory గా అసెంబ్లీకి ప్రభుత్వంవారు ఇవ్వవలసి వుంటుంది. ఈ సందర్భంలో ప్రభుత్వంవారు ఇస్తామని చెప్పారు. శ్రీ రాజగోపాల నాయుడుగారు చెప్పినట్లుగా ఇటువంటి రిపోర్టులన్నీ సారిసారెకు ఇక్కడకు రావడమేకాకుండా, ప్రభుత్వంవారు విధిగా మనకు అందచేసే ఏర్పాటు చేయాలని నా మనవి అట్లాకాకపోతే ఇప్పుడు Industries subject అయిపోయింది దానికి సంబంధించి రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషను వ్యవహారం ఉన్నది. ఒక్క కాగితంకూడ అసెంబ్లీకి రాలేదు. మరి ఏమి చర్చచేస్తాము ?

మిస్టర్ స్పీకర్ : Annual reports వచ్చాయి కదా ?

శ్రీ జి. ఎల్లామందారెడ్డి : ఎక్కడ ఇచ్చారు ? ఇవ్వలేదు. ఏ పరిస్థితులలోనైనా సరే regular గా అందచేసే ఏర్పాటు చేయాలి. Activities కు సంబంధించిన యీ రిపోర్టుకూడ సభావారిముందు పెట్టించే ఏర్పాటు చేయాలి.

**Sri R. Lakshminarasimham Dora* (*Tekkali*): The learned members on the other side are not seeing the fallacy in their argument. What they need is that all reports made by the Corporation to the Government should be placed on the Table of the House because it is a fact that as the Corporation is working with the Consolidated Fund it is subject to the control of the Minister, and whenever it works with the Consolidated Fund and is under the control of the Minister it is also under the control of the House. But the question is whether a report which the Corporation receives in the working of its day-to-day administration from a body created by it should be placed before us. I submit it is not so If all the reports made to the Corporation should be placed on the Table of the House, there will be hundreds and thousands of them. Every day there will be some report called for from the Director or some Officer in regard to a particular detail of administration and there will be no end to it. It is only reports which the Corporation submits to Government periodically, i. e. every quarter, every half year and so on, that have to be placed on the Table. Of course, if a point can be made for calling for a particular report or any detail by a question or other parliamentary procedure, the Speaker has got the discretion to call for it but no such question has been raised here.

**Sri R. B. Ramakrishna Raju* (*Vadamalpet*): I am afraid there is a lot of confusion in this matter. It is absolutely undisputed fact that Government can ask the Corporation to submit its report on any matter and I am sure that the Corporation is also submitting its report to the Government periodically. Nobody disputes it. When a Corporation submits its report to Government it is not a question of day-to-day administration. In the present case, the Corporation wanted to have the opinion of the experts as to how the day-to-day administration should be run and how it should function. So, they thought that a Committee of experts should be appointed to go into the question comprehensively. This Committee would submit a report to the Corporation and along with its own suggestions the Corporation will send the report to the Government. The Government say that they are waiting for such a report and as

soon as it is received it will be placed on the Table of the House. The only question is whether that report should be placed before us. I think there is absolutely nothing wrong in it. If it is placed before the House before it adjourns it will be well and good, but if there is any unsurmountable difficulty in getting it before the 31st March it is for you to consider. Government can ask the Corporation to submit its report along with the report received by it.

మిస్టర్ స్పీకర్ : Annual Reports ప్రభుత్వానికి వచ్చాయా ? ఈ సమావేశంలో మంత్రిగారు అసెంబ్లీకి యిస్తారా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : మాకు వచ్చిన వెంటనే యిస్తాము.

మిస్టర్ స్పీకర్ . ఎందుకు రాదు? ఇప్పటికే ఏడాదయింది. అసలు ఎప్పుడు appoint చేశారు ? త్వరగా తెప్పించండి.

శ్రీ ఎస్. బి పి. పట్టాభిరామారావు : ఈ మధ్యనే వేశారు. ప్రభుత్వానికి అందిన మరుక్షణం అసెంబ్లీకి యిస్తాము.

మిస్టర్ స్పీకర్ · 1959 వ సంవత్సరానిది యింకా ఎందుకు రాలేదు ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : పోయిన సంవత్సరం వరకు సంవత్సరం సంవత్సరం యిచ్చాము. ఈసారి కొంచెం ఆలస్యం అయినది. రాగానే యిస్తాము.

మిస్టర్ స్పీకర్ : కార్పొరేషను వచ్చి సంవత్సరం దాటింది Annual Report తెచ్చిపెడితే తెలుసుకోడానికి సభ్యులకు వీలుగా వుంటుంది. House చర్చచేస్తుంది. పాలసీ తెలుస్తుంది Suggestions వస్తాయి. That will be helpful to the Government. సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వం కూడ ఆ విధంగా చేయడానికి వీలుంటుంది. Now and then, Members may raise scandals. శ్రీ దొరగారు చెప్పినట్లుగా ఒక Secretary గారి విషయం వచ్చింది. Scandals ఉన్నట్లు తెలిశాయి. ప్రశ్నలు వేశారు. మంత్రిగారు జవాబు చెప్పారు. దానిమీద ఏదో action తీసుకొన్నారు. Executive Officers ఉంటారు. పాత బస్సులను తీసుకొని కొత్త బస్సుల పేరు పెట్టడం, యిటువంటివి అనేక రకాలుగా ఉంటాయి సభ్యులకు అటువంటివి తెలిస్తే Rule 74 ద్వారానో, ప్రశ్నల ద్వారానో, చర్చల ద్వారానో తేవచ్చు. ఇప్పుడు యీ విషయంలో particular గా లేదు. రిపోర్టు సభలో పెట్టించమని అడుగుతున్నారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : Annual Reports మాకు వచ్చిన వెంటనే సభవారికి అందజేస్తాము.

మిస్టర్ స్పీకర్ : వారిని అడిగి తెప్పించాలి కాని, వా రిచ్చినప్పుడంటే ఎట్లా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : Delay చేయడంలేదు. I know they are making a very serious effort to examine and come to some conclusion. వారు 13 వ తేదీన meet అయినారు. నేను మళ్ళా Vice-Chairman తో మాట్లాడాను. ఇంకా కొంత information కావలసి వచ్చింది. దానికోసం వ్రాశారు. రావడంతోనే ఈ నెలలో meet అవుతారు. వారు చెప్పినదేమంటే-ఆ రిపోర్టు ఇచ్చినట్లయితే comment చేస్తారు, prejudice అవుతారు, అట్లా లేకుండా మేము impartial గా opinions ను express చేసి ప్రభుత్వాని కిస్తాము. ఆ తరువాత ప్రభుత్వం ఏమి చేసుకున్నా సరే అని వారు న్యాయంగానే చెప్పారు. నేను త్వరగా పంపించమని చెప్పాను. వారు ఆ పనిలోనే ఉన్నారు. ఫలాన తేదీలోపున తెచ్చిపెట్టాలంటే కష్టం అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : రోడ్ ట్రాన్సుపోర్టు కమిటీ విషయము ఎస్టిమేట్సు కమిటీ తీసుకొంటుంది. వారు Estimates Committee కి పంపించారట, నిజమేనా ? Estimates Committee కి వస్తే Assembly కి రావాలి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : లేదు. ప్రభుత్వానికి రాలేదు. ఇప్పుడు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారు ఇవ్వం అనడంలేదు. Examine చేస్తున్నాము. మా opinion అదీ కలిపి ఇస్తాము అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : Budget సమయం ముఖ్యమైనది. అదీగాక practically we are coming to the fag end of the present Assembly.

ఇప్పటికే ఆ రిపోర్టు వచ్చినట్లయితే, సభ్యుల ముందు పెడితే discuss చేయడానికి వీలుగా ఉండేది. వీలైనంతవరకు తెప్పించిపెట్టండి నేను రూలింగ్ ఇస్తున్నాను. ప్రభుత్వం వద్దకు రానిదానిని గురించి నేను compel చేయలేను.

The Chair cannot compel the Government to produce any document before the House unless the Government is in possession of it. Without the Government havingit I cannot compel the Government to place it on the Table of the House. If the Government has it in its possession and if there is delay, the Speaker can compel and call upon the Government to immediately place it

on the Table of the House. Now I only advise the Government so that they may have the benefit of the opinion of the House. All the Members will be naturally anxious.

అదేదీ లేకుండా, తెప్పించండి అంటే — I can only advise the Government. ఆ శాసనసభ తరఫున తెప్పించి ఇవ్వండి అంటాను కాని, వారి వద్దకు రానిదే ఎట్లా బలవంత పెడతాను. వారివద్దకు వస్తే ఏ paper అయినా అది వేరు.

I can only request the Government to expedite the matter and get it as early as possible. I review my previous opinion in the light of the information that I have got now. I only suggest to the Government to place the report before the House.

Sri S. B. P. Pattabhirama Rao : We are grateful to you for the ruling. Even yesterday I told the Vice-Chairman to expedite it. He is doing his best.

మిస్టర్ స్పీకర్ : వీలుగా ఉంటే—ఒక కాపీ నాకు ప్రయివేట్‌గా పంపితే సంతోషిస్తాను

శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావు : పబ్లిక్ గానే పంపిస్తాము—ప్రయివేట్‌గా అక్కరలేదు

మిస్టర్ స్పీకర్ : అది కాదు The Speaker has to see—ఈ స్టేజిలో పెట్టాలా, అక్కరలేదా అని. దానిని confidential గా ఉంచుతాను. ఒక ఉద్యోగస్థుణ్ని condemn చేశారనుకోండి ఏమి వ్రాశారో, ఏమో, చూడాలి. Let me know from stage to stage I shall keep it strictly confidential.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : వేరే అభ్యంతరం లేకపోతే, General Administration debate కు పూర్వమే ఇప్పిస్తే బాగుంటుందని submit చేస్తున్నాను. తమరు పరిశీలనచేసి కొంపలు మునిగిపోయేవేమీ లేకపోతే తొందరగా ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : తమరు రూలింగ్ ఇచ్చారనుకోండి. మేము అంగీకరిస్తున్నాము. ప్రభుత్వం దగ్గరవుండే డ్యాకుమెంటు అయితే పెట్టించగలను అన్నారు. ప్రభుత్వం డ్యాకుమెంటును సరియైన time లో తీసుకు

రానపుడు, ఆ డ్యాకుమెంటును తెప్పించే బాధ్యత తీసుకుంటారా, లేదా అని confusion లో ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ ఏమి లేదు- When I feel that the Government is delaying. I can tell them 'bring that at once'

*శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు(చపురుపల్లి-జనరల్): కొన్నింటికి నలభై రోజుల లోపల పంపాలని రూలింగ్ ఉంది ఒక time limit పెడితే, the Corporation is bound to send it to the Government. ఎప్పుడు కావలిస్తే అప్పుడు ఇస్తామనేది సరికాదు తమరు ఒక time limit పెడితే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. తమ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. పార్లమెంటులో కార్పొరేషన్లకు సంబంధించిన డిబేట్లు బడ్జెటు సమయంలోనే జరిగే అవకాశం ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ · annual reports బడ్జెట్ డిస్కషన్స్‌తో రావాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : బడ్జెటులో భాగంగా ఇస్తున్నారు కొన్ని దేశాలలో. ఏఏ దేశాలలో ఎట్లా ఇస్తున్నారో చెప్పడానికి నా వద్ద కాగితాలు కూడా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : అవేమీ అక్కరలేదు. బడ్జెటు సమయానికి అన్ని కార్పొరేషన్ల రిపోర్టులు సభ్యుల వద్ద ఉండాలి. దానిపై ఏ కార్పొరేషన్ బాగా పనిచేస్తున్నదో opinion express చేస్తారు. ఇదేమీ పార్టీ విషయం కాదు. అందరికి interest ఉన్నదే.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : తమరు దానిని extend చేయాలి. కార్పొరేషన్ల గురించే కాకుండా మనం కంట్రోల్ చేస్తూండే జాయింట్ స్టాక్ కంపెనీలున్నాయి. వాటి విషయం కూడా- ముఖ్యమంత్రిగారికి చెబితే మంచిదేమో అనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్ : అవన్నీ అందులోనివే. మనకు షేర్లున్నవి, annual reports మనకి వస్తున్నవి- అన్నీ కూడా...

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : ఆల్విన్స్, సినిమా థియేటర్ అన్నీ పెట్టాలనా ?

మిస్టర్ స్పీకర్ : అన్నీ పెట్టండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వారికి administrative reports వస్తే, వారికి వచ్చినట్లే అందిస్తున్నారు. పార్లమెంటులో జరిగేది ఏమంటే- అక్కడ మూడు రకాలున్నాయి, గవర్నమెంటు నడుపుతూండే కార్పొరేషన్లున్నాయి, గవర్నమెంటు భాగం తీసుకుని నడుపుతున్నవి ఉన్నాయి, గవర్నమెంటు డబ్బు ఉన్నది, కాని అడ్మినిస్ట్రేషన్‌లో వారి ప్రమేయం లేనివి ఉన్నాయి. ఈ మూడు రకాలైనవి undertakings in public sector అని సభవారి ముందు పెడుతున్నారు దానిపై డిస్కషన్ జరుగుతుంది కొన్ని దేశాలలో ఈ మూడురకాలైనవాటిని బడ్జెటులో appendix గా ఇస్తున్నారు తమరి రూలింగ్‌ను అమలుచేసేటపుడు బడ్జెటులో ప్రధాన భాగంగా ఇస్తేనే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ · Annual report ను త్వరగా తెప్పించండి- రేపో, ఎల్లుండో.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : రేపో, ఎల్లుండో అంటే కష్టం. Time లేకుండా పెడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : శాసనసభ ఆఖరయేలోపల ఇస్తే next sessions లో discuss చేసుకోవచ్చును

Before the commencement of the discussion on Demands for grants, I want to say that the practice hereafter should be that the Government should present annual reports of all these undertakings in the public sector.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు · ఈ సంవత్సరానికి అయిపోయింది. కనుక రేపు నివేదిక యిచ్చి ఒకటి రెండురోజులు చర్చకు అవకాశం కల్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : ఈ డిమాండులోనే చర్చచేస్తాం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, పైనాన్సు కార్పొరేషనులో కోట్లకొలది డబ్బు వ్యయమైనది. వాటి వివరాలు చర్చించకుండా పోవడం సబబైనదికాదు. వచ్చే సమావేశంలోనైనా చర్చించాలి.

మిస్టర్ స్పీకర్ · Next meeting లో ముఖ్యం అయినవి ఏమైనా ఉంటే చర్చిద్దాం. ఆ రిపోర్టులు మెంబర్లకు యివ్వండి.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961—62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXVII—Civil Works—Rs. 8,71,46,200

DEMAND No. XLIV—Capital Outlay on Civil Works — Rs. 4,82,76,200

*పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు). సభాపతి మహాశయ్, సివిల్ వర్క్సు పద్దుమీద 11 మంది గౌరవ సభ్యులు మాటలాడారు. చాలవరకు నిర్మాణాత్మకమైన సూచనలు చేశారని చెప్పడానికి ఎట్టి సందేహము లేదు. ప్రత్యేకంగా కొంతమంది సభ్యులు చాల వివరాలలోకి వెళ్ళి చెప్పారు. తమతమ నియోజక వర్గాలలోని కష్టసుఖాలను తెలియజేయడం మాత్రమేకాదు తరతరాలుగా ఏ యిబ్బందులు ఉండిపోయాయో, గ్రామ సీమలలో మొత్తం దేశంలో ఉన్న స్థితిగతులను చాలా అభివర్ణించడంలో ఎంతో ప్రయత్నం చేశారు. అయితే కష్టసుఖాలను తెలియజేయడం, గ్రామ సీమలలో మార్గ సౌకర్యాలు ఎంత తక్కువగా ఉన్నాయో వాటిని తెలియజేయడం మాత్రమే సమస్యను పరిష్కారం చేస్తే, మరి ఇన్ని సంవత్సరాలుగా విధాన సభగాని పార్లమెంటు సభగాని ఎక్కడైనా చర్చలవల్ల సమస్య పరిష్కారం అయితే ఎప్పుడో పరిష్కారమైపోయి ఉండేది. కాని అట్లా కాకుండా ఉంది ఒక రోడ్డు వేయాలన్నా, పాఠశాల నిర్మాణం చేయాలన్నా, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేయాలనుకున్నప్పటికి అది ఉపన్యాసములవల్ల మాత్రం కాదనే విషయం తమకు తెలిసినదే శాసన సభ్యులకు కూడా అది తెలుసును, అందుచేత ప్రత్యేకంగా ఉన్న విషయాలను వెనుకబడిన తనాన్ని గ్రామ సీమలో రైతాంగం పడుతున్న యిబ్బందిమాత్రం తెలియజేస్తే సరిపోదు. ఈ పద్దుక్రింద నిర్ణయించిన డబ్బుకూడా చాల తక్కువగా ఉందనే విషయం కొంత మంది మిత్రులు చెప్పినారు. ఆ మిత్రులు చెప్పినదానిలో ఏసమస్య వచ్చినప్పటికీ విద్య విషయం వచ్చినప్పుడు విద్యకు తక్కువగా పెట్టినారని, ఇరిగేషన్ విషయం వచ్చినప్పుడు ఇరిగేషన్‌కు యిచ్చిన డబ్బు చాలదని, లేకపోతే సోషల్ వెల్‌ఫేర్ విషయం వచ్చినపుడు దానికి వినియోగించిన డబ్బు చాలదని, హరిజన సంక్షేమం వచ్చినప్పుడు దానికి చాలదని, ఇలాగ వివిధ రంగాలలో ప్రజాహిత కార్యక్రమాలలో చూపించిన డబ్బు చాలదని శాసన సభ్యులు చెబుతున్నారు. మొత్తంమీద ఉన్న సమస్య చూచినప్పుడు 305 కోట్ల రూపాయలు మాత్రమే ప్లాను అయినప్పుడు దానిలో దేనికి ఎంత అని కేటాయించినప్పుడు మొత్తంమీద యావత్తు పథకాన్ని చూడవలసి ఉంటుంది ఏదో ఒకవైపు చూచి దానికి confine అయి ఆలోచించడం తప్పు. చాలనిమాట వాస్తవమే ఎన్ని

కోట్ల రూపాయిలు కేటాయించడం, ప్రత్యేకంగా యీ శాఖను నిర్వహిస్తున్న నాకు మరింత సంతోషమే. కాని ఇతర విషయాలుకూడా చూడవలసి ఉంటుంది. విద్య చూడవలసి ఉంటుంది వైద్యం చూడవలసి ఉంటుంది. ఇండస్ట్రీస్ చూడవలసి ఉంటుంది ఎలక్ట్రిసిటీ డిమాండ్ త్వరలోనే వస్తుంది ఇవాళ ప్రవేశ పెడుతున్నాను, దాని విషయం మాస్తే ఆశ్చర్యం, విషాదం కలుగుతుంది. ప్రాజెక్టు విషయం చూసుకున్నప్పుడు రోడ్ల విషయం, విద్య సౌకర్యం, వైద్య సౌకర్యం విషయం చూసుకున్నప్పుడు, అనేక సమస్యలు మాసుకున్నప్పుడు, అధ్యక్షా, ఒక దానికి మాత్రమే ప్రత్యేకంగా హెచ్చుగా డబ్బు వినియోగించాలనే సిద్ధాంతం చెబితే అది అంత న్యాయసమ్మతంగా కనిపించడం లేదు. అయినప్పటికీ ఉన్న దానిలో అనేక నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. అంతేకాక ఈ శాఖకు సంబంధించి నిర్వహణలో ఉన్న లోటు పాట్లను గురించి సదుద్దేశ్యముతో కొంత విమర్శకూడా చేసినారు. విమర్శలు లేకుండా ఉండాలని కోరేవారిలో నేను ఒకడను కాను నిర్మాణాత్మకమైన విమర్శలను ప్రభుత్వం స్వీకరిస్తుందనడంలో యేమాత్రం సందేహం లేదు అది ఏ పక్షానికి చెందినవారు చేసినారు, నా పక్షానికి చెందినవారైనా, ప్రతిపక్షానికి చెందినవారైనా సరే, ఎవరు చేసినప్పటికీ వివక్షత అక్కరలేకుండా న్యాయమైన దృష్టితో నిర్మాణాత్మకమైన సూచనలు, విమర్శలు తీసుకుంటామని తమ ద్వారా సభకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను ఇంతవరకు హెచ్చుగా కేటాయించడానికి అవకాశం ఎందువల్లలేదనే విషయం చెప్పినారు, దానికి ఉపోద్ఘాతంగా మనవి చేశాను కేటాయించడానికి ధనం హెచ్చుగా ఉంటే తప్పకుండా కేటాయించేవారు. ధనాభావంవల్ల హెచ్చు కేటాయించలేక పోయినాం. ఈ చర్చను ప్రారంభిస్తూ నా మిత్రులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు గారు చేసిన కొన్ని విమర్శలతో నా సమాధానం ప్రారంభం చేస్తాను. ఏ సూచనలు చేసినారో వాటికి సంబంధించినది శాఖలనుంచి ఇన్ఫర్మేషను తెప్పించి అందరికీ సమాధానం చెప్పడానికి కొద్దికాలంలోనే ప్రయత్నం చేస్తున్నాను లెజిస్లేచర్ల హాస్టలుయొక్క మొదటి అంతస్థులో మేలిరకమైన ఇటుకలను వాడలేదని, డిపార్టుమెంటు వీటిమీద అజమాయిషీ అసలే చేయలేదని మిత్రులు శ్రీ విశ్వేశ్వరరావుగారు విమర్శచేశారు భవనాలకు ఉపయోగించిన సదరు ఇటికలు హైదరాబాదు ఇంజనీరింగు రిసెర్చి లేబొరేటరీవారు పరిశీలించడం కూడా జరిగింది. బాగా కాల్చిన ఇటుకలు వాడడం జరిగింది. అధికార్లుకూడా నిర్మాణం చేస్తున్నప్పుడు వచ్చిచూస్తూ ఉండడం బహుశా శాసనసభ్యులు చాల మంది చూచి ఉంటారు. ఇంకో విషయం చెప్పినారు వాటి అన్నిటికి వివరాలలోకి వెళ్ళి సభయొక్క సమయాన్ని ఎక్కువ తీసికోను. రిట్జిహోటల్ గురించి

ముఖ్యంగా విమర్శచేశారు. గౌరవసభ్యులకు ఒక మాట చెప్పాలి. ఏదైనా ఒక విమర్శచేసేటప్పుడు, ప్రతిపక్షానికి చెందిన బాధ్యతగల సభ్యులు దానికి సంబంధించిన భోగట్టా తెలుసుకుని అవునా, కాదా అని ధృవపరచుకొని విమర్శ చేస్తే ఇంకా గౌరవాన్ని సంపాదించుకునేవారు, వారు చేసే విమర్శకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి సహాయం చేయడానికి వీలుండేది. రిట్జి హోటల్ విషయం చెప్పారు చూడండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవారు ఏదో కొన్నివందలరూపాయల అద్దెకు యిచ్చేసినారు. ఇది న్యాయమైన విషయం కాదు అని చెప్పినారు. రిట్జిహోటలుకు ప్రభుత్వానికి సరియైన అద్దె రావడం లేదని చెప్పినారు ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కాకమునుపే ఆ భవనాన్ని నెలకు వేయిరూపాయిలు చొప్పున అయిదు సంవత్సరాలకు అద్దెకు యివ్వడము జరిగింది. మొదటి లీజు పూర్తి అయిన తరువాత 1-1-60 తేదీనుంచి (సంవత్సరం క్రితం) నెలకు 1700 రూపాయల చొప్పున అద్దెకు యివ్వబడినది. అనుకున్నట్లు ముందుగానే ప్రభుత్వానికి ప్రతినెల ముడుతూ ఉంది. ఈ అద్దె కాక భవనాలకు కార్పొరేషన్ పన్నులను హోటల్ యజమానులే చెల్లిస్తున్నారు. అద్దెరూల్సుప్రకారము చాల రెగ్యులరుగా వసూలు జరుగుతున్నది. అంతేకాకుండా ఇంకొక మాటకూడా యీ సందర్భంలోనే చెప్పినారు. దీనికి 40 వేల రూపాయల విలువగలిగిన ఫర్నిచర్‌ను 20 వేల రూపాయలకే ఎవ్వరికి తెలియకుండా ఇచ్చివేశారనే మాటకూడ అన్నారు. వాస్తవానికి ఎక్కడో పురాతనముగా వున్న ఫర్నిచరును 20 వేల రూపాయలకు ఇచ్చిన మాట వాస్తవమేకాని అది 40 వేల రూపాయల ఖరీదు కలిగింది అనేమాట అంటే దానికి ఎవ్వరూ అంచనా వేయలేరు. అందుచేత 40 వేల రూపాయలు అనే మాట సవ్యమైనమాట కాదు. ఒరిజినల్‌గా చేసినపుడు 40 వేల రూపాయలు అయివుండవచ్చు. కాని వారికి ప్రత్యేకముగా ఇవ్వాలని, బంధుత్వము కొద్దీ ఇచ్చిన వ్యవహారము కాదు. బడ్జెటులో సూచించిన పనులకు కేటాయించిన ధనాన్ని వానిమీదే వినియోగించకుండా—లోగడ 1958-59 లో జరిగినట్లుగా ఒక పనికి కేటాయించిన ధనాన్ని మరొక పనిమీద ఖర్చుచేయ కూడదని తెలియచేశారు. 1958-59 **Appropriation Accounts** పుస్తకములో నుంచి కొన్ని **items** గుర్తుకు తీసుకొని వచ్చారు. సంతోషం. బడ్జెటులో కొన్ని పనులకు కేటాయించిన దరిమిలా సదరు పనులయొక్క డిజైన్సు మార్పులు మొదలైన టెక్నికల్ కారణాలవల్ల కాని, కేంద్రప్రభుత్వము యొక్క ఆమోదము సకాలములో రానందువల్ల కాని ఒకపనికి కేటాయించిన ధనాన్ని ఆ సంవత్సరము ఆ పనిమీద తగ్గించి అన్నివిధాల పని సాగించుటకు అనుకూలముగా వున్న పనిమీద

ఖర్చుచేయడానికి ఒక Manual సూత్రములను అనుసరించి మాత్రమే చేయ వలసివచ్చింది. అట్లా మార్పిడి చేయనందువల్ల సదరు ధనము వృథా అయి పోతుందనే విషయము గౌరవ సభ్యులు గుర్తించాలి. కొన్ని కారణాలవల్ల ఒక సంవత్సరములో చేపట్టలేకపోయిన పని తరువాత సంవత్సరములో వదలివేయ కుండా అమలుపరచడానికి కావలసిన ధనము కేటాయింపుజరుగుతూ వస్తుంది. ఈ కారణాలవల్ల అంచనాలు వేసిన పనులు వదలిపెట్టబడవు అని గౌరవసభ్యు లకు హామీఇస్తున్నాను గౌరవసభ్యులు సూచించిన 31 పనులు ఈ తరగతికి చెందినవే. తగిన కారణాలున్నపుడే మార్పిడి జరుగుతుంది కాని ప్రత్యేకముగా మార్పుచేసి ఒక పనికి వినియోగించవలసినది ఇంకొక పనికి వినియోగించాలనే కోరిక ఏ మాత్రము కాదు. అలా కనుక మార్పులు చేయకపోతే పైన చెప్పిన కారణాలవల్ల ఆ సంవత్సరం డబ్బు lapse అయిపోతుంది, తద్వారా నష్టము కలుగుతుంది కనుక ఈ పని చేస్తున్నాము. ఏది సిద్ధముగావుందో దాని కోసము ఖర్చుపెట్టడము సామాన్యంగా జరుగుతున్న విషయమేతప్ప మరొకటి కాదని తిరిగి మరొకసారి మనవిచేస్తున్నాను చెరుకు పండించే ఏరియాలోని రోడ్ల విషయములో 1960-61 బడ్జెటు అంచనాలలో 20 లక్షలు కేటాయించి రివైజ్డు అంచనాలలో 10 లక్షల 44 వేలకు ఎందుకు తగ్గించారో కారణం తెలియడంలేదని చెప్పారు. ప్రథమములో చెరుకు రోడ్లపద్దు క్రింద 20 లక్షలు చూపించినమాట వాస్తవమే దరిమిలా రివైజ్డు అంచనాలు తయారుచేసే సమ యానికి అన్ని వివరాలు లభించినందువల్ల మిగిలిన 9 లక్షల 56 వేలు జిల్లా పరిషత్తు చెరుకు రోడ్లనిమిత్తమై ఏర్పడిన పద్దుక్రింద చూపించబడింది 32 వ పేజీలో 1960-61 రివైజ్డు బడ్జెటుకాలములో (z) అనేది (x) అనేది ప్రత్యేకంగా చూడవలసినదనికోరుతున్నాను. రు 10,44,000లు 48వ పేజీలో 1960-61 రివైజ్డు అంచనాలకాలంలో 9 లక్షల 56 వేలు. మొత్తం 20 లక్షలు సరిపోయిందనే విష యం గౌరవసభ్యుల దృష్టికి తీసుకొనివస్తున్నాను. దీనినిబట్టి తగ్గించినది ఏమీ కని పించదు. కంకిపాడు-పామర్రు సిమెంటు, కాంక్రీటురోడ్డు తగు పాళ్లలో వేయించ నందున దాని జీవిత పరిమితి తగ్గిపోయిందని విశ్వేశ్వరరావుగారు చెప్పారు. సిమెంటురోడ్డు నిర్మాణానికి కొన్ని specifications వున్నవి దాని ప్రకారము నిర్మించని యెడల ఆ రోడ్డు పరిమితి సుమారు 15 మొదలు 20 సంవత్సరాలు ఉండవలసినది ఇంకా తగ్గిపోవడానికి అవకాశ మున్నమాట వాస్తవమే. అధ్యక్షా గౌరవసభ్యులు చెప్పినట్లు సదరు రోడ్డు పరిస్థితి సరిగా లేనియెడల దానికి బాధ్యులైన వారిమీద తగుచర్య తీసుకొనడానికి ప్రభుత్వము సంకోచించదని తమద్వారా మనవి చేస్తున్నాను. తారుబాయిలర్లు మిక్స్చర్లు కృష్ణాజిల్లాలో సద్వినియోగం చేయబడలేదని చెప్పారు. మట్టిగుంటలలో తారు వేడి చేస్తున్నా

రని, తద్వారా కంట్రాక్టర్లు లాభము పొందుతున్నారని విశ్వేశ్వరరావుగారు చెప్పారు అది పరిశీలన చేసివుంటే బాగావుండేది. Information తెచ్చుకుంటే మరింత బాగుండేది తారు బాయిలర్సులో కాచినదానికంటే, గుంటలలో కాయడమే ఎక్కువ ఖర్చు అనే విషయము ఏ నిపుణులను అడిగినా చెపుతారు. దానిలో ఎట్టి సందేహాము నాకు లేదు. దానివల్ల కంట్రాక్టర్లు లాభము పొందు తున్నారు అనేది సరియైనది కాదు. ప్రస్తుతము కృష్ణాజిల్లాలో డిపార్టుమెంటు బాయిలర్సు, మిక్సర్సు మరమ్మత్తులో ఉండడంవల్ల వాటిని ఉపయోగించడం జరగలేదు అదీకాక కావలసినన్ని బాయిలర్సు డిపార్టుమెంటువారి స్వాధీనంలో లేవనికూడ తెలుస్తున్నది. రెండవ ప్రణాళికలో రోడ్ల నిమిత్తము కేటాయించిన సొమ్ముకంటె 3 వ ప్రణాళికలో కేటాయించిన సొమ్ము తగినంత ఎక్కువగా లేదని తెలియచేశారు రాష్ట్ర మూడవ ప్రణాళిక సీలింగు చాలవరకు కుదించ బడిందనే విషయమువల్ల రోడ్ల నిమిత్తము ఇంతకంటె ఎక్కువ కేటాయించ లేకపోయాము జిల్లాపరిషత్తుక్రింద, పంచాయితీ సమితులక్రింద ఉన్న రోడ్లను సరియైన స్థితిలో ఉంచడానికి ప్రభుత్వము ఏమీ ఖర్చుచేయడం లేదని అన్నారు. చిన్నతరహా రోడ్లను ప్రభుత్వంక్రిందకు తీసుకొనడం ప్రభుత్వపాలసీ కాదు. ధనం లభించినపుడు క్రమేణా సదరు రోడ్లు ప్రభుత్వంక్రిందకు తీసుకోడానికి మరమ్మ త్తులు చేయడానికి ప్రయత్నం చేస్తాం. పాత జిల్లాబోర్డుల క్రింద వున్న రోడ్లకు ఇవ్వవలసిన నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వలేదనే విమర్శచేశారు. ఈ నష్టపరిహారం ప్రస్తుత మున్న జిల్లా పరిషత్తులు మాత్రమే ఇవ్వవలసి వున్నది ప్రస్తుత పరిస్థితు లలో ప్రభుత్వము ఏమి గ్రాంట్లు ఇవ్వడము సాధ్యము కాదు. సంకిలి బ్రిడ్జి కూలి పోయిన సందర్భములో దానికి కారకులైన ఉద్యోగులమీద చర్యతీసుకోలేదనే విషయము చెప్పారు. ఈ వంతెన కూలిపోవుటకు ఎవరు కారకులో నిర్ణయించే విషయము పరిశీలనలో వుంది. దానికి ఒక కమిటి వేశాము సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయం తీసుకొనడం జరుగుతుంది. శ్రీ మాధవరావుగారు వారి నియోజకవర్గము, నిజామాబాద్ జిల్లాలోని కొన్ని రోడ్ల విషయము చెప్పారు వాటిల్లో నిజామాబాద్, బోధన్ రోడ్డుకు 14 లక్షలు అంచనాతో పని చురుకుగా సాగుతోంది. భిక్నూండ-బాన్సువాడ రోడ్డు మూడవ ప్రణాళికలో చేపట్టుటకు వీలుంటుందేమో పరిశీలించవలసి వున్నది. ఆ పరిశీలన సాగించమనే చెప్పాము. పోతంగాల్ నుంచి భిర్కూరు చెరుకు రోడ్డు క్రింద తీసుకోడానికి ధనాభావముచే వీలులేకుండా వుంది. మద్నూర్ నుంచి జట్కాల్ కు మరియు పునుకాలకు రోడ్డు వేయుట జిల్లా పరిషత్తు చేపట్టవలసి వున్నది. అవి మా క్రిందకు రావు. స్వతంత్ర పార్టీ నాయకులైన శ్రీ నాగినేని వెంకయ్యగారు భవన నిర్మాణాలకు వాటి పనిముట్లు స్థానికముగా లభ్యమయ్యేవాటినే వాడవలెననే విషయాన్ని, తద్వారా

చౌకగా నిర్మించాలని సూచనచేశారు. నేను దానిని ప్రశంసిస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయమై తగు చర్యలు తీసుకొందని మనవిచేస్తున్నాను. ఇంకా అమలులోకి రాకపోతే త్వరలో అమలుజరిగేటట్లు చూస్తామని మనవిచేస్తున్నాను స్థానికాధికారులు స్థానికముగా దొరికే పనిముట్లు వాడి, దాని నిర్మాణాల కయ్యే ఖర్చు సాధ్యమయినంతవరకు తగ్గించాలనే ప్రభుత్వము యొక్క పాలసీగా నిర్ణయమైనది. దీనిని అమలుచేయడముకోసము ఎంత త్వరగా సాధ్యమవుతుందో అంత త్వరగా అమలుచేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. కంట్రాక్టరు చురుకుగా పనులు సాగించకుండా వున్నప్పటికి ఉద్యోగులు ఏమీ చర్యతీసుకోవడం లేదని చెప్పారు. వెంకయ్యగారు ఉదాహరణకు ఒంగోలు - చినగంజాము రోడ్డు నిర్మాణం 10 సంవత్సరముల నుంచి పూర్తికాకుండా వుందని చెప్పారు ఆ పని 1949-50 లో ప్రారంభించబడి రోడ్డు పని వరకు 1953-54 లోనే పూర్తి చేయబడింది గుండ్లకమ్మ వంతెన 1956-57 లో పూర్తి చేశారు ఇంక చేయవలసిన భాగము రొంపేరుమీద వంతెన నిర్మాణము. పని చురుకుగా చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ మొత్తము అయిటమ్సుకు ఖర్చు అంచనా 12 లక్షలు. వంతెన నిర్మాణంలో ఇరిగేషన్ డిపార్టుమెంటు హైడ్రానిక్ వివరాలు మొదలైనవి సేకరించడములో ఆలస్యము జరిగినమాట వాస్తవము. ఈ ఆలస్యము ఇక ముందు కొనసాగకుండా వుండడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నాము ఒంగోలు డివిజనులో ఈ సంవత్సరము నూటికి 50 పాళ్ళు డబ్బుమిగిలిపోతోందని చెప్పారు. ఈ సంవత్సరాంతానికిగాని ఖర్చువివరాలు తెలియవు. వివరాలు అందినతరువాత అధికారుల లోపముందని తేలితే తగుచర్యలు తీసుకొంటాము. శ్రీ వెంకయ్యగారు డిపార్టుమెంటులో కొన్ని రిఫారమ్స్ సూచించారు. వారి సూచన పరిశీలింపవలసిఉన్నది పరిశీలన చేయిస్తామని మనవి చేస్తున్నాను. కరువు రోడ్లను నిర్మించేపద్ధతి సరిగాలేదని చెప్పారు. కరువు ప్రాంతాలలో అప్పటి అవసరాలనుబట్టి అక్కడున్న కూలీలకు పని కల్పించడానికి కొన్ని రోడ్లపనులు తీసుకోవలసి వుంటుంది అవి వృథా అనుటకు వీలు లేదు. గౌరవసభ్యులయొక్క సూచనల ప్రకారము సాధ్యమయినంతవరకు గ్రామస్థులకు అవసరమైన రోడ్లనే చేపట్టుతామని మనవి చేస్తున్నాను.

మిత్రులు సందా నారాయణప్పగారు కోస్తా జిల్లాలలో వలె వెనుకబడిన ప్రాంతాలలోని రోడ్లకు, వంతెనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ ప్రత్యేకంగా కోస్తా జిల్లాలలో హెచ్చుగా చేశారనే భావన వెల్లడి చేశారు. ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నది. కాని డెల్టా ప్రాంతాలలోని సాయిల్ బట్టి మెటీరియల్ బట్టి వాటిని దూరంనుండి తీసుకు

రావలసిన అవసరాన్ని బట్టి ఆ ప్రాంతంలోని పనులకు ఎక్కువ ఖర్చు అవుతుంది కృష్ణా జిల్లాలోకాని, గోదావరి జిల్లాలోకాని ఫ్లోటింగ్ రోడ్సుగా వుంటున్నా ఆక్షేపణ లేదు. ఈ ప్రక్క నీరు, ఆ ప్రక్క నీరు, ట్రాఫిక్ ఎక్కువగా వుంటుంది. కార్లు, లారీలు, బండ్లు పోతూ వుంటాయి. అందువల్ల త్వరగా రోడ్లు పాడై పోతూ వుంటాయి. అక్కడ మెటల్ కావాలంటే కొండలు వుండవు ఒకరాయి దొరికితే బంగారం దొరికినట్లుగా భావించే పరిస్థితులు వున్నాయి వందలకొలది మైళ్ళనుండి రాయి తీసుకురావాలి అక్కడ రోడ్ల నిర్మాణం చెయటం కొండప్రాంతాలలో చేసినంత సాధ్యంగా వుండదు. హెచ్చు ఖర్చు అవుతుంది కొండ ప్రాంతాలలో అయ్యే ఖర్చే ఇక్కడ చూపటం కష్టం. అక్కడ 10 మైళ్ళకు అయ్యే ఖర్చు ఇక్కడ ఒక్క మైలుకు సరిపోయే ఉదాహరణలు వున్నాయి అందువల్ల కోస్తా జిల్లాలకు ఈ ప్రాంతాలకు పోల్చటానికి వీలులేదు. ఒక్కొక్కసారి ఎక్కువ కేటాయించటం జరుగుతుంది. కరువు రోడ్ల గురించి చెప్పారు. నాగినేని వెంకయ్యగార్కి చెప్పిన సమాధానమే నారాయణప్పగార్కి కూడా ఇస్తున్నాను. అప్పుడు పనులు కల్పించాలనే ఉద్దేశంతో వీటిని వదలిపెట్టాలనే ఉద్దేశము లేదు. ఎక్కడైనా అవసరాన్నిబట్టి చేసుకోవలసి వుంది. పని కల్పించటంతోపాటు రోడ్డు యొక్క ఉపయోగం సద్వినియోగం అయ్యే రోడ్లనే చేపట్టవలసి వుంటుంది. ఉరవకొండ కళ్యాణ దుర్గం రోడ్డు, బళ్ళారి గుంతకల్లు రోడ్డు సిమెంటు కాంక్రీట్ వేయటం, హగరి నదిమీద నిర్మించుట గురించి వారు చెప్పారు ఈ పనులు ఇరవై సంవత్సరాల మాస్టర్ ప్లాన్‌లో నమోదు చేయబడ్డాయని చెబుతున్నాను.

మిత్రులు శ్రీ రాజమల్లుగారు తెలంగాణా సబ్ ఇంజనీర్లకు 1-11-56 నుండి ఆంధ్ర ఎసిస్టెంట్ ఇంజనీర్లతో సమానం చేశారుకాని సీనియారిటీ ఇవ్వటంలేదని ఆక్షేపించారు. ఈ ఆక్షేపణ సబబు కాదు. హైదరాబాదు ప్రభుత్వపు సబ్ ఇంజనీర్లు ఎసిస్టెంటు ఇంజనీర్లకు క్రింది తరగతి ఉద్యోగులు. వీరి వేతనం అసిస్టెంటు ఇంజనీర్ల వేతనంకంటె తక్కువగా వుండేవి. వారికి క్వాలిఫికేషన్సు కూడా తక్కువ. డిప్లొమా హోల్డర్స్ సబ్ ఇంజనీర్లుగా ప్రమోషన్‌కు అర్హులు. అసిస్టెంట్లు ఇంజనీర్ల పోస్టుకు డిగ్రి హోల్డర్స్ **B. E pass** అయినవారే అర్హులు. అట్టి పరిస్థితులలో 1-11-56 నుండి సబ్ ఇంజనీర్లను అసిస్టెంటు ఇంజనీర్లుగా పరిగణించినందువల్ల హైద్రాబాద్ ప్రభుత్వంలో అసిస్టెంటు ఇంజనీర్లుగా అగుటకు ఏమాత్రం అవకాశంలేని సబ్ ఇంజనీర్లు ఆంధ్ర ప్రదేశ్‌లో అసిస్టెంటు ఇంజనీర్లుగా 1-11-56 నుండి పరిగణింపబడ్డారనే విషయం గుర్తుంచుకోవాలి. వారికి సబ్ ఇంజనీర్ల సర్వీసు, వైటేజి

ఇచ్చిన ఎడల హైదరాబాద్ అసిస్టెంటు ఇంజనీర్లయొక్క సీనియారిటీ దెబ్బ తిని కొన్ని చిక్కులకు దారితీస్తుంది అట్టి పరిస్థితి కేంద్రప్రభుత్వంవారు జారీ చేసిన ఉత్తరువునకు వ్యతిరేకం అవుతుంది అందుచేత సబ్ ఇంజనీర్ల సర్వీస్ బట్టి అసిస్టెంటు ఇంజనీర్లుగా సీనియారిటీ ఏర్పాటుచేయుటకు రూల్స్ వ్యతిరేకం కనుక అట్లా జరపటం సాధ్యంకాదు శ్రీ రాజమల్లుగారు మరో ఆక్షేపణచేస్తూ తెలంగాణా సూపర్ వైజర్స్ అసిస్టెంటు ఇంజనీర్లుగా ప్రమోట్ అయినప్పుడు తెలంగాణా అసిస్టెంటు ఇంజనీర్ల జీతం ఇవ్వటంలేదని, ఆంధ్ర అసిస్టెంట్ ఇంజనీర్ల జీతం ఇస్తున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వంవారి ఉత్తర్వుప్రకారం తెలంగాణా వారు 1-11-56 తరువాత ప్రమోట్ అయినప్పుడు వారికి అసిస్టెంట్ ఇంజనీర్ల జీతంఅనగా రు. 250-600 ల స్కేల్ ఇచ్చుటకు వీలువుంది కేంద్రప్రభుత్వం తెలంగాణావారు హైదరాబాదు రాష్ట్రంలో వచ్చేజీతమును 1-11-56 తరువాత వచ్చే ప్రథమ ప్రమోషన్‌కు మాత్రమే ఇచ్చుటకు హామీ ఇచ్చి దరిమిలా ప్రమోషన్‌కు- second stage- కి ఈ హామీ వర్తించదని చెప్పారు. హైదరాబాదు రాష్ట్రంలో సూపర్ వైజర్లు పై తరగతికి సబ్ ఇంజనీర్లు అయి పై తరగతికి అసిస్టెంటు ఇంజనీర్లు అయేవారు వున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సబ్ ఇంజనీర్స్ పోస్టు రద్దుచేశారు కనుక తెలంగాణాలోని సూపర్ వైజర్లకు అసిస్టెంట్ ఇంజనీర్లుగా ప్రమోషన్ ఇవ్వటం జరిగింది ఈ ప్రమోషన్ సూపర్ వైజర్లకు double promotion అవుతుంది అది second promotion అవుతుంది కనుక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే హామీ వర్తించదు వారికి ఆంధ్రలోని అసిస్టెంటు ఇంజనీర్లకు ఇచ్చే జీతాలు ఇవ్వబడతాయి. తెలంగాణాలో సబ్ ఇంజనీర్లుగా వున్నవారు అసిస్టెంట్ ఇంజనీర్లుగా ప్రమోట్ అయినప్పుడు అది వారి ప్రథమ ప్రమోషన్ అవుతుంది కనుక వారికి హైదరాబాద్ అసిస్టెంట్ ఇంజనీర్ల జీతం ఇస్తున్నారు ఇక- రాజమల్లుగారు చెన్నూరు మంచిరియాల రోడ్డు మీద వున్న బ్రిడ్జి, ఆదిలాబాద్‌లోవున్న వంతెన వరదలకు కొట్టుకుపోయాయని, వాటిని మరమ్మతు చేయలేదని చెప్పారు. చెన్నూరు - మంచిరియాల రోడ్డుపై వున్న వంతెన పున న్నిర్మాణము కొరకు లక్ష రూపాయల అంచనాను ఛీఫ్ ఇంజనీర్ ప్రభుత్వానికి పంపించారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది మిగతా వంతెనలకు గ్రాంటు ఇచ్చే నిమిత్తం అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్‌గారు బూర్గుంపాడు - ఏటూరు నాగారంరోడ్డు, వెలిగొండ - తిరువూరు రోడ్డు, హనుమకొండ - ఏటూరు నాగారం రోడ్డు అభి వృద్ధిచేయాలని నిర్మించాలని చెప్పారు బూర్గుంపాడు-ఏటూరు నాగారంరోడ్డు, వెలిగొండ - తిరువూరు రోడ్ల నిర్మాణం పనులు మంజూరుచేయటం జరిగిందని

చెప్పటానికి సంతోషిస్తున్నాను ఆ పని సాగుతోంది. హనుమకొండ - ఏటూరు నాగారం రోడ్డు మీద తారువేసే పని 20 సంవత్సరాల మాస్టర్ ప్లాన్‌లో నమోదు చేయబడింది. హైదరాబాద్ - బీజాపూర్ రోడ్డు నిర్మాణం సరిగా జరగలేదని, అధికారుల మీద కంట్రాక్టర్ల మీద చర్య తీసికోవాలని చెప్పారు. ఈ విషయంలో రిపోర్టు తెప్పించి, తప్పువుంటే చర్యతీసికొంటామని మనవి చేస్తున్నాను

శ్రీమతి శాంతాబాయ్‌గారు అచ్చంపేటనుండి అమరాబాద్ మీదుగా విప్పరపల్లి వరకు రోడ్డునిర్మించాలని ఆవేదనతో చెప్పారు. అంతేకాకుండా వారి నియోజకవర్గ ప్రజలందరనూ తీసుకువచ్చి గ్యాలరీలలో కూర్చోబెట్టి మనకు చూపించారు వారు బాధ వెల్లడించారు. ఆమె కోర్కె న్యాయమైన కోర్కె అని చెప్పటానికి సందేహంలేదు. ధనాభావం అనేది అన్నిచోట్లా వుంది ఇది 20 సంవత్సరాల మాస్టర్ ప్లాన్‌లో వస్తుందని మనవిచేస్తున్నాను ఇంకా త్వరలోనే అయితే సంతోషమే మొత్తం ఈ చర్చలలో పాల్గొన్నది ఒక్క సోదరే కనుక వారికోర్కెను కాస్త జాగ్రత్తగా చూస్తామని మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు చెఱకురోడ్ల నిధిని జనరల్ రెవిన్యూలో చేర్చకుండా కనీసం 70% అయినా చెఱుకు వేసే ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి వినియోగించాలని చెప్పారు. ప్రభుత్వం కృష్ణాజిల్లాలో 1951 లో చెఱకు ప్రాంతాల అభివృద్ధికి 109 లక్షల మేరకు జిల్లాపరిషత్తు ఖర్చు చేయాలని జిల్లాపరిషత్తుకు అనుమతి ఇచ్చింది. వీటిలో ఎక్కువ భాగం పనులు ఉయ్యూరు ప్రాంతానికి చెందినవే వారు చెప్పిన సూత్రం అంగీకరించవలసిందే. కాని ఆ ప్రాంతంలో ప్రత్యేకముగా Sugarcane cess వసూలు చేసిన దానిని ఆ ప్రాంతంలోని అవసరాలు చూడకుండా నిర్లక్ష్యం చేయటం ప్రభుత్వ విధానం కాదు. వారు వర్ణించిన పరిస్థితులను నేను స్వయముగా చూశాను ఎద్దులు, మనుష్యులు పడుతున్న అవస్థ, బండ్లు విరిగిపోవటం నేను చూశాను. అక్కడ రోడ్లను బాగుచేయకుండా ఆసెస్ డబ్బును తీసికోటం న్యాయంకాదు. వారు చేసిన సూచన బాగావుంది. దానిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. వారిచ్చిన సమాచారాన్ని స్వీకరిస్తున్నాను. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి మధ్యవున్న చెట్టుపల్లి వంతెన వరదవల్ల దెబ్బతిన్నా పునర్నిర్మాణము చేయనందుకు విమర్శించారు. ఆఖర్చు కేంద్రప్రభుత్వం భరించవలసిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను అంచనా తయారుచేసి వారి అనుమతి నిమిత్తమై పంపబడింది. అది మంజూరు కాకముందే పనిచేయటం సాధ్యం కాదు. అందుచేత ఆలస్యం అవుతున్నది. కాని ఇక్కడవున్న ఇంజనీర్ల యొక్క అశ్రద్ధవల్ల, అలక్ష్యంవల్ల మాత్రము కాదని

మనవిచేస్తున్నాను. అక్కడనుంచి మంజూరు రాగానే ఆ పనిని ప్రారంభిస్తామని చెబుతున్నాను. ఈలోగా డైవర్షన్ రోడ్డు నిర్మించటంవల్ల traffic సాగుతోంది. అయినా దానిలో కొంత కష్టపడవలసివస్తున్న మాట వాస్తవమే ఆ కష్టము తప్పనిసరి అవుతున్నది.

మిత్రుడు శ్రీ లక్ష్మణదాసుగారు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకా సంగతి చెప్పినారు. అది వెనుకబడిన జిల్లా అని చెప్పడానికెట్టి సందేహము కూడా లేదు. అందులో 52 మైళ్ళ పూర్వపు ఎస్టేటులలోని పాడై పోయినటువంటి రోడ్లకు మరమ్మతులు చేయడం లేదని చెప్పినారు ఈ విషయమై డిపార్టుమెంటువారి దగ్గరనుంచి రిపోర్టు అడగడం సంభవించింది. ఈ రిపోర్టు రాగానే తగిన చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో కరువురోడ్ల నిమిత్తము కేటాయించిన 5 లక్షల రూపాయల గ్రాంటులోను 4 లక్షల రూపాయలను కలెక్టరుగారు మిగిల్చివేసినారనే విషయంకూడ వారు చెప్పినారు అ విషయం గురించి నాకు కూడ కొంత ఆశ్చర్యమే వేసినది. అసలు కేటాయించినది 5 లక్షలైతే 4 లక్షల రూపాయలను మిగిల్చివేసిన పరిస్థితి ఎట్లా వచ్చిదో అది నాకు కొంచెము ఆశ్చర్యంగానే ఉన్నది. దీనిపైన సమాచారము సేకరిస్తానని వారికి నేను మనవి చేస్తున్నాను. ఇలా చేయడం మటుకు మాత్రం అది ఏ విధంగాను మనయొక్క సమర్థతను తెలియచేయదని అధికారులు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచి దని నేను చెప్పవలెనని అనిపించింది. ఈ విషయమై రెవిన్యూ డిపార్టుమెంటు వారినికూడ కొంత సంప్రతించవలసి యున్నది వారితో సంప్రతించి దీనిపైన అన్ని విషయములను సేకరిస్తాను. డోలగ్రామము దగ్గరనున్న రోడ్డుమీద వంతెనను నిర్మించాలనికూడ చెప్పినారు. ఈ విషయం గురించి కూడ రిపోర్టు తెప్పించవలసి ఉన్నది. శ్రీ పెద్దన్నగారు ఖమ్మం జిల్లాను గురించి చెప్పినారు. ఖమ్మంనుండి కొండపల్లికి, తదుపరి నాగార్జున సాగర్‌కు పోయే రోడ్డు మంచి స్థితిలో లేదని, మునేరుమీద, పాలేరుమీద వంతెనలు నిర్మించాలనే విషయములు చెప్పినారు. ఈ పనులు 20 సంవత్సరముల మాస్టర్ ప్లానులో నమోదు చేయడం జరిగిందని మాత్రమే నేను వారికి మనవి చేయగల స్థితిలో ఉన్నాను ఇప్పుడు. గోపాలపురంనుంచి బోనకల్లు వరకు పోయే రోడ్డుకూడ మూడవ ప్రణాళికలో చేర్చాలని చెప్పినారు. దీని విషయమై రిపోర్టు తెప్పించి పరిశీలించ వలసి యున్నది. ఖమ్మంనుంచి కొత్తగూడెం, తదుపరి వెంకటాపురంపోయే రోడ్డును బాగుచేయడం, వంతెనలు నిర్మించడం 20 సంవత్సరముల మాస్టర్ ప్లానులో నమోదు చేయబడి ఉన్నాయి. వైరానుంచి బోనకల్లుకు ఉన్న బోనకల్లు

రోడ్డుకు తారువేయవలెనని, ఈ పనిని 50 వేలరూపాయల ఖర్చు అంచనాతో మూడవ ప్రణాళికలో చేర్చడం జరిగిందని వారికి మనవి చేస్తున్నాను ఎమ్ నాగిరెడ్డిగారు ప్రతిపక్షానికి చెందిన ప్రముఖ సభ్యులు గత సంవత్సరము బడ్జెటు సమావేశములోకూడ నా డిమాండ్లపై మాట్లాడుతున్నప్పుడు ఎంత ఆవేశాన్ని ప్రదర్శించినారో దానిలో కొంత తగ్గించినప్పటికి ఇప్పుడు మాట్లాడుతున్నప్పుడు కూడా బాగానే ప్రదర్శించినారు. మన రాష్ట్రానికి ప్రత్యేక రైల్వేమండలాన్ని ఏర్పాటు చేయవలెననే విషయం వారు చెప్పినారు వారు దీనిపైన ఎంత ఆత్రుత, ఆవేదన, ఆవేశము చూపిస్తున్నారో, మేముకూడ కేంద్రప్రభుత్వం మీద అంతకంటే ఎక్కువగా, ఆవేశాన్ని మాత్రం మైనస్ చేసి, తతిమ్మా వాటినన్నిటిని చూపిస్తూనే ఉన్నాము. మేము పట్టుదలను చూపిస్తున్నాము అనేక సందర్భములలో మన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వమునకు ఈ విషయం పైన వ్రాసినారు వ్రాయడం మాత్రమేకాక అనేకసార్లు ఢిల్లీ వెళ్ళినప్పుడు వీటికి సంబంధించిన అధికారులతో లేక అక్కడ ఉన్నటువంటి మంత్రులతో ఆ ప్రసక్తి తేవడంకూడ జరిగింది. ఈ విషయమై మేము ఎంత పట్టుదలనైనా చూపిస్తున్నామనేటటువంటి విషయం మీకు నేను ఇప్పుడు మనవిచేయగలుగుతున్నాను. మరి ఈ ఏర్పాటు విషయంలో ఎన్నిసార్లు కేంద్రప్రభుత్వానికి వ్రాసినప్పటికి, ఈ విషయంపైన ముఖ్యమంత్రిగారు కాని, నేనుగాని, ఇతర మంత్రులుగాని వెళ్ళి మాట్లాడినప్పటికికూడ వారు ప్రత్యేక మండలాన్ని ఏర్పాటుచేయడం వీలుకాదని కేంద్రంవారు తెలియచేస్తూనే వున్నారు. అప్పుడు మేమొక ప్రతిపాదనకూడ పెట్టివున్నాము అదేమిటంటే ప్రస్తుతము దక్షిణ రైల్వేమండలములోనున్న విజయవాడ, గుంతకల్లు డివిజన్లు, సెంట్రల్ రైల్వేలో ఉన్న సికింద్రాబాద్, షోలాపూర్ డివిజన్లు సరిహద్దు సర్దుబాట్లతో సికింద్రాబాదు కేంద్రంగా ప్రత్యేక రైల్వేమండలం, మిడిల్ ఈస్ట్రన్ జోన్ ఏర్పాటుచేయుట రాష్ట్ర శ్రేయస్సేకాకుండా మొత్తం శ్రేయస్సు దృష్ట్యాకూడా అవసరమైనటువంటి విషయం. భారత ప్రభుత్వానికి నచ్చచెప్పగలమని అనుకుంటున్నాము. ఈ విషయమై భారత ప్రధాన మంత్రిగారికి, రైల్వేల మంత్రిగారికికూడ మన ముఖ్యమంత్రి ఈ మధ్యనే ఒక దీర్ఘమైనటువంటి లేఖ వ్రాసియున్నారు. ఇంతేకాకుండా మన పార్లమెంటు సభ్యులద్వారా కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పడానికి కూడ కొన్ని యేర్పాట్లు చేసినాము. కాబట్టి రాష్ట్రప్రభుత్వము సర్వవిధాల ప్రత్యేక రైల్వేమండలము కొరకు ప్రయత్నం చేస్తున్నది. ప్రయత్న లోపం ఏమాత్రంకూడ లేదని గౌరవ సభ్యులు నాగిరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. మన రాష్ట్రానికి మూడవ ప్రణాళికలో క్రొత్త రైల్వేలైనులు వేయించడం విషయంలోకూడ రాష్ట్రప్రభుత్వం తగు

ప్రయత్నములు చేస్తూనే ఉన్నారని తమకు నేను మనవిచేస్తున్నాను. ప్రప్రథమముగ మన రాష్ట్రంలో ఈ క్రింద ఉదహరించిన క్రొత్త రైల్వేలైనులు వేయవలెనని కేంద్రప్రభుత్వానికి మన ప్రభుత్వము వ్రాసినది అవి ఏమిటంటే— (1) ఒంగోలునుండి నాగార్జునసాగర్ ద్వారా హైదరాబాదుకు, అందుమీదట సిర్పూర్ కాగజ్‌నగర్‌కు బ్రాడ్ గేజ్. (2) రాయచూరునుండి శ్రీరామనగర్, నల్గొండ ద్వారా కొత్తగూడెంకు మీటర్ గేజ్. (3) కొత్తగూడెం నుండి భద్రాచలము ద్వారా విశాఖపట్టణానికి. (4) భద్రాచలం నుండి మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లా బెలెడిల్లాకు బ్రాడ్ గేజ్. (5) రామగుండంనుండి నిజామాబాదుకు బ్రాడ్ గేజ్ (6) నెల్లూరు నుండి మైదుకూరుకు. (7) నంద్యాల నుండి కడప, పీలేరు ద్వారా కాట్పాడికి. (8) మద్రాసు - హౌరా మార్గమును కాకినాడ ద్వారా త్రిప్పుటకు ధనాభావమువలన కేంద్రప్రభుత్వము పై నుదహరించిన మార్గములను తీసుకొనుటకు వీలులేకపోతే వీటిలో ముఖ్యముగ ఒంగోలునుండి నాగార్జునసాగర్, హైదరాబాదు, సిర్పూర్, కాగజ్‌నగర్ వరకు పోయే లైను సైనప్పటికి కొత్తగూడెం, భద్రాచలం ద్వారా విశాఖపట్టణమునకు పోయే మార్గం, భద్రాచలం నుండి బెలెడిల్లా వరకు పోయే మార్గాన్ని మూడవ ప్రణాళికలో అమలు జరుపవలెనని గట్టిగా వ్రాయడం జరిగింది మన రాష్ట్రములో ఇదివరకు ఏ రైలుమార్గం పైనా విద్యుచ్ఛక్తి లైను వేయబడనందువలన కనీసం ఈ క్రింది మార్గములకైనా విద్యుచ్ఛక్తిని విస్తరింప చేయవలెనని కేంద్రప్రభుత్వానికి వ్రాసియున్నాము. (1) విజయవాడ-వాల్తేరు సెక్షను, (2) హైదరాబాదు-వరంగల్ సెక్షను, (3) హైదరాబాదు-కర్నూలు సెక్షను. మనము పంపిన ప్రతిపాదనలలో కొన్నిటినైనా కేంద్రప్రభుత్వము ఆమోదిస్తుందని ఆశిస్తున్నాను వీటి విషయంలో కూడ మన ముఖ్యమంత్రిగారు భారత ప్రధానమంత్రిగారికి, రైల్వేల మంత్రిగారికి కూడ వ్రాశారు. ఈ పథకాలను గురించి సదరన్ స్టేట్ జోనల్ కౌన్సిల్ ద్వారా శిఫారసు చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. చిన్నతరహా రేవులను గురించికూడ నాగిరెడ్డిగారు ప్రస్తావన చేసినారు. చిన్నతరహా రేవుల అభివృద్ధికి మూడవ పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం 45 లక్షలు మాత్రమే కేటాయించింది మనరాష్ట్రంలో కోస్తా ప్రదేశం పెద్దదిగా ఉన్నది కాబట్టి వారు కేటాయించిన మొత్తం చాలదనిన్ని ఇంకా ఒక కోటి రూపాయలైనా కేటాయించవలసినదని వ్రాసియున్నాము. వారియొక్క జవాబు కొరకు నిరీక్షిస్తున్నాము. భవనాల నిర్మాణం విషయమై పూర్వపు మద్రాస్ రాష్ట్రంలో అనుసరించే specification పద్ధతిని అవలంబించి కొద్ది ధనంతో చౌకగా డిపార్ట్‌మెంటువారు నిర్మించడంలేదనే విషయాన్ని గురించి వారు చెప్పినారు. ఇప్పుడు ఒక కేంద్ర ప్రణాళికా సంఘమువారి

శిఫార్సులను అనుసరించి గ్రామములలో పాఠశాలలు, గ్రంథాలయాలు, వైద్యశాలలు మొదలగునవి చౌకగా specification ను అనుసరించి నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది దాని కనుగుణ్యంగానే సదరు భవనాల నిర్మాణం జరగడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలుపడానికి సంతోషిస్తున్నాను. ఫతేమైదాన్ స్టేడియమ్‌కు 1961-62 బడ్జెట్‌లో ఏమీ కేటాయించడం జరగలేదని చెప్పినారు ఈ స్టేడియమ్‌కు 1961-62 లోని Non-plan పథకాలక్రిం దేమీ కేటాయించకపోయినప్పటికీ కూడా Plan పథకాలక్రింద దానికై 10 లక్షలు కేటాయించడం జరిగింది తరువాత మంత్రుల నివాసాల్లో ఉన్న తోటలకు చాలా ఎక్కువ ఖర్చుచేస్తున్నారని నాగిరెడ్డిగారు చెప్పినారు. బహుశః వారు ఇంతవరకు చేసినటువంటి ఇతర విమర్శలకు నాకేమీ అభ్యంతరంలేదు అవి సూచనాత్మకంగాను నిర్మాణాత్మకంగాను ఉన్నాయి కాని మంత్రుల విషయం వచ్చేసరికి వారు చాలా తీవ్రంగా పోతున్నారు అయితే 45 వేల రూపాయలు ఖర్చుతో సంవత్సరంలో అందరు మంత్రుల ఇళ్ళ దగ్గర ఉన్నటువంటి తోటలయొక్క maintenance చేయడం అంత తప్పిదంగా వారు భావించేటట్లయితే వారి కొక సూచన చేస్తాను అధ్యక్షా, గతసంవత్సరం కూడా ఒక సందర్భంలో చేశాను. అదేమీ పెద్ద ఖర్చు కాదు. అది చాలా చిన్న ఖర్చు. ఇంకా చెప్పవలసివస్తే అసలు ఆ తోటలను మనం వేయనేలేదు ఆ తోటలన్నీ కూడా పూర్వం వేసినటువంటివి ఆ పూర్వం వేసినటువంటి తోటలను చచ్చిపోకుండా కాపాడడంకోసం, బ్రతికించడంకోసం చేసేటటువంటి ఆ పనిని కూడా మానివేసి ఆ తోటలను చంపివేయమని వారి ఉద్దేశ్యమైతే State కు గాని, మనకు గాని ఏ విధమైనటువంటి లాభదాయకమైన విషయము కాదు, అంత గౌరవప్రదమైనటువంటి విషయం కూడా కాదు. ఇతర దేశాలకు కూడ మన వాళ్లు వెళ్ళి చూస్తేకూడా కొంత మంచిదని నాకుఅనిపిస్తోంది. అధ్యక్షా, ఒక్కొక్క దేశానికి పోయి చూస్తే ముఖ్యంగా కమ్యూనిస్టు దేశాలకు వెళ్ళి చూస్తే- ఈ విషయం గతసంత్సరం బడ్జెట్ session లో నేను తమకు మనవి చేశాను- ఆ దేశాలకు పోతే అక్కడ కమ్యూనిస్టు Prime Minister ఉండేటటువంటి ఇల్లు కాని, ఇతర Ministers ఉండేటటువంటి ఇళ్ళు కాని, వాళ్ళ Secretaries, Deputy Secretaries ఉన్నటువంటి ఇళ్ళు కాని, Assistant Secretaries యొక్క ఇళ్ళను కాని చూస్తే, నేను ఒక Assistant Secretary ఇంటికి వెళ్ళినపుడు అక్కడ ఉన్నటువంటి lawns ను, అక్కడ ఉన్నటువంటి gardens చూచినాను బహుశః మన ప్రధానమంత్రి ఉన్నటువంటి నివాసము కూడా దానితో పోల్చడానికి కూడా వీలులేనంతటి contrast ను నేను చూచినాననేటటువంటి విషయం కూడా......

శ్రీ డి. నరసయ్య : అక్కడ ఒక కార్మికుడు నివసించేటటువంటి ఇల్లు కూడాను.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు : అదేమరి నేనూ చెప్తున్నాను అందు చేతను మనకు భావదారిద్ర్యం లాంటిది ఉండకూడదని నేను చెప్పుచున్నాను ఉన్నటువంటి దానిని నిలుపుకోవడంకోసమైనా మనం ప్రయత్నించాలని చెప్తున్నాను. అనేక దారిద్ర్యాలు మనకు ఉన్నాయి. భావదారిద్ర్యం ఉండవలసిన అవసరం లేదు అది 40 వేల రూపాయలు మాత్రమే. ఒక స్టేటుకు సంబంధించిన ఒక పన్నెండుగురో, పధ్నాలుగురో, పదిహేనుగురో మంత్రులకు సంబంధించనటువంటి ఇళ్ళయొక్క తోటలు, ఇదివరకెప్పుడో వేసినటువంటి వాటిని అవి చచ్చిపోకుండా కాపాడడానికిగాను 40 వేల రూపాయలు వాటిపై ఖర్చు పెడితే దానికి ఒక దీర్ఘమైనటువంటి ఉపన్యాసం ఘంటాపథమైనటువంటి ఉపన్యాసం చేసి house యొక్క సమయాన్నివారు వృధాచేసినారు. కంఠశోష అయినదని మాత్రమే నేను వారికి మనవిచేస్తున్నాను.

ఢిల్లీలో ఉన్న Hyderabad Guest House కు 132 వేలు ప్రతి సంవత్సరం maintenance కోసం ఖర్చుపెడుతున్నారని అన్నారు ఆ చెప్పేటప్పుడుకూడా దానిలో ఏమైనా తగ్గిస్తే బాగుంటుందని చెప్పితే బాగుంటుంది ఢిల్లీలో ఉన్న Hyderabad Guest House కు 132 వేలు రూపాయలు ఖర్చుపెట్టడం అనవసరమని, ఆ భవనములో ఉన్నవారి దగ్గర వసూలుచేసే చార్జీలు మామూలుకంటె చాలా అధికంగా ఉన్నాయని, దాన్ని గురించి దీర్ఘోపన్యాసం చేశారు అధ్యక్షా, ఢిల్లీలో ఉన్న Hyderabad House రెండు భాగాలుగా ఉన్నది. ఒకటి Hyderabad Palace, అంటే పూర్వపు హైదరాబాదు ప్రభుత్వం యొక్క Palace. రెండవది అతిథి గృహము. ఇది చాలా చిన్నది. దానికి ఈ మధ్యనే ఒక చిన్న extension కూడా కట్టినారు. Hyderabad Palace కేంద్రప్రభుత్వానికి lease కు ఇచ్చినారు. అందుకుగాను వారు మనకు సంవత్సరానికి లక్షా, 25 వేలు రూపాయలు డబ్బు ఇస్తున్నారు. ఈ మొత్తములో, agreement ప్రకారం, ఆ భవనాలకు, తోటలకు, furniture కు ఆ సిబ్బంది యొక్క జీతాలకు కలిపి లక్షా, వెయ్యిరూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతూఉన్నది. దానికి మించి ఖర్చుచేయడంలేదు. ఈ మొత్తము ఆస్తుల ఖరీదు ఒక కోటిరూపాయలకు పైగా ఉంటుందని అంచనగా నేను చెప్పగలను. ఇంత విలువగల ఆస్తిని సరియైన స్థితిలో ఉంచడానికి, ఆ రెండిటికి కలిపి, సాలుకు ఒక లక్ష రూపాయలు వెచ్చించడం అనేది ఒక పెద్ద విషయంకాదు ఇంకొక విషయం కూడా చెప్పారు. దాంట్లో ఉండడానికి చాలా పెద్ద అద్దెలు

ఉన్నాయి. శాసనసభ్యులు అక్కడ ఉండడానికి వీలులేకుండా ఉన్నదని అన్నారు. అది మంత్రులకే ఇవ్వాలనిగాని, సెక్రటరీలకే ఇవ్వాలనిగాని ఎక్కడలేదు శాసన సభ్యులు ఎవరైనా ఇక్కడ Chief Secretary నుంచి ఒక వుత్తరము తీసుకొని పోయినా లేక ఒక wire ఇప్పించినా, వారికి ఆ భవనంలో ఉండడానికి అనుమతి ఇస్తారు. మన రాష్ట్రములోవారే కాదు ఇతరరాష్ట్రాలవారుకూడ అక్కడ వచ్చి ఉంటున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, దాంట్లో మంత్రులు ఉంటున్నారేగాని, అది శాసనసభ్యులకు ఇవ్వడం లేదు. పోయినసారి Estimates Committee వారు గవర్నమెంటుపనిమీద వస్తున్నారని Chief Secretary గారికి Chief Engineer వ్రాశారు కాని వాళ్ళకు ఇవ్వడానికి వీలులేదని అన్నారు. అంతేకాదు Basic Education Committee వాళ్ళుకూడా వస్తున్నామని వాళ్ళు వ్రాస్తే, వాళ్ళకుకూడా ఇవ్వడానికి వీలులేదని అన్నారు. తరువాత అసెంబ్లీ మెంబర్సుకు కాదు, మంత్రులకుమాత్రం ఇస్తామని చెప్పారు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు చాలా పొరబాటండి అక్కడనే అనేక మంది అధికారులు ప్రభుత్వంయొక్క పనిమీద వెళ్ళి అప్పటికే accommodation ముగిసిపోయి ఉండి అప్పుడు కాళీలు ఉండి ఉండవు అందుచేత మీకు ఇవ్వమని చెప్పి ఉంటారు తప్ప సిద్ధాంతరీత్యా శాసనసభ్యులకు ఇవ్వకూడదు అనేటటువంటి rule లేదు. అయితే, నేను ఇంతకుముందు చెప్పినట్లు prior permission మాత్రం ఉండాలి. మన Chief Secretary గారు వ్రాస్తే తప్పకుండా permission ఇస్తున్నారు, accommodation ఉంటే...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మేమే కాకుండా, Department వారు కూడా వ్రాశారు రెండు వైపులనుంచి అడిగారు Basic Education Committee గురించి Education Committee వ్రాసింది

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అసలు Hyderabad Palace లో అయితే మమ్ములను కూడా ఉండనివ్వరు. Guest House లో బహుశా అప్పుడు వారికి ఇవ్వడానికి accommodation ఉండి ఉండదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అది ఇక్కడ ఉన్న ఆఫీసర్ల తప్పో ఏమో తెలియడంలేదు ఎందుకంటే అక్కడనుంచి వాళ్ళు అడుగుతున్నారు. ఈ విధంగా వీరికి accommodation ఇవ్వమంటున్నారు. ఇవ్వమంటారా అని వాళ్ళు అక్కడనుంచి వ్రాస్తేకూడా ఇక్కడనుంచి దానికి జవాబు లేదు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు . అదే మనవిచేశానండి Hyderabad Guest House చాలా చిన్నది ఇప్పుడే కొంత extension చేశారు అందు చేత ఇప్పుడు అందులో ఉండడానికి కొంత possibilities ఉన్నవి కాని మన ప్రభుత్వ అధికారులుగాని, మంత్రులుగాని ముందే అక్కడ ఉంటే, అటువంటి సమయంలో గనుక శాసనసభ్యులు ఎవరైనా అడిగితే లేదని చెప్పడం సహజ మైన విషయమే ఇంకొకటికూడా చెప్పారు, అక్కడ మన శక్తికి మించిన అద్దె ఉంటుందని కూడా చెప్పారు. అది పొరబాటు అక్కడ ఉన్నటువంటి Hotels అన్నిటికంటె కూడా ఆ Guest House లో అద్దె తక్కువగా ఉంటుంది అక్కడ అద్దె చాలా తక్కువగా ఉండడమే కాకుండా అక్కడ ఎన్నో సౌకర్యాలు ఉంటాయి అక్కడ ఉండడం ఎంతో సౌకర్యంగాను లాభ దాయకముగాకూడా ఉంటుంది దానికి సంబంధించిన figures ఇక్కడలేవు. కాని అక్కడ 5, 6 రూపాయలకంటె హెచ్చు అద్దె లేదని మాత్రం నేను చెప్పగలను Accommodation లేకపోతే అది వేరే విషయం. ఉంటేమట్టుకు ఎంతో చౌకగా అక్కడ ఉండేదానికి అవకాశమున్నది దానికి ఎట్టి సందేహం కూడా లేదు Accommodation ఉంటే మట్టుకు 'మీరు మంత్రులుకారు. కార్యదర్శులు కారు' అనే కారణంచేత ఇవ్వకూడదు అనేదిలేదు. ఈ statement నావద్ద తీసుకొంటే accommodation ఇచ్చేటట్లు నేను చేస్తానని మనవి చేస్తున్నాను,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . ఒక information ఇస్తున్నాను అక్కడ కాళీగా ఉన్న గదులు వారికి ఇవ్వకుండా, ఇతరులు ఎవరో వస్తే వారికి ఇచ్చారండి.

మిస్టర్ స్పీకర్ : అదివరకే ఇచ్చారేమో- వారికి accommodation..

శ్రీ ఏ. సత్యనారాయణరాజు . నేను అది accept చేయడం లేదండి. అదివరకే వాళ్లు arrange చేసుకొనిఉంటారు ముందుగా వ్రాసుకొని...

మిస్టర్ స్పీకర్ . అవును, సగం తెలుసుకొని లాభంలేదు బెజవాడ Guest House లో నాకు కూడా స్థలం దొరకదు ముందుగా వ్రాయకపోతే మంత్రులో, ఎవరో అప్పటికే occupy చేసుకొనిఉంటారు అట్లాగే అక్కడ కూడా జరిగిఉంటుంది

శ్రీ కె సుబ్బారావు : అధ్యక్షా, బ్రిటిషు రాణిగారు అక్కడికి వచ్చినప్పుడే ఈ కమిటీవారు అంతా కూడా పోయినారండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, వారికి రాణిగారు ఏ తారీఖున వచ్చారో కూడా జ్ఞాపకం లేదండి. ఒక కమిటీ రాణిగారు వచ్చినపుడు వెళ్లింది, ఇంకొక కమిటీ రాణీగారు రానప్పుడు వెళ్లింది

మిస్టర్ స్పీకర్ : ఏమైనప్పటికి, ఇంకొకరికి ఇచ్చి మీకు ఇవ్వకపోతే తప్పు కాని అదివరకే **fix up** అయిఉంటే లాభం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. అసలు ఇక్కడనుంచి కాగితం కదలదండి, వాళ్లేమో ఇక్కడ నుంచి మాకేమి రాలేదు, మమ్ముల నేమి చేయమంటారని అంటారు ఆ Public Relation Officer ఇక్కడికి telegram ఇచ్చారండి, ఈవిధంగా వీళ్లేమో ఇక్కడికి వస్తామని అంటున్నారు. మమ్ములను arrange చేయమంటారా ఏమిటి అని కాని ఇక్కడ నుంచి జవాబుపోదు.

శ్రీ ఏ. సత్యనారాయణరాజు : సరే కాగితాలు కదలేటట్లు చేద్దాములెండి. నేను గట్టిగా ఈవిషయంలో చెప్పుతాను అధ్యక్షా, నేను ఒక చిన్న సవరణ తీసుక రావలసియున్నది ఈ బడ్జెట్ పుస్తకాలలో ఉదహరించిన అంకెల కూడికలో లోపమువల్ల ఒక చిన్న పొరబాటు జరిగింది 1,00,320 కి బదులు 1,32,000 అని పడింది ఆ పొరబాటు మనం దిద్దుకోవలసిన అవసరం ఉన్నది. హైదరాబాదు-నాగార్జునసాగర్ తారు రోడ్డుకును, నాగార్జునసాగర్-గుంటూరు తారు రోడ్డుకును వాటి నిర్మాణంలో ఎక్కువ వ్యత్యాసం ఎందుకు ఉన్నదో తెలియజేయమని చెప్పారు. ఈ విషయం నేను అకస్మాత్తుగా చెప్పడానికి వీలులేదు మీరు దీనిని ప్రశ్న రూపములో అడిగినప్పుడు, దానికి information తెప్పించి తెలియజేస్తాను గ్రామ రహదార్ల అభివృద్ధి పథకాల క్రింద జరుగు పనుల యొక్క అంచనాలు చిన్న మొత్తాలలో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వానికి పంపడంవల్ల ఈ జాప్యం కలుగుతున్నది కాబట్టి అట్లా వారికి పంపకుండానే పని సాగించాలనేటటువంటి విషయం వారు చెప్పారు. ఈ విషయం చిన్నదిగా కన్పడినప్పటికినీ, చాలా పెద్ద సమస్య ఇందులో 'involve' అయి ఉన్నది కేంద్ర ప్రభుత్వానికి అసలు పంపనక్కరలేకుండానే ఇక్కడ మనం ఏదో అధినివేశ స్వాతంత్ర్యాన్ని ప్రయోగించుకోవాలి అనేటటువంటి విధంగా వారు చెపితే అది సాధ్యమయ్యేటటువంటిది కాదు కేంద్ర ప్రభుత్వము యొక్క ఆమోదము లేకుండాచేయడానికి వీలులేనటువంటి పనులు ఈ ప్రభుత్వంమట్టుకు చేయదు, అటువంటి కార్యకలాపాలలోకి దిగదండి

శ్రీ ఎం. నాగిరెడ్డి : ఇప్పుడు ఒక రోడ్డు 4, 5 వేల రూపాయలతో వేయాలంటే కూడా కేంద్ర ప్రభుత్వం ఆ రోడ్డును మంజూరు చేయవలసి

యున్నది. మన రాష్ట్రానికి కొంత allotment ఇస్తే, ఆ allotment లో రాష్ట్రంలో ఫలానా రోడ్డుకు ఖర్చుపెడతామంటే సరిపోతుంది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు అందుకోసమే మనవి చేస్తున్నాను ఈ పథకంలో 50 per cent కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసి ఉంటె 'మీరు అక్కర లేదు, మేము చేసుకొంటామని' చెప్పడం సరియైనటువంటి ప్రయోజకత్వం కాదు గూడూరువద్ద వంతెన మరియు diversion road వరదలవల్ల నష్టపడి పోయినాయి. ఆ రైల్వే వంతెనకు 30 వెంట్లు ఉండగా, రోడ్డు బ్రిడ్జికి 7 వెంట్లు మాత్రమే కట్టినందువల్ల వరద నీరు ప్రవేశించినందువల్ల వంతెన దెబ్బతినిందని చెప్పారు వంతెనయొక్క వెంట్లు కేంద్రప్రభుత్వంవారి అనుమతిని అనుసరించి నిర్మించబడినాయి. 1960 నవంబరులో విపరీతమైన వర్షాలవల్ల వంతెనకు ఎగువ భాగములో ఉన్న చెరువులు అన్నీ గండ్లుపడి నీరు వంతెనలోకి ప్రవేశించడం వల్ల గరిష్ట వరదమట్టముకంటె ఎక్కువ నీరు ప్రవేశించినందువలన వంతెనకు ఏమి నష్టం వాటిల్లకపోయినా, ఆ వంతెనయొక్క approach roads కు గండ్లు పడినాయి కొంతవరకు వాటికి మరమ్మతులు జరిగినాయి. అయితే నాగిరెడ్డి గారు ఎన్నోసార్లు వరదలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి గదా. అట్లాంటప్పుడు ఈ విధమైన వరదలు రావచ్చునని ఊహించుకొని ఒక నిర్మాణం చేసి ఉంటాంగదా అని చెప్పారు. ఆ విషయాలన్నిటిలోకూడా కేంద్రప్రభుత్వము వారి సలహాలు పొందే, ఇంజనీర్ల సలహాలు పొందే చేస్తున్నామంటే, ఏదైనా ఒక అనన్యసామాన్యమైనటువంటి పరిస్థితి ఎప్పుడైనా వస్తుందనుకోండి, అప్పుడు రోడ్లు కొట్టుకుపోతాయి, చెట్లు కొట్టుకుపోతాయి, పెద్ద పెద్ద భవనాలు కూలి పోతాయి మరి భవనాలు కూలిపోవాలని కట్టుకోరు కదా. అన్నీ చేసిన తరువాత విపరీతమైన పరిస్థితి వస్తే, అది పడిపోకుండా ఉండే విధంగా నీవు కట్టుకోలేదని చెప్పితే, అది ఆచరణసాధ్యమైనటువంటి విషయం కాదు. కనుక ఈ విధమైనటువంటి విమర్శలు న్యాయసమ్మతమైనటువంటివి కావు. గూడూరు దగ్గర జరిగినట్లుగానే కురుచేడు రోడ్డుమీద ఉన్న వంతెన కూడా దెబ్బతిన్నది. ఈ వంతెన నిర్మాణానికిగాను 1950-51 సంవత్సరంలో 20,200 రూపాయలు మంజూరుచేసినారు. దాని నిర్మాణం 1956 లో జరిగింది. 1956 నవంబరులో అధిక వర్షపాతంవల్ల ఎగువభాగములో ఉన్న చెరువులకు గండ్లుపడి వరద నీరు వంతెనగుండా ప్రవహించినందున వంతెన దెబ్బతిన్నది

దీనిని పునర్నిర్మాణము చేయుటకు రు. 20,500 అంచనా వేయబడింది. కేంద్రప్రభుత్వం యొక్క అనుమతి ఇటీవల వచ్చింది పని త్వరలోనే ప్రారంభిస్తున్నామని మనవి చేస్తున్నాను

బెజవాడ మెకానికల్ డివిజన్‌లో పనిచేస్తున్న ఇంజనీర్లు సరిగా పని చేయుటలేదని, ఎక్కువకాలము హైదరాబాదులో ఉంటున్నారని పై అధికారులు వారిమీద చర్య తీసుకొనుట లేదనే విషయాలు చెప్పారు. ప్రత్యేకంగా కొందరి అధికార్లపైన వారి పేర్లుకూడ పెట్టి ప్రతిపక్షసభ్యులు ఇక్కడ విమర్శ చేశారు, చాల తీక్షణమైన భాష ఉపయోగించారు. వాస్తవంగా నేను అప్పుడే అభ్యంతరం తెలుపుదా మనుకొన్నాను గాని సాధారణంగా ఇతరులు మాట్లాడుతుంటే interrupt చేసే అలవాటు మంచిది కాదని ఊరుకొన్నాను. ఆ అధికారులు తిరిగి ఇక్కడ ఎట్టి సమాధానము చెప్పుకొనుటకు వీలులేనిచోట, వారిని పేర్లుపెట్టి తీవ్రమైన భాష ఉపయోగించుట మంచిది కాదు ఈ విషయంమీద నేను అకస్మాత్తుగా ఏమీ చెప్పలేను. ఆ అధికారి పేరు చెప్పటం సంభవించింది గనుక, అది న్యాయమైనప్పటికీ, కానప్పటికీ గౌరవ సభ్యులు అటువంటి complaints చేయదలచుకుంటే ఒక న్యాయమైన మార్గం ఉన్నది. ఫలాని అధికారి ఈ విధంగా చేస్తున్నాడని, దారుణమైనవని ఏ విషయాలైతే ఇక్కడ మెంబర్లు ఉదహరించారో వాటిని మాకు వ్రాసియుంటే, దానిమీద మేము చర్య తీసుకొనకపోతే అప్పుడు ఇక్కడ మామీద విమర్శ చేయవచ్చును. "ఒక అధికారి విషయం వ్రాసినప్పటికీ దానిమీద చర్య తీసుకొనలేదని" మా మీద ఇక్కడ విమర్శ చేస్తే బాగుండేది. ఆ విధంగా చేయకుండ ఇక్కడ ఒక అధికారి తనయొక్క విషయాలు చెప్పుకొనుటకు వీలు లేనప్పుడు, ఆయన పేరు ఇక్కడ చెప్పి విమర్శ చేయుట న్యాయసమ్మతం కాదు. అయినప్పటికీ ఆ విషయము ఇక్కడ తెచ్చారు గనుక, దానికి సంబంధించిన విషయాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకొంటాను.

కొందరు గౌరవసభ్యులు హైవేస్ పనివారల సర్వీసు పరిస్థితుల గురించి ప్రస్తావించారు హైవేస్ డిపార్టుమెంటులో పనిచేయు కార్మికులు, కూలీలు, డ్రైవర్లు, క్లీనర్లుకు హనుమంతరావు కమిటీ రిపోర్టుగాని, రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన Pay Committee Report గాని వర్తించదు. పైన ఉదహరించిన తరగతులవారికి కొంత relief ఇచ్చుటకు చీఫ్ ఇంజనీరు ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఇవి పరిశీలనలో ఉండగా Minimum Wages Act క్రింద ఇదివరకు ఏర్పాటు చేయబడిన కమిటీ సిఫార్సులు ప్రభుత్వం 11-2-61 తేదీన ఆమోదించింది. ఆ కమిటీ సిఫార్సులు డిపార్టుమెంటు అమలుపరుస్తోంది. ఈ కమిటీ సిపార్సుచేసిన వేతనాలు తక్కువగా ఉన్నవని సభ్యులు విమర్శ చేశారు. ప్రతి పనివానికి నెలకు రు. 50 లు వేతనానికి తక్కువలేకుండ చెల్లించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆ కమిటీవారు రాష్ట్ర

ప్రభుత్వానికి సిఫార్సు చేయుట జరిగింది. ఇటీవల, ప్రభుత్వం వాటిని అమలు జరపాలని నిర్ణయంచేసింది. ఇంకా కొంతకాలం చూసిన తరువాత గాని పునః పరిశీలించుటకు తరుణంలేదు.

హైవేస్ వర్క్‌షాపులో పనిచేసే కార్మికులకు హనుమంతరావు కమిటీ సిఫార్సులు వర్తింపజేయుటగురించి, ప్రతిపాదనలు చీఫ్ ఇంజనీరు ప్రభుత్వానికి పంపారు. పరిశీలనలో ఉన్నది సానుభూతితో పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను సాధ్యమైనంత త్వరలో యీ విషయం గురించి ఉత్తర్వులు జారీ చేయుటకు ప్రయత్నాలుచేస్తున్నాము. హైవేస్ మేస్త్రీలు, కూలీలు, డ్రైవర్సు వగైరాలను ఖాయంచేయాలని కోరారు హైవేస్ మేస్త్రీలకు సంబంధించినంత వరకు వారి సర్వీసెస్ రాష్ట్రీయం చేస్తూ యిదివరకు ఉత్తర్వులు జారీచేయుట జరిగింది. మేస్త్రీలకు సంబంధించినంతవరకు ప్రభుత్వ ఉత్తర్వులు అమలుజరపటానికి స్థానిక అధికారులు తగు చర్యలు తీసుకొంటున్నారు. మేస్త్రీలకు ప్రావిడెంటుఫండుగురించి, వారికి ఫారములు సప్లయిచేయవలసినదిగా చీఫ్ఇంజనీరు స్థానిక అధికారులకు ఆదేశాలు పంపారు తదనుగుణంగా వారు చర్య తీసుకొంటారని నమ్ముతున్నాను. టెక్నికల్‌గా యోగ్యతపొందిన మేస్త్రీల విషయమై యీ ప్రతిపాదన యింకా పరిశీలనలో ఉన్నది. పరిశీలన చేసినతరువాతగాని నిర్ణయం తీసుకొనుట సాధ్యంకాదు.

డ్రైవర్స్, క్లీనర్సును వారు పనిచేసే sub-division దాటి బదిలీ చేయు విషయం ప్రస్తావించారు. సాధారణంగా ఆ డివిజన్‌దాటి బదిలీచేయుట జరగదు. ప్రత్యేక కారణాలు ఉంటేతప్ప బదిలీచేయరు.

తెలంగాణా ప్రాంతంలో హైవేస్ యూనియన్‌ను, విద్యుచ్ఛక్తి యూనియన్ మాదిరిగా గుర్తించలేదని విమర్శించారు. ఈ విషయమై చీఫ్ ఇంజనీరుతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవి. పరిశీలించిన తరువాత త్వరలో చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

రైల్వే డిపార్టుమెంటులో అమలులో ఉన్నట్లుగా హైవేసులో coolies మీద కొన్ని మైళ్ళదూరం రోడ్లుసరైనస్థితిలో ఉంచవలసినబాధ్యత ఉంచరాదా అని చెప్పినారు. ఇది ఇదివరకే అమలులో ఉన్నదని మనవిచేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో ఉన్న boy-cooly విధానం రద్దుచేయాలని చెప్పారు. ఇదివరకే రద్దుచేయుట జరిగింది.

కె. వెంటయ్య sprayman గా పశ్చిమ గోదావరి జిల్లాలో పనిచేయుచు చచ్చిపోగా ఆయన భార్యకు రావలసిన గ్రాట్యుయిటీ ఇంతవరకు చెల్లించలేదని

విమర్శచేశారు. చనిపోయినవారి ఆస్తిపాస్తుల విషయమై రెవిన్యూ డిపార్టు మెంటునుంచి సమాధానం రావలసియుండె. ఆ సమాధానం రాగానే gratuity చెల్లించబడుతుంది. ఇందులో ఆలస్యం జరిగినట్లు నేనుకూడ feel చేస్తున్నాను రెవిన్యూ డిపార్టుమెంటునుంచి రిపోర్టురావటం ఆలస్యం అయివుంటుంది. త్వరిత గతిని చేసేట్లు చర్యతీసుకొంటాము.

ఎమ్. వెంకటేశ్వరరావు, foreman గా బెజవాడ మెకానికల్ డివిజన్‌లో పనిచేసి పింఛను పుచ్చుకొనినా ఆయన కాంగ్రెసు వాడవుట బట్టి, కాల పరిమితి దాటినా రిటైర్ చేయించలేదని, extend చేస్తున్నారని అన్నారు. మెకానిక్ సర్టిఫికేటు ప్రకారం ఆయన వయస్సు 52 సంవత్సరాలు దాటలేదు. రిటైర్‌మెంట్ కాలపరిమితి 55 సంవత్సరాలు. అందువల్ల ఆయనను రిటైర్ చేయటానికి వీలులేదు. ఆయన కాంగ్రెసు పార్టీవాడు అనే నెపంమీద ఉద్యోగములో ఉంచలేదని మనవి చేస్తున్నాను.

ఈ జవాబులదృష్ట్యా గౌరవసభ్యులు ఇచ్చిన కోత తీర్మానాలు ఉపసంహరించుకొంటారని నేను కోరిన డిమాండుకు ఆమోదం తెలియజేస్తారని మనవి చేస్తూ, అనుకొన్నదానికంటే ఎక్కువకాలము నేను తీసుకొనినా తాము వప్పుకొని యీ చర్చను నడిపించినందుకు ధన్యవాదములు సమర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 8,71,46,200 for Civil works by Re. 1

(To impress upon the Government to allot Rs. 3 crores more for the year 1961-62.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 8,71,46,200 for Civil works by Rs. 100

(ప్రైవేట్ ఎంప్లాయీస్ మరియు గ్యాంగు కూలీలకు పేకమిటీ స్కేల్స్ వర్తింపచేయనందులకు చర్చించుటకుగాను)

To reduce the allotment of Rs. 8,71,46,200 for Civil works by Rs. 100

(ప్రైవేట్ ఎంప్లాయీస్ మరియు గ్యాంగు కూలీలకు హనుమంతరావు కమిటీ సిఫారసు వర్తింపచేయనందులకు చర్చించుటకుగాను)

To reduce the allotment of Rs. 8,71,46,200 for Civil works by Rs. 100

(గ్యాంగుకూలీలు మరణించినవారలకు సర్వీసు గ్రాట్యుయిటీ యివ్వాలని ప్రభుత్వ ఆజ్ఞలను సంవత్సరాలుగ పెండింగులో పెట్టు పద్ధతిని చర్చించుటకుగాను)

To reduce the allotment of Rs. 8,71,46,200 for Civil works by Rs 100

(బాయ్‌కూలీ విధానమును రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని యిప్పటికీ అంతటా అమలు జరుపకపోవటం గురించి చర్చించుటకుగాను)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,82,76,200 for Capital Outlay on Civil works by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు బైపాస్‌రోడ్డును యింతవరకు ప్రారంభించక జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 4,82,76,200 for Capital Outlay on Civil works by Rs. 100

(నెల్లూరుజిల్లా, గూడూరు బైపాస్‌రోడ్డు, దాని బ్రిడ్జెస్ యీ మధ్యన వచ్చిన వెల్లువకు పడిపోయిన దుస్థితిని గూర్చి చర్చించుటకుగాను)

To reduce the allotment of Rs. 4,82,76,200 for Capital Outlay on Civil works by Rs. 100

(To urge on Government not to delay the construction of quarters to all the N. G. Os.)

To reduce the allotment of Rs. 4,82,76,200 for Capital Outlay on Civil works by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా తురిమెళ్ళ రోడ్డును పూర్తిచేయించక ఆలస్యము చేయుచున్నందుకు)

To reduce the allotment of Rs. 4,82,76,200 for Capital Outlay on Civil works by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా పెదపుత్తేరు రోడ్డును పూర్తిచేయుటలో జాప్యము జరుగుచున్నందుకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 8,71,46,200 under Demand No. XXVII - Civil Works."

The motion was adopted and the Grant made.

Mr. Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 4,82,76,200 under Demand No. XLIV—Capital Outlay on Civil Works"

The motion was adopted and the Grant made.

DEMAND No. XXVIII-Electricity—Rs. 7,05,83,800

Sri A. Satyanarayana Raju : Sir, On the recommendation of the Governor, I beg to move that the Government be granted a sum not exceeding Rs. 7,05,83,800 under Demand No. XXVIII-Electricity"

Mr. Speaker : Motion moved.

DEMAND No. XLV - Capital Outlay on Electricity Schemes—Rs. 9,56,48,300

Sri A Satyanarayana Raju : Sir on the recommendation of the Governor, I beg to move that the the Government be granted a sum not exceeding Rs. 9,56,48,300 under Demand No. XLV-Capital Outlay on Electricity Schemes".

Mr. Speaker : Motion moved.

Sri P. Rajagopal Naidu. Sir I beg to move:

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For the failure of the Government to get more grants from the Central Government for Rural electrification.)

To reduce the allotment of Rs. 7.05,83,800 for Electricity by Rs. 100

(To criticise the Government for not allotting funds for rural Electrification as per the number of irrigation wells in the districts.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For not revising tariffs prevailing in Andhra and Telangana areas.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For not exempting minimum charges and unconnected minimum charges in famine affected areas as in the case of Madras State.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For not reducing the remunerative maximum from 10 per cent to 8 per cent in famine affected areas.)

Mr. Speaker : Motions moved.

Sri G. Yellamanda Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(రాష్ట్రములో వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటంలో ప్రత్యేక ప్రాముఖ్యత యివ్వనందుకు, వ్యవసాయమునకు తగిన ప్రాముఖ్యత నిచ్చి విద్యుచ్ఛక్తి సప్లయిచేయనందుకు)

Mr. Speaker : Motion moved.

Sri Besetti Appa Rao: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For not giving enough allotment for rural electrification for irrigation purposes.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For not giving electricity to Nulipeta, Thotada, Thanganampudi villages in Anakapalli Taluk, Vizag District though the survey was made two years back.)

Mr. Speaker : Motion moved.

Sri B. Sankarayya : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటులో పనిచేయు బిల్లుకలెక్టర్లకు కొత్తస్కేలు 1-8-58 నుండి అమలుపరచకుండా జి. ఓ యం. ఎస్. నెంబరు 2020 తేదీ 18-8-60 ప్రకారం 18-8-60 నుండి అమలుపరుచుతామని చెప్పుచున్న ప్రభుత్వ విధానమును గురించి)

Mr. Speaker: Motion moved.

Sri Baswa Maniah : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Re 1

(To express that the electricity is not being supplied to the R. I. Headquarters at Andole taluq Medak district.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Re. 1

(To express that the Electricity is not being supplied for agricultural purposes to villages of Andole taluk, Medak district.)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Re. 1

(To express that there is delay in the department to give replies to the petitions submitted by the public.)

Mr. Speaker: Motions moved.

Sri B. Sankarayya: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(నెల్లూరు జిల్లా, దర్శి, పొదిలి పట్టణాలకు మాచ్ ఖండ్ విద్యుచ్ఛక్తి దాదాపు మూడు సంవత్సరాల క్రితమే యిచ్చినప్పటికి, మోటబావుల వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయనందుకు, పొదిలి నుండి మచ్ ఖండ్ విద్యుచ్ఛక్తి కనిగిరికి సప్లయి చేయనందుకు)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా నడికూడె పంచాయితీ నుండి ప్రపోజల్స్ వెళ్లి, చాలాకాలం అయినప్పటికి యింతవరకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు మంజూరు ఆర్డర్లు రానందులకు)

Mr. Speaker · Motions moved.

Sri Md Tahseel: Sri, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా కూనవరం గ్రామస్తులకు ఎలక్ట్రిసిటీ యిచ్చి, వారి అభివృద్ధికి తోడ్పడనందుకు)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా దుమ్ముగూడెం గ్రామమునకు ఎలక్ట్రిసిటీ యివ్వనందుకు)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(ఖమ్మం జిల్లా వెంకటాపురం తాలూకా చర్ల గ్రామమునకు విద్యుచ్ఛక్తి యిచ్చి వ్యవసాయమును అభివృద్ధిపరచలేకపోతున్నందుకు)

Mr. Speaker : Motions moved.

Sri. B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా కాటేగుంటపాడు గ్రామములో విద్యుచ్ఛక్తి స్కీము కన్‌స్ట్రక్షన్‌లో సరైన వైర్ వుపయోగించక, ట్రాన్స్ ఫార్మర్స్ సరైన స్థలములో ఏర్పరచనందున రైతులు చాల నష్టపోయి ప్రభుత్వానికి అర్జీలిచ్చినా— యింతవరకు సదరు లైనును సరిచేయుపని ప్రారంభించనందుకు)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(నెల్లూరు జిల్లా 1960-61 బడ్జటు కేటాయింపు వున్న విద్యుచ్ఛక్తి స్కీములు పూర్తిగా కన్‌స్ట్రక్షన్ చేయుటకు తగిన శ్రద్ధ తీసుకోనందులకు)

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(ముందు శాంక్షన్ కాబడిన విద్యుచ్ఛక్తి స్కీములు ప్రయారిటీ ప్రకారం అమలుపరుపక పక్షపాతముతో అమలుజరుపే పద్ధతికి అసమ్మతి తెలియ చేయుటకు)

Mr. Speaker : Motions moved.

Sri. K. Ramachandra Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 9,56,48,300 for Capital Outlay on Electricity schemes by Rs. 100

(నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా పట్టణానికి నేటివరకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయక, మరియు రామన్నపేట తాలూకా గ్రామాలలో ఒకక్కదానికి గూడ విద్యుచ్ఛక్తి యివ్వనందులకు)

To reduce the allotment of Rs. 9,56,48,300 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(వరంగల్లు జిల్లా జనగాం తాలూకా కేంద్రములో విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్ నిర్మించుటలో జాగుచేస్తున్నందుకు)

Mr. Speaker : Motions moved.

(Sri P. Rajgopal Naidu in the Chair)

*శ్రీ యస్. కాశిరెడ్డి (పొదిలి) అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వ విధాన వివరణ నోట్‌ను చదివాను. ఇది చూడబోతే నానాటికి తీసికట్టుగా తయారైనది విద్యుచ్ఛక్తి యొక్క ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తిస్తున్నదని మంత్రిగారు గత బడ్జెట్ సెషన్‌లో చెప్పటం జరిగింది కాని ప్రభుత్వం ఇచ్చిన వివరణ చూస్తే విద్యుచ్ఛక్తికి ఏమాత్రం ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇచ్చినట్లు లేదు. విద్యుచ్ఛక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించటములో చాలా ప్రధానమైన పాత్ర వహిస్తుంది. పంచాయితీలు ప్లస్ విద్యుచక్తి ఈజ్ ఈక్వల్ టు సోషలిజమ్ అని చెప్పవచ్చును అని ఇటీవల నెహ్రూగారు అన్నారు. సోషలిజమ్ ప్లస్ ఎలక్ట్రిసిటీ ఈజ్ ఈక్వల్ టు కమ్యూనిజమ్ అని లెనిన్‌గారు చెప్పారు. దేశం పారిశ్రామికంగా, వ్యావసాయికంగా అభివృద్ధి కావటానికి విద్యుచ్ఛక్తి చాలా ప్రధానమైనది రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయినది; మూడవ పంచవర్ష ప్రణాళికలో మనం ప్రవేశిస్తున్నాము. ఈ సందర్భంలో మనం కేటాయించిన మొత్తాలు సక్రమంగా ఉన్నవా ? అవి సక్రమంగా ఉత్పత్తి, అభివృద్ధి చేయటానికి ఉపయోగ

పడుతున్నవా ? అన్నది చూస్తే అవి సక్రమంగా ఉపయోగపడటంలేదని స్పష్టమవుతుంది. దీనికి కారణము, ప్రభుత్వ విధానములో, ప్రభుత్వ పాలసీలో ఏదో లోపము ఉన్నది. ప్రభుత్వ విధానము లోపభూయిష్ఠంగా ఉన్నదనిమాత్రం చెప్పకతప్పదు. మంత్రిగారికి అవసరమైన విషయం వచ్చినపుడు సోవియట్ యూనియన్ ఉదాహరణకూడ చెబుతారు. కాని మన దేశంలోని ఇతర రాష్ట్రాలతో, మన ప్రక్క రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోల్చకూడదు అంటారు మద్రాసు రాష్ట్రం ఎంత అభివృద్ధి పొందిందో చూడండంటే—అది 50 సంవత్సరాలనుండి అభివృద్ధి చెందిందంటున్నారు. మనకున్న అవసరములేమిటి ? మనకున్న అవకాశాలేమిటి ? మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రధానమైన విషయము. ప్రక్క రాష్ట్రాలతోపాటు మనంకూడ ముందుకు పోవటానికి అవసరమైన దృక్పథం అవలంబించవలసి ఉంటుంది రెండవ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి కేటాయించింది 35 కోట్లు మాత్రమే. మద్రాసు రాష్ట్రంలో కేటాయించింది 53 కోట్ల రూపాయలైనప్పటికీ, 75 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అక్కడ రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు పర్ కేపిటా 60 యూనిట్సుపైగా కన్‌సమ్‌షన్ ఉంటే, మనకు పర్ కేపిటా కన్‌సంప్షన్ 15 యూనిట్స్ కూడలేదు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ప్రక్క రాష్ట్రాలతో పోల్చుకొన్నప్పుడు, కేవలం ఒక్క సమస్యలో పోల్చుకొంటే ప్రయోజనంలేదు. ప్రక్క రాష్ట్రంలో ఇవాళ నాగార్జునసాగర్ నిర్మాణం లేదుగా, 50 లక్షలు ఆ ప్రాజెక్టులో పోసే సమస్య అక్కడ లేదుగా, అందుచేత మొత్తం అయిటమ్సు తీసుకొని, మొత్తం అయిన ఎక్స్‌పెండిచర్ తీసుకోండి. మూడు పంచవర్ష ప్రణాళికలలో కేటాయించిన 305 కోట్లు తీసుకోండి. అందులో వేటికి ఎంత డబ్బు ఖర్చుపెడితే సరిపోతుంతో చెప్పండి. ఏవేవి తగ్గించి, వేటికి హెచ్చుఖర్చు పెట్టాలో చెప్పండి. ఆ విధంగా నిర్మాణాత్మకమైన సూచనలు చేయవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. అప్పుడే చర్చ ఎక్కువఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ యస్. కాశిరెడ్డి : మనం దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి, దేనికి ఇవ్వకూడదు అన్నది పరిశీలన చేయటం అవసరమే. ఏ డిమాండ్ వచ్చినపుడు ఆ డిమాండ్‌కే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపక్షంవారు అంటారు అని మంత్రిగారు అన్నారు. మంత్రులు ఏ డిమాండ్ వచ్చినపుడు ఆ డిమాండ్‌నే సమర్థిస్తూ ఉంటారు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : కేవలం ప్రతిపక్షంవారేనని అనలేదు. మా పక్షంవారుకూడ అంటారని అన్నాను.

శ్రీ యస్ కాశిరెడ్డి దేశంలో ఉన్న దరిద్ర్యాన్ని తొలగించి, ప్రజల ఆదాయం పెంచటానికి ప్రయత్నం చేయాలి. మనది వ్యావసాయక దేశం కాబట్టి వ్యవసాయాన్ని అభివృద్ధిచేయటం మన ప్రథమ కర్తవ్యము దాంతోపాటు పరిశ్రమలనుకూడ అభివృద్ధి చేయాలి పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా, వ్యవసాయము అభివృద్ధి కావాలన్నా, విద్యుచ్ఛక్తి ప్రధానమైన పాత్ర వహిస్తుంది అన్నది నిర్వివాదాంశము అటువంటి విద్యుచ్ఛక్తికి మన ప్రభుత్వం 35 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు మన ప్రక్కన ఉన్న రాష్ట్రం; కేటాయించిన దానికంటె అదనంగా 23 కోట్లు విద్యుచ్ఛక్తిపై ఖర్చుపెడుతున్నప్పుడు మనంచాలా తక్కువ మాత్రమే ఖర్చు పెడుతున్నాం రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు 5లక్షల 71 వేల కిలోవాట్స్ మద్రాసు రాష్ట్రంలో ఉత్పాదకశక్తి అయితే మనకు 2 లక్షల 24 వేలు మాత్రమే ఉన్నది మద్రాసు రాష్ట్రములో 18 వేల గ్రామాలలో 15 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి వస్తే, మన రాష్ట్రములో రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు మొత్తం మనకున్న 20 వేల 63 గ్రామాలలో, 15 వందల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి అందినట్లు నా దగ్గరఉన్న లెక్కలనుబట్టి తెలుస్తున్నది రెండవ ప్రణాళికలో 1960-61 లో 400 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇస్తామన్నారు. 1960 డిశంబరు నాటికి 200 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చారు. మిగతా మూడు నెలలో ఆ మిగిలిన 200 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయవలసి ఉంటుంది. కాని ఆ విధంగా ఆ మిగిలిన 200 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేసినట్లు కనుపించదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో అనుకొన్నంతవరకైనా విద్యుచ్ఛక్తి సప్లయి పథకాలు అమలుజరిగినవా అంటే లేదు. ఇంకా కొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి రావలసి ఉన్నది అనేది మనకందరికీ బాగా అర్థమయ్యే విషయమే.

మన రాష్ట్రంలో మూడు మిలియన్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. నాలుగువేల మిలియన్ల బొగ్గు ఉత్పత్తి కాగల అవకాశాలు ఉన్నాయి. ఇలాంటివి ఉన్నప్పుడు సమిష్టి హైడ్రో ఎలక్ట్రిక్ కేంద్రాలు నిర్మించడానికి చాల అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికి 5.5% ఉత్పాదకశక్తి ఉన్నది. ఇది చాల తక్కువగా ఉన్నదని మంత్రిగారే అంగీకరించారు. నిన్న ముఖ్యమంత్రిగారు చెపుతూ పరిశ్రమలకు చాల తక్కువ రేట్లకు యివ్వగలుగుతున్నామని అన్నారు. ఎందువల్లనో ఏ కారణంవల్లనో మాకు కూడ అర్థం కావడం లేదు. తక్కువ రేట్లకు యివ్వడం లేదు. అనేక లెక్కలనుబట్టి చూస్తే గత సంవత్సరాలలో యివన్నీ loss మీదనే నడుస్తున్నాయి. దానికి పన్నులు వసూలు కాకపోవడం మొదలైన కారణాలు అనేకం ఉన్నాయి.

ఏమైనప్పటికినీ పరిశ్రమలకు యిచ్చేటప్పుడు గిట్టుబాటు కావడం లేదు అనేది ప్రధానం కాదు, వాటికి తగ్గించాలనేదే మా ఉద్దేశ్యం అనికూడ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రభుత్వం యిప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించినందుకు సంతోషము. ఈ లోపాలను యింత ఆలస్యంగా మనం గుర్తించినందువల్లనే వీలు ఉన్న పరిశ్రమలుకూడ అభివృద్ధి కాకుండా దెబ్బతిన్న విషయం మనకు తెలుసు పరిశ్రమల విషయంలో యింకా ఆలోచిస్తున్నాం, చూస్తున్నాం అని చెపుతూ ఉన్నప్పుడు తుదిరూపం తీసుకొనేటప్పటికి ఎంతకాలం పడుతుందో ఊహించడంకూడ చాలకష్టం. మనరాష్ట్రంలో వ్యవసాయం చాల ప్రధానమైనది మన రాష్ట్రంలో మాగాణిప్రాంతాలు చాల తక్కువ అనే చెప్పాల్సి ఉంటుంది. కృష్ణా, గోదావరి నెల్లూరులో కొంతభాగంతప్ప, తెలంగాణాలో ఎక్కువప్రాంతం వర్షం మీద, మోట బావుల మీద ఆధారపడి వ్యవసాయం సాగుతున్నది. అలాగే రాయలసీమలో, నెల్లూరు జిల్లాలో నెల్లూరు, కోవూరు తాలూకాలలో తప్ప తక్కిన చోట్ల బావుల మీదనే వ్యవసాయం జరుగుతున్నది. అలాగే విశాఖ పట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో, మన రాష్ట్రంలో అత్యధిక భాగం మెట్ట ప్రాంతాలుగా ఉన్నాయి. కేవలం నీటిపారుదల పథకాలవల్లనే వ్యవసాయం అభివృద్ధి కాదనేవిషయం ప్రభుత్వానికి కూడ తెలుసు. గత బడ్జెటు సమావేశంలో ఈ విషయాన్ని మంత్రిగారు కూడ అంగీకరించారు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడంలో వెనుకబడి ఉన్నాము. చాల తక్కువ గ్రామాలకే యివ్వగలుగుతున్నాము. దీని ప్రాముఖ్యతను గుర్తిస్తున్నాం అని చెప్పారు. ఆ విషయాన్ని గుర్తించినప్పుడు రెండవ పంచవర్ష ప్రణాళికలో వేసుకున్న కార్యక్రమాన్ని సక్రమంగా time లో పూర్తిచేయడానికి ప్రయత్నించినట్లుగా గాని, లేదా మూడవ పంచవర్ష ప్రణాళికలో దానికి ప్రాముఖ్యత యిచ్చినట్లుగా గాని కనబడదు. లెక్కలు చూసినట్లయితే ఈ విధానాన్ని శుభ్రంగా తెలియజేస్తాయి. మూడవ ప్రణాళికలో వ్యవసాయానికి 73.8 కోట్లు, నీటిపారుదలకు 76.28 కోట్లు, విద్యుచ్ఛక్తికి 68.84 కోట్లు కేటాయించడం జరిగింది. విద్యుచ్ఛక్తికి వీటిరెండింటికన్నా తక్కువగా ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలకు మరీ తక్కువగా ఉంటుందని చెప్పాల్సి ఉంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఈ సంవత్సరానికి rural electrification కు, extension కు కలిపి 2,75,64,000 రూపాయలు కేటాయించడం జరిగింది. నాకు తెలిసినంతవరకు యిందులో ఎక్కువ భాగం extensions కే పోతుంది. అందువల్ల rural electrificationకు చాలతక్కువఉంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో గత సంవత్సరం చెప్పిన విషయానికి ఈసంవత్సరం చెప్పిన విషయానికి తేడాఉన్నది. గత సంవత్సరం మంత్రిగారు చెప్పడం గాని, Chief Engineer

గారు అప్పుడప్పుడు చేసిన ప్రకటనల వల్లగాని మూడవ పంచవర్ష ప్రణాళికలో దాదాపు మూడువేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిస్తాము అని చెప్పారు కాని యిప్పుడు ఉన్నటువంటి లెక్కల ప్రకారము మూడవ పంచవర్ష ప్రణాళిలలో 925 గ్రామాలకే యిస్తాము అని ఉన్నది. 1961-62 వ సంవత్సరము తీసుకున్నట్లయితే మరీ అధ్వాన్నముగా తయారైంది. గత సంవత్సరం 400 గ్రామాలకు యిస్తాము అని చెప్పి ఈ సంవత్సరము 150 గ్రామాలు ఆంధ్ర ప్రాంతములో తెలంగాణాలో 25 గ్రామాలు డిశంబరు నాటికి యిస్తామని అన్నారు. అవతల మార్చి నాటికి మహా ఉంటే ఏ కొద్దో తప్ప గతానికన్నా అభివృద్ధి చూపే పద్ధతిలో ఈ విధానం ఉన్నదని ఏ మాత్రం కూడ ఈ అంకెలను చూస్తే చెప్పడానికి వీలు లేదు మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉత్పాదకశక్తి కూడ యితర చాల రాష్ట్రాలకన్నా వెనకబడి ఉన్నదని చెప్పాల్సి ఉంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో బొంబాయి 2205.1, బెంగాల్ బీహార్ 2628, పంజాబ్ 1133.6, ఉత్తరప్రదేశ్ 1097.7, ఆంధ్రప్రదేశ్‌లో 604 2 కిలోవాట్ల units ఉన్నది. అంటే మూడవ ప్రణాళికలో కూడ విద్యుచ్ఛక్తికి ఉత్పత్తి చేయడంలో చాల ఆఖరులో ఉన్నది జనాభాలో 4 వ స్థానం అలంకరించి ఉన్నప్పటికీ విద్యుచ్ఛక్తి విషయములో 9 వ స్థానము ఆక్రమించింది. పరిశ్రమలకు యిచ్చేటప్పుడు కొంత concession యిచ్చేందుకు ప్రయత్నము చేస్తామని చెపుతున్నారు. వ్యవసాయానికి వచ్చేటప్పటికి 10% గిట్టుబాటు అయితేనే తప్ప లేకపోతే ఇవ్వము అని మొండిగానే కూర్చున్నది. ప్రశ్నల సందర్భములో అడిగినప్పుడు, వెనుకబడిన గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము పూనుకున్న సందర్భాలలోకూడ 10% కన్నా తగ్గడానికి వీలు లేదు. 5% interest 4. 5% ఉద్యోగులకు తక్కిన ఖర్చులకు పోతుంది. కాబట్టి అక్కడక్కడే సరిపోతోంది అని చెపుతున్నారు. ఇది సరైన విధానం కాదు. పరిశ్రమలు అభివృద్ధి కావలసి ఉన్నది. దానికి concession ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచించేటప్పుడు వ్యవసాయానికి కూడ ఇస్తే బాగుంటుంది. పేద ప్రజానీకం, పెట్టుబడి పెట్టగలిగిన పారిశ్రామికవేత్తల వలె ఉన్న వాళ్ళుకూడ కాదు. 4, 5, 10 ఎకరాలు ఈ రకంగా ఉండి, ఖర్చులు పెట్టి స్వంత వ్యవసాయం చేస్తున్నారు. మోటబావుల క్రింద చాల ఖర్చు అవుతుంది. తిండిగింజలు పండించుకోవడం చాల ఖర్చుతో కూడుకొన్నటువంటిది. రెండు జతల ఎడ్లు, ముగ్గురు మనుష్యులు, స్త్రీలకుకూడ గడ్డి తెచ్చేపని ఉంటుంది. ఈ విధంగా 365 రోజులు చాకిరీ చేసినాకూడ తినేటందుకు సరిపోదు. వెనుకబడిన ప్రాంతాలలో రైతాంగం అప్పులపాలై ఉన్నారనే విషయము అందరకు తెలిసినదే. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేటటువంటి సందర్భంలో ప్రభుత్వం

కొంత నష్టమైనప్పటికీ పెట్టుకొని subsidy లాగ యిచ్చి చేయాల్సి ఉంటుంది. ఆహారధాన్యాల ఉత్పత్తి అధికం కావడ మనేదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు ప్రభుత్వానికి కొంత నష్టమైనప్పటికీ concession rates యివ్వవలసి ఉంటుంది కేవలము గిట్టుబాటు అనే పద్ధతిలోనే ఉన్నట్లయితే గ్రామప్రజలు అభివృద్ధి కావడము అనేది ఎప్పటికీ సాధ్యముకాదు. అందువల్ల వ్యవసాయానికి కూడ concession ఇవ్వడం చాల ముఖ్యం

రెండు మూడు సంవత్సరాల క్రిందటనే మంజూరు అయి పూర్తిలపడివున్న విద్యుచ్ఛక్తి సరఫరా స్కీమ్సు అనేకం ఉన్నాయి ఒకవేళ ఎక్కడయినా తాలూకా కేంద్రాలలో యిచ్చినప్పటికి, గ్రామాలకు మాత్రం యిది ప్రాకడం లేదు. ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలలో పరిస్థితి యీ విధంగా ఉంది ఎస్టిమేట్సు కూడా తయారై అలాగే వుండిపోయినాయి కాని ప్రజానీకానికి వుపయోగపడే కార్యక్రమం ఒక్కటి కూడా అమలుపరచడం జరగలేదు బావులపై వ్యవసాయం ఆధారపడి వున్నచోట విద్యుచ్ఛక్తి సరఫరాయొక్క అవశ్యకత చాలా ఎక్కువగా ఉంది. 1961-62 బడ్జెటు లెక్కల ప్రకారం యిది వరకు అనుకున్న కార్యక్రమాలు పూర్తికావడానికి అవకాశ మున్నది తప్ప, కొత్త కార్యక్రమాలు ప్రారంభించడానికి ఎలాంటి అవకాశము కనబడడం లేదు. మూడవ ప్రణాళికలో కూడ మన స్థితి యిదేవిధంగా వుంటే, యిక వెనుకబడిన ప్రాంతాలవారి గతి ఏమిటి ? కొన్ని కొన్నిచోట్ల రెండు ప్రాంతాలకు వేసిన లైను మధ్యలో గ్రామాలకు యివ్వడం లేదు. అందుకు అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. ఒకొక్కక్క చోట గ్రామానికి యిచ్చి హరిజనపేటకు యివ్వని ప్రాంతా లున్నాయి ఇంక, మనకు heavy electrical goods plants చాలా అవసరమనే విషయాన్ని ప్రభుత్వం అంగీకరిస్తున్నది ఇది తప్పకుండా సాధిద్దామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు కాని యిది గట్టిగా వస్తుందనే విశ్వాసాన్ని వారు యివ్వలేకపోతున్నారు కనుక రాష్ట్ర ప్రభుత్వము యీ విషయాన్ని చాల సీరియస్‌గా తీసుకుని ఆ పరిశ్రమలో మన రాష్ట్రాన్ని వెనుకబడేయటం ఏ మాత్రం సమంజసం కాదని కేంద్రానికి గట్టిగా చెప్పవలసివుంది. ఎంతో ఆందోళన చేయవలసివుంది.

మన రాష్ట్రంలో ఎన్. యం. ఆర్. వర్కర్స్ ఉన్నారు. వర్క్‌ఛార్జ్‌డ్ ఎంప్లాయీస్ వున్నారు. బిల్ కలెక్టర్స్ ఉన్నారు. వీరిగూర్చి ప్రభుత్వం అంతగా పట్టించుకున్నట్లు కనబడదు. బిల్లుకలెక్టర్లు 1-8-1958 నుండి రివైజ్డు స్కేలు్సు ఇవ్వవలసి వుంటుంది కాని 18-8-1960 నుండి ఇస్తామనడం విచారకరం. ఈ విషయాన్ని తిరిగి పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను. ఇంక

కంట్రాక్టులకు ఇచ్చేవాటికి సంబంధించి అనేకమైన డిపార్టుమెంటల్ ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయి. అవి అలా ఎందుకు జరుగుతున్నాయో మంత్రిగారు చెప్పవలసి ఉంది వ్యవసాయ వృద్ధికి తోడ్పడే పనులు ప్రభుత్వము యింకా చురుకుగా చేయవలసి ఉంది. నేను చెప్పిన విషయాలను దృష్టిలో వుంచుకుని ఆయా పనులకు ఈ సంవత్సరం అధికముగా కేటాయింపులు జరుగుతవని ఆశిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీమతి బి. రుక్మిణీదేవి (హిందుపూర్ - రిజర్వుడ్) : అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ పద్దులను బలపరుస్తూ తమ ద్వారా వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచుకున్నాను

మనది ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రం. కృష్ణా, గోదావరీ జలాల వలన రాష్ట్రంలో కొంతభాగమునకు మాత్రమే నీటిసౌకర్యం లభ్యపడుతుంది. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ మొదలగు ప్రాంతములలో క్షామం తాండవిస్తున్నది. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో క్షామంలేని ప్రాంతమే లేదు. ఈ జిల్లాలోని పెన్నార్ కుముద్వతి ప్రాజెక్టు వలన ప్రయోజనం తక్కువగా ఉంది. భైరవానితిప్ప ప్రాజెక్టు వలన రాయదుర్గము, కల్యాణదుర్గము తాలూకాలలోని కొద్దిపాటి ప్రాంతానికి మాత్రమే సౌకర్యం కలుగుతోంది మిగతా ప్రాంతాలలో బావుల మీదనే వ్యవసాయం సాగుతోంది. జీవితావసర వస్తువుల ధరలు దినదినానికి పెరిగిపోతున్నాయి. ఈ కాలములో కపిల ఎద్దుల ధరలు, వ్యవసాయ పనిముట్లు, ఆయిల్ ఇంజన్సు డీసెల్ ఆయిల్ ధరలు పెరిగినందున చిన్న మధ్యతరగతి రైతుల స్థితి మరీ క్రిందికి దిగిపోయింది మైనర్ యిర్రిగేషన్ కార్యక్రమాల ద్వారా అయినా వారికి కావలసిన వ్యవసాయ పరికరాలు అందడంలేదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో వ్యవసాయం కిట్టుబాటుగాక, పట్టణాలకు ప్రయాణం కడుతున్నారు. యిందువలన పట్టణాలలో జనాభా పెరిగి, దానితో బాటుగా నిరుద్యోగసమస్య కూడా పెరిగిపోతున్నది. ఒకవైపున గ్రామాలలో వ్యవసాయము మూలపడుతున్నది ఇందువలన రైతులు ప్రభుత్వము తమయెడల నిరాదరణ చూపుతున్నదని రైతులు భావించుట జరుగుతున్నది. బావులద్వారా వ్యవసాయం సాగిస్తున్న గ్రామాలను సర్వే చేయించి, వాటన్నింటికి విద్యుచ్ఛక్తి సరఫరా ఆవశ్యకతను ప్రభుత్వము గమనింపవలసిఉంది.

నేను శాసనసభ్యురాలనైనప్పటినుంచీకూడ యీ పద్దుమీద మాట్లాడుతున్నాను. 7 సంవత్సరాలనుంచి మాట్లాడుతున్నా యింతవరకు మడకశిర

తాలూకాలోని ఒక్క గ్రామానికికూడ విద్యుచ్ఛక్తి విస్తరింపబడలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో దాదాపు రెండువేల గ్రామాలను electrify చేయవలెనని యున్నది కాని, అది ముగిసేలోపలనైనా మడకసిర తాలూకాలోని ఒక్క గ్రామానికికూడ విద్యుచ్ఛక్తి రాలేదు. 3 సంవత్సరాల క్రిందట మడకసిర టౌనుకు మాత్రమే వచ్చింది. Street lights కూడ పూర్తి చేయలేదు. ఈ తాలూకాలోని గ్రామాలనన్నిటినీ సర్వేచేసి electrify చేయాలని నాలుగు సంవత్సరాల క్రిందట మెమొరాండములు యిచ్చినందువల్ల మూడు గ్రామాలకు మాత్రం సర్వేచేసి రెండు పథకాలుగా రూపొందించారు ఒక్కొక్క పథకానికి ఒకటిన్నర లక్షల చొప్పున estimate చేశారు చీపులేటు-అనంతపురము అనేది ఒక పథకము. బుక్కసముద్రము-హారేనసుద్రము అనేది రెండవపథకము 3 లక్షల ఖర్చుచో యీ పథకాలను రూపొందించారు ఈ గ్రామాలలో బావులు 200 కు పైగా వున్నాయి వీటిక్రింద 1500 ఎకరాల భూమి సాగు కాగలదు. 3 లక్షలతో వీటిని నిర్వహించినట్లయితే 1500 ఎకరాలు సాగయ్యి, ఆహార కొరత తీరి, ప్రజలకు దుర్భిక్ష పరిస్థితులనుండి కాపాడవచ్చు అందువల్ల యీ పథకాలను అమలుచేసి ప్రజలను దుర్భిక్ష పరిస్థితులనుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అమలాపురమునకు సంబంధించిన స్కీము శాంక్షను అయినది. సర్వే చేయుచున్నారని తెలిసినది చుట్టూ 5 మైళ్ళ వరకు కూడ lines extend చేయడం చాల అవసరం మడకసిర తాలూకాకు విద్యుచ్ఛక్తి స్కీము ఏర్పాటు చేయువపుడు చిన్నచిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కావాలని కోరుతూ కొంతమంది అగ్రిమెంటులు వ్రాసియిచ్చారు అగ్రిమెంట్సు వ్రాసిచ్చినప్పటికీ కూడ పంచాయతిబోర్డు, హెల్తు డిపార్టుమెంటు పరిశ్రమలు నడపడానికి లైసెన్సులు యివ్వలేదు. గ్రామాల వెలుపల కొంత స్థలం industrial area అని నిర్ణయించి అందులో పరిశ్రమలుంచేనే లైసెన్సులు ఇస్తామంటున్నారు. వీరికి లైసెన్సులు యివ్వలేదు, నిరాకరించారు వడ్లమిల్లులు, పిండిమిల్లులు పెట్టే చిన్నచిన్న పరిశ్రమదారులు ఒకటి, రెండు వందలకంటే ఎక్కువ సంపాదించలేరు. అట్టి చిన్న పరిశ్రమదార్లు industrial area లో ప్రత్యేకంగా స్థలం కొని, building కట్టించుకొనే స్థితిలోలేరు. వారు పరిశ్రమలు నడిపించకపోయినప్పటికీ కూడ వారు అగ్రిమెంటులు వ్రాసియిచ్చినప్పటినుంచీ ఎలక్ట్రిసిటీ శాఖ ఉద్యోగస్తులు వారినుంచి ఖచ్చితముగా minimum charges వసూలు చేస్తున్నారు. ఈ డిపార్టుమెంటుకు, యింకొక డిపార్టుమెంటుకు సహకారము లేనందువల్ల ప్రజలు చాల యిబ్బందులకు, కష్టాలకు గురిఅవుతున్నారు. Health Department వారు పరిశ్రమలు పెట్టడానికి లైసెన్సు యివ్వనిదే ఎలక్ట్రిసిటీ శాఖవారు అగ్రిమెంట్సు తీసుకో కూడదని వారికి ఖచ్చితమైన instructions

పంపవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ స్కీములకు estimate వేసే టప్పుడు కొద్దిమంది రైతులు మాత్రమే ముందుకు వచ్చి వారి బావులకు కావలసిన విద్యుచ్ఛక్తి కోసము అగ్రిమెంటులు వ్రాసియిచ్చారు ఆ గ్రామములో దాదాపు 100 బావులున్నా 15, 20 మంది రైతులు మాత్రమే ముందుకువచ్చి అగ్రిమెంట్లు యివ్వడం వలన వాటిని మాత్రమే యీ స్కీములలో చేర్చినారు ఇప్పుడు గ్రామాలలోని రైతులందరూకూడ ఇతర బావులకు కూడ current కావాలని అర్జీలు యిస్తున్నారు. ఈ స్కీములకు estimates తయారుచేయడం, extend చేయడం మున్నగు పనులు operation శాఖకు యివ్వబడినవి. వారికి తగినంత సిబ్బందిలేదు అందువల్ల వారు lines extend చేయడానికి construction శాఖమీద ఆధారపడవలసి వస్తోంది 1, 2 మైళ్ళ దూరంలో lines వేయాలన్నా కూడా ఆలస్యం జరుగుతోంది. రైతులు ఆఫీసులుచుట్టూ తిరిగినా కాలం వృధా అవుతున్నది అందువల్ల ఆపరేషన్ శాఖకు కావలసిన సిబ్బందిని, అవసరమైన material ను యిచ్చి L. T. lines లో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించాలని కోరుతున్నాను Lines, poles వేసి నప్పటికీకూడ service యివ్వడంలో చాల ఆలస్యం చేస్తున్నారు. Rural Electrification Supervisors ను చాల ఆలస్యం చేస్తున్నారు. దానివల్ల డిపార్టుమెంటుకు, రైతులకుకూడ నష్టం కలుగుతున్నది. Poles, lines వేసిన వెంటనే ఒక్క దినములోపల సర్వీసు యివ్వవచ్చు. అట్లా యివ్వకుండా నెలల తరబడి ఆలస్యం చేస్తున్నారు. అందువల్ల రైతులు సకాలంలో పైరులు పెట్టలేక పోవడంవల్ల పంటలుకూడ నష్టము అవుతున్నాయి. దీనివల్ల ఆహారకొరత పర్పడుతున్నది ఈ ఆలస్యాన్ని నివారించాలి. Poles, lines వేసిన వెంటనే service యిచ్చేటట్లు చేయాలి. సర్వీసు యివ్వక, రైతులను నష్టపరిచే ఉద్యోగస్తులమీద తగినచర్య తీసుకొనవలెనని కోరుతున్నాను. తాలూకాలోని క్షామ పరిస్థితులను గమనించి ప్రభుత్వం ముందంజవేసి, సర్వేచేసి, స్కీములు ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్నభినందిస్తూ, వీటిని వెంటనే అమలుచేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. గోపాలరెడ్డి (తిరుత్తని-జనరల్) : అధ్యక్షా, ఈనాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. అయితే, సూచనలు చేయవలసిన అగత్యం ఎంతో వున్నదని చెప్పవలసియున్నది. విద్యుచ్ఛక్తి ప్రణాళిక నానాటికీ దిగజారిపోతున్నది. ఒకటి రెండు ప్రణాళిక లయిన తరువాత మూడవ ప్రణాళికలో యీ పద్ధును చూస్తే యీ ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని దీని అవసరాన్ని గుర్తించినట్లు కనబడుటలేదు. ప్రజలకు నిర్బంధంగా కావలసిన విద్య మున్నగువాటివలె విద్యుచ్ఛక్తి కూడ అవసర

మైనదే. ఒక దేశ అభివృద్ధికి విద్యుచ్ఛక్తి ప్రధానమని మనందరం కూడ తెలుసుకొన్నాము. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత వున్నది. దీనిని తీర్చుకోవాలి. మొదటి రెండు ప్రణాళికలు పూర్తయినా 1/2 వ వంతైనా తీరని సంకట పరిస్థితి ఉన్నది. ఆ రెండు ప్రణాళికలోను సంవత్సరానికి 400 గ్రామాలను electrify చేయాలని అనుకొన్నాము. 3 వ ప్రణాళికలో యింకా తక్కువ గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి ఇచ్చే అవకాశం కనుపిస్తోంది. విద్యుచ్ఛక్తి బోర్డుకు గత సంవత్సరం 5 కోట్ల రూపాయల చిల్లర ఇస్తే, ఈ సంవత్సరం దాదాపు 4 కోట్లు యివ్వడం జరిగింది. గత సంవత్సరము 4000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి అవకాశం కల్పిస్తే ఈ సంవత్సరం 175 గ్రామాలకే ఇవ్వగలిగిన పరిస్థితి ఉన్నది. అయితే, దీనికి కావలసిన డబ్బును ఏ విధంగా పోగు చేయాలి ? ఇప్పుడు విద్యకు అత్యధిక భాగం ఉన్న సంగతి అందరకూ తెలుసు. విద్య ఉన్నంతమాత్రాన పొట్టకూడురాదు. విద్యుచ్ఛక్తి వద్దును హెచ్చించడానికి 3 ప్రణాళికలు ఏర్పాటు చేశారు. వ్యవసాయం అభివృద్ధి చెందడానికి ముఖ్యమైనది విద్యుచ్ఛక్తి. విద్యుచ్ఛక్తిని విస్తరణ చేస్తే వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందనే విషయం మరొకసారి నొక్కి చెప్పవలసి వుంటుంది.

మనం నాగార్జునసాగర్, తుంగభద్రా ప్రాజెక్టులువంటివి కట్టుకోవచ్చును. అటువంటివి పరిమితమైన విస్తీర్ణానికే కలుగజేస్తాయికాని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని అంత విస్తీర్ణానికి ఏవిధంగాను ఉపయోగకరంగా ఉండవు. కొన్నికోట్లు ఖర్చుచేసినా అది పరిమితమైన స్థలానికే, అక్కడి ప్రజలకే, ఉపయోగకరంగా ఉంటుంది. ఇటువంటివాటివల్ల వెనుకబడిన ప్రాంతాలలో వున్న రైతులకు సంతృప్తికరంగా ఉండదని మనవిచేయవలసి ఉంది. కాబట్టి బావులపై ఆధారపడివున్న ప్రాంతాలకు priorty ఇచ్చి విద్యుచ్ఛక్తి విస్తరణ జరిపించాలనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మన దేశంలో విద్యుచ్ఛక్తి potentiality అధికంగా ఉందని అందరూ చెబుతున్నారు. మనకు వుండే డిమాండును అనుసరించి మనకు కావలసిన విద్యుచ్ఛక్తి తయారు చేసుకోడానికి అనేక పథకాలను మన ప్రభుత్వం ఇదివరలోనే తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసినది. శ్రీశైలం, సగిలేరువంటి ప్రాజెక్టులను తయారు చేసుకొంటే మనకు కావలసినంత విద్యుచ్ఛక్తిని పొందేస్తాయికి ఎప్పటికి రాగలుగుతామో తెలియదు. కేటాయించిన మొత్తాలు చాలా తక్కువ. మన డిమాండుకు కావలసినంత మనం తయారుచేసుకోగలుగుతామా అనే అనుమానాన్ని ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల ఖర్చును తానే భరించినట్లయితే, ఆ ఖర్చు మనకు మిగిలి, ఇరిగేషన్, పవర్ క్రింద ఖర్చు పెట్టడానికి ఎక్కువగా విద్యుచ్ఛక్తి విస్తరణకు వీలవుతుంది. హీరాకుడ్, కోసీ

ప్రాజెక్టులవంటి వాటిని కేంద్ర ప్రభుత్వమే స్వంత కార్యంగా నిర్మిస్తున్నట్లు పత్రికలలో చదివాము. నాగార్జునసాగర్ కూడా దేశం మొత్తం మీద ఉపయోగపడే ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు నిర్మాణంవల్ల అధికంగా ఉత్పత్తి అయ్యే ధాన్యం దేశం అంతకు ఉపయోగపడుతుంది, అందువలన కేంద్ర ప్రభుత్వం వారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును స్వంత ప్రాజెక్టుగా నిర్మించాలి. లేని యెడల ప్రాజెక్టుకు అప్పుగా తెచ్చిన డబ్బుకై అయే కోట్లకొలది వడ్డీని కట్టుకోడంతో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలన్నీ వెనుకబడే ప్రమాదం కనిపిస్తోంది. ఈ పరిస్థితిని మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి ఈ పద్ధతిలో చేయగలుగుతారని ఆశిస్తున్నాను. మద్రాసు, మైసూరు రాష్ట్రాలు మనకు ప్రక్క ఉన్నాయి. మూడవ ప్రణాళిక పూర్తి అయేసరికి ఒక గ్రామం మిగులకుండా ఆ రాష్ట్రాలలో అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఇవ్వగలిగిన పరిస్థితిలో వారున్నారు. దీనిని గమనించినపుడు మనరాష్ట్ర ప్రజలు ఎంత నిరుత్సాహంతో ఉండవలసివస్తున్నదో ఆలోచించుకొని తగిన రీతిగా డబ్బు re-allocate చేస్తారని ఆశిస్తున్నాను ఇక నా స్వంత విషయం ఒకటి ఉంది, మద్రాసు రాష్ట్రం నుంచి వచ్చిన గ్రామాలతోను తిరుత్తని తాలూకాలో ఉండిపోయిన గ్రామాలతోను సత్యవీడు తాలూకా ఏర్పడింది 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఆ ప్రాంతాలు వివాదగ్రస్తములైన సందర్భంలో ఏ రాష్ట్రంలో ఉండబోతాయో అనే అనుమానం వచ్చి, మద్రాసుప్రభుత్వం వారు కాని ఆంధ్రప్రభుత్వంవారు కాని ఆ ప్రాంతాలలో ఎలాంటి పనులు చేయకుండాపోయినారు. విద్యుచ్ఛక్తి విస్తరణ విషయంలో అక్కడి ప్రజలు దీపం విషయం కూడా తెలియని పరిస్థితులలో ఉండిపోయారు. మనకు అవి transfer అయి ఒక సంవత్సరం అయింది. మేము స్వయంగా మంత్రిగారికి విన్నవించుకుని కొన్ని స్కీములను తయారుచేయించుకోగలిగాము. అవన్నీ ప్రభుత్వం దగ్గర వున్నాయి. వాటికి ప్రత్యేక గ్రాంటు 10 లక్షల రూపాయిలు ఇప్పించి, శాంక్షన్ చేసి, విద్యుచ్ఛక్తి విస్తరణ జరిపించాలని కోరుతున్నాను. మొన్ననే 10 లక్షలు శాంక్షన్ చేసినందుకు అభినందిస్తున్నాను. అందులోనుంచి విద్యుచ్ఛక్తికి కేటాయించలేని పరిస్థితి ఉంది. అందుచేత విద్యుచ్ఛక్తికి వేరే స్పెషల్ గ్రాంటు ఇప్పిస్తే అక్కడి ప్రజలకు ఆంధ్రరాష్ట్రం వచ్చినందుకు సంతోషంగా ఉంటుంది. తిరుపతిలో విద్యుచ్ఛక్తి పథకాన్ని దేవస్థానంవారు నిర్వహిస్తూ వచ్చారు. దానిని మన ప్రభుత్వం తీసుకొన్నది సుమారు రెండు, మూడు సంవత్సరాలుగా నడుపుతోంది. రైతులకు వాగ్దానంచేసిన స్కీములున్నాయి , అందుకు డిపాజిట్ కూడా కట్టుకొనిఉన్నారు. వాటి నన్నింటిని ప్రభుత్వం కొనసాగించకుండాఉండే పరిస్థితి ఉన్నది. దీనిని పరిశీలించి; రైతులకు విద్యుచ్ఛక్తివిస్తరణజరిగేట్లుగా చూడవలసిందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ డి. నరసయ్య : అధ్యక్షా, ఈరోజున ఈ డిమాండుపై మాట్లాడే సందర్భంలో పత్రికలలో వచ్చిన ఒక వార్తగురించి ప్రస్తావించవలసి ఉంది. బొంబాయి శాసనసభలో మాట్లాడుతూ చావన్‌గారు శ్రీశైలం, నాగార్జున సాగరం హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములక్రింద ఎంత ఖర్చుచేసినా అయేది, పోయేది ఏమీలేదు. బొంబాయి ప్రజలుకాని, మహారాష్ట్ర ప్రజలుకాని భయపడవలసిందేమీలేదు. అని చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. మంత్రిగారు మనకు ఇచ్చిన విధాన వివరణలో ఈ విషయం ఇంకా కేంద్రంవద్ద పెండింగ్‌గా ఉందని ఉదహరించారు. పరిశ్రమల విషయంలోకాని నాగార్జునసాగర్ వంటి మల్టి పర్పస్ ప్రాజెక్టుల విషయంలో కాని కేంద్రప్రభుత్వం మనకు ఘోరమైన అన్యాయం చేస్తున్నదని స్పష్టంగా తెలుస్తున్నది. ఏ పార్టీ విభేదంలేకుండా అందరూ, ముఖ్యమంత్రిగారితోసహా, ఒప్పుకుంటున్న విషయం. అటువంటప్పుడు శ్రీశైలం పవర్ ప్రాజెక్టువల్ల ముందుకు పోదామనుకుంటున్న రాయలసీమ, తెలంగాణా ప్రజలు ఈ స్కీమునకు కేంద్రంలో అన్యాయం జరుగుతుందేమోనని భయపడుతున్నారు. ఈ విషయం పరిష్కారం చేసుకోకుండా లక్షల రూపాయలు అక్కడ ఖర్చుపెడితే దండగయిపోతుందేమో అనే అనుమానం కూడా ఉంది. అందుచేత మనకు కేంద్రంనుంచి ఏ రకమైన హామీలైనా దొరికాయేమో, వాటిని పూర్తిచేసే అవకాశాలేమిటో మంత్రిగారు తమ సమాధానములో చెప్పాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విస్తరణ విషయం చూచేటపుడు గ్రామాలలో వ్యవసాయానికి ఇచ్చిన connections ఎన్ని ఉంటాయో చూస్తే మంచిదని నా అభిప్రాయం. ఏవో ప్రాజెక్టులక్రింద పరియాలు, డెల్టా ప్రాంతాల మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్ అంతా వెనుకబడే ఉందన్న విషయములో సందేహంలేదు. మా నల్గొండ జిల్లా పరిస్థితి మంత్రిగారి దృష్టికి తెస్తాను. వ్యవసాయంలోను అన్ని రంగాలలోనుకూడా నల్గొండ జిల్లా వెనుకబడింది. ప్రకృతిమీదనే ఆధారపడిన జిల్లా అది. గత సంవత్సరం వర్షాలు స్తంభించిన కారణంగా ఆ ప్రాంతంలో కాటకం సంభవించింది. ప్రకృతిమీదనే ఆధారపడి వ్యవసాయం చేసేచోట్ల, ప్రాజెక్టులు వల్ల నీటి సదుపాయం కలుగనపుడు, విద్యుచ్ఛక్తిని వ్యవసాయానికి సప్లైచేయడం తప్ప మరొకపద్ధతి ఏమైనా ఉందా అనేది ఆలోచించవలసిన విషయం.

రెండు సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లాలో చెరువులు, బావులు, కాలువల క్రింద 2,11,000 ఎకరాలు ఇరిగేటు అయినది. గడచిన సంవత్సరం 50 వేల ఎకరాలు ఉండిపోయినది. కారణం యేమంటే వ్యవసాయ సమయంలో వర్షాలు పడకపోవడమే. దానికితోడు కాలువమీద చెరువులమీద ఆధారపడిన వ్యవసాయ భాగం 32 వేల ఎకరాలు పంటలు ఊడ్చిన తరువాత నాట్లుపెట్టిన

తరువాత నీళ్లు సప్లయి లేక పైర్లు ఎండిపోయినవి. గతసంవత్సరం నల్లగొండ జిల్లాలో 1,26,000 ఎకరాలు మాత్రమే నూతుల క్రింద, ఒకటి రెండు చిన్న ప్రాజెక్టుల క్రింద సాగయినది. సాగయ్యే భూమిలో $\frac{1}{10}$ వరియా మాత్రమే సాగయినది. సమయానికి వర్షాలు లేక తగినంత నీటి సరఫరా లేక దిగుబడి 5 అణాలకు మించలేదు. ఇవి నా లెక్కలు కావు. గవర్నమెంటు లెక్కలు. జిల్లా పరిషత్తు, కలెక్టరు స్థాయిలో చర్చించిన లెక్కలు ఉదాహరిస్తున్నాను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఎలక్ట్రిసిటీ సప్లయి చేసే సమస్య తక్షణ సమస్యగా తీసుకోవలసిన అవసర ముందని చెప్పడానికే, రాష్ట్రమంతటా లెక్క వేసి సంవత్సరానికి నూరు గ్రామాలకు కరెంటు సప్లయి చేస్తున్నామని లెక్క చెబుతారు. ఈ లెక్కచొప్పున అభివృద్ధికి తోడ్పడేది లేదు. ఈ రకంగా ఎన్ని సంవత్సరాలలో నల్లగొండ జిల్లాలో నూతులమీద ఆధారపడిన వ్యవసాయానికి ఎలక్ట్రిఫికేషను విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తారని ప్రశ్నించుకుంటే కొన్ని తరాలు గడవనిదే వీలుకాదని మంత్రిగారికి తెలుసును. ఈ విధానం మార్చుకోవాలి సంవత్సరానికి వంద గ్రామాల చొప్పున అని చెప్పే లెక్కలలో ఒక పెద్ద mischief జరుగుతోంది. ఉదాహరణకు ఒక ఊరిలో లైను ఫిక్సు చేస్తారు కరెంటు యిస్తారు. వీధిలైట్లు యిస్తారు. 20-30 బావులకోసం దరఖాస్తు పెట్టుకుంటే 4-3 కి కనెక్షను యిస్తారు. తరువాత మిగిలినవారు కరెంటు తీసుకుంటాం డబ్బు కడుతున్నామని డిపాజిట్టు చేసినప్పటికీ లైను మాత్రం కనెక్షను యివ్వడం లేదు. అట్లాంటి ఉదాహరణలు చాలా చెప్పగలను స్వయముగా మా ఊరు అయిన చిలుకూరులో రెండు సంవత్సరాల క్రితం మూడు బావులకు మాత్రమే కనెక్షను యిచ్చారు. మిగిలిన 17 బావులకు ముడుపులు చెల్లిస్తే త్వరగా వస్తుందని బావికి వంద రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ కనెక్షను యివ్వడం లేదు. ఇట్లాంటి ఉదాహరణలు మెయిన్‌లైన్ పొడుగునా కావలసినన్ని ఉదాహరణలు చెప్పగలను. ఆఫీసులో ప్రయివేటుగా తెలిసింది. అయ్యా, సంవత్సరానికి ఇన్ని గ్రామాలని లెక్క ఉంది. నిరుడు చిలుకూరుకు కరెంటు యిచ్చిన తరువాత అక్కడనే బావులకు కరెంటు యిస్తే గ్రామాల లిస్టు పెరగదు. "గ్రామాల లిస్టు పెరగడమే మా ప్రధానబాధ్యత" అని చెబుతున్నారు. చివరకు పలుకుబడి ఉన్నవారికి యీ లెక్కలు అవసరం లేకుండా అవసరమైతే మాచ్‌ఖండ్, నాగార్జునసాగర్ లైను హుజూరునగర్ మిరియాలగూడెం నుంచి, హైదరాబాద్ నేషనల్ హైవేస్, మునగాల పరగణా నుంచి వస్తున్న K. V. లైను నుంచి యిస్తున్నారు. లైనుమీద నున్న గ్రామాలవారికి యివ్వడం లేదు. ఉదాహరణకు ఒక ఊర్లో ఒక పెద్దమనిషి బావికి వంద రూపాయల చొప్పున చెల్లించుకుని పైరవీ చేస్తేగాని లైను రాలేదు. అందుచేత ప్రభుత్వం తన

పద్ధతిని సవరించుకోకపోతే సామాన్య రైతాంగానికి ఉపయోగపడదనీ కేవలం కాగితాలమీద లెక్కలుగా వుండిపోతాయనీ చెబుతూ ముగిస్తున్నాను.

*శ్రీ యన్. సి శేషాద్రి (రాయదుర్గం): అధ్యక్షా! విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారు మనముందు ఉంచిన పద్దులను పరిశీలించితే గ్రామీణ విద్యుచ్ఛక్తికి చాల అన్యాయం జరిగిందని స్పష్టంగా చెప్పవలసి వస్తోంది. మంత్రిగారు ఆ విషయం "డినై" చేయరనుకుంటాను. అంకెలను పరిశీలిస్తే ఆ విషయం స్పష్ట మవుతోంది

శ్రీ ఎ. సత్యనారాయణరాజు: "Deny" చేయడంలేదు

శ్రీ యన్. సి. శేషాద్రి: **Thank you very much, Sir,** రెండవ ప్రణాళికలో 1766 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వబడినది దాదాపు రెండింతలు ఖర్చులు పెంచుకున్నాం, ఈ సంవత్సరం 921 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నాం, అందువల్ల మూడవప్లాను అయిన తరువాత దాదాపు 25 వేల గ్రామాలుండే మన రాష్ట్రంలో 3 వేల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా పూర్తిచేస్తున్నాం. ఈ ప్రకారంగా చూసుకుంటే యిదివరకు జరిగిన ప్రోగ్రెసుకు యికముందు మనం యేవిధంగా విద్యుచ్ఛక్తి రంగంలో చేయబోయే ప్రోగ్రెసుకు కంపేరుచేసి చూస్తే స్నెయిల్ స్పేస్‌తో నడుస్తున్నామని చెప్పవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. ఇంకో విషయం వారు చెప్పారు. మూడవప్లాను పుస్తకంలో **per capita consumption** 15 యూనిట్లనుంచి 40 యూనిట్లకు పెంచడానికి ప్రభుత్వం ఉద్దేశించినదని చెబుతూ వచ్చారు. ఈ విధముగా ఒకవైపు ప్రోగ్రెసులో నిదానంగా నడిస్తే **per capita consumption** ఏ విధముగా **increase** అవుతుందో నాకు అర్థం కావడంలేదు. అంతే కాకుండా 61-62 సంవత్సరంలో దాదాపు 250 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని బడ్జెటులో చెప్పడం జరిగింది. అయితే స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డుకు వారిచ్చిన గ్రాంటు చూస్తే ఏవిధంగా సాధించుకోగలరనేది స్పష్టంగా తెలుస్తోంది. స్టేటు ఎలక్ట్రిసిటీబోర్డుకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు 2 కోట్లకు మించి స్కీములున్నప్పటికీ 91 లక్షలు మాత్రమే ప్రభుత్వం యీ సంవత్సరం యివ్వడం జరిగింది. 1960-61 సంవత్సరములో శాంక్షను చేసిన స్కీములు 998 లక్షలు అయితే 632 లక్షలు పోయిన సంవత్సరం ఖర్చు చేసినారు. 356 లక్షల రూపాయలు యిదివరకు శాంక్షను అయిన స్కీముకే కావలసి ఉండె. అటువంటప్పుడు 91 లక్షలు రూపాయలు మాత్రమే దీనికి యిచ్చింది. ఇంకా 265 లక్షల రూపాయలు యిస్తేనేకాని పోయిన సంవత్సరం

శాంక్షను చేసిన స్కీమ్సు పూర్తికావు. అటువంటి పరిస్థితిలో ముందు సంవత్సరంలో స్కీములు శాంక్షను చేయడం అనేది ఉంటుందా అనేది చాల సందేహాస్పదంగా ఉన్న విషయము.

2 లక్షల లోపుగా వున్న స్కీమ్సుకు 110 లక్షలు State Electricity Board వారికి కావలసివుంటే ప్రభుత్వము 95 లక్షలు ఇచ్చింది. అక్కడకూడ 15 లక్షలు తక్కువపడుతూ వచ్చింది. ఈ distribution of power అనేదాని క్రింద ఎక్కువ డబ్బు కేటాయించవలసిన అవసరము వుంది. గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయా లన్నపుడు అక్కడ సూపరింటెండింగు ఇంజనీరు, డివిజనల్ ఇంజనీరు అంతా ఉంటారు. వారికి సంవత్సరానికి ఇంత అని ఏదో allotment ఉంటుంది. డబ్బు ఉంటేగాని క్రొత్తగా connections యివ్వడానికి వీలుండదు. వారికి మేముపోయి అడిగితే డబ్బులేదు అనే complaint వారు చెపుతూవచ్చారు. మంత్రిగారు వారి స్పీచ్ లోనే mention చేశారు. విద్యుద్దీకరణకొరకు తమకు యింకా ఎక్కువ నిధులు కేటాయించవలసినదని మండలి వారు ప్రభుత్వాన్ని కోరారు అని శలవు ఇచ్చారు. ఇది చాల sympathetic గా consider చేసి ఎక్కువగా డబ్బు State Electricity Board వారికి ఇవ్వగలరని ఆశిస్తున్నాను. ఇన్ని సంవత్సరాలు ఒక tempo ను keep up చేశాము. కొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి బాగా సరఫరా జరిగిందని ప్రజలు చాల సంతోషపడినారు. మనము కనీసము ఆ tempo ను keep up చేసుకోకపోతే ప్రజలలో దురభిప్రాయము ఏర్పడుతుందేమో ననే విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మనకు సాధనసంపత్తి ఉంది. టెక్నికల్ మేన్ పవరు ఉంది. ఏ డిపార్టుమెంటు అయితే ప్రజలకు కొంత ప్రయోజనాత్మకముగా ఉంటుందో ఆ విషయములో డబ్బు ఖర్చుచేయకపోతే మన power ను waste చేస్తున్నామేమో ననే విషయము తెలుసుకోవాలి తరువాత capital outlay చూసినట్లయితే శ్రీశైలం-నాగార్జునసాగర్ పవర్ ప్రాజక్టుకుగాను 3536 లక్షలు కావలసివస్తే 3 వ ప్రణాళికలో 800 లక్షలు కేటాయించడము జరిగింది. అదే విధముగా తుంగభద్ర నెల్లూరు హైడ్రోథెర్మల్ స్కీము, Upper Sileru project మొదలైన వాటికి కొంత డబ్బు కేటాయించడము జరిగింది. మనము ఎన్నో ప్రాజక్టులకు ప్లాను వేసుకొన్నాము. అయితే ప్రతి ప్రాజక్టుకు 3 ప్రణాళికలు, 4 ప్రణాళికలు వెళ్ళిపోతున్నవి. ఫైనాన్సు మినిష్టరుగారు తమ బడ్జెటు సమయములో ఒక విషయము చెప్పారు. Capital expenditure మీద అనవసరముగా వడ్డీ చెల్లించుకొంటున్నామనే విషయము సూచన ప్రాయముగా చెప్పారు. అక్కడ కొన్ని స్కీములు ఇక్కడ కొన్ని స్కీములు తీసుకొనే దానికన్న ఎక్కడయితే ఎక్కువ పవర్ లభించే దానికి

అవకాశాలున్నవో అక్కడే మనకున్న డబ్బు అంతా కేంద్రీకరించి అటువంటి ప్రాజక్టులు త్వరగా పూర్తిచేస్తే, ఒక ప్లానులోనో, 2 ప్లానులలోనో పూర్తిచేస్తే మనము వడ్డీక్రింద ఎక్కువగా చెల్లించవలసిన అవసరము వుండదని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అసలు ప్లానింగులోనే ఒక fundamental mistake వుందని భావిస్తున్నాను. ఇక ముందుప్లాను వేసినపుడు ఒక ప్రాజక్టు ఒక ప్లానులోనే పూర్తిచేసేటట్లు వుండాలి. Construction and Operation Departments అనేవి రెండు వున్నవి రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డుక్రింద ఇవి అసలు complementary గా పనిచేయడము పోయి చాల rival Departments అయిపోయినవి. ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తి స్తంభాలు నాటడముతో Construction Department పని అయిపోయింది. Energise చేయాలంటే Operation వారు దానిని తీసుకోవాలి వారికి వీరికి మధ్యలో పేచీలు రావడం ఏదో correspondence జరగడం తద్వారా గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా కుంటుపడిపోవడం జరుగుతోంది. ఈ రెండింటిని combine చేసి 4, 5 జిల్లాలకు ఇప్పుడు ఎలా అయితే ఒకసర్కిల్ పెట్టారో అలా కాకుండా 2 జిల్లాలకొక సర్కిల్ నెలకొల్పితే—కావలసివుంటే వారి క్రింద technical side న ఒకరిని operation side న ఒకరిని ఇద్దరిని పెట్టుకోవచ్చు - ఇద్దరికి, రెండు డిపార్టుమెంటులలోని వారికి co-ordination ఏర్పడుతుంది అప్పుడు ఆ స్కీములు పూర్తిచేయడానికి వీలుఅవుతుంది. కొన్ని ప్రాజెక్టులకుగాను కొన్ని లైనులు construct చేయడం జరిగింది. రాయదుర్గంనుంచి భైరవానితిప్ప వరకు ఒక లైనును తీసుకొనివెళ్ళారు P W.D. క్రిందనే దానిఖర్చు అంతా వేయడము జరిగింది. ప్రాజక్టు ఖర్చులోనే ఇది చేసుకొన్నారు. అయితే ప్రాజక్టు పూర్తి అయిపోయింది. ఈనాడు అక్కడ lift gates electric power తో operate చేయాలనే నిశ్చయానికి వచ్చారు. మధ్యలో వున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలనే విషయము వచ్చేసరికి మరల percentage of return, remuneration అవన్నీ consider చేస్తున్నారు ఒక సంవత్సరం క్రిందట మంత్రిగారికి ఒక అర్జీని ఇచ్చాను అందులో ఒక విషయము అడిగాను ఎలాగు ప్రభుత్వము డబ్బు ఖర్చుపెట్టింది. ప్రాజక్టును ఎలాగు ఉపయోగపరుచు కొంటున్నారు. దానిని State Electricity Board కు transfer చేయడము లాంటి ఇబ్బందులు లేకుండా దోవలోవున్న గ్రామాలకు percentage of return చూడకుండా supply చేసినట్లయితే గ్రామాలలోని పరిశ్రమలను పెంచుకోడానికి అనుకూలముగా వుంటుంది ఒక policy matter గా decide చేయవలసి వుంటుంది. ఇది Electricity Board కు Electricity Department కు సంబంధించిన విషయము కాదు. ఈ విషయములో

ప్రభుత్వము ప్రత్యేకముగా శ్రద్ధతీసుకొంటుందనే అనుకొంటున్నాను ఇవాళ ఉదయము ఒక adjournment motion ఇచ్చాను స్పీకరుగారు దానిని త్రోసివేశారనుకోండి, మంత్రిగారి దృష్టికి తేవాలనే ఉద్దేశముతోనే అది తెచ్చాను. శ్రీశైలం ప్రాజక్టు విషయములో మహారాష్ట్ర ఇరిగేషన్ మినిస్టరు ఒక స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. ప్రాజెక్టుకు డబ్బు కేటాయించుకోగానే ఆ ప్రాజక్టు అయినట్లు లెక్కకాదు. మా objections ఏవయితే వున్నవో అవి ఇప్పటికి వున్నవి అనే విషయాన్ని మహారాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు ఇది చాల serious గా తీసుకోవలసివచ్చింది. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం డబ్బు వెచ్చించినప్పటికి అసలు ప్రాజక్టు పూర్తిఅవుతుందా లేదాఅనే సందేహానికి ప్రజలలో దారితీసింది. కాబట్టి కచ్చితముగా ఈ ప్రభుత్వము దానిని dispel చేస్తూ స్టేటుమెంటు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

(Smt. T. Lakshmi Kantamma in the Chair)

*శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ : అధ్యక్షా, విద్యుచ్ఛక్తి మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. మన రాష్ట్రము వ్యవసాయ రాష్ట్రము. అందు మూలాన గ్రామ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం. ఈసంవత్సరం 100 గ్రామాల కొరకే విద్యుచ్ఛక్తి స్కీము వేశారు. ఇది చాల ఆశ్చర్యకరమైన సంగతి. కనీసము 500 గ్రామాల కయినా విద్యుచ్ఛక్తి ఇస్తే రైతాంగానికి కొంతవరకు సహాయపడినవారము అవుతాము Oil engines పెట్టుకొని రైతులు చాల బాధపడుతున్నారు వ్యవసాయదారులకు సరిపోయిన ఆదాయము కల్పించాలంటే విద్యుచ్ఛక్తి సదు పాయాలు వారికి ఎక్కువగా కల్పించాలి తెలంగాణా ప్రాంతములో ఒకటే రేటు ప్రకారము విద్యుచ్ఛక్తిని సరఫరాచేయాలి పాతరేటు, కొత్తరేటు అని అంటూ తెలంగాణా ప్రాంతములో వసూలుచేస్తున్నారు. పాతరేటును తీసివేసి ఒకే రేటును నిర్ణయించాలని సూచన చేయుచున్నాను. మహబూబ్ నగర్ జిల్లా హెడ్ క్వార్టర్సులో కూడ పాతరేటే అమలుజరుగుతోంది. అలం పూర్ తాలూకా హెడ్ క్వార్టర్సుకు electricity ఇచ్చి 4 సంవత్సరాలు అయింది. అక్కడున్న 4, 5 గ్రామాలు సర్వేచేశారు. ఇంతవరకు అవి ఏ స్థాయిలో వుంది, ఏమి సంగతి, ఏమి చర్య తీసుకొన్నారు అనేది ఏమీ తెలియ పరచలేదు మన ఆంధ్రదేశం ఎక్కువగా ధాన్యాలను ఉత్పత్తిచేసి, ఇతర రాష్ట్రములకు ఎగుమతిచేయడములో ముందంజవేస్తున్నది Lift irrigation విషయములో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారికి తెలియ పరుస్తున్నాను.

మనకు ఎక్కువ విద్యుచ్ఛక్తి సరఫరా కావాలంటే, శ్రీశైలం ప్రాజెక్టు తొందరగా నిర్మించాలి. ఆ ప్రాజెక్టు ఇంకా మనం మొదలుపెట్టలేదు. దానిని తొందరగా నిర్మించేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమను క్షామదేవతనుండి రక్షించ గలుగుతామనే ఆశ ఉన్నది. విద్యుచ్ఛక్తి లైన్స్ వేస్తారుగాని, బావులకు త్వరగా కరెంట్ ఇవ్వరు. చేను ఎండిపోతున్నదని రైతులుపోయి ప్రభుత్వోద్యోగులకు మొరపెట్టుకొంటు న్నప్పటికి, వారి జేబులు నిండితేగాని కరెంట్ ఇవ్వటంలేదు. దేశానికి వెన్నె ముక అయినటువంటి గ్రామసీమలకు ఎక్కువ సదుపాయాలు, సౌకర్యాలు కలుగజేయాలి. కరెంట్ ఇవ్వటంలో ఆలస్యం చేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను రైతులు కష్టపడి మోటార్ ఇంజన్స్ వేసుకొన్నప్పటికి ప్రభుత్వం వారికి సకాలంలో కరెంట్ ఇవ్వకపోవటం వల్ల రైతులు నష్టపడటం, పంట ఎండిపోవటం, ఆహారోత్పత్తి తగ్గిపోవటం జరుగుతున్నది. కాబట్టి గ్రామసీమల్లో బావులకు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు త్వరగా ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని, రైతులకు మేలు కలుగజేయాలని కోరుతూ యీ అవ కాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ బసవమానయ్య (అంథోల్) : ప్రభుత్వం ఇచ్చిన శ్వేతపత్రంలో తెలంగాణాలో ఎలక్ట్రిసిటీ విస్తరణకు సంబంధించి కొన్ని లెఖ్ఖలు ఇచ్చారు. వారు ఇచ్చింది వైట్ పేపర్ కాదు. అది బ్లాక్ పేపర్‌లాగా మాకు కను పిస్తున్నది. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 1500 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చారు. దాంట్లో మూడవవంతు తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇచ్చి ఉండి తీరవలయును. కాని, తెలంగాణాలో 360 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి ఇచ్చారు. 500 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వవలసిఉండగా 360 గ్రామాలకు మాత్రమే ఇవ్వటము శోచనీయము. 140 గ్రామాలకు ఇవ్వలేదు. కాని ప్రభుత్వం ఇచ్చిన శ్వేతపత్రంలో "ఇదివరకు తెలంగాణాలో 19 గ్రామా లలో విద్యుచ్ఛక్తి ఉండగా, ఇప్పుడు 19 రెట్లు—19 × 19 = 361 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వబడినట్లు చూపించారు. తెలంగాణాలో 19 రెట్లు విద్యుచ్ఛక్తి విస్తరణ జరిగిందన్నారు. ఆంధ్రలో ఇదివరకు 350 గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఉండగా, ఇప్పుడు నాలుగురెట్లు 1300 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చా మన్నారు. ఆంధ్రలో ఒకటికి నాలుగింతలు. తెలంగాణాలో ఒకటికి పంధొనిమి దింతలు ఎలక్ట్రిసిటీ విస్తరింప జేశామని—యీ విధంగా తప్పుడు లెఖ్ఖలు చూపించారు. సరైన లెఖ్ఖల ప్రకారంచూస్తే—ప్రభుత్వం తెలంగాణాలో 140 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ విస్తరింప జేయవలసి ఉండెను. తెలంగాణాకు సంబంధించిన డబ్బు 12 కోట్ల రూపాయలు ఉన్నది. ఆ డబ్బు ఖర్చుపెట్టి తెలంగా

ణాను అభివృద్ధిలోకి తీసుకురావాలని రీజినల్ కమిటీవారు కోరారు. కాని ఆ డబ్బు తమదగ్గరలేదని ప్రభుత్వము చెబుతున్నది. ఆ డబ్బుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇదివరకే బ్యాంక్‌లలో తాకట్టుపెట్టి ప్రభుత్వం ఆ డబ్బు వినియోగించింది ఆ డబ్బు ఇప్పుడు ప్రభుత్వంచేతిలో లేదు. ఆడబ్బు తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ఖర్చుపెట్టకపోవటానికి కారణం ఏమిటి ? తెలంగాణా ప్రాంతంలో ఎగ్రికల్చర్‌కు సమయానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వటంలేదు. ఎలక్ట్రిసిటీ ఇవ్వటంలో చాలా ఆలస్యం అవుతున్నది మొత్తం నర్సాపురం తాలూకాలో ఒక్క గ్రామానికిమాత్రమే విద్యుచ్ఛక్తి ఇవ్వబడింది ఆంధ్రలో ఒక్కొక్క తాలూకాలో వందగ్రామాలకు తక్కువకాకుండా ఎలక్ట్రిసిటీ ఇచ్చారు. తెలంగాణాలో ఒక్కొక్క తాలూకాలో ఒకొక్కక్క గ్రామానికిమాత్రమే ఎలక్ట్రిసిటీ ఇచ్చారంటే అది ఎంత శోచనీయమైన విషయమో ఆలోచించాలి. గిర్దావర్లు ఉండే హెడ్ క్వార్టర్స గ్రామాలకుకూడ ఇంతవరకు విద్యుచ్ఛక్తి ఇవ్వలేదు. ఎలక్ట్రిసిటీడిపార్టుమెంట్ కుంభకర్ణుడు లాంటిది దానికి వ్రాసిన ఉత్తరాలకు జవాబురాదు. ముసలాపురం గ్రామంలో పది స్తంభాలకు ఎలక్ట్రిసిటీ ఇచ్చి, మిగతాస్థంభాలకు వైర్ లేదని ఆపివేశారు ఆరునెలలనుండి ఆపివేయటం జరిగింది. ఆందోల్ తాలూకాలో ఉన్నటువంటి సంగారెడ్డి మెదక్ జిల్లాతో సంబంధం ఉన్నది. కాని ముసలాపురంమాత్రం నిజామాబాద్‌కు సంబంధించి ఉన్నది. మెదక్ జిల్లాలో ఉన్న ఒక గ్రామం నిజామాబాద్‌తో సంబంధంఉంచి, దానికి ఎలక్ట్రిసిటీ సప్లయి చేయటం లేదు. పోచారంలో 27-2-1961 నాడు మెదక్ జిల్లా పరిషత్ సమావేశం జరిగినపుడు గౌ. అప్పారావు. ఎం. ఎల్. ఏ. గారు తాము ఎగ్రికల్చర్ పర్పస్‌కొరకు ఎలక్ట్రిసిటీ తీసుకోటానికి లంచం ఇచ్చామని బహిరంగంగా చెప్పారు. ఒక గౌరవనీయులైన శాసనసభ్యులే లంచం లేకుండా విద్యుచ్ఛక్తి సంపాదించలేనప్పుడు, ఇక, సామాన్యమానవుల పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాల్సి ఉంటుంది. రేగూడ గ్రామంలో రాగిచుట్టలు, వైర్‌లు కొలిమిలో కాల్చి మెటల్‌గా చేసి అమ్ముతున్నారని చెప్పారు. అది ప్రభుత్వం గట్టిగా పరిశీలించవలసి ఉన్నది. ఎలక్ట్రిసిటీ బోర్డువారు లోన్ బాండ్స ఇచ్చి ప్రజల నుండి అప్పు తీసుకొంటున్నారు. వాటికి మార్కెట్‌లో రెండు రూపాయలు విలువ తక్కువ ఉన్నది. ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రామిసరీనోట్స్‌కు 99 రు. నాలుగణాలు యీ రోజు మార్కెట్‌లో విలువ ఉంటే, ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఇచ్చే లోన్ బాండ్స్‌కు మార్కెట్‌లో ధర పది రు. లు తక్కువే ఉంటుంది. అంథోల్ తాలూకాలో చింతల శంకరయ్యగారు 4000 రు.ల బాండ్స కొంటే, వారు మూడు నెలలు పైరవిచేస్తేగాని, వారికి బాండ్స ఇవ్వటం జరగలేదు. మా ఇంటికి ఇచ్చిన మీటర్ నంబర్ 165. అది ఒక నెలలో రెండు రూపాయలు,

ఒక నెలలో ఆరు రూపాయలు ఖర్చు అయినట్లు చూపిస్తుంది ఈ తేడా ఎందుకు ఉంటుందోనని అక్కడి సూపర్ వైజర్ కు పిటీషన్ పెట్టాను ఒక నెల అయిన తర్వాత జిల్లా ఆఫీసర్ కు పిటీషన్ ఇచ్చాను మళ్ళీ ఒక నెలకు బోర్డువారికి వ్రాశాను నాలుగవ నెలలో మంత్రిగారికి ఇచ్చాను. ఎవరిదగ్గర నుండి జవాబు రాకపోయేసరికి పర్సనల్ గా మంత్రి సత్యనారాయణరాజుగారికి ఒక లెటర్ వ్రాశాను. "ఈ విధంగా జరిగింది, అసలు పని జరిగే మార్గం ఏమిటో చెప్పాలని" వ్రాశాను లెటర్ వ్రాయగానే 20 రు.లు చార్జి చేశారు మంత్రిగారికి వ్రాసిన లెటర్ మీద చర్యతీసుకొంటామని నాకు రిసీట్ పంపించారు ఒక ఆఫీసర్ వచ్చి మీటర్ సరిగ్గా ఉంటే పది రూపాయలు ఇచ్చేస్తాము, లేకపోతే పది రు.లు ఖర్చు అవుతుందని చెప్పి, పది రూపాయలు నా దగ్గరనుండి తీసుకుపోయాడు. ఆ మీటర్ తీసుకువెళ్ళి, ఇంకో మీటర్ సప్లయి చేశారు. అది సరిగా నడుస్తోంది. నేను ఉత్తరం వ్రాసినా, నాలుగు నెలలు అయినప్పటికీ జవాబు ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తిస్తుంటే, దానికి అర్థం ఏమిటి? తెలంగాణా ప్రాంతంలో యీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో జరిగే వ్యవహారాలను "దస్తగైబన్" అంటారు దస్తగైబన్ అనే కంపెనీ ఒకటి ఉండెను 8, 10 లిస్టు పెట్టి, ఆ లిస్టు ప్రకారం 1-0-0 డబ్బు చెల్లించి, ఆ ఫారం తీసుకునేది మళ్ళీ ఐదారు మందికి ఆ ఫారాలు ఇచ్చేది. ఆ విధంగా ఆ కంపెనీకే లాభం గాని; యీ తీసుకొన్నటువంటివారికి ఎప్పుడూ లాభం లేకపోయేది. దీనిని ఆంధ్రప్రాంతానికి సంబంధించిన భాషలో "కుంభకోణం" అని అంటారు. ఎలక్ట్రిసిటీ బోర్డు స్వతంత్రమైనది, ప్రభుత్వంతో సంబంధం లేదు అని అంటారు కాని దానిలో విపరీతంగా లంచగొండితనం ఉన్నది. 100 రు.లు ఖర్చుపెడితే గాని బావులకు ఎలక్ట్రిసిటీ రాదు ఈ లంచగొండితనం దూరంచేయటానికి ఎందుకు ప్రభుత్వం ప్రయత్నంచేయదు.

జిల్లాపరిషత్ సమావేశంలో నేను స్వయముగా లంచము యిచ్చినానని M. L. A. చెపుతున్నాడు. దానిమీద ఎందుకు enquiry చేయరు? ఇక్కడ మాట్లాడినప్పుడు ఎంతోమంది 100 రూపాయలు ఇచ్చేవరకుకూడ కాలేదు అని చెపుతూవుంటే దానిని ఎందుకు enquiry చేయరు? ఇచ్చిన petitions మీద, చెప్పిన మాటలమీద ఎంతవరకు అయితే చర్య తీసుకోరో అప్పుడు అధికారులు ఏమి అనుకుంటారు? "ఇదంతా inside paper dancing. Assembly లో వాళ్ళు చెపుతూ ఉంటారు. Minister చెప్పిన 10 ఊళ్ళు సరిగా చూసుకుంటే మన పని అయిపోయింది. ఆఫీసులో ఉన్నా, ఇంటికాడ ఉన్నా ఎక్కడున్నా పనిఅయిపోతుంది. మనం అంతా బరాబర్ డబ్బు తీసుకొనేదే గదా. మనకేమి పట్టింది. ఇది పార్టీప్రభుత్వం. గ్రూపులు సంతోషపడితే అయిపోయె. మనలను

అడిగేది ఎవరు ?" అని ఈయొక్క responsibility ని వారు తెలుసు కోవడం లేదు దీనిని ప్రభుత్వం గట్టిగా గ్రహించనందువల్ల నే గ్రూపుకు సంబంధించిన వ్యవహారం అని, పార్టీకి సంబంధించిన వ్యవహారం అని executive వాళ్లు తెలుసుకొని ఏకపక్షంగా ప్రవర్తించి స్వార్థాన్ని సాధించుకుంటున్నారు ఇదంతా ఎందుకు చెపుతున్నామంటే – దేశం ఉన్నది ప్రజలు ఉన్నారు. ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీలో జరిగే విషయాలు పత్రికల ద్వారా దేశానికి తెలుస్తాయి. ఒక M. L. A ఇక్కడ చెపుతున్నాడు అంటే– ఆ ప్రాంతానికి సంబంధించిన లక్ష ప్రజలయొక్క ఆవేదన ఇక్కడ తెలుపబడుతోంది అన్నమాట "ఈ ఆవేదనను ప్రభుత్వం గ్రహించకుంటే ఏమవుతుంది ? మాకు రష్యాలో ఉన్నంత మెజారిటే ఉన్నది. మాకు ఎదురేలేదు కొంతమంది చెపితే ఏమి అవుతుంది ? గట్టిగా ఉన్నాం" అనుకుంటే చాల పొరపాటు మహావిశాల సాగరంలో పోయే నవాడకు ఛిద్రం పడింది అంటే దానినుంచి ఆ నవాడ కూడ పడిపోయే పరిస్థితి వస్తుంది. నేను రాజకీయంగా చెప్పడం లేదు శ్వేతపత్రంలో ఒకటికి 4 అని, 19 గ్రామాలు ఉంటే అవి 350 గ్రామాలు అయినాయి అని ఇటువంటి తప్పుడు లెక్కలు ఎందుకు చూపించాలి ? ఒక విషయమును మెప్పించే ప్రయత్నంగా ఎందుకు చేయాలి ? తెలంగాణా ప్రాంతంలో ప్రజలకు అవసరమైన గ్రామాలలో విద్యుచ్ఛక్తిని ఎక్కువగా ఇచ్చే ప్రయత్నము చేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన విద్యుచ్ఛక్తి డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయ దలచుకొన్నాను దయచేసి మంత్రిగారు ఈ విషయంలో తగుశ్రద్ధ వహిస్తారని నేను ఆశిస్తున్నాను. గ్రామాలలో రైతులకు విద్యుచ్ఛక్తి supply చేయుటలో ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నవి. అది జాగ్రత్తగా ఆలోచించాల్సిన విషయం. మొట్టమొదలు ఆ పద్ధతులను మార్పు చేయవలెనో లేక అసలా విధానములోనే మార్పు కావలెనో, ఆ విషయంకూడ ఆలోచించాలి. మొట్టమొదట రైతు application పెట్టుకుంటాడు దాని తరువాత estimates సిద్ధమయ్యేవరకు 6 మాసాలు పడుతుంది. దానికొరకు District Head-quarters Office లోకి వెడితే estimate చేసేపని మాదికాదు పైకి వెళ్ళాలని అంటారు. పైకి వెళ్ళి పైరవి చేసుకోవాలి. నేను అనుకుంటాను— ఎవరు ఎక్కువగా పైరవీ చేసుకుని ఆ యొక్క estimates సిద్ధం చేయించుకుంటారో వారికికూడ అది త్వరలో దొరికేది కష్టం. ఇంతవరకు Assembly లో చర్చలు జరిగినట్లుగా, అది పొరపాటు కాదనుకుంటాను. కొంతడబ్బు వ్యయపరచి లంచాలు యిచు

కుంటే త్వరగా అయ్యే అవకాశం దానిలో లేకపోలేదు. ఈ విధానం రైతులకు ఎంతో కష్టం కలిగిస్తున్నది ఇన్ని బావులకోరకు ఇన్ని horse powers తీసుకుంటాము అని application పెట్టుకున్న వెంటనే ఒక నెలలోపల లేకపోతే 15 రోజుల లోపల estimates సిద్ధంకావాలని నిర్ధారణచేసి ప్రభుత్వం ఎందుకు ఇవ్వకూడదు ? ఆ విధంగా చేసినట్లయితే రైతులకు సౌకర్యం కలుగుతుంది. లేకుంటే అక్కడ main line వచ్చినప్పటికీ 6 నెలలు, సంవత్సరం తరబడి పైరవి చేసినప్పటికీ రాకుండాపోయినట్లయితే ఎంతో కష్టం అవుతుంది స్థంభాలు వచ్చి మా బావిదగ్గర నిలబడ్డాయి గాని current మాత్రం మాకు రావడంలేదు. ఎంతో ఖర్చుపెట్టి పంపులు తెచ్చుకుంటాడు. ఎంతఖర్చు పెట్టుకున్నప్పటికీ చాలకష్టం అవుతోంది కాబట్టి ప్రభుత్వం అలోచించి ఈ విధానంలో మార్పు కలుగచేసి ఒక ముద్దతు దానికొరకు ఏర్పాటుచేసి ప్రజలనుంచి application వచ్చిన వెంబడే ఇన్నిరోజులలోపల estimate complete అయి, త్వరగా మంజూరు అయ్యేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను. శ్రీ సత్యనారాయణరాజుగారు ఇచ్చిన వివరణలో 1961-62 లో మండలికి లభ్యమయ్యే 385 లక్షల మొత్తంలో ఆంధ్రకు 150 గ్రామాలు, తెలంగాణా ప్రాంతములో 25 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది అని ఉన్నది ఆ విషయం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. ఈ విషయంలో సరైనటువంటి సమాధానం మంత్రిగారు చెపుతారు అని నేను ఆశిస్తున్నాను. ఇది ప్రపోర్షనా, లేక యే కారణముకొరకు తక్కువగా ఏర్పాటు చేయబడ్డది ? ఆ కారణాలన్నిటినీ జవాబులో స్పష్టపరచాలని నేను స్వయంగా మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ Co-operative electric సంస్థను బోర్డువారు స్వాధీనపరచుకున్నారు. దానిలో 80 వేల రూపాయలు ప్రజలయొక్క వాటాలు ఉన్నాయి. ఇంతడబ్బు market value ప్రకారంగా ఇస్తున్నాం అని చెప్పి తీసుకున్నారు. గాని ఇంతవరకు market value ప్రకారంగాగాని, దేనిప్రకారంగా గాని, డబ్బు ఇవ్వడంలేదు. దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నది వాటాదారులు అంతా మా డబ్బు పోగొట్టుకున్నామా? సహకార సంఘాలు అంటే ఇంతేనా, అని సహకారసంఘాల యొక్క బదనామి జరుగుచున్నదిగాని అంతకు మించి ఏమిలేదు. Market value ప్రకారముగా ఏ డబ్బు అయితే వస్తుందో అది వెంటనే వాటాదారులకు యిస్తే సహకార సంఘాలయొక్క బదనామి పోతుంది. అక్కడ ఉండే Managing body పైన ఉన్న బాధ్యత తొలగిపోతుంది. కాబట్టి దయచేసి సహకార సంఘానికి market value ప్రకారంగా యివ్వవలసిన డబ్బును వెంటనే చెల్లించాలని సవినయంగా మనవిచేస్తున్నాను మహబూబునగర్ జిల్లా, ప్రాజెక్టులు ఉన్న District కాదు. ఒకచిన్న ప్రాజెక్టు

కోయిల సాగర్ అనేది ఉన్నది. తక్కిన తాలూకాలలో lift irrigation పైన minor irrigation పైన ఆధారపడిన గ్రామాలు. ఒకవైపు అధికోత్పత్తి కావాలి అనుకుంటూ ఇంకోవైపున elcetricity supply చేయకుండా ఉండడము జరుగుతోంది లైనులు వడ్డచోట కూడ supply కాకుండా జాప్యం జరుగుచున్నందువలన అధికోత్పత్తి దెబ్బతినడమే గాకుండా, రైతు lift irrigation పైన ఆశ పెట్టుకొని మోటలు మొదలైన యితర ఆధారాలను సరిచూసుకోకుండా ఉండడం వల్ల చాలమటుకు పంటకు కూడ నష్టం వస్తున్నది. ప్రాజెక్టులు లేని districts కు, తాలూకాలకు, main lines లేకపోతే త్వరగా main lines కూడ వేసి ప్రథమ ప్రాధాన్యత యిచ్చి విద్యుచ్ఛక్తి supply చేయాలని సవినయంగా కోరుతున్నాను ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) అధ్యక్షా, మూడవ ప్రణాళికలో విదుచ్ఛక్తికోసం చాల తక్కువ డబ్బు కేటాయించారని ప్రతి సభ్యుడు చెప్పినారు. ఈ సందర్భంలో ఒక విషయం గమనించాలి. ఈ రహస్యాన్ని మొట్టమొదట మన మంత్రిగారు గమనించినట్లుగా ఉన్నది. అందువల్లనే నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోవాలని కేంద్రప్రభుత్వానికి సూచించారు. దానిని నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోనంతవరకు మనకు విద్యుచ్ఛక్తికి ఏ మాత్రం డబ్బు రాదనే విషయం సత్యం. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం allotments యిచ్చేటప్పుడు power and irrigation ఒకటిగా ఉంచి, irrigation కు ఎక్కువగా యిచ్చిన రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తికోసం చాల తక్కువ యివ్వడం పరిపాటిగా ఉంటున్నది. Irrigation కు ఎక్కువ, విద్యుచ్ఛక్తికి తక్కువ యిస్తున్నారు Irrigation కు ఎక్కువగా యిస్తున్నంత వరకు విద్యుచ్ఛక్తికి మనము కోరుకొన్నంత యివ్వరు కాబట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా చేయాలని కేంద్రాన్ని కోరవలసివస్తోంది మంత్రిగారు కూడ యిది గమనించి సక్రమంగా ఆలోచన చేశారు. అలాంటి ఆలోచనను pursue చేయాలని వారిని కోరుతున్నాను. ఈ విషయమై మేము యీ సభముందు ఒక తీర్మానం కూడ తీసుకురావాలని అనుకొంటున్నాము. మంత్రిగారే ఒక తీర్మానం— నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా ట్రీట్ చేయాలని తెస్తే, ప్రతిపక్షాల వారందరూ కూడ సమర్థిస్తారని మనవి చేస్తున్నాను. దానిని నేషనల్ ప్రాజెక్టుగా ట్రీట్ చేసినప్పుడు విద్యుచ్ఛక్తికి ఎక్కువ డబ్బు వస్తుంది. ఈ విషయం మంత్రిగారు గట్టిగా pursue చేయాలని కోరుతున్నాను.

Rural Electrification కు డబ్బు యిచ్చారు. దానిని ఏవిధంగా ఖర్చు పెడుతున్నారో చూడాలి దానికి ఒక ప్రాతిపదిక ఉండాలి, లేకపోతే సాధ్యం కాదు. మంత్రిగారు, నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని కోరారు. చేస్తాము, వాటిని తప్పనిసరిగా పరిశీలిస్తారని నమ్ముతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 30 లక్షల 25 వేల పైన బావులు ఉన్నాయి రాయలసీమలోనే 1 లక్ష 50 వేలకు పైగా ఉన్నవి. చిత్తూరు జిల్లాలో 80 వేల కంటె ఎక్కువ బావులు ఉన్నవి. వీటన్నింటికి విద్యుచ్ఛక్తి యివ్వగలిగితే వ్యవసాయం అభివృద్ధి అవుతుంది. ఇంతవరకు 13 వేల 500 బావులకు యివ్వగలిగాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా చేస్తే తప్పనిసరిగా వీటన్నింటికి విద్యుచ్ఛక్తి యివ్వటానికి వీలుంటుంది. వ్యవసాయానికి ఉపయోగించే బావులన్నింటికి rural electrification sanction చేస్తే ఎక్కువ irrigation సౌకర్యాలు కలుగుతాయి ఇది మంత్రిగారికి తెలియని విషయం కాదు. డీసెల్ ఆయిల్‌మీద పన్నులు పెంచుస్తున్నారు, దీనివల్ల వ్యవసాయోత్పత్తికి ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నవి. విద్యుచ్ఛక్తి యివ్వకపోతే చాల నష్టం వస్తోంది. చిత్తూరు జిల్లాలో 16%, అనంతపురం 15%, కడప 16%, యీవిధంగా పర్సెంటేజ్ ప్రకారం యిస్తున్నారు కాని ఆ విధంగా కాకుండా proportionate గా బావులననుసరించి విద్యుచ్ఛక్తి యివ్వాలని కోరుతున్నాను

డిపార్టుమెంటుకు సంబంధించిన విషయాలు చెబుతాను Constructionకు ఒక ప్రత్యేకశాఖ ఉన్నది. దానితో బాటు operation ఉన్నది. యీ పద్ధతివల్ల scehemes ను అమలు పరచుటలో కష్టముగా ఉన్నది Investigation ప్రత్యేకంగాఉంటూ, operation కూడ ప్రత్యేకంగా ఉంటోంది. డిస్ట్రిక్టును ఒక యూనిట్‌గా పెట్టి Divisional Engineer క్రింద operation, construction ఏకం చేసి ఆయన క్రింద ఉంటే investigate చేయించుటకు, స్కీమ్సు implement చేయుటకు సులభముగా ఉంటుంది. ఆ రెంటిని సమన్వయంచేసి యీశాఖను పునర్నిర్మాణము చేయుట బాగుంటుందేమో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను వికేంద్రీకరణంకూడ చాల అవసరంగా ఉన్నది. కనెక్షన్సు యిచ్చుటలో ఆలస్యం అవుతోంది. క్రింద ఉన్న సూపర్‌వైజర్ కనెక్షన్స్ యిచ్చే విషయం అట్లా ఉంచండి. కాని అగ్రిమెంట్సు తీసుకోవలసిన వారు, శాంక్షన్ చేయవలసినవారు సూపరింటెండింగ్ ఇంజనీరు వారు ఎక్కడో చాల దూరమునుంచి వచ్చి, వారి పనులు చూసుకొంటూ వీటినికూడ చూచి శాంక్షన్ చేయాలంటే వారికి కష్టమైపోతున్నది. అందువల్ల sanctioning authority, Divisional Engineer కే యిస్తే వారు సులభముగా

చేయుటకు వీలుంటుంది. ఈనాడు సాధారణంగా గ్రామాలకు విద్యుచ్ఛక్తి కావాలంటే 50 వేల రూపాయలైనా, లక్షరూపాయలైనా బోర్డుకు వెళ్ళవలసిన అవసరం కలుగుతోంది అక్కడ శాంక్షన్ కావాలంటే చాల కష్టము. సాధారణంగా ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తి కావాలంటే రు 50 వేల కంటె ఎక్కువకాదు. దానిని Divisional Engineer sanction చేయవచ్చును, 1 లక్షరూపాయల ఎస్టిమేటయితే సూపరింటెండింగ్ ఇంజనీరు శాంక్షన్ చేయవచ్చును ఈ విధంగా ఏర్పాటుచేస్తే సులభంగా ఉంటుంది. అలా sanctioning authority ని decentralise చేస్తే implementation త్వరగా జరిగే వీలుంటుంది

తరువాత tariff integrate చేయవలసిన అవసరం ఉన్నది ఈనాడు sliding scale లో రెవిన్యూ వసూలుచేస్తున్నారు ఒక సంవత్సరంలో Horse Power 200 యూనిట్స్ వరకు విద్యుచ్ఛక్తి వాడుకొన్నప్పుడు 1 యూనిట్‌కు 1½ అణాలు చెల్లిస్తున్నాము, 200 నుంచి 500 యూనిట్స్ వరకు 0-1-3, 500 యూనిట్సుకు మించితే 0-1-0 చొ॥ చెల్లిస్తున్నాము. కాని మైసూరులో sliding scale లేదు Flat rate ఉన్నది. సాధారణంగా 500 యూనిట్స్ కంటె రైతులు హెచ్చుగా తీసుకోరు. Flat rate వేసినా తక్కువరాదు. మైసూరులో 105 యూనిట్స్ వరకు 5 నయాపైసలు, 105 కు పైన 8 నయాపైసలు వసూలు చేస్తున్నారు మనం కనీసం flat rate వేసి 6 నయాపైసలు పెట్టితే రైతులు విద్యుచ్ఛక్తిని ఎక్కువగా తీసుకొనుటకు వీలుంటుంది.

గ్యారంటీ కొరకు మనం రు. 20 లు తీసుకొంటున్నాము, మద్రాసులో 15, మైసూరులో రు. 18 తీసుకొంటున్నారు. మన వద్ద యింత హెచ్చు ఎందుకో చెప్పాలి పాతకాలములో మద్రాసునుంచి మనం విద్యుచ్ఛక్తి తీసుకొంటున్నప్పుడు రైతులు గ్యారంటీ యిచ్చియున్నారు. దానిని మార్చి యిప్పుడు fresh guarantees తీసుకోవాలని మన శాఖవారు కోరుతున్నారు. అది ఎందువల్ల ? అసలు గ్యారంటీ సవరించుటకు వీలున్నదా ముందు పరిశీలించాలి. Uniform rates తీసుకురావాలంటే ఒక విషయం మనవిచేస్తాను. మొట్టమొదట చుట్టుప్రక్కల గ్రామాలకు విద్యుచ్ఛక్తి రానప్పుడు ఒక గ్రామంలో 10, 15 బావులకే కావాలన్నప్పుడు special guarantee యిచ్చి తీసుకొని ఉంటారు. తరువాత ఆ చుట్టుప్రక్కల నాలుగయిదు గ్రామాలకు వచ్చిన తరువాత యింకా special guarantee ఎందుకు ? అందువల్ల దానిని తగ్గించి uniformity గా రేటువేసి గ్యారంటీ తీసుకొంటే మంచిదికదా ? చుట్టుప్రక్కల నాలుగయిదు గ్రామాలకు విద్యుచ్ఛక్తి వచ్చినప్పుడు integrate చేసి మొత్తం

స్కీముగా తీసుకొని **ordinary guarantee** తీసుకొంటే సరిపోతుందని, **special guarantee** అనవసరమని మనవిచేస్తున్నాను.

నలగాంపల్లి అనే ఒక గ్రామం ఉన్నది. చంద్రగిరి తాలూకాలో కొన్ని గ్రామాలకు స్పెషల్ గ్యారంటీ ఇచ్చారు. అంతకుముందు అక్కడ లేదు. ఇప్పుడు మొత్తంగా వచ్చింది. మొగలి దగ్గర కొన్ని బావులకు మొట్టమొదట ఎలక్ట్రిసిటీ వచ్చింది. అక్కడ సుమారు 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వచ్చింది అయినప్పుడు ఆ స్పెషల్ గ్యారంటీని తగ్గించి, ఆర్డినరీ గ్యారంటీగా తీసుకోనే దానికి ప్రయత్నం చేయవలెనని నేను మనవిచేస్తున్నాను. రైతులు మోటారు గదులు కట్టుకొంటున్నారు. అక్కడ పైలట్ లాంప్స్ మాత్రం ఉన్నవి. దాని వల్ల విద్యుచ్ఛక్తి సరిగా వస్తున్నదా లేదా అనేది చూడటానికి వీలుంటుంది. అందులో రైతులు సాధారణంగా సామానులు పెట్టుకొంటారు అక్కడ ప్రత్యేకంగా లైటు పెట్టుకోవాలంటే, లైట్ చార్జెస్‌కు ప్రత్యేకమైన మీటర్ పెట్టుకోవలసిన అవసరం యీనాడు ఉన్నది కాని మద్రాసులో అలా లేదు. వారు ఒక లైటు ఉంచుకోవచ్చును ఆ లైటుకు కావలసిన విద్యుచ్ఛక్తికి ఎగ్రికల్చర్ రేటు ఇచ్చేటట్లుగా మద్రాసు టేరిఫ్‌లో ఉన్నది. ఇక్కడ కూడ అదే విధంగా సవరిస్తే తప్ప, రైతులకు ప్రయోజనం ఉండదు. ఇప్పుడు రైతులకు చాల కష్టంగా ఉన్నది. రైతులు ప్రత్యేకంగా ఒక లైటు వేసుకొనేదానికి కూడ మన ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు ఆమోదించటంలేదు ఒకలైటు వేసుకొనే అవకాశం కల్పించి, మద్రాసులో వలె దానికయ్యే చార్జిని ఎగ్రికల్చర్ రేటు ప్రకారం తీసుకొనే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. సత్యవేడు తాలూకాలో తిరుత్తని తాలూకా ప్రాంతం కొంత చేరింది. సత్యవేడుతాలూకా ప్రాంతానికిమాత్రమే ఇప్పుడు స్కీములు శాంక్షన్ చేయబడి ఉన్నవి. తిరుత్తని తాలూకాప్రాంతం చాల వెనుకబడిన ప్రాంతంగా ఉన్నది. తిరుత్తని తాలూకా మద్రాసురాష్ట్రానికి పోతుందని, అక్కడ అభివృద్ధికి మనంకూడ ఏమీ ప్రయత్నం చేయలేదు శ్రీహరిపురం చుట్టుప్రక్కల గ్రామాల ప్రాంతాలలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదు. ఆ ప్రాంతం ఇప్పుడు సత్యవేడు తాలూకాలో చేరి ఉన్నది దానికి సంబంధించి ఏమీ అభివృద్ధిచేయలేదు. "అసలు మనం మద్రాసు స్టేటుకు పోయినా బాగుండేది; కొత్తగా వచ్చినవారికి సౌకర్యాలు కలుగజేస్తున్నారు; ముందునుంచి ఉన్నవారికి ఏమాత్రం సౌకర్యాలు కలుగజేయటంలేదు"-అని వారు అనుకొంటున్నారు. కాబట్టి ఆ ప్రాంతంలో ప్రభుత్వం వెంటనే తప్పని సరిగా సౌకర్యాలు కలుగజేస్తారని ఆశిస్తున్నాను అముదాల ప్రాంతాన్ని పుత్తూరు తాలూకాకు చేర్చినారు. అముదాల ప్రాంతముకు కూడ ఏమాత్రం సౌకర్యాలు కలుగజేయకుండాఉన్నాము. ఆ ప్రాంతానికి ఎలక్ట్రిసిటీ తీసుకు

వచ్చేదానికి వీలుఉన్నది. కాబట్టి అక్కడ ఎలక్ట్రిసిటీ సప్లయిచేయాలని కోరుతున్నాను. మనం కార్పొరేషన్స్ తీసుకొంటున్నప్పుడు వస్తున్న చిక్కులను కూడ మంత్రిగారు పరిశీలనచేయవలెనని నేను కోరుతున్నాను. జడ్చర్ల కార్పొరేషన్ గురించి నేను చెబుతున్నాను. నేను నాలుగు మాసాల క్రితం సంగతి చెబుతున్నాను ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నదో తెలియదు అక్కడ ఉన్న ఉద్యోగస్థులను రిట్రెంచ్ చేయలేదు. వారి సర్వీసును రికగ్నైజు చేయలేదు అక్కడ అలాంటి పరిస్థితి ఉన్నదని వింటిని ఇప్పుడువారి పరిస్థితి ఎట్లా ఉన్నదో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. అక్కడ ఉద్యోగస్థులకు మేలు జరిగేవిధంగా చూడాలని కోరుతున్నాను. చిత్తూరు కార్పొరేషన్ విషయము ఒకటి చెప్పవలసి ఉన్నది చిత్తూరు కార్పొరేషన్ పెట్టినపుడు, మొదట అక్కడ రైతులను రెండువందలు, మూడువందలు, వెయ్యిరూపాయలు ఇవ్వమని అడిగి, వారినుండి డబ్బు వసూలుచేశారు అది కంట్రిబ్యూషన్‌గా వసూలుచేశారో, ఎట్లా వసూలు చేశారో — అది ఇప్పుడు నేను స్పష్టంగా చెప్పలేను కాని ఆ విధముగా ఒక లక్షరూపాయల వరకు వసూలు అయి ఉన్నదని నాకు తెలుసును ఆవిధంగా వారి నుండి డబ్బు వసూలుచేసి ఉన్నారు. ఇప్పుడు ఆ షేర్‌హోల్డర్స్‌కు ప్రభుత్వం కాంపెన్‌సేషన్ ఇవ్వబోతున్నారు. విద్యుచ్ఛక్తి తీసుకోటానికి, ముందు డబ్బు చెల్లించిన రైతులందరకు డబ్బు తిరిగి ఇవ్వవలసిన అవసరము ఉన్నది. ప్రభుత్వము ఇవ్వదలచుకొన్న కాంపెన్‌సేషన్‌నుండి వారికి కొంత డబ్బు ఇచ్చే విషయము పరిశీలించవలసి ఉన్నది. ఆ విషయము గురించి కూడ మంత్రిగారు తమ జవాబులోచెప్పవలసి ఉన్నది. సూపర్‌వైజర్స్‌కు డివిజన్ ఆఫ్ స్కేల్స్ ఇంతవరకు అనువర్తింపచేయలేదని తెలుస్తున్నది. వారికి ఎందుకు అనువర్తింప జేయలేదని అడుగుతున్నాను. అందరికి అనువర్తింప జేసినపుడు, వారికి కూడ అనువర్తింప జేయాలని కోరుతున్నాను పది పర్సెంట్ రిటరన్ తగ్గించటానికి వీలులేదని మినిస్టర్‌గారు చెప్పారు. ఒక ప్రాంతముతో ఎలక్ట్రిసిటీ కావాలని అక్కడి రైతులు కోరతారు. అక్కడ 10 పర్సెంట్ రిటరన్ రాకపోవచ్చును. కాని పది సంవత్సరాలలో అది రెమ్యూనరేటివ్ అయ్యే వీలు ఉన్నది ముందు 30 మంది ఎలక్ట్రిసిటీ కావాలంటే, ప్రభుత్వం అక్కడికి ఎగ్రిమెంట్ తీసుకోటానికి వెళ్ళినపుడు ఇంకా 40 మంది తమకుకూడ ఎలక్ట్రిసిటీ కావాలని ముందుకు వస్తారు. ఈ విధంగా పది సంవత్సరాలలో అది తప్పనిసరిగా రెమ్యూనరేటివ్ అయ్యే వీలు ఉన్నది. కాబట్టి పదిసంవత్సరాల స్కీము వేస్తే, యీ 10 పర్సెంట్ రిటరన్ రావాలనేది అడ్డురాకుండా ఉంటుంది. గ్రిడ్ మనం ఏర్పాటుచేయాలని అనుకొన్నాము. ఈ గ్రిడ్ ఏర్పాటు చేసేముందు ఒక ఆలోచచేస్తే మంచిది. గ్రిడ్

ఏర్పాటు చేయాలంటే — అవేవీ రెమ్యూనరేటివ్ స్కీమ్సు కావు. ముందు బేసిక్‌గా ఏర్పాటు చేసుకొంటే మరల ఎక్‌స్టెన్‌షన్స్ ఇవ్వటానికి వీలుంటుందని మన ఆలోచన. లేదా, సెవెన్ కె. వి. లైన్స్ ద్వారా ఎక్కువ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూట్ చేసి రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ఎక్కువగా చేసి, ఇరిగేషను సౌకర్యం కలుగజేసి, ఆ మీదట, అవసరమైనపుడు, యీ గ్రిడ్ ఏర్పాటు చేసుకోవటము మంచిదేమో పునరాలోచించాలని మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ మనకు జీవనాడి లాంటిది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిసిటీ పథకాలు సరిగా అమలు జరగటం లేదు. అంగట్లో అన్నీ ఉన్నవిగాని అల్లునినోట్లో శని అన్నట్లుగా మనకు ఎలక్ట్రిసిటీకి కావలసినటువంటి పొటెన్‌షియాలిటీస్ అన్నీ ఉన్నవిగాని, ఏ పని చేద్దామన్నా మనకు అనేక అభ్యంతరాలు ఎదురౌతున్నవి. ఇవాళ చవాన్ గారు మహారాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం ప్రాజెక్టు కట్టుకొన్నప్పటికీ, నీరు మాత్రం అక్కడకు పోనివ్వము" అని ధీమగా చెప్పారు. దీని విషయంలో కేంద్రప్రభుత్వం ఇంకా మౌనముద్ర వహించటం న్యాయము కాదు. ఇదివరకు జరిగిన ఒడంబడికను మళ్ళీ తిరగదోడాలనటం పొరపాటు అవుతుంది. మన రాష్ట్రప్రభుత్వము యీ విషయములో హెచ్చరికగానే ఉంటున్నది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి హెచ్చరిక చేసినపుడల్లా, మేముకూడ మన ప్రభుత్వాన్ని హెచ్చరిక చేయటము అవసర మవుతున్నది. మూడవ పంచవర్ష ప్రణాళికలో అమలు జరగవలసిన ప్రాజెక్టును నిర్మించే విషయములో కేంద్రప్రభుత్వము తటపటాయించి ఆలస్యము చేసినందువల్ల, మొత్తం భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి దెబ్బకొట్టినట్లు అవుతుంది ఇది కేంద్ర ప్రభుత్వము దృష్టిలో ఉంచుకోవలసిన అవసరము ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో మనం కొత్తగా అదనంగా నీరు అడిగింది లేదు. ప్లానింగ్ కమీషన్ వారు ఈ పెద్ద పెద్ద ప్రాజెక్టులకు సంబంధించి స్పెషల్ స్టడీకి టీమ్స్‌ను వేసింది. అదే గాడ్గిల్ కమిటీ. గాడ్గిల్ రాజీనామా ఇచ్చిన తర్వాత ఖోస్లాగారు అధ్యక్షులుగా వచ్చారు. ఇంటిగ్రేటెడ్ ప్లానే ప్రధానమైన ప్లాను అని వారు చెబుతూంటే — మళ్ళీ, అదికాదు, ఆలోచిస్తున్నాము అని కేంద్రప్రభుత్వం ఆలోచించటం తప్పు. మనం ఇదివరకు జరిగిన ఎగ్రిమెంట్‌కు కట్టుబడి ఉంటున్నాం. వారుకూడ కట్టుబడి ఉండాలి. లేకపోతే మనదేశం ఫెడరేషన్ ముక్కలౌతుంది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆవేశం పొందే పరిస్థితి తీసుకురావద్దని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. జవహర్లాల్ నెహ్రూను మన నాయకుడుగా సంతోషంతో స్వీకరిస్తున్నాము. వారు ప్రపంచం మొత్తములో ఉన్న పరిస్థితి అర్థం

చేసుకొంటున్నారు. కాంగోలో, ఇండియాలో ఉన్నమాదిరి ఫెడరేషన్ అవసర మని వారు చెప్పారు. మన రాష్ట్రాలన్నీ ఒకదానికొకటి సమన్వయపరచుకొని వ్యవహారం చేస్తున్నవి. కాబట్టి ఈ నదీజలాల విషయంలో నెహ్రూగారు గట్టిగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఈ సంవత్సరం Second FiveYear Plan లో ఉన్న డబ్బు సరిపోయే టట్లు లేదు గనుక పెంచుతామని చెప్పారు. మేము చెప్పాలనుకుంటున్నది అదే. ప్రభుత్వమే చేస్తామంటున్నది కనుక చాల సంతోషం. ఎంత పెంచబో తున్నారు ? మొత్తంమీద tempo అపవద్దు ఏమిజరుగుతుందో చూద్దాం. ప్రభు త్వానికి హామీయిస్తున్నాను. Hydro Electric Projects విషయంలో గాని Water Projects విషయంలోగాని ప్రభుత్వం ఏపని చేసినప్పటికి ఆంధ్ర ప్రజా నీకం అంతా వారి వెంబడి ఉన్నది. ప్రభుత్వం గనుక తటపటాయించింది అంటే ప్రభుత్వాన్ని నెట్టి అవతలపారేసి ముందుకువచ్చి కూర్చుంటారు కేంద్రప్రభు త్వంతో పోట్లాడడానికి. ఈ ధైర్యంతో వెళ్ళి కేంద్రప్రభుత్వానికి represent చేయండి అని చెపుతున్నాను. అందువల్ల ఈ డబ్బును ఎక్కువ ఖర్చుచేసి temponu మాత్రం తగ్గించవద్దు ఈ రెండుమాత్రమే చెప్పదలచుకున్నాను. మీరు ఈ అవ కాశం యిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

*శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు); అధ్యక్షా, Electricity పద్దు పైన చాలమంది సభ్యులు యిదివరకే మాట్లాడారు. మన ఆంధ్రప్రదేశ్‌లో నీటి వనరులతోపాటు భూమిని సాగుచేయడానికి electricty కూడ అత్యవసరమనే విషయం నిర్వివాదాంశము. దానికి యిప్పుడున్నదానికంటె ఎక్కువడబ్బు యివ్వలేము, నాగార్జునసాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. కనుక electricty పైన ఎక్కువడబ్బు ఖర్చుపెట్టలేము అని మంత్రిగారుకూడ intervene అయి చెప్పారు. రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు నాగార్జున సాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులను centre తీసుకోవాలనే దానిని వదలిపెట్ట కూడదు. భాక్రా, దామోదర్ లోయలాంటి అనేక ప్రాజెక్టులను, లిగ్నైటు ప్రాజెక్టు, థర్మల్ పవర్ స్టేషన్ మొదలైనవన్నీ కేంద్రం తీసుకొని చేస్తున్నది. అటువంటి వాటిని centre తీసుకున్నప్పుడు మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క పెద్ద ప్రాజెక్టు, జాతికంతకు ఉపయోగించేటటువంటి దానిని ఎందుకు తీసు కోరు. దాని కొరకు యిప్పటికికూడ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నం చేయాలి. మన మందరము కలిసి ప్రయత్నం చేసినట్లయితే యిప్పుడున్నటువంటి పరిమి తులలోనుంచే electricity కి కావలసిన డబ్బును సంపాదించుకోడానికి అవ కాశం ఉంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళిక రూపొందించే సందర్భంలో

యిటువంటి గట్టి ప్రయత్నం ఎంతవరకు చేశారో, అది ఎందువల్ల నెరవేరలేదో మంత్రిగారు తప్పకుండా శాసనసభకు వివరించాల్సిన అవసరం ఉన్నదని మీద్వారా మనవి చేస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్ లో generating capacityని పెంచవలసిన అవసరం ఉన్నది Plan లో కొన్ని సూచించారు ఇదివరకు ఉన్నవాటిని కొన్ని extend చేయడమే కాకుండా రెండవ ప్లాన్‌లో వేసినవాటిని నిర్మించడమే కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు Third plan లో నిర్మిస్తామని, రామగుండం థర్మల్ స్టేషన్ పెంచుతామని యింకా ఏవో కొన్ని చేస్తామని చెప్పారు వాటిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయవలసి ఉన్నది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును Flood Control Scheme క్రింద తీసుకుని చేయడానికి వీలు ఉంటుందేమో ప్రభుత్వం ఆలోచించి ఉండాల్సినది. గతసంవత్సరం Electricity Demand వచ్చినప్పుడు ఈ సమస్యను చాలమంది సభ్యులు తీసుకువచ్చారు. గోదావరి floods వల్ల చాల నష్టం జరుగుతున్నది. Flood Control Scheme క్రింద డబ్బు ఉన్నది. ఆ డబ్బును ఉపయోగించి ఇచ్చంపల్లి స్కీమును కూడ తీసుకోవడం ఎందువల్ల సాధ్యం కాదో ప్రభుత్వం ఆలోచించాలి. నిజాంసాగర్ లో seasonal conditions వల్ల సక్రమంగా నీరు లేకపోవడంచేత ఆ power house పూర్తి capacity తో పనిచేయకుండా పోతున్నది అటువంటి చోట థర్మల్ పవర్ స్టేషన్ పెట్టి దానిని stabilize చేయడంకోసం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఇదివరకు దేవనూర్ ప్రాజెక్టు కట్టి ఆ నీటి storage capacity తోటి నిజాంసాగర్‌ను stabilize చేయాలనే ప్రయత్నం ఆలోచనలో ఉన్నది దేవనూర్ ప్రాజెక్టు దాదాపు వదలివేసుకున్నట్లే కన్పిస్తున్నది. అందువల్ల ఈ రూపంలోనైనా చేయాలి. లేదా దేవనూర్ ప్రాజెక్టును electricity project గా నిర్మించేందుకు అవకాశంఉన్నదేమో ప్రభుత్వం ఆలోచించాలి. మొత్తం capacity ని పెంచవలసిన అవసరం ఉన్నదని తమ దృష్టికి తెస్తున్నాను. దీనిని పంపకం చేసే విషయంలో యింతవరకు మొత్తం 2708 గ్రామాలకు యిచ్చామని తెలంగాణాలో 483, ఆంధ్ర ఏరియాలో 2325 గ్రామాలకు యిచ్చామని మంత్రిగారు సెలవిచ్చారు. ఆ విధంగా తెలంగాణాలో 25 times పెరిగింది. ఈ మధ్యన Andhra area లో double అయినదని చెప్పారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో తెలంగాణాలో యిదివరకుకంటె rapid గానే electricity development జరిగింది దానికి ప్రభుత్వాన్ని అభినందించాల్సినదే కాని తెలంగాణాలో యింతవరకు ఉన్నటువంటి lag ను పూర్తిచేయవలసి ఉన్నది. 5 కిలోవాట్లే per capita consumption తెలంగాణాలో ఉన్నది. ఇది చాల తక్కువ. వ్యవసాయాభివృద్ధి దృష్టితో చూసినా చాలతక్కువ ఉన్నది. Pump sets కూడ చాల తక్కువే ఉన్నాయి. పోచంపాడు ప్రాజెక్టు వచ్చినా

తెలంగాణాలో కొంత ప్రాంతానికే ఉపయోగిస్తుంది. అది ఎప్పుడువస్తుందో ఏమో యిప్పుడు చెప్పే పరిస్థితిలేదు. దానిని పెద్ద ప్రాజెక్టుగా చేసుకొని 16 లక్షల ఎకరాలను అభివృద్ధిచేసుకునే పరిస్థితివచ్చినప్పుడు 4 జిల్లాలకే ఉపయోగిస్తుంది. తెలంగాణాలో వ్యవసాయం 17 లక్షల ఎకరాలలో దాదాపు 3 లక్షల ఎకరాలు కాలువల క్రింద జరుగుతున్నది. 11 లక్షల ఎకరాలు చెరువులక్రింద జరుగుతున్నది. మూడు లక్షల ఎకరాలు బావులక్రింద వున్నది. బావులక్రింద ఉండే వాటాలోకూడ ఇప్పుడు రెండో పంటకు వేస్తున్నారు. వాటికి electricity supply చేయాల్సి ఉన్నది. రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలతోపాటు తెలంగాణాలోకూడ electricity చాల ప్రధానసమస్యగా వస్తున్నది కనుక తెలంగాణాలో electricity ఉత్పత్తిని పెంచి, త్వరగా వ్యాప్తిచేయడంకోసం అవసరమైన మొత్తాలను కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. Electricity ని వ్యాపింప చేసే విధానంలో చాలలోపం కన్పిస్తుంది. ఈ lines ను తాలూకా సెంటర్సును దృష్టిలో పెట్టుకొని వేస్తున్నారు వరంగల్ నుంచి ములుగుకు ఒక line నరసన్నపేటకు ఒక line వేయాలి, పరకాలకు ఒక line వేయాలి అని తాలూకా సెంటర్సును దృష్టిలోపెట్టుకుని ప్రధానంగా తీసుకువస్తున్నారు. దారిలో ఏవైన పెద్దగ్రామాలు ఉంటే ఎవరైన వచ్చి పైరవీ చేసుకుంటే అక్కడ lights వస్తాయి తప్ప వ్యవసాయాభివృద్ధి తోటి, industries ను అభివృద్ధి చేయాలనే దృష్టితోటి వ్యాపింపచేస్తున్నట్లు కన్పించడంలేదు. వరంగల్ జిల్లాకు కొన్ని lines వచ్చినాయి. వరంగల్‌నుంచి జనగాంకు వస్తే అక్కడనుంచి రాఘవాపురమునకు line యిప్పగూడెం మీదుగా వేస్తున్నారు ఆ line ఎందువల్ల వేశారు? అక్కడనుండి కొంతమంది వచ్చి department వెంబడి పడి పై అధికారులను చూచివచ్చి వారి సహాయముతో lines వేయించుకొన్నారు. అదేవిధముగా వరంగలునుంచి యింకొక line మహబూబ్‌నగర్ మీదుగా తీసుకు వచ్చారు. ఎక్కడ ఎక్కువ electricity demand ఉన్నది, ఎక్కడ ఎక్కువ బావులు ఉన్నాయి, ఎక్కడ చెరువులు ఉన్నాయి, చెరువుల మీద ఆధారపడిన వ్యవసాయం ఎక్కడ ఉన్నది, పూర్తిగా బావులపైన ఆధారపడిన ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయి అనేది దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారా అంటే లేదు. ఈ సందర్భంలో నేను department వారిని అడిగినాను. ఫలానా ప్రాంతంలో అసలు బావులే ఉన్నాయి చెరువులు లేవు, తూర్పుకు బదులు పడమరకు ఎందుకు వేయలేదు అని అడిగితే అక్కడనుంచి మాకు applications రాలేదు, ఇప్పుడైనా మీరు applications పెట్టిస్తే మేము అప్పటి నుంచి ఆలోచిస్తాము అని చెప్పారు. Department వైపునుంచి economic survey చేయిస్తామని చెపుతారేగాని ఆచరణలో వచ్చినట్లయితే ఆ రకంగా

ఏమాత్రం కూడ చేయడంలేదు. Applications పెట్టుకొని వారి వెంబడిపడి ఒత్తిడి చేస్తే ఆ ప్రాంతానికి ఈ lines వేయడం అనేది జరుగుతున్నది. తాలూకా centres కు పోయేటటువంటి lines నుంచి ఒత్తిడితెస్తే వేస్తున్నారు. అసలు విధానం ఏమిటి ? విధానం యిదేనా, యింకేమైన క్రొత్త పద్ధతులు ఉన్నవా ? దీనిని తప్పకుండా ప్రభుత్వం ఆలోచించాలి ఇది చాల wasteful పద్ధతిగా తయారవుతున్నది ఒక చిన్న line వేస్తారు ఇంకేదో line వచ్చి చివరికి పోయేటప్పటికి చాల ఎక్కువ లోడ్ వస్తుంది. అప్పుడు ఆ 11 K H line తీసివేసి పెద్ద line వేస్తారు ఆవిధంగా జరిగింది ఇక్కడ. వరంగల్ నుంచి మామూరు మీదుగా కల్లెడకు ఒక line తీశారు. అక్కడనుంచి తొర్రూర్ వైపునుంచి వేయుటకు చాల load అని తెలుసుకొని, వేసిన రెండు ఏళ్ళకే light tension line, ఎక్కువ capacity line వేయాల్సినటువంటి అవసరం వచ్చినదని ఆ చిన్న line తీసివేసి ఈ line వేస్తున్నారు ఈ విధానాన్ని మార్పు చేయాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం దీనిని serious గా ఆలోచించాలని కూడ మనవిచేస్తున్నాను

ప్రతి సంవత్సరం ఇన్ని గ్రామాలకు దీనిని extend చేయవలయును. అనే కార్యక్రమ మున్నట్లుగా మంత్రిగారు చెప్పారు ఆ ప్రకారం సర్వే చేస్తున్నారు. అయితే సర్వే ముగిసిన తరువాత ఏమి చేస్తున్నారంటే — 70, 80 బావులు ఒక గ్రామానికి అవసరమైతే 10, 15 మాత్రమే ఇస్తున్నారు. వరంగల్లు జిల్లాలోని ఒక గ్రామంలో 200 బావులకు సర్వే జరిపి 35 బావులకు మాత్రమే ఇచ్చారు. అదే ప్రాంతంలో further extension ఒక సమస్యగా తయారవుతున్నది. తరువాత, లైన్సు వేసి వాటిని extend చేయడంలో అక్కడక్కడ చాల దుబారా ఖర్చు జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి సాధ్యమైనంతవరకు ఎక్కువ ప్రాంతానికి ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఈ extension కార్యక్రమములో కూడ ప్రభుత్వము తీవ్రమైన మార్పులు తీసుకురావలసిన అవసర ముంది. అందుకు ఉదాహరణగా నే నొక విషయాన్ని చెబుతాను. హనుమకొండకు దగ్గరనే రెడ్డిపురం అనే ఒక చిన్న గ్రామము ఉంది ; దాని ప్రక్కనే వంగపాడు అనే గ్రామము ఉంది. రెండు గ్రామాలవారు కలిసి అప్లికేషన్సు పెట్టుకున్నారు. వంగపాడుకు వచ్చిందిగాని, రెండవ గ్రామానికి రాలేదు. కారణం-వారు పైరవీ చేసుకున్నారు ఇద్దరూకలిసి joint గా పెట్టుకున్న అప్లికేషన్‌లో ఈ విధంగా జరిగింది. ఇటువంటి లోపాలు జరుగకుండా చూడాలి. గిట్టుబాటు సూత్రాన్నిగూర్చికూడ ప్రభుత్వం తిరిగి ఆలోచించాలి. ఈ విషయంలో తెలంగాణాకు సంబంధించి కొంత భేదం వున్నట్లు కనిపిస్తున్నది. ఆంధ్రలో ఇళ్ళకు 60 H. P. బావులకు 40 H. P. వుండాలంటు

న్నారు. తెలంగాణాలో మాత్రం ఇళ్ళకు 40 H. P. బావులకు 30 H P. వుండా లంటున్నారు. ఈ తేడా గిట్టుబాటునుబట్టి ఉంటున్నదని అధికార్లు అంటున్నారు. ప్రభుత్వం యీ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కొత్త బావులకు సంబంధించి అనేకచోట్లనుండి అప్లికేషన్సు వస్తున్నాయి. వీటిని పరిశీలించి చర్యలు తీసుకొనడానికి staff లేదు అంటు న్నారు. ఈనాడు ఇదొక ప్రధానమైన సమస్యగావుంది. లారీలు చాలడంలేదనే విషయంకూడా ఉంది మా ప్రాంతంలో ఎక్కడ ఏలారీ చెడిపోయినా వరం గల్లుకు పంపించాలి. లేకపోతే హైదరాబాదుకు పంపించాలి. ఈ విధంగా 15 రోజులకుపైగా పని కుంటుపడే ప్రమాదం కలుగుతున్నది. Staff చాలక పోవడంవల్ల కొంతపని కుంటుపడుతున్నది. ఈలోపాలను ప్రభుత్వం సరిదిద్దాలి. ఈ డిమాండుపై సభ్యులు చెప్పిన విషయాలు ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి production capacity పెంచేం దుకు ప్రయత్నించవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

టెంపొరరీ చైర్మన్ : తిరిగి సాయంకాలం 4 గం. లకు సమావేశ మవుదాము.

(The House then adjourned to meet again at 4 p. m. in the evening.)

(The House reassembled at Four of the Clock)

(The Deputy Speaker in the Chair)

GOVERNMENT RESOLUTION

re : Uniform Legislation to Control the use of Lands adjoining National Highways.

*హోంశాఖమంత్రి (శ్రీ ఎం. నరసింగరావు) : అధ్యక్షా, ఈ రిజల్యూషను నేను move చేస్తున్నాను. 24–2–1961 వ తేదేన యీ రిజల్యూషను యిక్కడ ప్రవేశపెట్టబడినది. చర్చలు జరిగాయి. చర్చలలో గౌరవసభ్యులు కొన్ని విషయాలు సూచించారు ఈ ప్రభుత్వంవారు కొన్ని సూచనలతో దీనిని భారత ప్రభుత్వంవారికి పంపదలచారు. ఆ సూచనలను యిక్కడ గౌరవసభ్యులందరికీ పంచిపెట్టమని కోరారు. ఈ వేళ వాటిని table మీద పెట్టి సభ్యులందరికీ అంద చేయడం జరిగింది. బిల్లుకు మనం ఎటువంటి సవరణలు చేయకూడదు. ఇది పార్లమెంటులో pass కావలసిన బిల్లు. ఈ తీర్మానాన్ని అంగీకరించడమో, లేక

నిరాకరించడమో మాట జరగవలసి యున్నది. అంతే. దీనిని అంగీకరించవలసినదిగా నేను సభవారిముందు ప్రవేశపెట్టాను. చాలవరకు చర్చలు జరిగాయి. ఈవేళ యిచ్చిన కాగితమును బట్టి గౌరవసభ్యులు యింకా ఏమైనా చెప్పదలచుకుంటే చెప్పవచ్చు. ఆ తరువాత నేను మనవిచేస్తాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇదివరకు ప్రవేశపెట్టినప్పుడు ప్రభుత్వం ఏమి సలహా యిచ్చిందో తెలుపమని అడిగాము. అందువల్లనే యిది postpone అయినది. Information యిచ్చారు. అందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాని యిప్పుడు ఒక ప్రధాన సమస్య ఉన్నది. మన రోడ్డులు వారికి యివ్వడం సంతోషకరమైనదే. వారు ఎక్కువడబ్బు ఖర్చుపెట్టి పనులు చేయగలరు, మన State Exchequer కు కొంత relief వస్తుంది. కాని యీ ఉదయం పబ్లిక్ వర్క్సుమంత్రిగారు ఒక ప్రశ్నకు జవాబుగా హైదరాబాదునుంచి బెజవాడ పోయేరోడ్డు చాలరోజులనుంచి చెడిపోయిఉన్నది ఇబ్బంది పడుతున్నాము, కాని National Highways వారు ఒప్పుకొంటేనే కాని బాగుచేయడానికి వీలులేదు అన్నారు ఈ విధంగా చాల ప్రధానమైన యిబ్బంది ఉన్నది. అట్టి యిబ్బందిని ఎట్లా అధిగమించగలమో వీరిచ్చిన సూచనలలో లేదు.

ఏదైనా emergent గాను immediate గాను జరుగవలసిన works వుంటే నేషనల్ హైవేస్ క్రింద ఇచ్చివేశాము కాబట్టి మనము తీసుకోకుండా ఊరుకుంటే, నేషనల్ హైవేస్ వాళ్ళు ఎప్పుడో వస్తారు, అది మన కంట్రోలులో లేదు. ఆ విధంగా traffic ఆగిపోతే ఎప్పటికప్పుడు relief ఇవ్వడానికి అవకాశం లేకుండా పోతుంది మనకు. దానిని గురించి ప్రభుత్వం ఏమీ సూచన చేయలేదు తీర్మానం ఒప్పుకోడమే తప్ప సవరణ ఇవ్వడానికి వీలుందని నేనూ అనడంలేదు, నేను సిద్ధాంతరీత్యా క్రిందటి తడవ వ్యతిరేకించాను. ప్రతిసారి అధికారాన్ని కేంద్రానికి హస్తగతం చేయడంవల్ల ఇబ్బంది వస్తోందని చెప్పాను వారు బాగు చేస్తారని నేషనల్ హైవేస్‌కు తీసుకువెళ్ళి అంతా ఇస్తున్నాము. బాగానే ఉంది, ఇటువంటి difficulty వస్తే ఏమిచేస్తాం? Carbonization అనే పేరుతో ఇతర బిల్డింగులకు exemptions ఇస్తున్నారు. చిన్న బంకులు ఎవరైనా పెట్టుకునివుంటే ఇబ్బందులు ఏమిటి? హైవేస్ ప్రక్కన చెట్లు-avenues- ఉంటాయి, అక్కడ బండ్లు పోవడానికి అవకాశంలేదు. అట్లాగే electric poles లోపల బండ్లు పోవడానికి లేదు. లోపలఉన్న బంకులవల్ల ఆరోగ్యానికి ఇబ్బందివుంటే తీసిపారేయడానికి నాకు అభ్యంతరం లేదు. ఆరోగ్యం చెడిపోయేట్లా చేయాలని కాదు. బీదవాళ్ళు బ్రతకడానికి చిన్న బంకులను పెట్టుకుంటే ఉన్నతాశయంతో చేస్తున్నామని

స్టీమ్‌రోలర్ క్రింద కొట్టిపారేస్తే నష్టం వస్తుంది. హైవేస్ మంత్రిగారితో మాట్లాడితే ఆలోచిస్తామన్నారు ; సంతోషం. గుంటూరు జిల్లాలో జిల్లాకలెక్టరు కృష్ణస్వామిగారు చెప్పారు. Avenues లోపల ఉన్నవాటిని evict చేయవలసిన అవసరంలేదని చెప్పారు. అది reasonable గా ఉంది, Electric poles లోపల ఉన్నవాటిని poles నెత్తిని పడతాయని తీసివేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పెద్దపెద్ద పలుకుబడిగలవాళ్లు ఇంటిముందు సింహద్వారాలు పెట్టుకోవాలని-బ్రిడ్జీలు వేసుకోవాలని లైసెన్సు అడుగుతూనే ఉన్నారు , ఆఫీసర్లు ఇస్తూనే ఉన్నారు. చిన్న చిన్న బంకులను పీకి పారేస్తూ, నాలుగడుగులు, పది అడుగులు ముందుకు spare అవుతున్న బిల్డింగులకు సంబంధించిన ఆక్రమణలను మనం అరికట్టకపోతే లాభం లేదు. ఇందులో discrimination కనిపిస్తోంది. ప్రభుత్వం దానిని జాగ్రత్తగా ఆలోచించాలి. నేషనల్ హైవేస్‌కు ఇచ్చినపుడు అర్జంటుగా రిపేర్సు చేయవలసివచ్చినపుడు మనకు అధికారం లేకుండా పోతే ఎట్లాగనేది ఆలోచించాలి దానితోబాటు కొన్ని రికమెండేషన్లు పంపుతారు. కాబట్టి నా సవరణలోని విషయంకూడా పంపితే, పార్లమెంటులో (యమునాతీరంలో) ఏదో విధంగా చేస్తారు!

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, నేనొక amendment ఇచ్చాను.

Amendment proposed by this Goverement is :

"Any person aggrieved by the order fixing betterment charges may, by a written application to the officer authorised under Section 24, require the matter to be referred by that officer for determination by a Civil Court."

ఇందులో వుండే basic principle నే మేము ఎదిరించదలచుకున్నాము. సెక్షన్ 25 లో betterment tax విషయం ఉన్నది. ఈ betterment levy అనేది ఎప్పుడు పుట్టిందో తెలియదు. దానికి సంబంధించి constitutional experts void అని ultra vires అని చెబుతున్నారు. Public works కు సంబంధించి వేసిన betterment levy కి సంబంధించి ఒక writ ను హైకోర్టులో వేసినారో వేయబోతున్నారో తెలియదు. రోడ్డు వేసినాము కాబట్టి విలువ పెరిగిందనే స్థితిలో ప్రభుత్వం ఉంది. ఆ విధంగా charges levy చేసిన తరువాత మరల అప్లికేషన్ పెట్టుకోవాలి అంటున్నారు. అప్లికేషన్ పెట్టుకొన్న తరువాత reject చేశాము అంటారు. అంతేకదా! రోడ్లు వేసినందువల్ల విలువ పెరుగుతుంది అనేది ఏమాత్రం సరియైనది కాదు. Taps పెడితే విలువ పెరుగుతుంది. ఏరోప్లేన్సుకు strip పెడితే విలువ పెరుగుతుంది ప్రభుత్వం ఏమిచేసినా విలువ

పెరుగుతుంది అనడం రైతుల దగ్గరనుంచి జనాలనుంచి పన్నులు వసూలుచేసు కొనడానికి మార్గాలు కనిపెట్టడమేకాని మరేమీ కాదు. Taxation Enquiry Committee వారు, మత్తాయిగారు ఇట్లా సృష్టించారు– పిడుగుకూ బియ్యానికి ఒకే మాదిరి. పి డబ్ల్యు. డి. శాఖవారు దానిని మొదలుపెడితే హైవేసు శాఖ వారు కూడా అందుకుంటున్నారు. ఎలక్ట్రిసిటీ వేసినాము కాబట్టి మీ లాండ్ వాల్యూ పెరిగింది. మరల betterment levy ఇవ్వాలనే స్థితికివస్తే చాలా నష్ట దాయకంగా ఉంటుంది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : రాజగోపాలనాయుడుగారు మంచి రాజ కీయవేత్త మాత్రమే కాక మంచి వ్యవసాయదారుడని కూడా వింటూంటాము. ఎద్దులమోట ద్వారా నీటి సౌకర్యం ఉన్న భూమికి ఎలక్ట్రిసిటీ వచ్చిన తరువాత తద్వారా వ్యవసాయం జరిగే భూమికి విలువ తేడా లేదని అంటారా?

శ్రీ పి. రాజగోపాలనాయుడు : నాగార్జునసాగర్ ప్రాజెక్టును అప్పుతెచ్చి కడుతున్నాము. అక్కడ రు. 15 లు మీరు తీసుకుంటున్నారు. రాయలసీమలో చిత్తూరు జిల్లాలో ఒక పంపు పెడితే రు. 100 లు ఎకరానికి సంవత్సరానికి వసూలుచేస్తున్నారు. ఒకే పెట్టుబడికి ప్రాజెక్టు మీద పెడితే రు. 15 లు తీసు కుంటున్నారు; ఎలక్ట్రిసిటీ ఇచ్చినపుడు రు. 100 లు అవుతోంది. అక్కడ పంపులు పెట్టి రు. 19 లు తీసుకుంటే బాగుంటుంది కదా. ఈ విషయాలన్నీ మంత్రిగారికి తెసినవే. ఏదో ఒక విధంగా పొరపాటులో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు వేస్తున్నాము కాబట్టి పన్నులు పెంచుతాము అంటే ఏ విధంగాను సమ్మతించతగ్గ విషయం కాదు. ఇది అంతా unearned income అంటున్నారు. ప్రాజెక్టు కడితే నీళ్ళు పారితే inflated price అనేది, అమ్మితే కదా! అమ్మనపుడు dead capital– బిల్డింగులు మొదలైన dead assets మాదిరి, ఏమీ return రాదు. రోడ్లు వేస్తే దానివల్ల విలువ పెరిగింది అంటే ఇదేమి modern economics నాకు తెలియడం లేదు. బడ్జెటుకు లోటు వచ్చింది కాబట్టి రోడ్సు కావాలంటే ఎందుకు ఖర్చుచేస్తున్నారో చూసి ఇవ్వవచ్చును. కాని ఇలాంటి ఆర్థిక సిద్ధాంతాలు చెప్పి......

శ్రీ ఎ. సత్యనారాయణరాజు: Betterment Tax విషయంలో ప్రప్రథమంగా రాజాజీగారే తీసుకువచ్చారు. Betterment Tax అనే సిద్ధాంతాన్ని దేశంలో ప్రబలంగా ప్రచారంచేసినది స్వతంత్ర పార్టీ అధినేతలు, మహారథులు అయిన రాజాజీగారే.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఎందులో తీసుకువచ్చారు?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ఎప్పుడో నేను చెప్పలేను. Betterment levy విధానాన్ని ఎక్కడ ఉపయోగపడుతుందనే విధానాన్ని బాగా ప్రచారం చేసినది వారే ప్రప్రథమంలో.

శ్రీ పి. రాజగోపాలనాయుడు వారు ఏమి ప్రచారం చేశారో నేనుకూడ చెబుతాను, 200 కోట్ల రూపాయిలు ఖర్చుచేసి నాగార్జునసాగర్ కడుతున్నారు. వానివల్ల నీళ్ళు పొంది better అవుతున్నారు. అందుకు water cess ఇవ్వాలి.

శ్రీ డి. సంజీవయ్య . నీళ్ళు తీసుకోనకపోయినా land విలువ పెరుగుతుంది. అసలు సిద్ధాంతం ఏమిటంటే—గవర్నమెంటు వారు ఒక ప్రాజెక్టు కట్టడంవల్ల, కాలేజి నిర్మించడంవల్ల, పరిసరప్రాంతాలలో భూముల విలువ పెరుగుతుంది. The owner of the land there is not doing anything. He is fast asleep. The value of the land increases while the land owner is asleep. అది unearned income అని, owner కృషిలేకుండానే పెరిగిన ఆదాయం విలువ అని, ఆ విలువలో కొంత భాగం ప్రభుత్వానికి కాని, local authority కి కాని ఇవ్వడం భావ్యమని economists అందరూ అంగీకరించిన సిద్ధాంతము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఇప్పుడు inflated prices వల్ల పెరిగిందా లేక వారువేసిన కాలేజీవల్ల పెరిగిందా అనేదికూడా వివాదాంశము. వారు ప్రభుత్వం తరఫున ఆర్గ్యూ చేయవలసి ఉంది. కాబట్టి అలా చెబుతారు. నిజంగా చూస్తే వస్తువుల వెలలు పెరిగినందువల్ల భూమిధర పెరిగినట్లు కనిపిస్తోంది. మరొక కారణంకాదు. రూపాయి విలువ తగ్గిపోయింది. అందువల్ల భూమిధర పెరిగినట్లు కనిపిస్తోంది. కాని ఎక్కడున్నది అక్కడే ఉంది. అందువల్ల అసలు యీ principle కే మేము వ్యతిరేకము. ఆ కారణము చేత principle మీద వ్యతిరేకిస్తున్నాము

*శ్రీ యం. వరసింగరావు : అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఉన్నరోడ్లు మరమ్మత్తు గురించి చెప్పినారు. నేషనల్ హైవేస్ క్రింద తీసుకుంటే భారత ప్రభుత్వంవారు శ్రద్ధతో చూడరు రోడ్లు చెడిపోతాయి, రిపేర్లు చేయించరు, చాల తాత్సారం జరుగుతుందని వారు చెప్పారు. వారు చెప్పిన దానిలో కొంత సత్యం ఉండవచ్చు. అయినప్పటికీ ఒక మనవి చేయదలచుకున్నాను. నేషనల్ హైవేస్ క్రింద రోడ్లు తీసుకున్నాక ఎవరో ఢిల్లీనుంచి వచ్చి

చేస్తారని కాదు. ఆ రోడ్ల విషయంలో భారత ప్రభుత్వం వారికి హైవేస్ డిపార్టుమెంటువారు ఏజెంట్సు, వారే చేస్తారు. అయితే ఎక్కడైనా రోడ్లు చెడితే, వంతెనలు కొట్టుకుపోతే వెంటనే చూస్తారు. వాటికి ఎస్టిమేట్సు తయారు చేస్తారు. భారత ప్రభుత్వానికి పంపుతారు. భారత ప్రభుత్వం నుంచి అంగీకారం వస్తూనే మొదలు పెడతారు. అయితే అక్కడనుంచి యిక్కడ చేయడానికి ఆలస్యమవుతుందని కొందరికి అపోహ ఉంది కాని హైవేస్‌వారు చేస్తారు భారత ప్రభుత్వంవారు డబ్బు యిస్తారు రెడ్ టేపిజంవల్ల జాబులు పోవడం రావడంలో ఆలస్యం జరుగుతూ ఉండవచ్చు. ఢిల్లీనుంచి రావడం ఆలస్యం, అవుతుందనేది సత్యం కాదనుకుంటాను. అయినప్పటికీ దీని విషయంలో భారత ప్రభుత్వానికి తప్పక వ్రాస్తామని నేను మనవిచేస్తున్నాను. తరువాత డిస్క్రిమినేషన్ గురించి చెప్పారు. పెద్దవారి ఇండ్లు ఉంటే వారు తమ influence వాడి రోడ్డు దగ్గరకు వచ్చే అవకాశం దొరుకుతుంది. వారి సింహాలను పులులను రోడ్లమీద పెడతారు. బీదవారికి గుడిశలను పీకిపారేస్తారు. డిస్క్రిమినేషన్ జరిగింది అని చెప్పారు. అయితే యిప్పుడున్న శాసనం నేషనల్ హైవేస్ ఆక్టు 1956 ప్రకారంగా బిల్డింగ్సు లైన్సు కంట్రోలు అయినవి యింతవరకే అయితే యింతవరకు నేను చెప్పలేను- ఎక్కడైనా జరిగిందా లేదా అని. కాని ప్రభుత్వం ఏలాంటి డిస్క్రిమినేషన్ లేకుండా బీదవారు గాని, శ్రీమంతులుకాని, ఎవరైనాసరే రోడ్డు బౌండరీ లోపల పెట్టుకుంటే encroachment చేస్తే తప్పకుండా ఎవరైనాసరే నిర్మొగమాటంగా, నిర్దాక్షిణ్యంగా తీయవలెనని తీస్తారని మనవిచేయజాలుతాను. సెటిల్మెంటు లెవీ సిద్ధాంతానికి వారు వ్యతిరేకులని శ్రీ రాజగోపాలనాయుడుగారు అన్నారు. కాని ఆ సిద్ధాంతం గురించి నేను చర్చించదలచుకోలేదు. ఒకటే మనవిచేస్తున్నాను. ఇరిగేషనువల్ల భూముల ధర పెరుగుతుందని అందరూ అంగీకరించిన విషయమే. నేను దాని విషయం చర్చించదలచుకోలేదు. కాని రోడ్లు రావడంవల్ల భూమి ధర ఎక్కువ అవుతుందనే విషయం మనవిచేస్తున్నాను. ఇక్కడనుంచి కాస్త 20 మైళ్ళ దూరాన పటన్‌చెరువు వరకుపోతే అక్కడ భూమి వెల ఎంత ? ఇక్కడ ధర ఎంత ఉంటుందో కాస్త చూస్తే తెలుస్తుంది. రోడ్డు ప్రక్కన ఉన్న భూములకు ధరలు ఎక్కువ ఉంటాయి రోడ్డునుంచి 2-3 మైళ్ళ లోపల ఇంటీరియర్‌కి పోతే తక్కువ ధరలో ఉంటాయని నేను గట్టిగా చెప్పజాలుతాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : హైదరాబాదు పట్టణం ప్రక్కనున్న భూములకు హైదరాబాదుకి దూరంగా రూరల్ ఏరియాస్‌లో ఉండే భూములకు ధరలో తేడాఉంది. హైదరాబాదు ఇక్కడ కట్టినారు కాబట్టి, ప్రక్క-

భూములకు బెటర్ మెంటు వచ్చిందే అందువల్ల ధరలు పెరిగాయని వాటికికూడా బెటర్ మెంటు లెవీవేయాలంటే ఏ విధంగా ఉంటుందో రోడ్డు ప్రక్కన ఉన్న భూములకు ఎక్కువధర కాబట్టి బెటర్ మెంటు లెవీవేయాలనడం ఆ విధంగా ఉంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ యం. నరసింగరావు : సరే, హైదరాబాదును వదిలిపెట్టండి. ఇక్కడ నుంచి బెజవాడవరకు పోదాం. రోడ్డుప్రక్క నార్కెట్‌పల్లి, సూర్యాపేట వెళ్లుదాం. ఎక్కడైనా విలేజిరోడ్డుకు సమీపంగాఉన్న భూములధరలు, రోడ్డుకు దూరంగాఉన్న భూములధరలు ఎట్లా ఉంటాయో కాస్త చూద్దాం. రోడ్ల సమీపంలో ఉన్న భూములధరలు ఎక్కువగా ఉంటాయి. అయినప్పటికి works in progress ఉన్నాయి. ఎవరైనా ఇండ్లు కట్టుకుంటున్నారు. నేషనల్ హైవేస్ చిన్నరోడ్డు తీసుకుంటుంది. Works in progress కు ఇది వర్తించదు అని ఒక సెక్షనులో చెప్పబడింది Existing works కు సంబంధించదని clear గా చెప్పబడింది. పార్లమెంటు నుంచి స్టేటుగవర్నమెంటుకి అధికారం యిచ్చినారు. స్టేటుగవర్నమెంటుకి అధికారాలు లేకుండా పోలేదు. Section (ii) లో ఈ విధముగా చెప్పబడింది.

"The State Government may direct that all or any of the remaining provisions of this Act shall come into force in such area on such date as may be prescribed by notification."

ఏ ప్రాంతంలో ఏ తేదీ నుంచి అమలులోకి వస్తాయో నోటిఫై చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది Section 3 క్రింద Power to fix buildings and control lines of national highways ఎవరిది అధికారం? రాష్ట్రప్రభుత్వానిది. ఇవన్నీ State Government అధికారాలు. ఇక Section 3 (ii) లో యీ విధముగా చెప్పబడినది :

"The State Government may by notification in the Official Gagette fix the building and control lines."

"The State Government is empowered to fix different building and control lines or not to fix building and control lines."

ఎక్కడైనా యిప్పుడున్న రోడ్లను దృష్టిలో పెట్టుకుని different buldings క lines fit చేయవచ్చు. "or not to fix to building and contraction lines" అనేదికూడా రాష్ట్ర ప్రభుత్వ అధికారమే. కాబట్టి భారత ప్రభుత్వం ఏదో చేస్తారనుకోవడం ఒక అపోహ, అనుమానం అని

మనవి చేస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వానికే యీ బిల్లుక్రింద అధికారాలు యివ్వబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేస్తుంది. ఎవరికైనా building and contraction lines మీద objections ఉంటాయి. అవన్నీ తరువాత దృష్టిలో పెట్టుకొని మార్పులు తెస్తారు, దాని ప్రకారం నోటిఫై చేస్తారు. ఇవన్నీకూడా దీనిలో ఉన్నాయి. objection పైన రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన డెసిషన్సే ఫైనలు అని చూపించబడ్డది. బెటర్ మెంటు లెవీ గురించి మనవి చేస్తాను. Existing works or works in progress కు ఇది apply కాదని మనవిచేస్తున్నాను. ఏదైనా రోడ్డు పోయిన తరువాత ప్రక్కనున్న భూమి ధరలు పెరుగుతాయని మనందరకు తెలుసును. ధరలు పెరిగినవని ఎవరు చెప్పాలి. Section 24 క్రింద levy of betterment జరగాలి.

"No such notice shall be given unless the Collector with the previous sanction of the State Goverment has declared that the value of the land is likely to increase or has increased."

State Government యొక్క sanction ముందుగా తీసుకొని కలెక్టరు declare చేయాలి. అప్పుడు value of the land పెరిగిందని చెప్పి assess చేసి betterment వేసే అధికారం Highways Department వారికి వస్తుంది. కలెక్టరు State Government పర్మిషన్ కొరకు అడిగినపుడు ప్రభుత్వమాలోచిస్తుంది. Value of the land పెరిగిందా లేదా అని కలెక్టరు అన్నీ enquiry చేసుకొని చెపుతారు. ఆ provisions అన్నీ వున్నాయి. అనుమానించవలసిన అవసరంలేదు. ఈ తీర్మానాన్ని pass చేయాలని సభవారిని కోరుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ప్రభుత్వమువారు పెట్టుకొన్న అమెండు మెంట్సు అన్నీ రికమెండెడ్ మాత్రమేనా ? లేక కండిషన్లా ?

శ్రీ యమ్. నరసింగరావు : Suggestions మాత్రమే. Amendments కావు.

డిప్యూటి స్పీకర్ · Amendments ను withdraw చేసుకొంటారా ?

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : .వారు ఏమి చెపుతారో విని చేస్తాము.

శ్రీ యమ్. నరసింగరావు : వాటితో పంపిస్తాములెండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అయితే with draw చేసుకొంటాము.

Sri. Vavilala Gopalakrishnayya : Sir, I beg leave of the House to withdraw my amendments.

The amendments were, by leave of the House, withdrawn.

The Deputy Speaker: The question is:

"Whereas it appears to this Assembly to be desirable that there should be uniform legislation all over the country to control the use of land adjoining national highways with a view to restricting ribbon development along side such highways and for leaving of betterment charges on the land benefitting from the improvement of National Highays;

Now, therefore, in pursuance of Clause (1) of Article 252 of the Constitution of India, this Assembly resolves that provisions relating to the matters aforesaid should be regulated in the State of Andhra Pradesh by Parliament by law".

The Resolution was adopted.

GOVERNMENT BILLS

The Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960.

**Sri D. Sanjeevayya :* Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) bill, 1960, be read a first time".

The Deputy Speaker : Motion moved.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : దీని purport ఏమిటో ముఖ్యమంత్రి గారు శలవు ఇస్తే మంచిది.

శ్రీ డి సంజీవయ్య · Toll Tax వుండకూడదని నిశ్చయించుకొన్నాము అది 1st April నుంచి అమలులోకి వస్తుంది. Toll Tax తీసివేశాము కనుక consequential గా అక్కడక్కడున్న పదాలు తీసివేయడము తప్ప అంతకంటె ఏమీలేదు. అంతేకాకుండా ఇది రీజినల్ కమిటీకి పోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Toll Tax తీసివేయడంకోసం రీజినల్ కమిటీకి పంపిస్తున్నారా ?

Sri D. Sanjeevayya : This is a subject which comes under the purview of the Regional Committee.

అందుచేత ఈ బిల్లు రీజినల్ కమిటీకి వెడుతుంది.

Sri P. Rajagopal Naidu : In sub-sections (1) and (3) for the word 'toll' the word 'tax' shall be substituted.

అని వున్నది. Tax వేసుకోనేదానికి మునిసిపాలిటీకి అధికారము ఇస్తున్నారు అని.

శ్రీ డి. సంజీవయ్య : లేదు లేదు.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . అధ్యక్షా, మన మందరము హర్షించ తగిన విషయము 1924 ప్రాంతములో toll tax వుండేది. వాటిని అప్పుడు oppose చేయడం జరిగింది. అప్పుడు దీనిని ఇతర taxes లో కలుపుకొని తీసి వేయడం జరిగింది. ఇక్కడ దీనివల్ల ఒక్కొక్కసారి చాల ఇబ్బంది అవుతోంది. ఒక గ్రామములో రెండెడ్లబండి బయలుదేరితే వెంకటేశ్వరస్వామికి ముడుపు చెల్లించుకొన్నట్లుగా ఒక్కొక్క గ్రామములో అణా tax చెల్లిస్తూరాగా చివరకు ఇంటిదగ్గరనుంచి తెచ్చుకొన్న డబ్బు కాస్త సరిపోతుంది. దీనిని తీసివేయడం పేదవారికి చాల relief దొరుకుతుంది. దీనిని తీసుకొని వచ్చినందుకు మనలను మనము అభినందించుకోవాలి. అయితే ఒకటి వుంది. ఆక్ట్రాయికి సంబంధించిన వాటిలో కొన్ని అమెండుమెంట్సు తీసుకొని వస్తూ ఎక్కడయితే toll అని వుందో దానిని ఆమాటనుమాత్రం తీసివేస్తున్నారు. Toll బదులు tax వసూలు చేసుకొనే enabling clause ఏదయితే వుందో దానిని retain చేస్తున్నారు. అలాంటిది లేకపోతే దానిని replace చేసినట్లుగా అవుతుంది. మొత్తము మీద toll ను తీసివేశారు. దీనిని రీజినల్ కమిటీకి పంపిస్తున్నామని అంటున్నారు. వారు తప్పక ఆమోదిస్తారని అనుకొంటున్నాను.

The Deputy Speaker : The question is :

"That the Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a first time".

The motion was adopted.

Sri D. Sanjivayya : Sri, I beg to move.

"That the Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The Deputy Speaker: Motion moved

శ్రీ పి. రాజగోపాలనాయుడు : Toll gates తీసివేయడం చాల సంతోషదాయకమైన విషయము; తెలంగాణా ప్రజలందరు చాల సంతోషిస్తారు. Toll gates విషయములో చాల యిబ్బంది పడుతున్నారు. ప్రభుత్వమును ఇంత త్వరగా దీనిని తీసివేసినందుకు అభినందించవలసినదే. ఇది ఏదో తీసివేసినట్లుగా తీసి మరల ఆక్ట్రాయిపన్ను వేసినట్లయితే - ఇది ఒక్కబండి వచ్చేదానికి మాత్రమే పన్ను - అది అయితే ఏయే వస్తువులు తెస్తున్నారో వాటన్నింటిమీద పన్ను వేయడం తటస్థిస్తుంది. ఇలా ఆక్ట్రాయి పన్నులు వేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉంది. దానికి దీనికి భేదము ఏమి ? ఆక్ట్రాయిపన్ను వేసిన తరువాత Toll gate ను తీసివేయడం లాభముగా కనపడుతోందా ? ఆక్ట్రాయిని తీసివేయడమువల్ల ప్రజలకు వచ్చే లాభము ఏమిటి ? సంతోషము అంతా విచారంగా మారిపోతుంది దీనికి ముఖ్యమంత్రిగారు సమాధాన మిస్తే మంచిది.

శ్రీ డి సంజీవయ్య · Toll tax అనేది చాల inconvenient గా ఉంది. బండ్లను ప్రతిచోట ఆపడం చాల ఇబ్బంది. ఆక్ట్రాయి అనేది పెద్ద సిటీలు, పెద్ద మునిసిపాలిటీలవారు నిర్ణయము చేసుకొని వేసేది. Toll tax తీసివేయడంవల్ల చాల బాధ తగ్గిపోతుంది ఆక్ట్రాయి వేయడమువల్ల కొన్ని యిబ్బందులు వస్తాయి అనుకోండి. ఇవాళ ఉదయం ప్రశ్న వచ్చింది సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆపుతున్నారని. పురపాలక సంఘాలకు కొంత ఆదాయము చేకూర్చుకోడానికి ఆక్ట్రాయిని కొన్నిచోట్ల ఏర్పాటు చేసుకొన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, ఆంధ్రప్రాంతంలో మునిసిపాలిటీ సరిహద్దులోకి 3 సార్లుకనుక బండి వచ్చినట్లయితే, అది వ్యాపారముకోసం వచ్చిన బండి అయినట్లయితే tax వేస్తున్నారు. రైతులుగా ఉన్నవారు బండ్లు తీసుకొని వచ్చినట్లయితే వ్యాపారంకోసం తీసుకొని వచ్చారని మొదట పట్టుకొని నిల్వచేయడం తరువాత అతడు కాదని రుజువు చేస్తుకొన్న తరువాత విడుదల చేయడం జరుగుతోంది. ఇంత కష్టము ఎవరు పడతారని చెప్పి కొంత

మంది రూపాయో, రెండు రూపాయలో tax చెల్లించి లైసెన్సు తీసుకొని పోతూవుంటారు. ఈ విధముగా ఇది కష్టముతో కూడినపని ఇది ఈ రోజులలో మేజర్ పంచాయితీలుకూడ మునిసిపాలిటీలుగా ఉన్నవన్నమాట. అన్ని మునిసిపాలిటీలు ఆక్ట్రాయిపన్ను వేస్తున్నవా ? ఒక లక్ష జనాభా కల్గిన మునిసిపాలిటీలు ఆక్ట్రాయి వేయడంవల్ల వచ్చే లాభం ఏమిటో చెపితే ప్రజలు తెలుసుకోవడానికి వీలుండదు.

Sri D. Sanjeevayya : It is a different question. నాకు తెలిసినంతవరకు హైదరాబాదు - సికింద్రాబాద్ పట్టణాలలో తప్ప తెలంగాణాలో ఇంక ఎక్కడా లేదు. బహుశా వరంగల్లులో పెట్టాలని ఆలోచన చేస్తున్నారు. దానికి దీనికి ఏమీ సంబంధ లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Toll tax అంటే వచ్చిన ప్రతి బండికి వసూలు చేసేది. అది మోసుకొని వస్తున్న వస్తువు, తినడానికి ఉపయోగము అయినట్లయితే దానిమీద వేసే terminal tax ఆక్ట్రాయి అవుతుంది. Toll tax తీసివేస్తున్నాము

శ్రీ జి. యల్లమందారెడ్డి : దీనివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టము వస్తుంది ?

శ్రీ డి. సంజీవయ్య : ఇంత అని ఖచ్చితముగా చెప్పలేము. బడ్జెటులో కొంత provide చేశాము

The Deputy Speaker : The question is :

"That the Hyderabad Municipal Corporations and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The motion was adopted, and the Bill was referred to the Regional Committee.

The Andhra Slum Improvement (Acquisition of Land) (Andhra Pradesh Extension and Amendment) Bill, 1961.

**Sri D. Sanjeevayya :* Sir, I move :

"That the Andhra Slum Improvement (Acquisition of Land) Andhra Pradesh Extension and Amendment Bill 1961 be read a first time."

I also move :

"That the Bill be referred to the Regional Committee for consideration and report to the Legislative Assembly."

The Deputy Speaker : Motion moved.

(Pause)

The Deputy Speaker . The question is:

"That the Andhra Slum Improvement (Acquisition of Land) (Andhra Pradesh Extension and Amendment) Bill 1961 be read a first time and that the Bill be referred to the Regional Committee for consideration and report to the Legislative Assembly."

The motion was adopted.

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960.

**The Minister for Planning and Local Administration (Sri P. Ranga Reddy):* Sir, I move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960 be read a first time".

The Deputy Speaker : Motion moved.

శ్రీ పి. రంగారెడ్డి : అధ్యక్షా ! దీనిగురించి వివరంగా చెప్పవలసిన అవసరం లేదనుకొంటున్నాను 15 మాసాలుగా దీనిని మన రాష్ట్రంలో అమలు జరుపుతున్నాము. అమలు జరుపుతున్న సందర్భంలో వచ్చిన చిక్కులను, సందేహాలను నివృత్తి చేయటానికి ఈ సవరణ తీసుకురావటం జరిగింది. ప్రశ్నల కాలంలో గౌరవసభ్యులు కొన్ని విషయాలను చెప్పారు కొన్ని పంచాయితీలు ఏర్పడకుండా డిసాల్వ్ అయిన సూపర్ సీడ్ అయిన పంచాయితీలకు రిప్రజెంటేషన్ పంచాయితీ సమితులలో సకాలంలో వుండాలని, Women Membersను ఎన్నిక చేసుకొనే సందర్భంలో వున్న ఇబ్బందులు, Village Officers గ్రామ పంచాయితి సభ్యులుగా వెళ్ళటానికి వీలులేకుండా వుంది. అటువంటివాటి నన్నిటిని సవరించటానికి ఈ సవరణ తీసుకురావటం జరిగింది. దానినికూడ రీజినల్ కమిటీకి రిఫర్ చేస్తున్నాము కనుక, అక్కడనుంచి వచ్చినపిదప సమగ్రమైన చర్చ జరుపుకోవచ్చు. కనుక గౌరవసభ్యులు చర్చ లేకుండా ఆమోదించాలని కోరుతున్నాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం - జనరల్) . 15 మాసాలనుండి అమలు జరుపుతున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ పదిహేను నెలలలో

కన్పించిన చెడులను తొలగించాలని చెప్పారు. ముఖ్యమైన సెక్షన్‌ను తీసి కొన్నారు. కాని దానికి సంబంధించిన ఏ ఒక్క సవరణకూడా దానిలోని లోపాలను అరికట్టేవిగా లేవు 15 మాసాలలో పంచాయితి సమితులు, జిల్లా పరిషత్తులు ఎలా పనిచేస్తున్నాయి అనే విషయం చూడాలి. విలేజి పంచాయితీలలో రహస్యఓటింగ్ లేదు. వారు ఎన్నుకొన్నవారు సమితులలో వుండటం ఏమిటని కేంద్రమంత్రి ఎస్. కె. డే కు వ్రాస్తే వారికి మన ప్రభుత్వం తెల్పింది ఏమిటంటే రహస్యఓటింగ్ వుండకూడదని ఎసంబ్లి పాస్‌చేసింది అని అది వాస్తవం కాదు చంద్రమౌళిగారి పంచాయితియాక్టు చూస్తే ఏవిధంగా voting పెట్టాలనేది దానిలో వుంది ఏదో ఎస్సంబ్లి pass చేసిందని చెప్పటం తేలికే. కాంగ్రెస్‌పార్టి మెజారిటిలో వుందికాబట్టి వారేదనుకొంటే అది చేయవచ్చు. వారు మెజారిటీలో వున్నారుకాబట్టి వారిష్టంవచ్చినట్లు చేసి ఎసంబ్లి పాస్‌చేసిందని వ్రాయటం సమంజసమైనది కాదు వచ్చే బిల్లులో చూస్తామని మంత్రిగారు వాగ్దానం చేశారుకాని ఏ ప్రపోజల్ చేయలేదు. అయూబ్‌ఖాన్ పాకిస్థాన్‌లో చేసినట్లుగా మన ప్రభుత్వం చేస్తున్నది. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ఎసంబ్లీ పార్లమెంట్‌లకు పరోక్ష ఎన్నికలు అయితే బాగుంటుందని చెప్పారు ఇప్పుడున్న ప్రపంచ పరిస్థితులలో ప్రజల హక్కులు ఎక్కువ కావాలనుకొంటున్నప్పుడు పరోక్ష ఎన్నికలు పెట్టటం అన్యాయం. దానిని సవరించాలి

ఎడ్మినిస్ట్రేషన్‌లోకూడ కొన్ని మార్పులు చేయవలసివుంది జనరల్‌గా ఉద్యోగాలు సర్వీస్‌కమీషన్‌ద్వారా రావాలి. కాని జిల్లా పరిషత్తులలో సమితులలో సెలక్షన్ కమిటీలను వేశారు మా పరిషత్‌సంగతి చెప్పాలంటే అప్లికేషన్స్ call for చేయలేదు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ను అడగలేదు. వారిష్టం వచ్చినట్లుగా ఎప్పాయింట్ చేసుకొంటున్నారు ఆ విషయంపై ఎంక్వయిరీ జరిగింది, దీనిగురించి మంత్రిగారు తెలియచేయవచ్చు ఈవిధంగా ఉద్యోగాలకు సెలక్షన్ కమిటీలను వేయటం మంచిదికాదు. ఈ ఉదయం పట్టాభి రామారావు సమాధానం చెబుతూ వీటికి qualifications అక్కరలేదు. నిజాయితి వున్నదో లేదో చూసి ఇస్తున్నామని చెప్పారు. వారి కొలతబద్దలో వారి థర్మామీటర్‌లో ప్రతిపక్షాలలో నిజాయితి గలవారే కన్పించలేదు. ఇదివరకు చీఫ్‌మినిష్టర్‌గా వున్న శ్రీ సంజీవరెడ్డిగారు ముగ్గురిని ఆ కమిటీలో వేస్తామని అంటే దానిని మైనారిటీగా చేయటానికి ఇప్పుడు యింకో ఇద్దరిని ఎక్కువచేశారు. దానివల్ల పక్షపాతం చూపటానికి అవకాశం వుంటుంది, కనుక దానిగురించి ఆలోచించాలని కోరుతున్నాను. మా జిల్లాలలోని పనులు వాటికి

కేటాయించిన డబ్బు చూస్తుంటే ఈ మార్చి ఆఖరకు ఎన్నో లక్షలు మిగిలిపోయి వుంటాయి. నాన్ బ్లాక్ అయితే అక్కడవుండే డెలిగేట్‌ను అడిగి ప్రెసిడెంట్ allot చేస్తాడు. కమిటీలలో చర్చించటానికి వీల్లేదు. త్వరగా పనులు కావాలని, ప్రజలను ప్రోత్సహించటానికి ఎక్కువ పనులు చేయటానికి డిసెంట్రలైజేషన్ కావాలనుకొన్నాము. తమకు అనుకూలముగా వున్న ప్రాంతాలలోనే పనులు చేయిస్తున్నారు నాన్ బ్లాకులో డెలిగేట్ చెప్పకపోతే ఆయన చెప్పలేదుకాబట్టి డబ్బు ఇవ్వము అని చెప్పటం జరుగుతున్నది మున్సిపాలిటీలలో, పంచాయితీలలో మేజర్ పంచాయితీలలో అక్రమం జరుగుతుంటే వాటిని జరుగనీయకుండా అదుపులో పెట్టే అధికారం ప్రభుత్వానికి వుంది. పరిషత్తులలో, సమితులలో అక్కడవుండే చైర్మన్‌కు, ప్రెసిడెంట్‌కు B D. O మీద పరిషత్ సెక్రటరిమీద కాన్ఫిడెన్షియల్ ఫైల్స్ వ్రాయటం అనేది అప్పగించారు అసలు ఎడ్మినిష్ట్రేషన్‌లో కాన్ఫిడెన్షియల్ ఫైల్స్ అనే విషయంలో ఉద్యోగులకు అన్యాయము జరుగుతోందని, అధికారాన్ని దుర్వినియోగ పర్చటం జర్గుతోందని ప్రభుత్వ దృష్టికి తీసుకురావటము జరిగింది

ఈ confidential files పద్ధతి ఎప్పుడో ఇంగ్లీషువాళ్లు పెట్టినటువంటిది. ఇక్కడ వీళ్ళు ఈ confidential files దేన్నిబట్టి వ్రాస్తారు ? ఆ Chairman చెప్పడానికి allotment వేస్తేనో లేక ఫలాన ఆయనను అక్కడనుంచి మార్చమంటే మారిస్తేనో, అతను చెప్పినట్లు వింటూవుంటే, బాగ వ్రాస్తారు, లేకపోతే లేదు. ఈ Chairman ను నియమించేటప్పుడు వారి నిజాయితీ ఒకటే లెక్కలోకి తీసుకోవలసియుంటుంది. కాని qualifiations ఏమీలేకపోయినా, ఒక్క నిజాయితీబట్టి చూస్తారు. అట్లాంటప్పుడు, ఆయన confidential reports దేన్నిబట్టి వ్రాయాలి ఒక్క నిజాయితీబట్టి వ్రాయాలన్నామాట. కాని వారు rules కు విరుద్ధంగా చేసినటువంటివి అనేక ఉదాహరణలు చెప్పవచ్చు ఒక చోట ఒక Higher Elementary School Headmaster ఉంటే, అతనిని శ్రీహరికోటకు తీసుకుపోయి ఒక single-teacher school లో appoint చేశారు. ఈ విధంగా administration లో వాళ్ళ ఇష్టంవచ్చినట్లు చేస్తున్నారు. కాని వారు ఆ విధంగా చేస్తూ ఉంటే, సెక్రటరీ ఏమైనా దానిని వ్యతిరేకించడానికి వీలు ఉన్నదా ? వీలులేదు. వ్యతిరేకించి అక్కడ ఉండడానికి వీలులేదు. ఒకచోట ఒక science lady teacher ఉంటే, ఆమె భర్తకూడ అక్కడేఉంటే, ఆమెను తీసుకుపోయి ఇంకొకచోటికి వేశారు. ఆమె fully qualified అయినప్పటికినీ ఆమెకు అక్కడనుంచి transfer చేసి, ఆ స్థానంలో ఇంకొక fully qualified కానటువంటి ఆయనను వేశారు. కావలిలో ఉండిన అతనిని వెంకట

గిరికి వేసి, ఆమెను బిట్రగుంటకు వేశారు. కావలికి, బిట్రగుంట దగ్గరగా ఉండగా అక్కడ కక్కడే సర్దుబాటు చేయకుండా ఈమెను disturb చేయడం ఎందుకో అర్థంకావడంలేదు. ఆమె fully qualified కూడాను ఇటువంటివి అరికట్టడానికి వేరే బిల్లులో ఆస్కారం తీసుకువచ్చారా ? ఇప్పుడు మనం ఏదో decentralization అని చేశాము. కాని అవి rules and regulations ప్రకారం జరుగుతున్నాయా ? Decentralization చేసి దానిద్వారా త్వరగా పనులు చేయించే ఉద్దేశం ఉన్నప్పుడు, ఇదివరకు ఉన్నటువంటి rules ను తగిన విధంగా modify చేయండి. ఆ staff మీద ఇష్టంవచ్చినట్లు confidential reports వ్రాస్తూ ఉంటే, ఆSecretary గాని, మరెవరైనా గాని, వారికి ఈ rules, ఈ procedure విషయంలో ఇట్లు కాదు, ఇట్లు చేయాలని ఏమైనా చెప్పడానికి వీలు ఉన్నదా ? Constitution ప్రకారం వాళ్ళకు ఆ power ఉన్నప్పటికిని, వాళ్ళు confidentials అని ఆ Chairman గాని, President గాని వ్రాయడంచేత, వారు ఆ విధంగా rules ప్రకారం interfere అవడానికి వారి కేమి అవకాశం ఉన్నది? ఈ విధంగా 15 మాసాలలో ఇన్ని అన్యాయాలు జరిగిన తరువాత, ప్రభుత్వము ఒక policy ప్రకటించింది ప్రతి గ్రామానికి రసాయనిక ఎరువును చిల్లర depots ద్వారా, చిన్న సొసైటీల ద్వారా పంచిపెట్టవచ్చునని, కాని ఈ పరిషత్తులలో ఏమి జరిగింది ? ప్రభుత్వము ఇవ్వవచ్చునని చెప్పినా సరే, మాకు అనుకూలంగా ఉండేవాటికి మాత్రం ఇస్తాము అంటున్నారు. మళ్ళీ అది ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే, మళ్ళీ పరిషత్తుకు వ్రాస్తామని అంటారు. అందువల్ల 15 మాసాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించే విధంగా ఏమీ చేయడం లేదు. అనేకచోట్ల Collectors ను nominate చేయమంటున్నారు. ఎక్కడెక్కడైతే, election తీవ్రంగా ఉంటుందో, అక్కడ ఇటువంటి nominations చేసి, అక్కడ minority వారు majority అయి, majority వారు minority అవుతున్నారు. అందువల్ల ఈ బిల్లు Select Committee కి పంపి, ఇప్పుడు వచ్చినటువంటి అనుభవం దృష్ట్యా దీనిని సక్రమంగా సవరించాలని కోరుతున్నాను.

*శ్రీ నాగినేని వెంకయ్య : అధ్యక్షా, ఈ సమితులు, పరిషత్తుల సవరణ బిల్లు తీసుకువచ్చే సందర్భములో, ఏ ఏ సవరణలు అవసరమో సమగముగా ఆలోచించి తీసుకువచ్చినట్లయితే ఎంతో బాగుండేది, పైగా ఈ బిల్లు అల్ప వ్యవధిలో తీసుకువచ్చారు. ఇదివరకు rules ప్రకారం ఈ బిల్లుకు సంబంధించి తెలుగుకాపీ అందించలేదు—(interruption) ఇచ్చామని అంటున్నారు. కాని నాకు ఇచ్చినవాటిలో లేదు. సమగ్రంగా తగిన సవరణలు జరగా

లంటే, అందరి అనుభవాలు సేకరించి, ఆలోచించి సరియైన సవరణలు చేసి నప్పుడే, ఇప్పుడిప్పుడే ప్రారంభమైన ఈ ప్రాథమిక సంస్థలు సక్రమంగా నడవ డానికి అవకాశాలు ఉంటాయి. కాని దీనిని ఒక Select Committee కి కూడా పంపకుండా వెంటనే శాసనంగా చేసే అవకాశాలు చూడడం చాలా విపరీతంగా ఉన్నది. ఈ శాసనాలు అమలుజరిగే విధానం చూచినట్లయితే, ఒక్కొక్క పంచాయితీలో ఒక్కొక్క రకమైన ఆలోచనలు, అనుభవాలు ఉన్నాయి. నేను మద్యపాడు సమావేశానికి హాజరైనప్పుడు, special meeting అని అంటున్నారు. మరి ఎందుకు దానికి నోటీసు ఇవ్వలేదు, దానికి తగినంత time కూడా ఇవ్వలేదే అని అడిగితే, ఆ విధంగా rules లో ఎక్కడా లేదంటున్నారు. కాబట్టి, రూల్సు సరిగా లేకుండా, ఇంకొక చట్టాన్ని అనుసరించి ఆలోచనకూడా చేయకుండా, ఈ శాసనంలో లేదన్నంత మాత్రంచేత, వారు ఏమిచేయవలెనో తోచక నానాతికమకలు పడుతున్నారు. ఒక పంచాయితీసమితి ఒక విషయంలో తమకు అధికారం ఉన్నదో లేదో అని అనుమానిస్తూ ఉంటుంది ఇంకొక పంచా యితీసమితి ప్రసిడెంటు చొరవ తీసుకొని personal గా చేసిపారవేస్తాడు. మరొక పంచాయితీసమితి ప్రసిడెంటు ప్రభుత్వానికి వ్రాసి కనుక్కొంటామని అనుకొంటాడు. ఈలాగు రకరకాలుగా ఈ rules, ఈ శాసనాలు విషయంలో వాళ్ళకు తోచినట్లు చేస్తున్నారు. చదవగలిగినవారు వారి ఇష్టంవచ్చినట్లు అర్థం చేసుకొని చేయడం, లేనివారు ప్రభుత్వానికి వ్రాయడం, మరికొందరు ఏమీ చేయకుండా ఏదో కాలక్షేపణ చేయడము అనేది ఈ సమితులలో జరుగుతున్నది. పైగా కొన్ని సమితులలో ఈ రూల్సును కూడా గమనించకుండా, ఎవరి అభిప్రాయాలనుకూడా గమనించకుండా వెళ్ళిపోవడం జరుగుతున్నది. కాని రూల్సు, శాసనాలు సమగ్రంగా ఉన్నట్లయితే, అటువంటి లోటుపాట్లు జరగ కుండా జాగ్రత్త తీసుకోవడానికి అవకాశాలు ఉంటాయి. ఒక్కొక్క సమితిలో స్థాయీసంఘాలు సమావేశం కావడంలేదు. కాబట్టి works ఏమైనా చేయా లంటే, ఏ నిర్ణయం చేయడానికి అవకాశం లేకుండా పోతున్నది సమితి సమా వేశం అవుతుంది, దానికి కోరం ఉంటుంది, స్థాయీసంఘానికిమాత్రం ఉండదు. అయితే సమితిలో ఏ పనిచేయడానికి, ఏ నిర్ణయం చేయడానికి ఈ చట్టము ప్రతిబంధకంగా ఉంటున్నది. ఈలాంటి చిన్నచిన్న ఇబ్బందులు అనేకం కన్పడుతూ ఉంటాయి. సౌష్ఠవంగా, సౌకర్యంగా పరిపాలన నడుపుకోడానికి సమగ్రంగా శాసనాన్ని సంస్కరించుకోవడం చాలా అవసరం. అందుకొరకు మంత్రిగారు సమగ్ర సంస్కరణకు ఉపయోగించే విధంగా దీనిని Select Committee కి పంపే ప్రతిపాదనను ఒప్పుకోవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ amendment bill తీసుకు రావడం చాలా సంతోషమైనది. కాని మంత్రిగారు 18 మాసాల అనుభవంతో ఒక సమగ్రమైన బిల్లు తీసుకొని వస్తారేమో అని నేను ఆశించాను. లోగడ ఈ శాసనసభలోనే ఈవిషయం చర్చ జరిగినప్పుడు, అందరంకూడా ఒకటి కోరాము ఈ సమితులలో decentralisation చేస్తున్నామంటే, ఈ పార్టీలను పెంపొందించడానికి అవి ప్రధాన కేంద్రాలుగా ఉండి పనిచేయకూడదని, అన్నిపార్టీలతో కూడినటువంటి వారిని ఈ స్థాయిసంఘాలలో ఉండేటట్లు చూడాలని select committee లోను, శాసనసభలోను చర్చకు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది దానిని దృష్టిలో పెట్టుకొని అప్పుడు వాగ్దానం చేశారు. అన్ని పక్షాలవారికి, అన్ని అభిప్రాయాలవారికి యీ స్థాయీసంఘములో ఉండటానికి అవకాశం కలుగ జేస్తామని దానికి అనుగుణ్యంగా చివరి నిమిషములో అమెండ్‌మెంట్ తెచ్చారు. ఒక మెంబరు ఒక స్థాయీసంఘంలోకన్న ఎక్కువ వాటిల్లో మెంబరుగా ఉండకూడదనియు, ఆ విధంగా చేయుటవల్ల అన్ని స్థాయీసంఘాల్లో అన్ని వర్గాలకు అవకాశం లభించేట్లు చేస్తామని ప్రభుత్వం తరఫున హామీ యివ్వటం జరిగింది. కాని కృష్ణా జిల్లాలోని స్థాయీ సంఘాలలో అన్ని పార్టీలకు సంబంధించి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఈ స్థాయీ సంఘాలు పరిమిత దృక్పథంతో ఆలోచించుట జరుగుతోంది. అందువల్ల కొన్ని గ్రామాల అవసరాలను యీ స్థాయీసంఘాలవారు ఆలోచించుట లేదు. ప్రభుత్వ పరిపాలనలో ఉన్న అనుభవశాలురు చెప్పినదేమంటే యీ స్థాయీసంఘాలలో అన్ని అభిప్రాయాలు ఉన్నవారు ఉండాలని, అప్పుడే మొత్తం సమితి అధ్వర్యంలో ఉన్న అన్ని గ్రామాల అవసరాలు తీర్చుటకు వీలుంటుందని, అటువంటి ప్రొవిజన్ యీ బిల్లులో తీసుకురావాలని కోరుతున్నాను. పంచాయితీ కమిటీలు 10 వేల వరకు స్థాయీ సంఘాలలో చర్చించి నిర్ణయించవచ్చునని చెప్పారు. నేనుకూడా కొన్ని సమితుల సమావేశాలకు హాజరై పరిపాలనా వ్యవహారాలు చూస్తున్నాను ఆ పదివేలకు సంబంధించి స్థాయీ సంఘాలు దాటి సమితి యొక్క చర్చలలో అవి రాదు. స్థాయీసంఘాలు Executive bodies గా తయారయి formal గా సమితి ఉంటూ రెండుమూడు నెలలకొకసారి సమావేశమై అదీయిదీ చర్చించి, ఏదీ వీలులేదని చెప్పి వెళ్ళిపోయేదానిలా తయారయినది- Actual గా పనిచేసేది స్థాయీసంఘాలు, సమితికి ఏమీ అవకాశం లేకుండ పోతోంది. ఏఉద్దేశంతో సమితులు స్థాపించామో, ఆ ప్రకారం జరుగుట లేదు, దీనిని సవరించాలని కోరుతున్నాను. (Interruption). ఒక కమిటీని వేసి యిది పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, 15 నెలల అనుభవముతో తయారుచేస్తున్న బిల్లు యిది. కాని 15 నెలల అనుభవం దీనిలో ప్రస్ఫుటించుట లేదు. తప్పులు దిద్దుకొనుటకు అనుభవం కావాలి ఉదాహరణకు ఒక పంచాయితీ సమితి సంగతి చెబుతాను. ఆ సమితి బడ్జెటు ప్యాస్ కాలేదు. గ్రూపు తగాదాలు ఉండవచ్చు, రాజకీయాలు ఉన్నప్పుడు తగాదాలు ఉంటాయి. ఆ బడ్జెటు పాస్ కాలేదు. పాస్ కానందువల్ల, బడ్జెట్ సర్టిఫై అయినదా ? డబ్బు ఖర్చు చేయవచ్చునా ? బడ్జెటు పాస్ కాలేదు కాబట్టి డబ్బు చెల్లించటమా, లేదా, అనే అయోమయ స్థితిలో ఆఫీసర్సు ఉన్నారు. అందుచేత మళ్ళీ యింకొక సారి సమావేశం చేయమన్నారు మళ్ళీ సమావేశం చేశారు కాని బడ్జెటు ప్యాస్ కాలేదు. ఆ సమితి ప్రెసిడెంటు మీద 'no-confidence motion' తీసుకువచ్చారు అది గెలిచింది. గెలిస్తే ప్రెసిడెంటు వెళ్ళాడా ? వెళ్ళకపోతే బడ్జెటు ఏమయింది ? బడ్జెటు రిజెక్ట్ అయినది ప్రెసిడెంటు మీద అవిశ్వాస తీర్మానం ప్యాస్ చేశారు. కనుక బడ్జెటును సర్టిఫై చేయటానికి ఆలోచిస్తున్నారా ? లేదు Excutive Officers కు మాత్రం జీతాలు యిస్తున్నారు. గ్రాంట్స్ ఎవరు యివ్వాలనే సమస్య ఉన్నది. ఈ పరిస్థితులలో Vaccum ఏర్పడుతోంది. ఉద్యోగాలు యిచ్చే విషయంలో పంచాయితీ సమితి ప్రెసిడెంటుకు ఎంత అధికారం ఉన్నది ? B D. O కు ఎంత అధికారం ఉన్నది ? B D O. ఆ అధికారం తనది అంటాడు. ప్రెసిడెంటు, B. D O., చెరియొక ఆర్డరు యిస్తారు. Execute చేసేది B D O. స్టాట్యుటరీగా ఉన్న అధికారి ప్రెసిడెంటు ఈయన ఆర్డరు execute కావటం లేదు.

జిల్లా పరిషత్తులు ఉన్నవి. ఇప్పుడు వచ్చిన రూల్సు చూస్తే confusion No. 1 గా ఉంది. అది ప్రతివారిని బాధపెడుతోంది

డిప్యూటీ స్పీకర్ : మీకు యిచ్చిన టైము అయిపోతోంది కొత్త పాయింట్సు ఉంటే చెప్పండి

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను చెప్పునది కొత్తదే. యీ పాయింట్ క్లియర్ కాలేదు. పంచాయితీ సమితి ప్రెసిడెంటుమీద అవిశ్వాస తీర్మానము పాస్ చేస్తే ఆయన దిగిపోలేదు. బడ్జెటు పాస్ కాలేదు. జీతాలు మాత్రము యిస్తున్నారు. బడ్జెటు దేనినిగురించి వచ్చింది? దాని ప్రాధాన్యం ఎక్కడఉన్నది? బడ్జెటు పాస్ అయినా కాకపోయినా ఖర్చుచేయటానికి అవకాశం ఉంటే అసలు బడ్జెటుకు Sanctity ఏమిటి ? పంచాయితీ సమితులకు కొన్ని అధికారాలు యిచ్చాము జిల్లా పరిషత్తులకు కొన్ని అధికారాలు యిచ్చాము. జిల్లా పరిషత్తుకు డబ్బు యిచ్చి, వారు పంచాయితీ సమితులకు యివ్వాలన్నారు. వారు యివ్వక

పోతే ఏమిచేయాలో తెలియదు, అటువంటప్పుడు పంచాయతీ సమితి నిస్సహాయ స్థితిలో ఉంటున్నది. స్టాట్యుటరీ బాడీస్‌గా ఏర్పాటుచేసిన వాటికి యిచ్చిన అధికారాలు వారు నిర్వర్తించుటకు అవకాశం ఉన్నప్పుడే అది ఒక చట్టంక్రింద చెప్పవచ్చును. కాని రూల్సు ఒకదానికొకటి వైరుధ్యంఉండి ఎవరు ఏ విధంగా సమన్వయం చేస్తే ఆ విధంగా, ఎవరు ఎటులాగితే అటు పోతూ రబ్బరు బంతిలా ఉన్నది. ఇప్పటికి చాల రూల్సు వచ్చినవి. వాటికి వరుసగా క్రోడీకరణ లేదు. బడ్జెటు ఎవరు పాస్ చేయవచ్చును అంటే ఒక రూలులో సమితి పాస్ చేయవచ్చునని ఉన్నది; ఒకచోట నెం. 5 స్టాండింగ్ కమిటీ పాస్ చేస్తే చెల్లుతుందని అన్నారు. కాని స్టాట్యుటరీగా చూస్తే అది ఎట్లా చెల్లుతుంది ? అక్టు ప్రకారం చెల్లదు, నోటిఫికేషన్ ప్రకారం చెల్లుతుంది. చాల వైరుధ్యాలు ఉన్నవి. Executive Engineers ఉన్నారు. ఎవరెవరు ఎక్కడ పనిచేయాలి, ఎవరు చెక్ చేయాలి, చెక్ మెజర్‌మెంటు ఎవరు తీసుకోవాలి యివి తెలియవు. పంచాయితీకి సంబంధించిన ఆఫీసరు ఉన్నాడు, works overseer ఉన్నాడు, ఈయనకు ఆయనకు సంబంధం ఏమిటి ? Work order యివ్వకపోతే ఎక్కడకు పోవాలి ? ఈ సంవత్సరం యీ చిక్కులవల్ల దాదాపుగా ప్రతి పంచాయితీ సమితి అయిదారు లక్షలు సరెండరు చేయవలసివస్తుందని భయంగా ఉన్నది. అది అక్కరలేదంటే సంతోషమే. Equalisation Fund గాని, యితర మొత్తాలు గాని పోకుండా ఉంటే బాగానే ఉంటుంది. పంచాయితీకి ఉన్న స్టాట్యుటరీ అధికారం సంగతి ఎవరు కనుక్కొంటారు ? పైకి వ్రాస్తే జవాబు రాదు; విచారణ చేయరు. పంచాయితీలకు works యివ్వమన్నారు. Famine works పంచాయితీ ప్రెసిడెంట్సుకు యివ్వాలన్నారు కాని కంట్రాక్టర్సుకు ఆ పనులు యిచ్చారు. కలెక్టరుగారిని అడిగితే యిచ్చినదానికి నేనే మానేస్తానని అంటారు. ఇంకొకచోట యింకొకరికి యిచ్చారు. అది తప్పు అని నోటీసు చేశారు. తప్పు అయినాగాని రెగ్యులరైజ్ చేయాలన్నారు. అయిపోయినదానికి ఏమిచేస్తాము అని అన్నారు. ఈ విధంగా వైరుధ్యాలు ఉన్నవి. ప్రధానమైన సమస్య, ఎన్నో రూల్సు తెస్తున్నారు. అవి అర్థము చేసుకొనుటకే ఆరు నెలలు పడుతోంది. పనులు యింకొకరకంలో అవుతున్నవి. Decentralisation అని ఒక చట్టంచేసి, మళ్ళీ అధికారం అంతా సెక్రెటేరియట్‌లో సెంట్రలైజ్ చేశాము. ఇది దీనిలో basic defect. Notification అనే పేరుతో, G. O. పేరుతో directions యిచ్చే అధికారం సెక్రెటేరియట్‌లో పెట్టుకున్నారు. ఈ పరిస్థితులలో జిల్లా పరిషత్తు ప్రెసిడెంట్సుకు ఏమిచేయాలో తోచుటలేదు. Stand still ఏర్పడి, యిక్కడకు వచ్చి represent చేస్తున్నారు. చాల చిక్కులు కలుగుతున్నవి. కొత్తగా experiment ప్రారంభించినప్పుడు

చిక్కులు వస్తాయి. వీటిని పరిశీలించి తొలగించాల్సిన అవసరం ఉన్నది ఇక్కడనుంచి పంపే ఆర్డర్సు వల్ల అంతా confusion గా ఉంది. జిల్లాపరిషత్‌లలో మనమందరము సభ్యులము శాసనసభా సమావేశాలు జరిగే టప్పుడు ఎక్కువమంది శాసనసభ్యులు ఇక్కడఉంటారు కాబట్టి, ఆ సమయంలో జిల్లాపరిషత్ సమావేశాలు జరపకూడదని అధ్యక్షులు ఒక ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చారు. కాని జిల్లాలలో సెమినార్స్ జరుపుతున్నారు. మేము అక్కడ హాజరు కావటా నికి అవకాశంలేకుండాఉన్నది. మేము మొదట అసెంబ్లీ మెంబర్సుగా వచ్చాము. అసెంబ్లీ సభ్యులుగా మేము అక్కడ జిల్లాపరిషత్‌లలో మెంబర్సుగా ఉన్నాము. జిల్లాపరిషత్ సమావేశాలకు మూడుసార్లు హాజరు కాకపోతే అక్కడ మన సభ్యత్వము పోతుంది. ఈ రెండు సమావేశాలకు ఒకేసారి ఎలా హాజరు కాగలమో ఆలోచించాలి.

యుగోస్లేవియాకు మన కేంద్రప్రభుత్వం ఒక కమిటీని పంపించింది. ఆ కమిటీ అక్కడి సమితులను పరిశీలించి ఒక రిపోర్టు ఇచ్చారు. వారు ఇచ్చిన రిపోర్టులోని 82 వ పేజీనుండి కొంతభాగం చదివి వినిపిస్తున్నాను.

> "However, we would suggest the need of a few independent reprsentatives who are not members of the Village Panchayats being brought into these institutions. This is being suggested as we think that Presidents of Village Panchayats who are the Chief Executives at the village level tend to become professional defenders. Introduction of independent element in the Panchayat Samithi will bring in fresh thinking and objective approach to the problems. This representation may be anywhere between 25% to 33% of the total strength of the Panchayat Samithi and may be achived by an electoral college of Panchayat members in a Panchayat Samithi area, acting as the electorate, the candidates being persons other than such members."

జిల్లాపరిషత్‌లలో పంచాయితీసమితి అధ్యక్షులు, శాసనసభ్యులు ఉండ టంతోపాటు కొందరు ఇండిపెండెంట్ వ్యక్తులు కూడ సభ్యులుగా వస్తే బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. వారిచ్చిన అభిప్రాయాన్ని పురస్క రించుకొని మంత్రిగారు యీ బిల్లులో తగు సవరణలు తీసుకువచ్చారా అంటే లేదు. ఇప్పుడున్న లోపాలను తొలగించటానికి మంత్రిగారు ఇంకా చాలా అవసరమైన సవరణలు తేవలసిఉన్నది ఈ బిల్లును రిజినల్ కమిటీకి పంపిస్తా

మంటున్నారు. దాంతోపాటు దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా, ప్రస్తుతము యీ పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్‌లు పనిచేస్తున్నప్పుడు, అనేకమైన ఆక్షేపణలు, అభ్యంతరములు రావటము వాస్తవమే. ఈ 15 నెలల అనుభవం దృష్ట్యా ప్రభుత్వమునకు ముఖ్యమని తోచిన విషయాలకు సవరణలు తీసుకువచ్చి, ఇప్పుడు యీ అమెండింగ్ బిల్లును మనముందర పెట్టారు. ప్రభుత్వం ప్రస్తుతం తీసుకువచ్చిన సవరణలు సరిఅయినవా, కావా అన్నది మనము చూడవలసిఉన్నది. మన గౌ. సభ్యులు చెప్పినట్లు ఇంకా కొన్ని సవరణలు అవసరము కావచ్చును. దీనిని సెలక్టు కమిటీకి పంపించినపుడు, దీనిలో కొత్త విషయాలు చేర్చటము గాని, యీ బిల్లులో లేని విషయాలు తీసుకురావటము గాని, టెక్నికల్‌గా సాధ్యము కాకపోవచ్చును ఇప్పుడు యీ బిల్లులో సూచించిన సవరణలు కావాలా, అక్కరలేదా అన్నది ప్రస్తుత చర్చనీయాంశము. ఆ బిల్లు క్లాజుపై క్లాజు చర్చ వచ్చినపుడు, ఆ సవరణలు యీ విధంగా సవరించండి. ఆ విధంగా సవరించండి అని గౌరవసభ్యులు చెప్పవచ్చును. గౌరవసభ్యులు చెప్పింది గవర్నమెంటు ఆలోచించవచ్చును. గౌరవసభ్యులు ఇక్కడ ఉపన్యాసము చేసేదానికంటే, దీనిలో అనుభవము ఉన్న ఓ పదిమంది చేరి "ఇందులో యీ లోపాలు ఉన్నవి, వాటిని సవరించవలసిఉన్నది" అని గవర్నమెంటుకు వ్రాసినట్లయితే, అటువంటి ముఖ్యమైన లోపాలను సవరించటానికి ప్రభుత్వానికి ఆక్షేపణ ఉండదని నా అభిప్రాయము. ప్రస్తుతం మనం ఇప్పుడు వచ్చిన సవరణలన్నీ అవసరమా, కాదా, చేయవచ్చునా, కూడదా, అన్నది ఆలోచన చేయవలసి ఉన్నది. అంతేగాని, ఇంకా ఏవో బ్రహ్మాండమైన సవరణలు రావలసిఉన్నవి ; అంతవరకు దీనిని వాయిదా వేయాలని కోరటము సమంజసంగా ఉండదు ఇస్తే రొట్టె అంతా ఇవ్వవలసింది; లేక ఏమీ ఇవ్వవద్దు అనటము సరైనదికాదు. క్లాజుపై క్లాజు చర్చ వచ్చినపుడు ప్రభుత్వం సూచించిన సవరణలపై గౌ సభ్యులకు ఉన్నటువంటి అభ్యంతరములను, అభిప్రాయములను చెబితే బాగుంటుంది. దీనిని సెలక్టు కమిటీకి పంపించినప్పటికీ, ఇందులో లేని విషయాలు తీసుకురావటం సాధ్యంకాకపోవచ్చును. కాబట్టి ఇప్పుడున్నంతవరకు, దీనినిఆమోదిస్తే మంచిదని నా అభిప్రాయము.

*శ్రీ పి. రంగారెడ్డి ఆఖరున మాట్లాడిన శ్రీ రామకృష్ణరాజుగారికి నేను ప్రత్యేకంగా నమస్కారములు చెప్పవలసి ఉన్నది. వారే గౌరవసభ్యుల యొక్క చాల పాయింట్స్‌కు జవాబు చెప్పినారు. పంచాయితీసమితులలో, జిల్లాపరిషత్

లలో ఫలానా లోపాలు ఉన్నవి అని కొందరు గౌరవసభ్యులు చెప్పినారు. ఆ లోపాలను దూరం చేయటానికి ప్రభుత్వం ప్రస్తుతం తెచ్చిన సవరణలు అడ్డము వస్తున్నవా అనేది గౌరవసభ్యులు ఆలోచించవలసి ఉన్నది. ఒకటి రెండు విషయాలలో తప్పితే, ఈ బిల్లులో అదనంగా సవరణలు తీసుకురావలసిన అవసరం నాకు కనుపించలేదు రూల్సు చేసేటప్పుడు, ఆ లోపాలను తొలగించుకో వచ్చును. అన్ని పక్షాలనుండి సభ్యులను రూల్సు కమిటీలో వేసుకొన్నాము ఆ కమిటీద్వారా ఆ రూల్సు అన్నీ పరిశీలన చేయిస్తున్నాము. అవి తిరిగి శాసన సభ ముందుకు వస్తాయి. ఇప్పుడు చేయబడిన విమర్శలను దృష్టిలో పెట్టుకొని, మన మందరము కలిసి, ఆ రూల్సు సవరించుకొంటే సరిపోతుంది. దానికి ప్రత్యేకంగా ఈ బిల్లులో సవరణలు తీసుకురావలసిన అవసరం లేదని అనుకొంటున్నాను కొందరు గౌరవసభ్యులు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ కావాలని చెబుతున్నారు గోపాలకృష్ణయ్యగారు యుగోస్లేవియా వెళ్ళివచ్చిన కమిటీవారి రిపోర్టును చదివి వినిపించారు. మొన్న డిబేట్‌లో శ్రీ బాగారెడ్డిగారు కూడ కొన్ని సూచనలు చేసినారు. అట్టివి ఏర్పాటు చేసుకోవాలంటే, ముఖ్యమైన సవరణలు కావలసి ఉంటుంది. దానికి ఇంకా కొంతకాలం వేచిచూడటం మంచిదేమో ఈ 15 మాసాలలోనే-అంత మార్పులు చేసుకోవలసి అవసరం లేదేమో. మనం ఒక ఎవల్యూషన్ కమిటీని కూడ వేస్తున్నాము. ఆ కమిటీ చేసిన సూచనలనుబట్టి ఇంకా ప్రధానమైన మార్పులు అవసరమైతే చేసుకోవచ్చును. ఈ 15 మాసాల అనుభవంలో మన వర్కింగ్‌కు అడ్డం వస్తున్నటువంటి చిక్కులను తొలగించటానికి ఈ సవరణ చట్టాన్ని తీసుకువస్తున్నాను. ఈ అనుభవం పురస్కరించుకొని, ఇంకా కావలసిన సవరణలు ఎన్నో ఉండగా వాటిని తీసుకురాలేదేమనే అభిప్రాయం గౌరవసభ్యులకు ఉండవలసిన అవసరం లేదని అనుకొంటున్నాను. పంచాయితీసమితులు, జిల్లాపరిషత్‌ల దైనందిన పరిపాలనలో ఉన్న లోపాలను, టీచర్సును ట్రాన్స్‌ఫర్ చేసే విషయంలోను రసాయనిక ఎరువుల విషయంలోను ఉన్న లోపాలను కొందరు తెలియజేశారు. రసాయనిక ఎరువుల విషయం, టీచర్స్ ట్రాన్స్‌ఫర్ విషయాలు ప్రత్యేకంగా తిరిగి పునరాలోచిస్తున్నాము. దానికి ఒక నిర్దుష్టమైన విధానము రూపొందించబోతున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఉద్యోగస్థులపై కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సు వ్రాసే అధికారం నాన్ అఫీషియల్స్‌కు - ప్రెసిడెంట్స్‌కు ఇచ్చినారు; అది న్యాయమా ?— అని ఒక గౌరవసభ్యులు అడిగితే, నాకు ఆశ్చర్యం, విచారంకూడ కలుగుతున్నది. బాగా చదువుకొన్న వారు, రాజకీయ అనుభవం కలిగినవారు ప్రజలనుండి ఎన్నికై సమితి అధ్యక్షులుగా వస్తే — వారికి తమ సమితి పరిపాలన సక్రమంగా, నిర్దుష్టంగా జరుగు

తోందా లేదా, తమ సమితిలో పనిచేస్తున్న ఉద్యోగులు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అనేది చూసే దక్షత లేదు, వారికి ఆ అధికారం ఉండవలసిన అవసరం లేదు, అని మన గౌరవసభ్యులే అంటే—నాకు కొంత విచారంకూడ కలుగుతోంది

కనుక, వారికి అధికారం ఉండవలసిన అక్కర, లేదని మన గౌరవనీయ శాసనసభ్యులు అంటే నాకు కొంత విచారంకూడా కలుగుతుంది అంతే కాదు. ఈవిషయంలో తొలుతవారికి ఈ అధికారాలను ఇవ్వకపోతే, నేనే దానికి ప్రత్యేకమైనటువంటి బాధ్యత తీసుకొని, పంచాయతీ సమితి అధ్యక్షులు కానివ్వండి, జిల్లా పరిషత్తు చైర్మెన్ కానివ్వండి, వారి క్రింద ఉండేటటువంటి ఉద్యోగుల బృందం సక్రమంగా పనిచేయాలంటే, వారిని సక్రమంగా control చేయాలంటే అటువంటి అధికారం కూడా అవసరమని, వారిపైన ఎంతో విశ్వాసంతో నమ్మి చేసినప్పుడు, దానిని గురించి సందేహించవలసిన అగత్యం కూడా లేదు. దానిని మనం ఇప్పుడు మార్చుకోవలసిన అవసరం కూడా లేదు. ఇది ఎటూ Regional Committee కి పంపిస్తున్నాము. వారు కూడా చూచి, వారి సిఫార్సులను పంపించినప్పుడు, దాన్ని గురించి తిరిగి చర్చ ఉంటుంది. అప్పుడు వివరాల్లోకి వెళ్ళవచ్చు. కనుక ఈ ప్రతిపాదన ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : ఒక clarification అడుగుతున్నాను, అధ్యక్షా. Teachers విషయంలో, ఇప్పుడు మార్చి నెల అయిపోతూ ఉన్నది, మళ్ళీ general transfers ప్రారంభమౌతాయన్నమాట. అందువల్ల ప్రభుత్వంవారు చేసేటటువంటి transfers అన్నీ కూడా ఒకేసారి ఆలోచించి చేసేదానికి వీలుంటుందా ?

శ్రీ పి. రంగారెడ్డి. మొన్ననే చెప్పాను. మరల school reopening వచ్చేటప్పటికి అంటే జూన్‌లో అనుకుంటాను, summer vacation పూర్తి అయి, మరల school year ప్రారంభం అయ్యేలోపలే, ఈ మధ్యనే 15, 20 రోజులు వాళ్ళు ఆలోచనచేసి, సూచనలు చేస్తారు. ఎటువచ్చి రాబోయేటటువంటి school year కు ముందుగానే దానిని అమలులో పెట్టేటట్లు చేస్తాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈ Rules Committee అని ఒకటి చెప్పారు. అది అసలు సమావేశం కాలేదు, Rules finalise చేయలేదు. ఇదివరకు చెప్పారు. మన rules కూడా ఉన్నాయి, అసెంబ్లీలో పెట్టిన 15 రోజులలోనే ఆ rules Table మీద పెట్టాలని. పెడతామని చెప్పారు. కాని ఇంతవరకు అది మాత్రం జరగలేదు. కనుక దాని విషయంలో ఏమి చర్యతీసుకుంటారు. ఎప్పుడు వాళ్ళు finalise చేస్తారు.

శ్రీ పి. రంగారెడ్డి : త్వరగానే చేస్తున్నాము. ఇదినాయొక్క ఇబ్బందేకాదు అందులో ఉన్నటువంటి సభ్యుల ఇబ్బందులు కూడా ఉన్నాయి వాళ్ళకు ఏవో కమిటీలు ఉన్నాయని, అతరత్రా వెళ్ళవలసియున్నదని చెప్పుతున్నారు అందరికి అనుకూలంగా చూచి చేసుకోందామని ఉన్నది ఇదింతవరకు మనం రెండుసార్లు సమావేశం అయినప్పుడు కూడా, అప్పుడు కొన్ని ఫలానా విధంగా మారిస్తే మంచిదని చెప్పినప్పుడు, దానికోసం మళ్ళీ అది శాసనసభ ముందు రాలేదనేది కాకుండా అప్పుడే వాటిపైన చర్చతీసుకోవడం కూడా ప్రారంభించినాము ఇంక ఏవో కొన్ని ఉన్నాయి కాబట్టి త్వరలోనే వారిని సమావేశపరచి అవి కూడా పూర్తిచేస్తాము

The Deputy Speaker The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960 be read a first time"

The motion was adopted.

Sri P. Ranga Reddy : Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The Deputy Speaker : Motion moved.

(Pause)

The Deputy Speaker : The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1960 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted

The Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961

**Sri A. Satyanarayana Raju*: Sir, I beg to move:

"That the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961 (as passed by the Legislative Council) be read a Second time."

The Deputy Speaker : Motion moved.

13

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Sir, I raise a point of order. Ordinance బిల్లురూపములో తెచ్చారు. Ordinance తీసుకురావలసిన పరిస్థితి ఎప్పుడు వస్తుంది అనేది ఈవిధంగా చెప్పబడింది.

"At any time except when the Legislative Assembly of a State is in session or where there is a Legislative Council in the State, except when both the Houses of Legislature are in session, if the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action to promulgate such ordinance as the circumstances appear to him to require."

అంటే శాసనసభ ఎప్పుడైతే సమావేశంలో ఉండదో అప్పుడు మాత్రం ordinance తీసుకురావాలి. కాని, ఈ ordinance 25-1-1961 న pass చేశారు. అప్పుడు అసెంబ్లీ మాత్రం రద్దుకాలేదు. అసెంబ్లి సెషనులోనే ఉన్నది. అసెంబ్లి సెషనులో ఉండగా మధ్యలో ordinance ఎల్లా తీసుకురాగలిగినారు. అనేది ప్రశ్న. రెండవది, legislature అంటే ఏమిటి? అదికూడ Act లో define చేయబడింది. శాసనసభ రెండు భాగాలుగా ఉన్నప్పుడు, రెండూ కలిసినదే legislature అవుతుంది Article 168 చదువుతున్నాను

Article 168— "The State Lagislature: For every State there shall be a Legislature which shall consist of the Governor and

(a) in the States of Andhra Pradesh, Bihar, Madhya Pradesh, Madras, Mysore, Punjab; Utter Pradesh and West Bengal, two Houses,

(b) in other States, one House."

కనుక మన శాసనసభ ఇక్కడ సమావేశం అవుతూ ఉండగా దీనిని prorogue చేయకుండా గవర్నరుగారు ordinance జారీచేయడం అనేది ఎట్లా సాధ్యమైనది? ఆ ordinance ఇదివరకు House లోకి తీసుకువచ్చి పెట్టలేదు. దాన్ని గురించి announce చేసి, అది పెడుతున్నామని చెప్పలేదు. ఆ ordinance ను ఇప్పుడు రద్దుచేసి దానిని మరొకరూపంలో బిల్లురూపములో తీసుకుని వస్తున్నారు. కాని ఆ ordinance చెల్లదు గనుక, దానికి సంబంధించిన ఈబిల్లుకు అవకాశంలేదు. కాని ఆ ordinance కు సంబంధం లేనటువంటి బిల్లు అయితే మట్టుకు, మాకేమీ అభ్యంతరంలేదు. ఈ బిల్లులో, ఆ ordinance ను రద్దుచేయడానికి last portion ఒక clause clear గా ఉన్నది. ఈ ordinance అసలు శాసనసభ సమావేశంలో ఉండగా చేశారు. అందువల్ల ఇది చాలా serious

affair. ఈ విధంగా చేస్తున్నప్పుడు constitution కు ఇచ్చే గౌరవం ఏమిటి ? శాసనసభకు ఇస్తున్నటువంటి గౌరవం ఏమిటి ? దానిని అసలు నడపవలసిన అవసరం ఏమిటి ? అది నిరుపయోగమవుతుంది అసలు ఇది ultra vires గనుక ఈ ordinance చెల్లదు కనుక దాన్ని రద్దుచేయడానికి తీసుకువచ్చినటువంటి బిల్లుకూడా చెల్లదు అనే constitutional point raise చేస్తున్నాను దాని పైన తమరు ruling ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఇది మంత్రిగారు clarify చేస్తే సరి పోతుంది. అప్పుడు Council మాత్రం prorogue చేశారు.

*శ్రీ జి. యల్లమందారెడ్డి అధ్యక్షా, నాది ఒక point of submission ఉన్నది. ఈ ordinance ను జనవరి 25 వ తేదీన జారీచేశారు. ఈ Act కూడా 25 జనవరికి expire అవుతుంది మన అసెంబ్లీ ఏమో నవంబరు 30 నుంచి డిసెంబరు 10 వరకు సెషనులో ఉన్నది. అయితే గవర్నరుగారు council ను 12-1-61 న prorogue చేసి ordinance issue చేశారు. Technical గా అవి correct అనే నేను అభిప్రాయపడుతున్నాను. Both the Houses session లో ఉండే గవర్నరుగారు ordinance issue చేయకూడదు. అందుకని Council ను prorogue చేసుకొని ordinance issue చేశారు అయితే నా point డిసెంబరులో సెషనులో ఉన్నప్పుడు. ఈ Act జనవరి 28 వ తారీఖుకు దీని life expire అయిపోతుందని తెలిసినప్పుడు ముందుగానే జాగ్రత పడాలని దానిని scrutiny చేసి బిల్లు తీసుకువచ్చి ఉండవలసిందని మనవిచేస్తు న్నాను. ఇదివరకు ఎన్నోసార్లు ఈ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించడం జరిగింది ఏదో అత్యవసరమైన పరిస్థితులు ఉంటే, అప్పుడు ordinence జారీచేస్తే సరిపోతుంది తప్ప, ఈ రకంగా అసెంబ్లీ సెషన్‌లో ఉన్న ప్పుడు ముందుగానే దాని విషయం జాగ్రత్తపడకుండా ఈ విధంగా ordinence issue చేయడం అనేది సాంప్రదాయ సిద్ధంకాదు. అసెంబ్లీ సెషన్‌లో ఉన్నప్పుడు ఈ రకంగా council ను prorogue చేసి, ordinance తీసుకు రావడమనేది సక్రమమైన పద్ధతికాదు. అంతవరకు legal department వారు ఏమిచేస్తున్నట్లు? అందులో ఇంత ముఖ్యమైనటువంటి Essential Controlled Commodittes కు సంబంధించినటువంటి ఈ బిల్లు జనవరి 24 కు expire అయిపోతూ ఉంటే, మనం డిసెంబరులో సెషనులో ఉంటున్నప్పుడు, దానికి కావలసినటువంటి amendment Bill ముందుగానే తయారుచేసుకొని అసెంబ్లీ ముందు తీసుకరావలసి ఉండినది ఆవిధంగా చేసి ఉన్నట్లయితే చాలా సాంప్ర దాయ సిద్ధంగా ఉండేది. ఈ విషయంలో, ఇదివరకు స్పీకరుగారు కూడా

చాలా సార్లు హెచ్చరిక చేశారు. కనుక ఈ రకంగా అసెంబ్లీ సెషనులో ఉన్నప్పుడు, గవర్నరుగారిని approach చేసి, Council ను prorogue చేసి, ordinance జారీచేయడం ఏమాత్రం సరి అయినదికాదు గనుక దీనిని నిరాకరించవలసియుంటుందని నా అభిప్రాయం ఏవో అవసరమైన పరిస్థితులలో తప్ప ఏదో గవర్నరు చేతిలో ordinance ఉన్నది కాబట్టి ఎప్పుడు పడితే అప్పుడు ఈ ordinance అధికారాన్ని వినియోగించుకోనడం అనేది ఏమాత్రం సబబు కాదని నేను మనవిచేస్తున్నాను.

*శ్రీ ఎ. సత్యనారాయణరాజు అధ్యక్షా, నేను ముందే మనవిజేసినట్లుగా ప్రభుత్వపక్షంనుండి దీనిని move చేసినప్పుడే అన్నీ చదివేసి ఉండవలసినది అందువలన అంత దీర్ఘమైన వుపన్యాసమును ప్రతిపక్ష ఉపనాయకులు చేయవలసిన అవసరం ఉండేదికాదు

'ఆంధ్ర ఎసెన్షియల్ ఆర్టికల్స్ కంట్రోలు మరియు రిక్విజిషన్' చట్టము ప్రకారముగా ఉత్పత్తిని, సరఫరాను, పంపిణీని, రవాణాను, విద్యుచ్ఛక్తి, చార్‌కోల్ ధరలను కంట్రోలు చేయడానికి, అస్థులను రిక్విజిషన్ చేయడానికి అధికారాలున్నాయి ఈ చట్టంక్రింద విద్యుచ్ఛక్తి సరఫరాను కంట్రోల్ చేయడానికి కొత్త టారిఫ్‌లను అమలు జరిపేందుకు, విద్యుచ్ఛక్తి సరఫరాను మరియు సర్చార్జి వసూలు చేయడానికి ప్రభుత్వానికి అధికారాలున్నాయని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం వున్న చట్టంయొక్క జీవితం 25-1-61 వ తేదీవరకు ఉంది. 1958 వ సంవత్సరములో ఈ చట్టం తెలంగాణా ప్రాంతమునకుకూడా వర్తింపజేయబడింది ఇప్పుడున్న విద్యుచ్ఛక్తి పొజిషన్‌ను బట్టి యీ చట్టం యొక్క జీవితాన్ని మరొక రెండు సంవత్సరాలు పొడిగించవలసి ఉంది ఈ ఉద్దేశముతో శాసనసభ గత సమావేశములోనే యీ బిల్లు ప్రవేశపెట్టవలయునని భావించాము. కాని, రాష్ట్రపతివద్దనుండి సదరుబిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతి రావలసి ఉండెను. 10-12-60 వ తేదీవరకు అది రాలేదు ఆ రోజునే గత సమావేశం వాయిదా పడింది అందువలన ఒక ఆర్డినెన్సు జారీ చేయవలసిన అగత్యం ఏర్పడింది. ఆర్డినెన్సు జారీచేయడం ప్రభుత్వానికేమీ శ్రేయస్కరం కాదు ప్రస్తుతమున్న చట్టము యొక్క జీవితాన్ని పొడగించడానికి ఆర్డినెన్సు 25-1-61 వ తేదీన జారీచేయడం జరిగింది. ఈ ఆర్డినెన్సుయొక్క జీవితం ప్రస్తుత శాసనసభ సమావేశం ప్రారంభించబడినతేదీ అనగా 20-2-61 నుండి ఆరువారాలు ఉంటుంది. ఆర్డినెన్సుబిల్లుగా మార్చబడి, సదరుబిల్లు సభముందు ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతియొక్క అనుమతికూడా లభించినది. రాష్ట్రగవర్నర్ సిఫార్సుతో విధానపరిషత్తులో యీ బిల్లు ప్రవేశపెట్టడానికి నోటీస్

ఆఫ్ మోషన్ జారీచేయడం జరిగింది పరిషత్తు 11-3-61 వ తేదీన యీ బిల్లును చట్టముగా ఆమోదించింది. దీనికి సంబంధించిన కారణాలుకూడా చదివేస్తే నేను రెండవసారి ఉపన్యాసం చేయవలసిన అవసరం ఉండదు లోగడ యీ చట్టము ననుసరించే విద్యుచ్ఛక్తి రేట్లను—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : బిల్లుయొక్క పర్పోర్టుపై వారు మాట్లాడడంలేదు

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : గతంలో రాష్ట్రపతినుండి యీ బిల్లు ప్రవేశ పెట్టడానికి అనుమతి రావలసిఉండెను అప్పటి శాసనసభా సమావేశం వాయిదా పడుతున్న రోజువరకూ రాకపోవడంవలన అది అప్పుడు ప్రవేశపెట్టబడలేదు. అందువలన point of order సవ్యమైనదీ, న్యాయమైనదీ కాదని నేను మనవి జేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ బిల్లు మంచిదా, చెడ్డదా అనేదానికి సంబంధించి point of order తీసుకురాలేదు అది రావాలనే మేము కోరుతున్నాం. అయితే లెజిస్లేచర్ సెషన్‌లో వుండగా ఆర్డినెన్సు పాస్ చేయడానికి గవర్నర్‌కు అధికారం లేదు

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : బిల్లు ప్రవేశ పెట్టడానికి రాష్ట్రపతినుండి అనుమతి రావలసి ఉన్నప్పుడు, అందుకొరకు వ్రాసినప్పుడు, అది రానప్పుడు ప్రభుత్వం అందులో అన్యాయంగా ప్రవర్తించింది ఏమి ఉంది ? నిద్రపోవడానికి అవకాశం ఎక్కడ ఉంది ! వారినుండి అనుమతి ఆ సమయములో రాకపోవటం వలన ఆర్డినెన్సు జారీచేయవలసివచ్చింది తప్ప లేకపోతే ఆ సమావేశంలోనే ప్రవేశపెట్టడానికి కష్టం ఏమివుంటుంది, ఏమి భయం ఉంటుంది !

డిప్యూటీ స్పీకర్ · గౌరవనీయులయిన మంత్రిగారు explain చేసిన points నాకు reasonable గా కనబడుతున్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య క్షమించాలి మీరు రూలింగ్ ఇవ్వక ముందు ఒక విషయం చెప్పనివ్వండి

డిప్యూటీ స్పీకర్ · నా రూలింగ్ ఇచ్చేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు constitution లో point of order argue చేయలేదు. Legislature session లో వుండగా—

డిప్యూటీ స్పీకర్ : నా రూలింగ్ ఇచ్చేశాను. దయచేసి తమరుకూర్చోండి.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ఈ చట్టాన్ని మరొక రెండు సంవత్సరాలు పొడిగించవలసిన అవసరమున్నది. కనుక దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : దీని సరఫరాకు సంబంధించి వారు కొన్ని విషయాలు చెప్పవలసి వుంది మినిమమ్ చార్జెస్, మరియు అన్‌కనెక్టెడ్ మినిమమ్ చార్జెస్ అని ఇందులో రెండు విభాగాలున్నాయి. సాధారణంగా, మామూలు పరిస్థితులలో మినిమమ్ చార్జెస్ వసూలు చేస్తుంటారు కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రం మినిమమ్ గ్యారంటీని వసూలుచేయకుండా సదేశ్యగ్యారంటీలో ఒకఏడు వెనక్కినడుపుతారు ఆ సమయంలో మాత్రం మినిమమ్ చార్జెస్ వసూలుచేయరు. రాయలసీమప్రాంతంలో కరువు ఏర్పడినప్పుడు బావులలో నీరు లేకుండాపోయింది అప్పుడు ఆర్థికమంత్రిగారు, ఇతరమంత్రులు కూడా అక్కడకువచ్చారు. ఆర్థికమంత్రిగారికి ప్రత్యేకంగా రిప్రజెంట్ చేయడం కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారికి, విద్యుచ్ఛక్తిశాఖామాత్యులకు యిక్కడ రిప్రజెంట్ చేయి ఎలయునసే వుద్దేశంతో అప్పుడు చేయలేదు. 1953 వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసులో వుండగా రాయలసీమ ప్రాంతంలో కరువు పరిస్థితి ఏర్పడనప్పుడు మినిమమ్ ఛార్జెస్ వసూలు చేయకుండ వదిలిపెట్టడం జరగలేదు ఆ కరువు సమయంలో రైతులు ఎంతో నష్టపడడం జరిగింది వారు లక్షల రూపాయలు పెనాల్టీస్ చెల్లించవలసి వచ్చింది. దానిని రిఫండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయానికి సంబంధించి యిదివరకు రిప్రజెంట్ చేయడం జరిగింది.

అన్‌కనెక్టెడ్ మినిమమ్ చార్జెస్ అనేది వున్నది. అక్కడక్కడ connections యివ్వడానికి ప్రయత్నిస్తున్నారు. కాని, కరువుపరిస్థితులు ఏర్పడినపుడు పంపుసెట్సు పెట్టడానికి వీలులేకపోతున్నది. కనుక యీ ఛార్జెస్‌నుండి exempt చేయవలసిందిగా represent చేశాము. ఈ విషయాలకు మంత్రిగారు తమ ఉపన్యాసములో సమాధానం చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను.

*శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రాజగోపాల్ నాయుడుగారు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటాను. కాని, యివాళ దీనికి యివ్వవలసింది అనుమతి మాత్రమే ప్రత్యేకమైన పరిస్థితులు, స్కేర్సిటీ కండిషన్సు ఏర్పడినచోట్ల ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తామని మనవి చేస్తున్నాను.

The Deputy Speaker : The question is :

"That the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961 as passed by the Legislative Council be read a second time."

The motion was adopted.

Clauses 2 and 3

The Deputy Speaker : The question is :

"That clauses 2 and 3 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 and 3 were added to the Bill.

Clause 1

The Deputy Speaker : The question is :

"That clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

The Deputy Speaker : The question is :

"That the preamble do stand part of the Bill."

The motion was adopted.

The preamble was added to the Bill.

Sri A. Satyanarayana Raju : Madam, I beg to move :

"That the Andhra Pradesh Essential Articles Control and Requisitioning (Temporary Powers) (Amendment) Bill, 1961 as passed by the Legislative Council, be read a third time and passed.

The Deputy Speaker : Motion moved.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు . ఉపాధ్యక్షా, విద్యుచ్ఛక్తి గురించి శ్రీ రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు చిత్తూరు జిల్లాలో చాల అలజడి వున్నది. వాస్తవమే. అక్కడ U.M C అనేది ఒక భూతమై పోయింది. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు అక్కడకు వచ్చినప్పుడు దానిని గురించి మనవిచేశాము. వారు సక్రమమైన ఉత్తరువులు పంపిస్తానని కూడ చెప్పారు. బావులలో నీరు లేక current తీసుకోక పోయినప్పటికీ, సాధ్యం కాక un-connected గా వున్నప్పటికికూడ U. M. C. వారు charge చేస్తున్నారు అది సరికాదని చెప్పుకొన్నాము. ప్రభుత్వం వారు అటువంటి కేసులకు ప్రత్యేకంగా పరిశీలించాలి. నీరు వుండి యితర సౌకర్యాలు వుండి current తీసుకోకపోతే charge చేయవలసినదే. సాధ్యంలేని పరిస్థితులలో ప్రభుత్వం గమనించి కావలసిన relief యివ్వడము

చాల అవసరం అని నేనుకూడ ప్రభుత్వము వారికి మనవిచేస్తున్నాను. దీనిని మంత్రిగారు గమనించాలని ప్రార్థిస్తున్నాను

శ్రీ ఎ. సత్యనారాయణరాజు. గౌరవ సభ్యులు శ్రీ రామకృష్ణరాజుగారు చెప్పినది చాల సవ్యమైన విషయమే. నీరు లేనప్పుడు కూడ విద్యుచ్ఛక్తి విషయములో పన్నులు వేయడమనే యిబ్బందిని గమనించి అవసరమైన చర్యలు సుసమయంలోనే తీసుకొంటామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

The Deputy Speaker . The question is :

"That the Andhra Pradesh Essential Articles Control and Requisitioning(Temporary Powers)(Amendment) Bill, 1961 as passed by the Legislative Council be read a third time and passed."

The motion was adopted.

The Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960

**The Minister for Agriculture (Sri N. Ramchandra Reddy* : Madam, I beg to move :

"That the Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960, be read a first time."

The Deputy Speaker : Motion moved.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి. అధ్యక్షా, కనీస వేతనాల ఎమెండుమెంటు బిల్లు, 1960 మూడవ విభాగపు ఒకటవ ఉప విభాగం ఖండము (ఎ) ప్రకారం సదరు చట్టం అనుసూచిక యొక్క (1), (2) భాగంలో నిర్దేశించబడిన కనీస వేతనాల నిర్ణయము 1959 వ డిసెంబరు 31 వ తేదీకి పూర్వమే జరగవలసి యుండెను. అదే ప్రకారం ఈ అనుసూచిక యొక్క (1), (2) భాగాలకు చేర్చబడిన ఉద్యోగులకు సంబంధించి ఒక సంవత్సరం లోగా జరుగవలసి యుండెను. ఈ రెండుకూడ 31-12-1959 నాటికి, 31-12-1960 నాటికి అమలు జరుగవలసి యుండెను. ప్రభుత్వం ప్రయత్నించి నప్పటికీ కాలయాపన జరిగినమాట వాస్తవము. కనీస వేతనాలను అమలుకు తేవాలంటే యిప్పుడు extension కావలసి యున్నది. 1961 వ డిసెంబరు వరకు కాలం పొడిగించవలసి యున్నది. Part (i) Schedule లోని ఉద్యోగాలు, Part (ii) లో చేర్చబడిన ఉద్యోగాలు—వీటికి సంబంధించిన కనీస వేతనాలు అమలు చేయడానికై ఈ కాలము పొడిగించవలసి యున్నది. Agricultural Minimum Wages చాల కాలంనుంచీ ఆగివున్నది. దానికి అమెండుమెంటు తేవాలని ప్రయత్నం చేస్తూనే

ఉన్నాము. కమిటీలు కొన్ని రిపోర్టులుకూడ submit చేశాయి. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఇప్పుడు పొడిగించడానికి అవకాశం లేకపోతే అవి అమల్లోనికి రావడానికి అవకాశం లేదు కాబట్టి, ఈ simple amendment Bill ను ఆమోదించమని ప్రవేశపెట్టుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, దీంట్లో constitutional point ఉన్నది. ఇది Central Act. ఇది concurrent list లో ఉన్నది దీనిని amend చేస్తున్నాము ఐతే Central Government నుంచి concurrence వచ్చిందా ? అది రాకపోతే మన ఉద్దేశం మంచిదే అయినా తరువాత చిక్కు వస్తుంది తరువాత యజమానులు హైకోర్టుకు పోతే workers ఎటూకాని అయోమయస్థితిలో పడిపోతారు Fool proof గా చేసినట్లయితే ఉపయోగము ఉంటుంది. కేంద్రప్రభుత్వము నుంచి permission తీసుకొన్న తరువాత చేస్తే మనకు సర్వాధికారము ఉంటుంది. లేకపోతే permission ముందు తీసుకోలేదనే కారణంతో ఈ మధ్య, తెలంగాణాలో వచ్చిన, ఒక మహత్తరమైన బిల్లు void అయిపోయింది. మరి, యీ ప్రమాదం నుంచి తప్పించుకోడానికి మన ప్రభుత్వం ఏమి ఆలోచించింది ? ఇది సెంట్రలు ఆక్టు కాబట్టి, అది కూడ చెప్పితే బాగుంటుంది

*శ్రీ వి విశ్వేశ్వరరావు : On a point of order, Sir, శ్రీ గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా యిది సెంట్రలు ఆక్టు అసలు 1959 డిసెంబరుతో దీని life అయిపోతుంది. గత 5 సంవత్సరాలనుంచీ కేంద్రప్రభుత్వం ఒక్కొక్క సంవత్సరమే పొడిగిస్తూ 1959 డిసెంబరుతో దీని గడువు పూర్తి చేస్తూ, time extend చేయడానికి వీలులేదని చెప్పినట్లు తెలుస్తోంది. Central Government ఆ stand తీసుకున్న సందర్భంలో, వారితో సంబంధంలేకుండా time extend చేయడానికి యీ శాసనసభకున్న అధికారం ఏమిటి? Central Act ను extend చేయడానికి అవకాశం ఉన్నదా ? అందువల్ల దీనిని extend చేయడం సరైనది కాదని point of order చేస్తున్నాను. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా టెనెన్సీ ఆక్టుకు ఏర్పడిన పరిస్థితులు దీనికి ఏర్పడకుండా చేయాలి. దానిమీద మీరు స్పష్టంగా రూలింగు యివ్వాలని, వివరించాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు raise చేసిన పాయింటు వాస్తవమైనదే. దానిని గురించి పొడిగించాలని కేంద్రప్రభుత్వానికి వ్రాసి పంపించాము "ఇది concurrent list లో ఉన్నది. మీరు తగిన మార్పు చేసుకోండి" అని వారు తిరిగి పంపించారు. కావున, బహుశః అటువంటి objection ఉండదని అనుకొంటున్నాను.

శ్రీ వి విశ్వేశ్వరరావు కేంద్ర ప్రభుత్వము యీ చట్టం life ను 1959 డిసెంబరునుంచి extend చేయడానికి అంగీకరించుట లేదు. అటువంటప్పుడు మన స్టేటును extend చేసుకోమని ఎట్లా చెప్పారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : "మీరు కూడా చేసుకొనే అవకాశం వుంది, చేసుకోండి" అని వ్రాసి పంపారు.

The Deputy Speaker . It is in the concurrent list, so this Government can do it.

*శ్రీ జి. ఎలమందారెడ్డి : అధ్యక్షా, ఈ minimum wages implement చేయడంలో చాల ఆలస్యం జరిగింది. ఆలస్యం జరిగిందనీ, నష్టాలు జరిగాయనీ కూడ మంత్రిగారే చెప్పారు. ఇక మీదటనైనా సక్రమంగా అమలుచేయడానికి ప్రయత్నంచేయాలని కార్మికశాఖామాత్యులను కోరుతున్నాను. వ్యవసాయ కార్మికుల వేతనాలకు సంబంధించినంతవరకు రోజురోజుకు వారి wages తగ్గిపోతున్నాయని సక్రమంగా లేవని All India Committee ఒక రిపోర్టు submit చేసింది. ఆ రిపోర్టు కూడా యిచ్చారు.

మన రాష్ట్రంలో వ్యవసాయకార్మికుల పరిస్థితిని గురించి విచారణ జరిపి కొన్ని సూచనలు చేయడానికి ఒక కమిటీని వేసారు. వారి రిపోర్టు మన సభ ముందు ఉంచారు. Minimum Wages Act ను implement చేయడానికి హాస్యాస్పదంగా కొన్ని గ్రామాలను తీసుకున్నారు— కొండప్రాంతమైన ఉదయగిరి తాలూకాలో రెండు గ్రామాలు, భద్రాచలం తాలూకాలో రెండు గ్రామాలు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు మన రాష్ట్రంలో 10, 12 గ్రామాలను తీసుకుంటే వాటిలో ఒక్కటి కూడా వ్యవసాయంలో అభివృద్ధిచెందిన పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాలకు చెందినది కాదు వ్యవసాయం ఏ మాత్రం అభివృద్ధి చెందకుండా వ్యవసాయ కార్మికుల జీతాలు సక్రమంగా లేని గ్రామాలలోనుంచి తీసుకుని వ్యవసాయ కార్మిక చట్టం ఏ విధంగా అమలు జరుగుతుందో చూడాలని notify చేయడంవల్ల ప్రయోజనములేదు. ఈ విషయం గత రెండు సంవత్సరాలనాడు శాసనసభలో చెప్పడం జరిగింది. వ్యవసాయకార్మికుల వేతనాల గురించి రిపోర్టు తయారైన తరువాత సరియైన పద్ధతిలో అమలుచేయడానికి పూనుకోవాలి, డెల్టా ప్రాంతాలలోను చెరుకు పండే ప్రాంతంలోను వ్యవసాయం బాగా అభివృద్ధిచెంది వేతనాలు systematic గా ఉంటాయి. అటువంటిచోట implement చేసేబదులు ఆ చట్టం ఏమాత్రం సమంజసంగా అమలుజరుగని భద్రాచలం, ఉదయగిరి వంటి వెనుకబడిన చోట్ల అమలుచేసారు. వ్యవసాయకార్మికుల వేతనాల గురించి రిపోర్టులను పరిశీలించి వెంటనే అమలుచేయడానికి కార్మిక శాఖామాత్యులు కృషిచేస్తారని

ఏ ప్రాంతంలో విఫలం అవుతుందనే పద్ధతిలో కాకుండా సక్రమంగా అమలు జరిగే పద్ధతిలో కృషిచేస్తారని ఆశిస్తున్నాను

*శ్రీ పి. రాజగోపాలనాయుడు . అధ్యక్షా, minimum wages తప్పని సరిగా నిర్ణయించవలసిందే. కాని, ఇప్పుడు యల్లమందారెడ్డిగారు మాట్లాడిన తరువాత, మంత్రిగారిని ఒక clarification కోరుతున్నాను. చిత్తూరుజిల్లాలో కూడ, పుత్తూరుతాలూకాలో ఒక గ్రామానికి ఈ చట్టాన్ని అప్లయి చేయాలని నోటిఫై చేసారు అక్కడ అప్లయి చేయడానికి వీలుకాలేదు. ఎందువల్ల వీలుకాలేదో అందరూ, అన్ని పార్టీలవారు పరిశీలించాలి. ఉన్న చిక్కు ఏమిటంటే—ఇది ప్రభుత్వం ఇచ్చేది కాదు. ఇదేమీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువంటిది కాదు 10% ఆదాయం వస్తేనే, remunerative అయితేనే, ఈ స్కీము ఇస్తామని చెప్పడానికి ఉంది ఇంత ఆదాయం వస్తుందని ఏమైనా చెప్ప గలిగితే ఇంత minimum wages ఇవ్వాలని నిర్ణయం చేయడానికి వీలున్నది ఇక్కడ రైతులకు ఎంత ఆదాయం వస్తున్నదో ! రైతు కేంద్రం ఈ ఆర్థిక చక్రానికి, ఎంత ధర వస్తున్నదో చూచి అందులోనుంచి పంపకంచేయాలి. కార్మికునికి ఇంత ఇవ్వాలనేది ప్రపోర్షన్ fix up కావాలి. రైతు-వ్యవసాయకూలీ సంబంధాల పరిశీలన ఇంతవరకు రాలేదు. రైతు, కూలీ ఇద్దరిని ఒకటిగా మనం చూసుకోవాలి. ఒకే ధరనుండి ఇద్దరూ పొందు తున్నారు భాగం ఎంత భాగం ఎవరికి ఉండాలనేది మనం పరిశీలన చేయలేదు. వ్యవసాయ కార్మికునికి minimum wages fix-up చేసేటప్పుడు రైతు పండించిన పంటకు minimum price ను కూడా fix-up చేయడం అవసరం రైతుకు minimum price గ్యారంటీ ఇవ్వకుండా ఏ విధముగా వ్యవసాయ కూలీకి minimum wage ఇప్పించగలరు ? Minimum wages తో బాటు minimum price ను కూడా fix up చేస్తేనే ఈ చట్టాన్ని అమలు చేయడానికి వీలవుతుంది లేకపోతే, యల్లమందారెడ్డిగారు చెప్పినట్లు, ఊరికే notify చేయడం, ఎవరూ ఇవ్వకపోవడం—ఎవరూ ఇవ్వకపోతే అమలు పరచడము ఎట్లా ? నిజంగా వ్యవసాయ కూలీలకు minimum wage దొరకాలని ప్రభుత్వానికి ఉన్నట్లయితే, minimum price ను కూడా fix చేయాలి, అపుడే సాధ్యం అవుతుంది. వ్యవసాయ కూలీలకు minimum wage అనేది ఉండకూడదని కాదు దాని సిద్ధాంతమే విస్మరించినారు. షెడ్యూలులో క్రొత్తగా తెచ్చిన వాటికి minimum wage fix up చేయాలని కోరుతున్నాను మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు . అధ్యక్షా, ఈ చట్టము 1955 లో కాబోలు ప్యాసైనది. కేంద్రప్రభుత్వం అప్పటినుంచి రాష్ట్రప్రభుత్వాలను minimum

wages నిర్ణయించాలని వత్తిడి చేస్తూనేవచ్చింది. మన ప్రభుత్వం కూడా Minimum Wages Enquiry Committee అని, అనంతరామన్ నాయకత్వాన అనుకుంటాను, ఒకటి నియమించింది. వారు రిపోర్టు కూడా Submit చేసి చాలా కాలమైనది. ఇక్కడ objects and reasons లో—

"But due to certain administrative reasons, the work relating to initial fixation of minimum wages in all the employments specified in the Schedule could not be completed before the aforesaid date. It is also considered not possible to complete such specification in respect of employments added to Schedule within the period of one year referred to above" అని చెప్పారు

Administrative difficulty అంటే ఏమిటి? ఎంతకాలం time ఇస్తే administrative difficulty పరిష్కారమవుతుంది? ఒక సంవత్సరంలోనో రెండు సంవత్సరాల్లోనో చేయాలనుకోడం— చివరికి administrative difficulties వచ్చాయికాబట్టి వాయిదా కావాలి, మరొక సంవత్సరం పెంచాలని ప్రభుత్వం కోరడం జరుగుతోంది. ఇది సరియైనదికాదని చెప్పాలి. దాన్ని experiment చేయడానికి కొండప్రాంతాలను తీసుకున్నారు. పాత హైదరాబాదు రాష్ట్రంలో నిజామాబాదుజిల్లాలో అమలుచేయాలని అనుకున్నారనుకుంటాను ఎలా అమలు జరుగుతోందని ప్రశ్నలసందర్భంలో అడిగితే ఏమాత్రం స్పష్టమైన సమాధానం రాలేదు. ఏమైనప్పటికి ఆంధ్రలోకాని తెలంగాణాలోకాని వ్యవసాయకూలీలకు సంబంధించినంతవరకు Minimum Wages Act ఎట్లా అమలు జరుగుతున్నది స్పష్టంగా చెప్పలేదు. ఎప్పుడూ administrative reasons అంటున్నారు ప్రతి సందర్భంలోనూ ఇదే చెబుతున్నారు. ఇవి ఎప్పుడు, ఎట్లా పరిష్కారం అవుతాయి? ఈ కారణం క్రింద వాయిదా పడుతూండవలసిందేనా? ఉత్పత్తి అయే వస్తువులకు minimum price నిర్ణయించి వ్యవసాయ కార్మికులకు minimum wages నిర్ణయించాలనే రాజగోపాలనాయుడుగారి వాదనలో అర్థంఉంది. ఈ రెండింటిని సమన్వయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది దీనిని గురించి enquiry చేయడానికి ప్రభుత్వం ఆలోచించారా? వెనుక కమిటీ వేశారు; రిపోర్టు తయారుచేశారు. దానిని శాసనసభకు ఇవ్వలేదు అనుకుంటాను నాకు గుర్తులేదు. ఏమైనప్పటికి అనేక పర్యాయాలు ఉత్పత్తి అయే సరుకుల ధరలను గురించి చర్చరావడం జరుగుతోంది. కొండ ప్రాంతాలలోను వెనుక బడిన ప్రాంతాలలోను అమలుచేయడంవల్ల వచ్చిన ఫలితాలను బట్టి ఆలోచించాలనడం సరియైనదికాదని నా అభిప్రాయం. దీనిని వాయిదా వేయకుండా కనీసం జూన్ సెషన్‌లోనైనా బిల్లు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, మినిమమ్ వేజెస్ గురించి కొన్ని కమిటీస్ వేశారు. ఇంకా కొన్ని కమిటీస్‌కు డిక్లరేషన్ రావలసిన అవసరం ఉంది. బిల్లుకోసం నిరీక్షిస్తున్నామని యిదివరకు మంత్రిగారు చెప్పారు. ఈ ఆక్టు ద్వారా notify చేయడానికి అభ్యంతరం ఉండదు. ఇంకా కొన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయి. వాటికి మినిమమ్ వేజెస్ నిర్ణయించవలసిన అవసర ముంది ఏ. యస్. రమణమూర్తి, బాయిలర్ ఇన్‌స్పెక్టరు. ఆయనను వన్‌మేన్ కమిటీగా వేశారు. అది కూడా డిక్లరేషన్ రాలేదు. వ్యవసాయ కూలీల విషయం పెండింగులో ఉంది Enabling Act లేకపోవడంవల్ల అమలుజరగడం లేదు. కాగితం మీద ఉంటున్నాయి అమలుజరిగేటప్పుడు చిక్కువస్తోంది. లేబరు ఇన్‌స్పెక్టరు ఎక్కువ సహాయం చేయడం లేదు వ్యవసాయ కూలీలకు కనీస వేతనం నిర్ణయించి అమలుజరిపే సమయానికి హార్వెస్టు సీజను అయి పోతుంది ఆ రోజు అమలుజరపకపోతే ఆర్బిట్రేషనుకు పంపించినా ఒకటే, పంపించకపోయినా ఒకటే. వ్యవసాయ కూలీలు సీజనల్ కూలీలు అవుతారు గాని రెగ్యులర్ కూలీలు కారు వారికి కనీస వేతనం అమలుజరపడానికి expanded machinery కావలసివస్తుంది. జిల్లాలవారీగా, తాలూకాలవారీగా లేబరు ఇన్‌స్పెక్టర్లు కావలసిన సౌకర్యాలు అందుబాటులో ఉంచడానికి ఏమి చేశారు? అమలుజరిపేందుకు cognizance తీసుకుని విచారణచేసి, dispute వస్తే వెంటనే అమలుజరపడానికి machinery ఎక్కువచేశారా ? ఆ విషయాలు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ యన్. రామచంద్రారెడ్డి . అధ్యక్షా, కనీస వేతనాల చట్టం పొడిగించ డానికి మార్పు తీసుకురావడానికి తెచ్చిన బిల్లుమీద గౌరవ సభ్యులు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. దీనిని తీసుకురావడం మంచిదేనంటూకూడా కొన్ని అనుమానాలు వెలిబుచ్చారు. రాజగోపాలనాయుడుగారు, విశ్వేశ్వర రావుగారు, వారందరికీ దీనిలో అనుమానం ఉంది దీనిని అమలుజరిపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా, లేదా అని. అనుమానాలకు తావు లేదు. సదుద్దేశంతోనే పూర్తిగా అమలుచేయాలి. మొత్తం రాష్ట్రంలో అగ్రికల్చరల్ మినిమమ్ వేజేస్ చట్టం ఆ తీరుగా ఏర్పాటుచేయడం జరిగింది. లేకుంటే ఇంప్లిమెంటేషన్‌లో చిక్కులున్నాయి చట్టం తీసుకురావడానికి అవకాశం లేదని చెప్పడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంది. సదుద్దేశ్యంతో కమిటీని ఏర్పాటుచేసి మొత్తం రాష్ట్రం అంతా పర్యటనచేసి ఉన్న పరిస్థితులను తెలిసి కొని ఆయా సంస్థలు కనీస వేతనాలను అమలులో పెడితే దానిని మోసే శక్తి ఉందా లేదా ఇండస్ట్రీకి దెబ్బతగులుతుందేమోనని దీర్ఘంగా ఆలోచించడానికి కమిటీలు ఏర్పాటుచేయబడినవి. కమిటీలు క్షుణ్ణంగా పరిశీలనచేయడానికి

రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి విషయాలు తెలుసుకుని కేవలం వ్యవసాయానికేకాక మిగతా సంస్థలకు సంబంధించి తమ రిపోర్టులు యిస్తారు. టెక్స్‌టయిల్స్‌లో statutory force లేనప్పటికీ మినిమమ్ వేజెస్ బోర్డును ఏర్పాటుచేసి వాటిని కూడా అమలులో పెట్టించడానికి ప్రయత్నంచేయబడుతోంది ఇదికాక మినిమమ్ వేజెస్ నిర్ణయించక పూర్వం కనీస ధరలు ఏర్పాటుచేస్తారా అని రాజగోపాల నాయుడుగారు శలవిచ్చారు. అది వాస్తవమే వాస్తవం తెలుసుకోడానికే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది వారు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనచేసి ఆయా పరిశ్రమలలో కనీస వేతనం ఇవ్వగలుగుతారా లేదా అని చెప్పగలుగుతారు. పది సంవత్సరాలనుండి fluctuations ఏ తీరుగా ఉన్నాయి? Cost of production ఎంత? ఖర్చులు పోను నికరాదాయం ఎంత అవన్నీ ఆలోచనచేసి పరిస్థితులను విచారించి రిపోర్టు సమర్పిస్తారు ప్రక్కరాష్ట్రంమీద ఇక్కడ కనీస వేతన నిర్ణయప్రభావం ఏ తీరుగా పడుతుంది? మిగతా పరిశ్రమలమీద ఏ తీరుగా పడుతుంది? ఇవన్నీ ఆలోచన చేసిన తరువాత రిపోర్టులు సమర్పించ గలుగుతారు అటువంటి కమిటీలలో అందరి ప్రతినిధులు ఉంటారు యజమానుల ప్రతినిధులు, పనివారి ప్రతినిధులు, ప్రభుత్వ నిపుణులు వీరితోకూడిన త్రైపాక్షిక కమిటీలు దీర్ఘంగా ఆలోచన చేసి సమర్పించిన రిపోర్టుమీద మరల ప్రభుత్వం ఆలోచన చేస్తుంది పది సంవత్సరాలలో ధరల మార్పులు, cost of production, నికరాదాయం దృష్టిలో ఉంచుకుని ఆ విధంగా చేయడం జరుగుతుంది. ఉదాహరణకు ధాన్యానికి సంబంధించి ధరలు ప్రభుత్వము ఏర్పాటు చేసినది. Cost of cultivation దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తిదారులు దెబ్బతినకుండా వారి శ్రేయస్సునుకూడ దృష్టిలో ఉంచుకొని ధరల స్థిరీకరణకు ప్రయత్నించడము జరిగింది మినిమమ్ వేజెస్ కమిటీ ఆలోచించేటప్పుడు కనీస ధర గురించి కూడ ఆలోచిస్తారు అందుకోసం అనుమానం పెట్టుకోవలసిన అవసరం లేదు. తప్పకుండా extension ఒక సంవత్సరము ఇస్తే ఆ సమయంలోగా షెడ్యూలులో చేర్చబడినవాటిని త్వరితగతిని అమలులోకి తీసుకురావడానికి అవకాశముంది. తొందరగా రిపోర్టులు మూడు, నాలుగు నెలల్లో కాలపరిమితి నిర్ణయించి తెప్పించాలని విశ్వేశ్వరరావుగారన్నారు అడ్మినిస్ట్రేటివ్ డిఫికల్టీస్ ఉన్నాయి. కమిటీవారు హైదరాబాదు పట్టణంలో కూర్చుని రిపోర్టు యిస్తే బాగుండదు, రాష్ట్రవ్యాప్తంగా తిరగాలని సంకల్పించవచ్చు. ఒక్కొక్కప్పుడు ప్రక్క రాష్ట్రంలోని పరిస్థితులు చూడవలసివస్తుంది. ఉదాహరణకు బీడీపరిశ్రమలో కనీస వేతనాలు ఏర్పాటు చేయాలనుకుంటే మదరాసు రాష్ట్రములోనుంచి రిపోర్టు కావలసివస్తుంది. మైకా పరిశ్రమ గురించికూడ అదేవిధంగా తెలుసుకోవలసి ఉంది. అన్ని రాష్ట్రాలలో ఒక విధమైన uniformity ఉండాలని ఇతర

రాష్ట్రాలలో పరిశ్రమలు దెబ్బ తినకుండా ఉండాలని యివన్నీ ఆలోచనచేసి వ్యవహారం జరపవలసి ఉంటుంది కాలయాపన చేసినా సక్రమంగా నెరవేరే టట్లు సక్రమంగా అన్ని పక్షాలకు లాభదాయకంగా ఉండి ప్రొడ్యూసరుకిగాని, ఎంప్లాయీకి గాని నష్టం లేకుండా ఎవరి కష్టానికి తగిన ఫలితం వారికి గిట్టేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంటుంది

ఏదో కాలయాపన చేసి దీనిని కాకుండా చేయాలనే ఉద్దేశము ప్రభుత్వానికి లేదు. సదుద్దేశముతో ఈ కమిటీలను ఏర్పాటు చేసి ఆ తీరుగా చేయాలనే కార్యక్రమం జరుగుతోంది కాలవ్యవధిని పొడిగించినట్లైతే ఆ షెడ్యూల్ లో వున్నవాటికి అన్నింటికి minimum wages ఏర్పాటు చేయడం జరుగుతుంది. మిగతావాటి విషయము ఆలోచన చేయడానికి అవకాశము వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి శంకరయ్య : Declare చేసిన గ్రామాలలో అమలు జరిగినదాని మీద రిపోర్టు వచ్చినదా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి . శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఇంకొక విషయం సెలవిచ్చారు Industrial labour అయితే వారి grievances చెప్పుకొంటున్నారు, Agriculture labour అయితే చెప్పుకోడానికి అవకాశము లేదు అని అన్నారు. Agriculture labour కి ఇదివరకు సంఘాలు లేవు సంఘాలు క్రింద register చేసుకోడానికి వారికి అవకాశము వుంది. గౌరవసభ్యులు ఆ తీరుగా సంఘాలను register చేయించి వారిలో ఒక విధమైన చైతన్యం కలుగచేసి వారి హక్కులు ఏమిటి, వారి బాధ్యతలు ఏమిటి అని వారికి నేర్పవలసిన బాధ్యత మనయందు వుంది కొన్ని సంఘాలు ఏర్పాటు చేయించి consciousness create చేసి వారి హక్కులు బాధ్యతలు నేర్పితే వారు agitate చేస్తారు అప్పుడు disputes వస్తాయి దానికి తగిన సిబ్బంది ప్రభుత్వము ఏర్పాటు చేస్తుంది. ఆ తీరుగా వారికి రక్షణ కలుగుతుంది అని మనవి చేస్తున్నాను

The Deputy Speaker: The question is :

"That the Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960, be read a first time."

The motion was adopted.

**Sri N. Ramchandra Reddy* : I move :

"That the Minmum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a second time."

The Deputy Speaker : Motion moved. (Pause)

The Deputy Speaker · The question is:

"That the Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960 be read a second time."

The motion was adopted.

Clause 2

The Deputy Speaker : Three amendments given notice of by Sri Vavilala Gopalakrishnayya and Sri. P. Rajagopala Naidu.

Sri Vavilala Gopalakrishnayaa . I am not moving my amendments.

**Sri P. Rajagopal Naidu :* I move:

"In clause 2 (a) for the number '1959' substitute the number '1954'."

The Deputy Speaker : Amendment moved.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా! వ్యవసాయ కూలీలకు మినిమమ్ వేజెస్ fix up చేసే విషయములో మరొక point తీసుకొని రావలసివున్నది. ఇప్పుడు ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొంటామని మంత్రిగారు చెప్పారు.

డిప్యూటీ స్పీకర్ : రాజగోపాలనాయుడుగారు, వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఇచ్చిన అమెండుమెంట్సు వున్నవి. Move చేసి మాట్లాడండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేను move చేయడంలేదు.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు · నేను move చేస్తున్నాను, అధ్యక్షా, ఇందులో ఒక చిక్కువుంది ఇప్పుడు జాగరీ ప్రైసెస్ పడిపోయినవి. మినిమమ్ వేజెస్ ఏవిధంగా పెట్టారో, ఏ ప్రాతిపదికమీద చేశారో సభముందు చర్చకురాలేదు కాబట్టి అయోమయముగావుంది మా పరిస్థితి. ఇంతవరకు ప్రభుత్వమువారు పరిశీలన చేస్తున్నారు. చేస్తున్నారు అని అంటున్నారు కాని మాముందు ఆ recommendations పెట్టకపోవడంవల్ల దేనిమీద చర్చ చేయాలనేది తెలియకుండావుంది. ఒక situation తీసుకొందాము. ఇప్పుడు మినిమమ్ వేజెస్ implement చేయాలి. జాగరీ ప్రైసెస్ పడిపోయినవి. సాధారణముగా చెరుకు తోటలలో పనిచేసేవానికి దినానికి 2 రూపాయలు మినిమమ్ వేజెస్ ఇవ్వాలని ఉంది అనుకొందాము ఏ విధముగా implement చేస్తారు. Prices కు wages కు link up చేస్తేతప్ప లేకపోతే ఏవిధముగా implement చేయగలుగుతారు? Prices తగ్గిపోయాయి. కనుక వ్యవసాయ కూలికూడ తగ్గిపోతుంది అలా తగ్గినట్లయితే వ్యవసాయ కూలీకి ఎట్లా గిట్టుబాటు

అవుతుంది. సంవత్సరానికి వ్యవసాయకూలీ జీవనప్రమాణానికి ఎంత కావలసి ఉంటుంది దీనిలో economics చాలా తమాషాగా వున్నవి. 6 నెలలకాలం మాత్రమే కూలి దొరుకుతోంది. 6 నెలల కాలంమాత్రమే కూలిదొరుకుతున్నప్పుడు రైతు దినానికి రు 2 లే ఇచ్చినాడు అనుకొందాము. 180 రోజులకు రు. 360 లు అవుతుంది అది చాలదు రు. 500 లు కావాలి అనుకోండి మిగిలినదికూడ వారు బ్రతకడానికి రైతులే ఇచ్చుకోవా లనుకొన్నట్లయితే రైతులు ఎలా ఇచ్చుకో గలరు ? ఈ దినము 'ఏ' అనే అతనిదగ్గర కూలిచేస్తాడు. రేపు 'బి' అనే అతని దగ్గర కూలి చేస్తాడు 6 నెలల కాలము ఎప్పుడయితే పని దొరకదో అప్పుడు వీరికి డబ్బు ఎవరు ఇవ్వాలనేది ప్రశ్న వుంది దినానికి రు. 2 లు అయితే చాలు తుంది అనుకొందాము. రైతులు ఇవ్వాలనడం సమంజసమా? దీనిని ప్రభుత్వము వారు ఎలా పరిష్కారము చేస్తారు ? వారికి employment create చేయ వలసిన బాధ్యత మొత్తము ప్రజలదేనా లేక సమాజానిదా అనేది ఇప్పుడు తేల్చవలసిన అవసరము వుంది. కూలీలకు వారి హక్కులు, బాధ్యతలు, పోరాటము నేర్పాలని మంత్రిగారు అంటున్నారు నేను తయారే పోరాటానికి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Consciousness create చేయాలని చెప్పాను కాని తగాదాలు పెట్టమని కాదు.

శ్రీ బి శంకరయ్య : పోరాటానికి సిద్ధము కూలీలతోనా లేక రైతుల తోనా ?

శ్రీ పి రాజగోపాలనాయుడు ప్రభుత్వముతో...కమ్యూనిస్టుల మాదిరి రైతులకు, కూలీలకు జగడం పెట్టేదానికి నేను సిద్ధముగా లేను. రైతులకు కూలీలకు జగడంపెట్టి ఏవిధముగా కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు వోట్లు సంపాదించాలనే ప్రయత్నము చేయవచ్చును రైతులకు, కూలీలకు సామరస్యం ఎలా చేయడమా అని స్వతంత్రపార్టీ చూస్తున్న విషయము వారిలో consciousness create చేయడానికి ప్రతివారు పనిచేయాలి. కాదని అనను కాని వారి జీవనప్రమాణానికి కావలసిన డబ్బు ఎవరు ఇచ్చుకోవాలి అనేది సమస్య. నాకు 2 ఎకరాలు వుంది. నేను కూలీచేత పని చేయించుకొంటున్నాను. నేను కూలీని రక్షిస్తున్నానని కాదు కూలీ శ్రమకు తగిన ఫలితము ఇస్తున్నాను. అలా ఇచ్చేటట్లుగా రైతును చూడండి, అలా రైతుకు కూడ ఆదాయము వచ్చేటట్లు చూడండి, కూలీల దారిద్ర్యానికి రైతులే కారణం అని చెప్పే సిద్ధాంతమా ? లేక రైతులకు కూలీలకు పోరాటము పెట్టి ఓట్లు సంపాదించుకొందామనే అభిప్రాయమా ? ఈ విషయాలన్నీ మంత్రిగారు శలవు ఇవ్వాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వ్యవసాయ కూలీలకు మినిమమ్ వేజెస్ ఇవ్వడం అంటే వారందరిని రైతాంగము పోషిస్తుందని కాదు. వారు ఎప్పుడూ

పోషించరు వారిచేత పనిచేయించుకొంటారు. చాకిరీ చేసినదానికి వారు బ్రతకడానికి ఎంత అవసరం వుంటుందో అంత ఇవ్వాలి అని కూలీలకు రైతులను ఇవ్వమంటారా ఏమిటి అని రాజగోపాలనాయుడుగారు అంటున్నారు. చాకిరీ చేసినవారికి కూలి ఇవ్వాలి. నాబోటి వారికి ఏమీ ఇవ్వక్కరలేదు. ధాన్యము అంతా మా ఇంటిలో పొయ్యి. దుమ్ము మాత్రం మీ ఇంటికి తీసుకుపో అంటే ఎట్లా సబబుగా వుంటుంది తెలుగులో ఒక సామెత వుంది. నేను ఊక తెస్తాను నువ్వు నూక తీసుకొనిరా. రెండూ కలిపి వూదుదాము, తరువాత చెరిసగం పంచుకొందాము అనే పద్ధతిగా వున్నది స్వతంత్రపార్టీ పాలసీ

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, Personal explanation వారు distort చేస్తున్నారు. ఏ దినము అయితే పనిచేస్తాడో ఆ దినం మినిమమ్ వేజ్ ఇవ్వడానికి సంసిద్ధమే. పని లేకుండా వున్న కాలానికి employment ప్రభుత్వము create చేస్తే తప్ప లేకుంటే దారిద్ర్యము తీరదని నేను చెప్పినది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు చెప్పినది అట్లాకాదు. రైతులకు కూలీలకు తగాదా పెడతారేమిటి అన్నారు. కూలీలు పనిచేసి నంతవరకు కూలీ ఇస్తారు లేనిరోజున ఏమిచేయాలనేది మనందరము కలిసి ఆలోచిద్దాము ప్రభుత్వము వారికి ఏ విధముగా సహాయం చేయాలి పెద్ద ధనికులుగా వున్న వారి మీద పన్నులువేసి కూలీల సంక్షేమము కొరకు ఆ డబ్బును ఉపయోగించడానికి రాజగోపాలనాయుడుగారు అంగీకరించినట్లయితే ప్రభుత్వము తప్పకుండా ఒప్పుకొని తీరవలసి వస్తుంది. గవర్నమెంటు ఒప్పుకోకపోతే బయటపడుతుంది

శ్రీ పి. రాజగోపాలనాయుడు . రైతాంగము మీదనే కాకుండా అందరి మీద వేయాలి వున్నవారందరిమీద పన్ను వేయాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . వున్నవారందరిమీద పన్ను వేయడానికి రాజగోపాలనాయుడుగారికి అభ్యంతరం లేకపోతే ప్రభుత్వముమీద వత్తిడి తీసుకొని వద్దాము

బాగా పని వుండేది కోతలకాలంలోనే. ఆ సమయంలో సహాయం చేయటానికి ఆఫీసర్లు లేకపోతే వారు రిపోర్టుచేసి వీరు వచ్చేటప్పటికి delay అవుతుంది. అ పరిస్థితిని meet అయ్యే విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి వారు చైతన్యవంతులు కావాలని కోరే సహజ హక్కు వారికి వున్నప్పటికీ ఆ హక్కులను నిర్వహించటానికి కావలసిన ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరి వారికి వుండాలి. ఆ సంగతిని గట్టిగా ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ జి. యల్లమందారెడ్డి : రాజగోపాల నాయుడుగారు ఒక విషయం చెప్పారు. వ్యవసాయకార్మికులకు రైతులకు ఒక విధంగా పోటీవుండే పద్ధతిగా

మాట్లాడారు. రైతుకు కూలీకి పోటీ వుండవలసిన అవసరం లేదు ఆ రకంగా వారికి భేదాభిప్రాయాలు వుండనక్కర లేదని నా అభిప్రాయం వేలకొలది ఎకరాలు వున్నవారు భూమిమీద పనిచేయకుండా కేవలం కూలీలమీద ఆధార పడేవారు ఆ కూలీల చాకిరికి తగినంత వేతనం ఇవ్వాలనేదే చట్టంయొక్క ఉద్దేశం తప్ప ప్రతిరైతు కార్మికుని బాగా చూడాలనే విషయం దానిలో లేదు వ్యవసాయకార్మికుడు పని చేసినప్పుడు అతనికి న్యాయమైన వేతనం రావాలి. కూలి మానెడు అని ఇస్తే ఇంటికి వచ్చిచూస్తే తలతీసి మానెడు వుంటాయి గ్రామాలలో సంవత్సరాల తరబడి పెద్దపెద్ద భూస్వాములవద్ద పనిచేస్తున్న వ్యవ సాయ కార్మికులకు చట్టరీత్యా వేతనం లభించేట్లు చేయాలి ఈ విష యంలో రైతులకు, వ్యవసాయ కార్మికులకు పోటీ లేదు. సరికదా వారిద్దరూ ఐక్యంగా సహకారభావంతో వుండటానికి అవకాశం వుంటుంది. ఆ దృష్టితో చూచినప్పుడు ఇది న్యాయంగా వుంటుంది. రాజగోపాలనాయుడుగారు ధరలు పడిపోయినపుడు రైతు ఎక్కడ్నుంచి తెస్తాడు అనే point తీసుకు వచ్చారు. పురమే లేనప్పుడు అంతఃపురం ఎక్కడ వుంటుంది ? ధరలు పడిపోయినపుడు, వారికే సరైన డబ్బు దొరకనప్పుడు న్యాయమైన పద్ధతిలోనే వ్యవసాయ కార్మికులకు వేతనం వచ్చేవిధంగా ప్రభుత్వం రక్షణ ఇవ్వాల్సి వుంది ఇప్పుడు మనం ఇచ్చేది ప్రతిగ్రామంలో సక్రమంగా అందేటట్లు చూడాలి. దానిని భూస్వాములు వ్యతిరేకించవచ్చు కాని వ్యవసాయకార్మికుల కోర్కెలను హక్కులను రక్షించవలసిన బాధ్యత మనందరిమీద వుంది కనుక ఇది సమంజస మని మనవి చేస్తున్నాను

శ్రీ బి. శంకరయ్య ఇప్పుడు వ్యవసాయ కార్మికులకు ఇవ్వవలసిన ప్రభుత్వం నిర్ణయించిన రేటు మార్కెటు రేటుకు అనుగుణంగా లేదు. చాలా తేడా వుంది. వరికోత రేటు 1-4-0 ఇవ్వాలని వుంది కొన్నిచోట్ల వ్యవసాయం అభివృద్ధి అయినచోట్ల 2-0-0 వరకూ ఇస్తున్నారు అందువల్ల ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించిన కూలి ఇప్పటి ధరలకు అనుగుణ్యంగా లేదు చాలా తక్కువగావుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ప్రభుత్వం నిర్ణయించలేదండి.

శ్రీ బి. శంకరయ్య : సిఫార్సు చేశారు. నాగలి తెస్తే ఇంత, దున్నితే ఇంత, వరికోస్తే ఇంత అని కొన్నిరేట్లు నిర్ణయించారు ఇక రాజగోపాల నాయుడుగారు యింకో విధంగా చెప్పారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు · నేను చెప్పిన వాటిని తలక్రిందులుచేసి చెబితే ఎలా ? బెల్లంధరలు పడిపోయాయని example గా చెప్పాను ప్రతి దానిని వూహించుకొని చెబితే నేను ఏమి చెప్పగలను ?

శ్రీ యమ్. సత్యనారాయణరాజు . రాజగోపాలనాయుడు బెల్లంధర పడి పోయింది, ధర ఎట్లా ఇవ్వటం అని అడిగారు. ఈ సంవత్సరం చెఱకుమీద పని చేస్తే దానికి ధర వచ్చేసంవత్సరం వస్తుంది. ఈ సంవత్సరం రాదు.

శ్రీ బి. శంకరయ్య : వారు బెల్లం విషయం చెప్పారు. ఇప్పుడు ఎంత వుంది? ఎంత చేయాలి? అనేవి ఏమైనా చెప్పారా? వ్యవసాయం అభివృద్ధి అయినచోట ఈ చట్టాన్ని ipmlement చేయటంలేదు అనేకచోట్ల సరైనకూలి ఇవ్వటంలేదు. ఆంధ్రదేశంలో ఎక్కువగా ధాన్యమే కూలిఇస్తూ వుంటారు అటువంటప్పుడు ధరలసమస్య లేదు ఎక్కువ గ్రామాలలో ధాన్యమే కూలిగా ఇస్తున్నారు అందువల్ల వ్యవసాయం అభివృద్ధి అయినచోట దీనిని implement చేసి ఉద్యోగులనువేసి సరిగా అమలుజరుగుతున్నదో లేదో పరిశీలన చేయించాలి ప్రభుత్వం ముందు ప్రకటించటం తరువాత దానిని ఆచరణలో పెట్టకపోవటం వల్ల అసలువిషయం మంచిదే కాని implement చేయటానికి వీలులేదని స్వతంత్రపార్టీ చెప్పేమాటలను మాటలలో వ్యతిరేకిస్తూ ఆచరణలో బలపర్చి నట్లుగా వుంటున్నది అది పోగొట్టుకొన్నప్పుడే వెట్టిచాకిరి లేకుండా చేసేవారికి సక్రమమైన కూలి దొరకటానికి వీలుంటుదని మనవిచేస్తున్నాను

శ్రీ రాజా వి వి. కృష్ణంరాజ బహద్దర్ : ప్రస్తుతం ఇది కనీసవేతనాలను ఏర్పాటుచేయటంకాని, రైతులను బాధపెట్టే విషయం ఏమీలేదు. ఇది దానికి సంబంధించినదికాదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన "ఊకలు-నూకలు" ఏమీలేవు. ప్రస్తుతం ప్రభుత్వంవారు తెస్తున్న చట్టంలో ఏ స్థాయిలో ఎట్లాపెట్టారో ఆలోచిస్తున్నారు. దానికి కొంత time ఇస్తే మొత్తం రాష్ట్రానికి పెట్టటానికి ఏర్పాటుచేయటం, వ్యవసాయకూలీలకు ఆర్థికస్తోమత చేకూర్చాలనే ప్రభుత్వఉద్దేశం. దానికేదో విపత్కర పరిస్థితి తీసుకువచ్చి మాట్లాడటం మంచిది కాదు. ఆ విషయాలను ఇప్పుడు చర్చించవలసిన అవసరంలేదు. ఇక ఇంతటితో ఈ చర్చ ముగించి, మంత్రిగారు తెచ్చిన బిల్లును ఆమోదించవలసిందిగా కోరు తున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు : అధ్యక్షా, ఒక్క విషయం గుర్తించాల్సి ఉంటుంది. Minimum wages fix చేయడం అవసరమే అది fix చేయమని Communists చెప్పవచ్చు, ఇతరులు చెప్పవచ్చు. Minimum wages fix చేస్తే అది ఆచరణలోకి వచ్చేటప్పటికి అందులో చాల చిక్కులు వస్తాయి ఇది సక్రమంగా అమలు జరగాలంటే దానికి ఒక సక్రమమైన మార్గం కని పెట్టాలి. ధాన్యాలకు వెలకూడ, ఈ పంటయొక్క వెల ఇంతకంటె ఎక్కువ ఖరీదుకు అమ్మటానికి వీలులేదు, దీనికి ప్రభుత్వము గ్యారంటీ ఇస్తున్నది అనే

మాదిరిగా పెట్టితే, అది సక్రమంగా అమలు జరగటానికి వీలు అవుతుంది. Minimum price fix చేయమని ఢిల్లీ ప్రభుత్వమువారు కూడ చెబుతున్నారు. ఈ సిద్ధాంతానికి అన్ని State Governments కూడ ఒప్పుకోవలసి ఉన్నది. ఈ పంటకు ఖరీదు ఇంత, ఫలానా పంటకు ఖరీదు ఇంతకంటే ఎక్కువ ఉండ కూడదు అని అన్ని State Governments ఒప్పుకుంటే, మనము కూడ ఒప్పుకుని అమలు పెట్టవచ్చు కాబట్టి minimum price fix చేయదలిస్తే ప్రభుత్వము ఈ పంటకు ఇంత ఖరీదు, అని త్వరలో ఒక నిర్ణయము తీసుకో వాలి అది జరిగినప్పుడు అది అమలు జరగటానికి అవకాశ ముంటుంది ప్రభుత్వము ఈ విషయమును గురించి ఆలోచించాలని సలహా ఇస్తున్నాను.

*శ్రీ దొడ్డా నరసయ్య అధ్యక్షా, శ్రీ కృష్ణంరాజుగారు ఇదేమీ అయ్యేది కాదు, పొయ్యేదికాదు, దీనివల్ల ఆదుర్దాపడవలసిన అవసరము లేదు అని చెప్పి నప్పుడు, లక్ష్మణదాసుగారికి ఎందువల్ల సందేహము కలిగింది ?

*శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి. అధ్యక్షా, ఇది Agricultural Minimum Wages Bill ఇదివరకు ఇది ఏకగ్రీవముగ పాసు అయినది ఈ బిల్లుకు time extension కావలెనని కోరుతున్నాము. Minimum wages అనేది ఒక్క agriculture విషయములోనే కాదు. మిగిలిన వాటికి అన్నింటికీ కూడ wages ఏర్పాటుచేయటానికి time extension కావాలని సభవారియొక్క ఆమోదముకొరకు బిల్లు తెచ్చాము. అందు కోసమే దీనిని త్వరలో ఏర్పాటుచేయాలని ప్రభుత్వముయొక్క అభిప్రాయము. దీనికోసమే కమిటీని వేశాము కొందరు oppose చేస్తున్నారు కమిటీవారి రిపోర్టు కూడ వస్తుంది. అది వచ్చిన తరువాత ఇవి ఏర్పాటు చేయాలని ప్రభుత్వము యొక్క సంకల్పము అని మనవిచేస్తున్నాను. అట్లా కాకుండా opposition party వారి యొక్క ఉద్దేశ్యము మరొక విధముగా ఉన్నది మరొక విధముగ దీనిని గురించి ప్రకటించుకోటానికి, రైతులలో ఎన్నికలకోసం ప్రచారముచేయటానికి, వీలుగా మాట్లాడుకోటానికి, కూలీలను సంతృప్తిపరచ టానికి మాట్లాడుతున్నారు. ఉభయులమధ్య సామరస్యము కుదురటానికి కనీస వేతనాలు అందరికీఇవ్వాలని, రైతుకు గిట్టుబాటుధర ఉండాలనే ఆలోచనతోటే ప్రభుత్వము ఈ బిల్లు తేవడమైనది. అంతేకాని రైతుకు మోయలేనిబరువు తెచ్చి పెట్టడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నదని శ్రీ రాజగోపాలనాయుడుగారు అంటున్నారు మోయలేని బరువు రైతుమీద తెచ్చిపెట్టాలంటే కనీస వేతనాల సమస్య ప్రభుత్వము ఎందుకు తెస్తుందో, వారికి ఎంత అయితే లాభము వస్తుందో అది అంతా పంచితే బాగా ఉంటుంది కాని కనీస వేతనాలు అనే పేరుతో ఈ

విధముగ చేయవలసిన అవసరము లేదు. ఇది ఏ విధముగ చేస్తారు? 360 రోజులు వారికి ఇచ్చేది సరిపోతుందా? అనే మాదిరిగా మాట్లాడారు. దీనికి కొంతవరకు వావిలాల గోపాలకృష్ణయ్యగారే సమాధానము చెప్పారు ఈ విషయాన్ని గురించి వారిలో వారే చర్చించు కుంటున్నారు. ఎందుకంటే, ఈ నిర్ణయాలు చేసేటప్పుడు బహుశ ఆ కమిటీవారు పర్యటించి రిపోర్టు సమర్పించారు. వేరే విభాగములు చేశారు. సంవత్సరానికి ఎంత ఇవ్వవలసి వస్తుంది. లేక seasonal labour కు ఎంత ఇవ్వవలసి వస్తుంది, వారి కష్టమునకు తగినట్లుగా ఎంత ఇవ్వ వలసివస్తుంది, అనేవి ఆలోచించి వారు రిపోర్టులో వ్రాశారు కోతకు ఇంత అని, కొట్టుడికి ఇంత అని, నూర్పిడికి ఇంత అని, చెప్పారు దానివల్ల కొంత న్యాయము జరుగుతుంది. సంవత్సరములో ఏ మూడు నాలుగు నెలలో వారికి పనులు ఉంటాయి. మిగిలిన టైములో వారికి విరామము ఉండే నెలలు గనుక అప్పుడుకూడ రైతులే కూలి ఇవ్వాలి అని చెప్పే విధముగ వత్తిడి తీసుకుని వస్తారేమోనని అనుమానం వెలిబుచ్చారు కాని అలాంటి అనుమానం పెట్టుకోనవసరము లేదు. Seasonal labour అనగా సంవత్సరములో పనులు ఉండేకాలము బహుశా ఏ మూడు నాలుగు నెలలలో ఉంటుంది. Seasonal labour కు ఎంత ఇస్తే సరిపోతుంది, పర్మనెంటుగా సంవత్సరము పొడుగునా ఏర్పాటు చేసుకొనే టట్లయితే ఎంత ఇవ్వాలి అనేది కమిటీవారు ఆ రిపోర్టు ద్వారాసిఫార్సులు చేశారు దీనిపైననే ప్రభుత్వము ఆలోచించి నిర్ణయిస్తుంది. అదేవిధముగ కూలివారికికూడా. వారు చేసే పనికితగిన ఫలితము ఉంటున్నదా, లేదా అనేది ఆలోచించి ఏర్పాటుచేయడము జరుగుతున్నది అంటే ఒకరోజున పనిచేస్తే, సంవత్సరములో తక్కిన 364 రోజులలోను పనిలేకుండా ఉంటే, 365 రోజులుకూడ కలిపి ఒకేరోజున ఇవ్వమని ఆ విధముగ లెక్కలు వేసి చెప్పినట్లయితే, అది సాధ్యము కానటువంటి పని వారికి పనిలేని రోజులలో వేరే పనులు చేసుకోవాలి గోడలు పెట్టడమో, లేకపోతే పొలములు బాగు చేసుకోవడం వంటి చిన్న చిన్న పరిశ్రమలు అనగా కుటీర పరిశ్రమలు యేమయినా చేసుకోవచ్చు. అలాంటిపనులు ఇంట్లో ఉండే చేసుకోవచ్చు కుటీర పరిశ్రమలు అంటే, బట్టలు నేయడము, రాట్నాలు వడకడము ఇలాంటి వేవైనా ఉంటూంటాయి. అవి చేసుకోవచ్చు. అలాంటివి చేస్తే, ప్రభుత్వము subsidy ఇచ్చే అవకాశము ఉంటుంది. అలాంటివి చేయదలచుకుంటే ఎన్నో పనులు ఉన్నవి. అంతేకాని, ఇది ఒక hard hand fast rule గా తీసుకుని వచ్చి ఏదో ఒకటి నెత్తిపైనవేసి రుద్దాలనే అభిప్రాయము ప్రభుత్వానికిలేదు. గౌ. సభ్యులు ఈ విషయములో ఏలాంటి అనుమానము పెట్టుకోనవసరము లేదు అని రాజగోపాలనాయుడుగారికి, శ్రీ విశ్వేశ్వర రావుగారికి కూడ చెబు

తున్నాను. ఈ విషయములో ప్రభుత్వము న్యాయము కలుగజేయాలనే ఉద్దేశిస్తున్నది. ఉదాహరణకు Jaggery ను గురించి రాజగోపాలనాయుడుగారు చెప్పారు. Jaggery వెల తగ్గిందని అన్నారు. ఈ విషయము ప్రభుత్వానికి తెలుసునా అని అన్నారు దీనిని గురించి ఇదివరకే మనవిచేశాను. దానిని ఏవిధముగ ఏర్పాట్లు చేస్తే రైతులకు relief కలుగుతుంది అనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది దానికి ఏదైనా శాసనము తీసుకుని రమ్మంటే, రేపే బిల్లును తీసుకొని రావచ్చు. శాసనం అవుతుంది కాని కాలమునుబట్టి పరిస్థితులుకూడ మారుతూ వుంటాయి. పరిస్థితులు మారుతూవున్న కొద్దీ, Jaggery కి ఖరీదు పెరగవచ్చు. ఈరోజున Jaggery కి ఖరీదు తగ్గితే, రేపు పెరగవచ్చు. ఒకసారి బాగా పెరిగినప్పుడు అది తగ్గుముఖం పట్టినప్పుడు అదుగో తగ్గిపోయిందని అనుకొంటారు ఎల్లప్పుడు ఒకే విధముగా ఉండాలంటే ఉండవు Jaggery పంట remunerative గా ఉన్నదా, లేదా అని ఆలోచించి దానిపైన Purchase Tax కూడ లేకుండా చేయాలని ఆలోచన జరుగుతున్నది. ఈ విషయమును గురించి నేను యిదివరకే మనవిచేశాను. ఈ కనీస వేతనాలు ఏర్పాటు చేసేటప్పుడు, అన్ని పార్టీల ప్రతినిధులు కమిటీలో ఉన్నారు. వారు అందరు అన్ని విషయములు పరిశీలించి రిపోర్టు సమర్పించారు ఈ విషయములో ఏలాంటి అన్యాయము జరగదు. న్యాయమే జరుగుతుంది అని మనవి చేస్తూన్నాను ఇది ఒక time extension కు ఉద్దేశించిన Bill గనుక, time extend చేయడము కోసమే ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము గనుక, గౌరవసభ్యులందరు దీనిని ఏకగ్రీవముగ ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

డిప్యూటీ స్పీకర్ : రాజగోపాలనాయుడుగారు వారు ప్రతిపాదించిన amendment ను withdraw చేసుకుంటారా ? ఏమి చెబుతారు ?

Sri P. Rajagopal Naidu: I beg leave of the House to withdraw my amendment.

(The amendment was, by leave of the House, withdrawn.)

The Deputy Speaker: The question is :

"That Clause 2 do stand part of the Bill.

The motion was adopted.

Clause 2 was added to the Bill."

Clause. 1

The Deputy Speaker . The question is:

"That Clause 1 do stand part of the Bill."

The motion was adopted

Clause 1 was added to the Bill.

Preamble

The Deputy Speaker: The question is:

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri N. Ramachandra Reddy: I move:

"That the Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960, be read a third time and passed."

The Deputy Speaker: Motion moved .

(Pause)

The Deputy Speaker: The question is:

"That the Minimum Wages (Andhra Pradesh Amendment) Bill, 1960, be read a third time and passed."

The motion was adopted.

The Deputy Speaker: The remaining bills will be taken up tomorrow at 4 p. m.

(*The House then adjourned till Half Past Eight of the Clock on Fridays, the 24th March 1961*).

★

APPENDIX I

ELECTRICITY—Demands. No. XXVIII and XLV.

MR SPEAKER SIR,

I move that the Government be granted a sum not exceeding Rs. 7,05,83 800 under Demand XXVIII—Electricity and Rs. 9,56,48,300 under Demand XLV—Capital Outlay on Electricity Schemes for the year 1961-62.

Andhra Pradesh is well served with abundant water supply and is endowed with considerable mineral resources. Its Hydro-Power Potential is estimated as over three million KWS but only about 5.5 per cent of the Hydro power has so far been developed.

2. The state is rich in coal reserves which are estimated at 4.000 million tons. The State can have therefore hydro thermal combination which facilitates economical power generation. At present, there are three thermal stations in Andhra area at Visakhapatnam, Vijayawada and Nellore and two in Telangana area at Hyderabad and Ramagundam. The total installed capacity of the existing thermal stations is about 81,250 KW. Further, under Tungabhadra—Nellore thermal scheme a thermal station of 30 KW capacity at Nelore is envisaged to firm up the seasonal variations in Power Generation at the Tungabhadra Hydel Stations. During Third Five-year Plan period under Kothagudem Thermal Scheme two sets of 60,000 KW capacity each are expected to be commissioned and the capacity of the existing Ramagundam Thermal Station will be increased by the installation of one 60,000 KW set. These station can be worked economically in conjunction with the present hydro stations and Sileru Hydro Electric Scheme which is taken up for execution and also Srisailam and Nagarjunasagar Hydro Electric Stations which will be executed during the Third Plan period.

3. The existing thermal stations are inter-connected with the existing hydro stations in Telangana and Andhra areas. Both these regions also will be interconnected by a 132 KV transmission line shortly. An integrated State Grid inter-connecting all the major hydro and thermal stations with load centres for the best

utilisation of power generated is expected to be formed by the end of Third Plan period.

4 The progress in the electrical development since the formation of Andhra Pradesh is gratifying. The first stage works at Machkund and Tungabhadra have been completed. The second stage works at Machkund comprising 3 units of 21,250 KW capacity each were also completed by August 1959 as scheduled thus completing the full development of the scheme. Ramagundam Thermal Station was commissioned with an installed capacity of 37500 KW during the year 1957-58.

5. The installed generating capacity in the Andhra Region increased from 32,000 KW on 1st October 1953 to 62,200 KW by the end of First Plan period A further capacity of 85,325 KW is added during the Second Plan period bringing the total 1,47,525 KW (including diesel) by the end of Second Plan period. In Telangana Region the installed capacity which was about 36,000 KW on 1st November 1956 is expected to be increased to about 80,000 KW by the end of Second Plan period. It my be seen from the above that the installed capacity is more than doubled in respect of both these regions.

6. Rural Electrification has been given special emphasis by the Government up to 31st March 1959 and by the State Electricity Board thereafter. By the end of First Plan period there were only 681 electrified villages and towns in Andhra area and 19 electrified villages and Towns in Telangana area. During the Second Five-Year Plan period about 1,644 villages would be electrified in Andhra and about 464 villages would be electrified in Telangana area, thus bringing the total number of villages and towns electrified by the end of Second Plan period to 2,325 and 483 respectively. It may be seen from the above that in respect of Andhra region the number of villages electrified is more than doubled whereas in respect of Telangana region the number is increased more than 25 times.

7. In Andhra region the number of agricultural pump sets connected up is expected to be increased from 4,300 by the end of First plan period to 13,500 by the end of Second Plan period whereas in Telangana

region the number was negligible by the end of First Plan period and by the end of Second Plan period it is expected to be 1,500.

8. In Andhra region the per capita consumption is expected to rise from 8 at the end of First Plan period to 20 by the end of Second Plan period. The corresponding figures in Telangana region are 5 and 10 respectively. The overall per capita figures for Andhra Pradesh will be 5 and 15 respectively.

9. The aggregate maximum demand is expected to be increased from 54,600 KW at the beginning of the Second Plan period to 1,74,000 KW by the end of Second Plan period

10. Preliminary works against Srisailam Hydro Electric Scheme have been taken up during 1960-61

11. The original allotment for power projects during the Second Plan was Rs. 27.81 crores, *i. e.*, Rs. 21.66 crores for Andhra and Rs. 6.15 crores for Telangana. As this amount was found inadequate to meet the requirements of this State which is backward in power development the plan ceiling for power projects has been enhanced in the first instance to Rs. 32.31 crores, *i.e.*, Rs. 23.90 crores for Andhra and Rs. 8.41 crores for Telangana by re-appropriation of saving in other sectors. To meet the anticipated actual expenditure against rural electrification during the year 1960-61, it is likely that this revised ceiling may be further enhanced to about Rs 39.00 crores.

12 The State Electricity Board was formed on 1st April 1959 according to the provisions of the Electricity (Supply) Act 1948 and is in charge of distribution of supply as well as operation and maintenance and construction of all lines and sub-stations other than main transmission lines. The Rural Electrification works are the concern of the Board. All the remaining works connected with investigation, of new projects, construction of projects, generation all the main transmission lines and connected sub-station are under Government.

Machkund Hydro-Electric Scheme-Joint Scheme. Almost all works of the scheme have been completed except a few works on Jalaput Dam Spillway, construc-

tion of permanent roads, etc. All the 6 units are generating power. The budget estimate for 1961-62 provides for execution of the following balance works on Jalaput Dam Spillway and permanent roads.

(*i*) Balance works relating to the excavation of Spillway and construction of weir.

(*ii*) Relating to gates and screens for the Jalaput Dam Spillway.

(*iii*) Relating to diversion of hill stream on the Western side of Power House and Lowering the river bed near transformer yard.

(*iv*) Construction of approach road to Spillway.

Machkund Hydro Thermal area.—All the main transmission lines and sub-stations relating to the Machkund Scheme were completed. The 132 KV line from Nellore to Ongole is also completed. The budget estimated for 1961-62 provides for minor balance civil works relating to the staff quarters at Araku, Anantagiri, Thenithoru and Nutalapadu.

Tungabhadra Hydro Electric Scheme (*under control of Tungabhadra Board*).—All the first stage works were completed except the third unit at Hampi Power House. Four units of 9,000 KW capacity each, 2 at dam power house and 2 at Hampi Power house are generating power. The works connected with the installation of third unit at Hampi and the additional 3 units of the same capacity, one at Hampi Power House and 2 at Dam Power House covered by Tungabhadra-Nellore Hydro Thermal Scheme could not be taken up during the Second Plan period for want of foreign exchange. Now that the foreign exchange has been made available, orders were placed for the plant and machinery. The budget estimate for 1961-62 provides for:—

(i) Balance works relating to 2nd LPPL (Lower Pressure Pipe Line).

(ii) Balance payments for the suppliers of generating plant and equipment ordered under "Yen Credit" for the 3rd unit at Hampi.

(iii) Machine foundations for 3rd unit at Hampi Power House.

Tungabhadra Hydro Thermal area including Chittoor.—Almost all works on the main transmission lines and sub-stations were completed. The budget estimate for 1961-62 provides for:—

(i) Dharmavaram--Penugonda--Hindupur transmission lines (balance works).

(ii) Supply and erection of second condenser at Gooty 66 KV sub-station.

Tungabhadra-Nellore Hydro Thermal Scheme.—The Scheme cotemplates the execution of the following works:

(i) Installation of additional 3 units of 9,000 KW capacity 2 at Daw Power House and one at Hampi Power House.

(ii) Installation of 30 MW Thermal set at Nellore to firm up the seasonal power generated at Tungabhadra Station.

(iii) 132 KV transmission lines from Hampi to Nellore via Cuddapah and substations.

The 132 KV Transmission line from Cuddapah to Nellore is nearing completion. The works relating to the installion of 3 units at Tungabhadra station and 30 MW Thermal Station at Nellore could not be taken up during Second Plan period for non-release of Foreign Exchange. Since the foreign exchange has been made available the generating plant and machinery have been ordered under the Yen Credit. The Budget Estimate for 1961-62 provides for:—

(i) Balance payment for the Plant and Machinery ordered under Yen Credit.

(ii) Machine foundations for 4th unit at Hampi Power House and 3rd and 4th units at Dam Power House.

(iii) Works relating to 4th penstock.

(iv) Gooty-Himpi 132 KV line and 132/66 KV sub-station at Gooty and step-up sub-station at Hampi.

(v) Civil works relating to Power Station building at Nellore.

Upper Sileru Hydro Electric Scheme—First Stage. This scheme envisages the development of power at the Upper Site of the Sileru River by installation of two generating units of 60,000 KW capacity each. The preliminary works relating to the formation of roads, camps, buildings, etc., were taken up and are in progress. The main civil works relating to the cofferdam, diversion weir at Guntawada, excavation of foundation for power house building and penstocks and tail race channel, etc., were also taken up during 1960-61 and they are in full swing.

The Budget estimate for 1961-62 provides for the following additional works besides the balance works taken up for execution during 1960-61.

(i) Payment for the line materials purchased and rehabilitation charges.

(ii) Embankment of earth dam at right flank.

Telangana Hydro Thermal Scheme—The Telangana Hydro Thermal Scheme is a co-ordinated power development scheme in Telangana area pooling Hydro and Thermal resources by inter-connecting the three main generating stations viz., Ramagundam and Hussainsagar Thermal Stations with Nizamsagar Hydro Electric Station. It contemplates at net work of transmission lines to form a comprehensive Telangana grid. The estimated cost of the scheme is Rs. 13.19 crores initially rising to Rs 18.57 crores in the tenth year of operation.

The scheme also includes erection of 132 KV SC line from Tadepalli to Hyderabad costing about Rs. 135 lakhs to enable exchange of power between Andhra and Telangana regions

Provision is made in the Budget Estimate for 1961-62 for the following works:

(i) Balance works on 132 K. V. S. C. line from Tadepalli to Hyderabad.

(ii) Works connected with the installaiion of additional boilers one each at Hussinsagar and Ramagundam Power Stations to firm up the existing generating capacity.

(iii) Balance works on 33 K. V. and II K. V. lines contemplated under the scheme.

(iv) Balance works relating to City ring main.

Srisailam-cum-Nagarjunasagar Hydro-Electric Scheme · The scheme envisages installations of 3 units of 1,10,000 KW. capacity each at Srisailam Power House and 2 units of 50,000 KW. capacity each at Nagarjunasagar Power House under first stage. The cost of the scheme including the cost of transmission lines is Rs. 49.77 crors and the power stations are centrally located to cater to the needs of the three Regions, viz., Andhra, Telangana and Rayalaseema.

Pending clearnce for the scheme by the Planning Commission, preliminary works such as approach roads, camps, culverts water and power supply, etc., were taken up during the year 1960-61 and a provision of Rs. 15 lakhs was made. The preliminary works are in progress.

The budget estimate for 1961-62 provides for the balance preliminary works mentioned above and preliminary works relating to Nagarjunasagar Hydro-Electric Scheme as well as for purchase of materials for transmission line works.

Kothagudem Thermal Scheme —This scheme envisages an installed capacity of 1,20.000 K.W. The cost of the scheme including the transmission line portion is Rs. 1,239,66 lakhs. The scheme is technically cleared by the Planning Commission. This scheme has assumed special importance due to the proposed establishment of Fertilizer Factory at Kothagudem which requires about 45 M.W. ultimately. The balance power will be fed into the grid. The budget estimate for 1961-62 provides for civil works such as construction of buildings, colony with amenities, preliminary works connected with the transmission lines, etc.

Ramagundam Power Station—Extension Scheme To augment power resources in Telangana (as there is large demand for power in and around Ramagundam) it is proposed to intall at Ramagundam one additional set of 60,000 K.W. capacity. The scheme including the cost of transmission line portion is estimated to cost Rs. 770.67 lakhs. The Budget Estimate for 1961-62

provides for the civil works such as foundations for Power House extensions and preliminary works relating to transmissions lines and sub-stations.

Midget Stations·—A provision of Rs. 20 lakhs is available in the Third Plan period for Midget stations to utilise low heads available in Godavari and Krishna canals and some rivulets in Telangana region. The Plant and Machinery necessary for these stations is of indigenous manufacture and as such no Foreign Exchange is involved. Fairly considerable amounts of power can be developed to meet the local needs. Settipet Scheme in Andhra and Kuntala Scheme in Telangana are proposed to be taken up in the first instance and the budget estimate for 1961-62 provides for this purpose.

A provision of Rs. 2,75,64,000 has been made in the Budget for 1961-62 towards sanction of loan to the State Electricity Board for extension schemes including rural electrification.

Andhra Pradesh State Electricity Board:—The Andhra Pradesh State Electricity Board is entrusted with the construction, operation and maintenance works relating to distribution and supply of power. The setting up, operation and maintenance of diesel stations other than those forming part of the main generating stations are also under the control of the Board. The investigation and construction of power projects, generation and main transmission lines have been retained under the Government.

The capital expenditure of the Board is being met from the loans raised by it from open market with the guarantee of the State Government and from the loans advanced by the State Government. The Government have so far advanced loans to the extent of Rs. 4/8.35 lakhs during 1959-60 and Rs. 170 lakhs during 1960-61. Sanction of a futher loan of Rs. 30 lakhs is under consideration. During the current year, the Board has, with the guarantee of the State Government, raised an open market loan and realised an amount of Rs. 309.86 lakhs.

The funds provided in the Revised Estimate for 1960-61 and Budget Estimate for 1961-62 of the Board are indicated below:

	Revised Estimate for 1960-61	*Budget Estimate for* 1961-62
	RS. IN LAKHS	
Capital Expenditure	538.430	385.262
Revenue Receipts	656.10	746.83
Revenue Expenses	648,10	737.83

Under Revenue expenses, provision has been made for interest on loan floated in the open market and also interest on Government loans to the extent possible. The above estimates of the Board will be placed on the table of both the Houses of Legislature shortly.

During the year 1960-61, the Board has programmed to extend electricity to 400 villages (300 in Andhra and 100 in Telangana area). Out of this, 130 villages have been electrified to end of Dceember 1960 (96 in Andhra area and 34 in Telangana area). The electrification of the balance of villages will be completed before the end of March 1961. The total number of villages electrified to end of December 1960 is 2633 i.e., 2223 in Andhra area and 410 in Telangana

With the limited funds of Rs. 385.262 lakhs at the disposal of the Board during 1961-62 the Board will be in a position to supply electricity to only 150 villages in Andhra and 25 villages in Telangana area. The Board has addressed the Government for alloting more funds to the Board for rural electrification work next year commensurate with the programme it is expected to execute. It may also be stated that the present tempo of the work is, electrification of 300 villages in Andhra and 100 villages in Telangana area per year.

A. SATYANARAYANA RAJU,
Minister for Public Works.

★

APPENDIX II

విద్యుచ్ఛక్తి

XXVIII, XLV నెంబరు డిమాండ్లు
1960-61 సంవత్సరపు సవరించిన అంచనాలు
1961-62 సంవత్సరపు బడ్జెటు అంచనాలు

సభాపతి మహాశయా !

నేను XXVIII నెంబరు డిమాండు విద్యుచ్ఛక్తి క్రింద రూ. 7,05,83,800 లకు మించని మొత్తమున్ను, XLV నెంబరు డిమాండు విద్యుచ్ఛక్తి పథకాల మీద పెట్టుబడి క్రింద రూ. 9,56,48,300 లకు మించని మొత్తమున్ను ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

2. ఆంధ్రప్రదేశ్‌లో నీటిసరఫరా సౌకర్యాలు, ఖనిజ సంపద పుష్కలంగా ఉన్నాయి. ఈ రాజ్యంలో మూడు మిలియన్ల కిలోవాట్ల జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడానికి అవకాశ ముందని అంచనా వేయబడింది. కాని ఇంతవరకు అందులో సుమారు 5 5% మాత్రమే అభివృద్ధి చేయ్యబడింది.

3. మన రాజ్యంలో బొగ్గు నిలువలు సమృద్ధిగానే ఉన్నాయి అవి 4,000 మిలియన్ల టన్నుల వరకు ఉంటాయని అంచనా వేయబడింది. అందువల్ల రాజ్యంలో ఉమ్మడి హైడ్రోథర్మల్ కేంద్రాలు నెలకొల్పి విద్యుచ్ఛక్తిని పొదుపుగా ఉత్పత్తిచేయడానికి వీలుంది. ప్రస్తుతం థర్మల్ స్టేషన్లు విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరులలో ఒక్కొక్కటి చొప్పున ఆంధ్రప్రాంతములో మూడు, హైదరాబాదు, రామగుండంలలో ఒక్కొక్కటిచొప్పున తెలంగాణాప్రాంతంలో రెండు ఉన్నాయి. ఇప్పుడున్న థర్మల్ స్టేషన్ల ఇన్‌స్టాల్డు కెపాసిటీ సుమారు 81,250 కిలోవాట్లు వుంది. తుంగభద్ర-నెల్లూరు థర్మల్ పథకం క్రింద, తుంగభద్ర హైడల్ స్టేషన్లలో కొన్ని సీజన్లలో విద్యుదుత్పత్తిలో జరిగే హెచ్చు తగ్గులను భర్తీ చేయడానికిగాను నెల్లూరువద్ద 30 మెగావాట్ల థర్మల్ స్టేషను నొకదాన్ని నెలకొల్పడానికి తలపెట్టబడింది. మూడో పంచవర్ష ప్రణాళికా కాలంలో కొత్తగూడెం థర్మల్ పథకంక్రింద ఒక్కొక్కటికి 60,000 కిలోవాట్లు శక్తి కలిగి ఉండే రెండు సెట్లను నెలకొల్పడానికి ప్రతిపాదించబడింది 60,000 కిలోవాట్ల సెట్టు నొకదానిని నెలకొల్పుటద్వారా ఇప్పుడున్న రామగుండం థర్మల్ స్టేషను యొక్క శక్తిని ఎక్కువచేయడం జరుగుతుంది. ఈ కేంద్రాలను ప్రస్తుత మున్న హైడ్రో స్టేషన్లలోను, నిర్వహణకై చేపట్టపడిన సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ పథకంలోను, మూడో ప్రణాళికా కాలంలో నిర్వహించబడు నాగార్జున సాగరు హైడ్రోఎలక్ట్రిక్ స్టేషన్లలోను చేర్చి పొదుపుగా నిర్వహించుటకు వీలుంది.

4. ఇప్పుడున్న థర్మల్ స్టేషన్లు తెలంగాణాలోను, ఆంధ్రలోను ఇప్పుడున్న హైడ్రో స్టేషన్లతో ఒక దానితో ఒకటి కలుపబడ్డాయి. త్వరలోనే ఈ రెండు ప్రాంతాలు 132 కెవి. ట్రాన్సుమిషన్ లైనుద్వారా కలుపబడుతాయి. ఉత్పత్తి చేయబడిన విద్యుచ్ఛక్తిన్ని బాగా వినియోగించుకోవడానికై అన్ని పెద్దతరహా హైడ్రో, థర్మల్ స్టేషన్లను ఒక దానితో ఒకటి కలుపుచు మూడో ప్రణాళికా కాలం ఆఖరువరకు ఒక ఏకీకృత రాజ్య గ్రిడ్ ఏర్పాటుచేయబడుతుందని ఆశింపబడుచున్నది.

5. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో జరిగిన అభివృద్ధి సంతృప్తికరంగా ఉంది. మాచ్ ఖండు, తుంగభద్రలలో మొదటి దశ పనులు పూర్తిచేయబడ్డాయి. మాచ్ ఖండువద్ద ఒక్కొక్కటి 21,250 కిలో వాట్ల శక్తి గల మూడు యూనిట్లతో కూడిన రెండవ దశ పనులుకూడ కార్యక్రమం ప్రకారం ఆగష్టు వరకు పూర్తి చేయబడ్డాయి దానిలో పథకం అభివృద్ధి అంతా పూర్తి అయింది. రామగుండం థర్మల్ స్టేషను 37,500 కిలోవాట్లు ఇన్‌స్టాల్డు కెపాసిటీతో 1957-58 వ సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించింది.

6 ఆంధ్రప్రాంతంలో 1-10-53 వ తేదీన ఉన్న 32,000 కిలోవాట్ల ఇన్‌స్టాల్డు ఉత్పాదన కెపాసిటీ మొదటి ప్రణాళికా కాలం ముగిసేవరకు 62,200 కిలోవాట్లకు పెరిగింది. రెండో ప్రణాళికా కాలంలో మరో 85,325 కిలోవాట్ల కెపాసిటీ ఎక్కువ చేయబడింది దానితో రెండో ప్రణాళికా కాలం ముగిసే వరకు మొత్తం కెపాసిటీ డిజెల్‌తోసహా 1,47,525 కిలోవాట్లు అయింది. తెలంగాణా ప్రాంతంలో ఇన్‌స్టాల్డు కెపాసిటీ 1-11-56 వ తేదీన సుమారు 36,000 కిలోవాట్లు ఉండెను. అది రెండో ప్రణాళికా కాలం ముగిసే వరకు సుమారు 80,000 కిలోవాట్లకు పెంచబడుతుందని ఆశింపబడుచున్నది. ఆ రెండు ప్రాంతాల్లోనూ ఇన్‌స్టాల్డు కెపాసిటీ రెట్టింపుకంటె ఎక్కువ చేయబడినదని పైన చెప్పిన దానివల్ల విదితమౌతుంది.

7. గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణకు 31-3-1959 వరకు ప్రభుత్వం వారు. అటు తరువాత రాజ్య విద్యుచ్ఛక్తి మండలివారు ప్రత్యేక ప్రాముఖ్యం ఇచ్చారు. మొదటి ప్రణాళికా కాలం ముగిసేవరకు విద్యుదీకరింపబడిన గ్రామాలు, పట్టణాలు ఆంధ్ర ప్రాంతంలో 681 తెలంగాణా ప్రాంతములో 19 మాత్రమే యుండెను. రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రాంతములో సుమారు 1644 గ్రామాలు, తెలంగాణా ప్రాంతంలో సుమారు 464 గ్రామాలు విద్యుదీకరింపబడతాయి. దాంతో రెండో ప్రణాళికా ఆఖరువరకు విద్యుదీకరింపబడ్డ గ్రామాల, పట్టణాల సంఖ్య ఆంధ్ర ప్రాంతములో 2,325 తెలంగాణా ప్రాంతంలో 483 అవుతుంది ఆంధ్ర ప్రాంతంలో విద్యుదీకరింప

బడిన గ్రామాల సంఖ్య రెట్టింపుకంటె ఎక్కువకాగా, తెలంగాణా ప్రాంతంలో విద్యుదీకరింపబడిన గ్రామాల సంఖ్య ఇరవై అయిదింతలకంటె ఎక్కువ అయిన దని పైన చెప్పిన దానివల్ల తెలుస్తుంది

8. ఆంధ్ర ప్రాంతంలో మొదటి పంచవర్ష ప్రణాళికాంతానికి ఏర్పాటు చేయబడివున్న ఎగ్రికల్చరల్ పంపుసెట్ల సంఖ్య 4,300 కాగా రెండవ ప్రణాళి కాంతానికి పెరుగ గలదనీ, ప్రథమ ప్రణాళికాంతాన తెలంగాణా ప్రాంతంలో వున్న పంపుసెట్ల సంఖ్య అతి స్వల్పంకాగా రెండవ ప్రణాళికాంతానికి 13,500కు పెరగ గలదని ఆశించబడుతోంది

9. ఆంధ్ర ప్రాంతంలో తలసరి వినియోగం మొదటి ప్రణాళికాంతం నాటికి 8 కాగా, రెండవ ప్రణాళికాంతానికి 20 కు పెరుగ గలదని ఆశించబడు తోంది. అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో 5 నుంచి 10 కి పెరగగలదు. ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద చూస్తే 7 నుంచి 15 కు పెరుగుతుంది.

10. ద్వితీయ ప్రణాళికాప్రారంభంనాటికి వెరశి విద్యుచ్ఛక్తి గరిష్ఠావ సరం 54,600 కిలోవాట్లు కాగా, ద్వితీయ ప్రణాళికాంతంనాటికి 1,74,000 కిలోవాట్లకు పెరగ గలదని ఆశింపబడుతోంది.

11. శ్రీశైలం జల విద్యుత్పథకానికి సంబంధించిన ప్రారంభపు పనులు 1960-61 సంవత్సరంలో ప్రారంభించబడ్డాయి.

12. రెండవ ప్రణాళికాకాలంలో విద్యుత్పథకాలకోసం మొదట కేటా యించిన మొత్తం రు. 27 81 కోట్లు. అందులో ఆంధ్రకు రు 21.66 కోట్లు, తెలంగాణాకు రు. 6 15 కోట్లు. విద్యుచ్ఛక్తి రంగంలో వెనుకబడి వున్న మన రాజ్యావసరాలకు పై మొత్తం చాలదని భావించినందువల్ల ఇతర రంగాల్లో మిగిల్చిన మొత్తాలనుకూడ విద్యుత్పథకాలకే కేటాయించటద్వారా ప్రణాళిక లోని గరిష్ఠ పరిమితి మొదట రు. 32 31 కోట్లకు పెంచబడింది. అందులో రు. 23.90 కోట్లు ఆంధ్రకు, రు. 8.41 కోట్లు తెలంగాణాకు. 1960-61 సంవత్స రంలో పల్లెల విద్యుదీకరణకు వాస్తవంగా అయ్యే ఖర్చును భరించడం కోసం మళ్ళీ ఈ గరిష్ఠ పరిమితి బహుశా రు. 39.00 కోట్లకు పెంచబడవచ్చును

13. విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టపు నిబంధనల ననుసరించి 1-4-1959 తేదీన రాజ్య విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటు చేయబడింది. విద్యుచ్ఛక్తి పంపిణీ, సరఫరా, ప్రధానమైన ట్రాన్స్‌మిషన్ లైన్లు తప్ప మిగిలిన అన్ని లైన్ల, సబ్-స్టేషన్ల నిర్మాణం, నిర్వహణ. పని ఈ బాధ్యతలన్నిటినీ బోర్డు నిర్వ హిస్తున్నది గ్రామీణ విద్యుదీకరణ పథకాలుకూడ బోర్డుకు చెందినట్టివే. కొత్త ప్రాజెక్టుల పరిశోధన, ప్రాజెక్టుల నిర్మాణం విద్యుదుత్పాదన, ప్రధాన

ట్రాన్సుమిషన్ లైన్ల నిర్మాణం, వాటికి సంబంధించిన స్టేషన్ల నిర్మాణం - వీటికి సంబంధించిన పనులన్నీ ప్రభుత్వం క్రింద వున్నాయి

మాచ్‌ఖండ్ జల విద్యుత్ప్రధకం - సమిష్టి పధకం

ఈ పథకానికి సంబంధించిన పనులన్నీ దాదాపు పూర్తయినై. జాలపుట్ డాం స్పిల్‌వే పనులూ, శాశ్వత రోడ్ల నిర్మాణం మొదలైన కొద్ది పనులు మాత్రమే మిగిలాయి. ఆరు కేంద్రాలూ విద్యుదుత్పాదన చేస్తున్నాయి. జలాపుట్‌డాం స్పిల్‌వే శాశ్వతమైన రోడ్లకు సంబంధించి మిగిలిన ఈ క్రింది పనులు పూర్తి చెయ్యడానికి 1961-62 బడ్జెటు అంచనాలు అవసరమైన కేటాయింపు చేయబడింది

(i) స్పిల్‌వే త్రవ్వకం, వియర్ నిర్మాణం విషయంలో మిగిలిన పనులు.

(ii) జలాపుట్ డాం స్పిల్వేకు గేట్లు, స్క్రీన్లు విషయంలో మిగిలిన పనులు.

(iii) విద్యుత్ కేంద్రానికి పశ్చిమాన వున్న కొండ కాల్వ మళ్ళింపుకు, ట్రాన్స్‌ఫార్మర్ యార్డు దగ్గర వున్న నదీ గర్భాన్ని తగ్గించడానికి సంబంధించిన పనులు.

(vi) స్పిల్‌వేకు కలుపు రోడ్ల నిర్మాణం.

మాచ్‌ఖండ్ హైడ్రో థర్మల్ ప్రాంతం

మాచ్‌ఖండ్ పథకానికి సంబంధించిన ప్రధాన ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్-స్టేషన్లు అన్నీ పూర్తయినై. నెల్లూరునుంచి ఒంగోలుకు 132 కె వి లైను వెయ్యడంకూడ పూర్తయింది అరకు, అనంతగిరి, తెర్మిత్తూరు, సూతలపాడులలో సిబ్బంది ఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన చిన్న పనుల పూర్తిచేయడానికి 1961-62 బడ్జెటు అంచనాలో కేటాయింపు వుంది.

. తుంగభద్ర జల విద్యుత్ప్రధకం
(తుంగభద్ర బోర్డు నియంత్రణక్రింద వున్నది)

హంపీ విద్యుత్కేంద్రమువద్ద మూడో యూనిట్ తప్ప మొదటి దశలోని పనులన్నీ పూర్తయ్యాయి. ఒక్కొక్కటి 9,000 కిలోవాట్ల శక్తిగల యూనిట్లు నాలుగు విద్యుదుత్పాదన చేస్తున్నాయి వాటిలో రెండు డాం విద్యుత్కేంద్రం వద్ద, రెండు హంపీ విద్యుత్కేంద్రంవద్ద వున్నాయి. హంపీ వద్ద మూడో యూనిటు స్థాపన, అంతే శక్తితో తుంగభద్ర - నెల్లూరు హైడ్రో

థర్మల్ పథకం క్రింద మరో మూడు యూనిట్లస్థాపన ఒకటి హంపీ విద్యు త్కేంద్రమువద్ద, రెండు డాం విద్యుత్కేంద్రమువద్ద - వీటికి సంబంధించిన పనులను విదేశీ మారకద్రవ్యం లభించక పోవడంవల్ల రెండో ప్రణాళికా కాలంలో ప్రారంభించడం సాధ్యం కాలేదు

ప్రస్తుతం విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నందువల్ల యంత్రాలు, పరిక రాలు తెప్పించబడుతున్నాయి. 1961-62 బడ్జెటు అంచనాలో ఈ క్రింది పను లకు కేటాయింపు చెయ్యబడింది.—

(i) రెండవ లో్రెపెషర్ పైపు లైనుకు సంబంధించిన మిగులు పనులు

(ii) హంపీవద్ద మూడవ యూనిటు కోసం ఎస్ క్రెడిటు క్రింద ఆర్డ రిచ్చిన విద్యుదుత్పాదక యంత్ర పనిముట్లను సరఫరాచేసిన వారికి మిగిలిన చెల్లింపులు.

(iii) హంపీ విద్యుత్కేంద్రంవద్ద మూడవ యూనిటుకు యంత్ర పునాదులు

చిత్తూరుతో సహా తుంగభద్ర హైడ్రో థర్మల్ ప్రాంతం

ప్రధాన ట్రాన్సుమిషన్ లైన్లు, సబ్ స్టేషన్లకు సంబంధించిన పనులన్నీ దాదాపు పూర్తయినై. 1961-62 బడ్జెటు అంచనాలో ఈ క్రింది పనులకు కేటా యింపు ఉంది.

(i) ధర్మవరం - పెనుగొండ - హిందూపూర్ ట్రాన్స్‌మిషన్ లైన్లు (మిగులు పనులు)

(ii) గుత్తి 66 కె వి. సబ్ స్టేషనువద్ద రెండవ కండెన్సర్ ఏర్పాటు సరఫరా

తుంగభద్ర - నెల్లూరు హైడ్రో థర్మల్ పథకం

ఈ పథకం క్రింది పనులను నిర్వహించదలుస్తోంది.

(i) 9000 కి. వా శక్తిగల మరో మూడు యూనిట్ల స్థాపన - ఒకటి హంపీ విద్యుత్కేంద్రంవద్ద, రెండు డాం విద్యుత్కేంద్రం వద్ద.

(ii) తుంగభద్ర స్టేషనువద్ద కొన్ని కాలాల్లో మాత్రమే ఉత్పత్తయ్యే విద్యుచ్ఛక్తి ప్రమాణాన్ని స్థిరపరచడంకోసం నెల్లూరువద్ద 30 మె. వా. థర్మల్ సెట్టు స్థాపన.

(iii) హంపీనుంచి కడపమీదుగా నెల్లూరుకు 132 కె. వి. ట్రాన్స్‌మిషన్ లైను, సబ్ స్టేషన్లు.

కడపనుంచి నెల్లూరుకు 132 కే. వి. ట్రాన్సుమిషను లైను వెయ్యడం పూర్తి కావస్తోంది. విదేశీమారకద్రవ్యం లభించకపోవడంవల్ల తుంగభద్ర స్టేషనువద్ద మూడు యూనిట్లు స్థాపన, నెల్లూరులో 30 మెగావాట్ల థర్మల్ స్టేషను, వీటికి సంబంధించిన పనులను రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించడం సాధ్యపడిందికాదు ఇపుడు విదేశీమారక ద్రవ్యం విడుదల చెయ్యబడింది కనుక ఎన్ క్రెడిట్ క్రింద ఉత్పాదక యంత్రాలకు, పరికరాలకు ఆర్డరు ఇవ్వబడింది, 1961-62 బడ్జెటు అంచనాలో ఈ క్రింది పనులకోసం కేటాయింపు చెయ్యబడింది.

(i) యన్ క్రెడిటు క్రింద ఆర్డరు చేయబడిన ప్లాంటుకు, యంత్రాలకు మిగిలిన మొత్తాల చెల్లింపులు

(ii) హంపీ పవర్ హౌస్ వద్ద నాల్గవ యూనిటుకు, డాం పవరు హౌస్ వద్ద మూడు, నాల్గవ యూనిటుకు యంత్రాల పునాదులు.

(iii) నాల్గవ పెన్ స్టాకుకు సంబంధించిన పనులు,

(iv) గుత్తి హంపీ 132 కె వి లైను, గుత్తివద్ద 132-66 కే. వి సబ్ స్టేషను, హంపీ సబ్ స్టేషన్‌ను వృద్ధి చేయడం.

(v) నెల్లూరు వద్ద విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించడానికి సంబంధించిన సివిలు పనులు.

ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి పథకం - ప్రథమ దశ

8. ఒక్కొక్కటి 60,000 కిలోవాట్ల శక్తిగల రెండు ఉత్పాదక యూనిట్లను నెలకొల్పడం ద్వారా సీలేరు నది ఎగువ భాగంలో విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేయడానికి ఈ పథకం తలపెడుతుంది. రోడ్లు వేయడం, మొదలగు ప్రాథమిక పనులు ప్రారంభించబడ్డాయి. వాటిపని సాగుతూందికూడ. కాఫర్ డాం, గుంటవాడవద్ద మళ్లింపు పైయరు, పవర్‌హౌస్ భవనానికి పునాదులు త్రవ్వడం, పెన్ స్టాకులు, టైల్‌రేస్ కాల్వలు మొదలగు వాటికి సంబంధించిన ప్రధాన సివిలు పనులుకూడా 1961-62 లో ప్రారంభించబడినాయి. వాటి పని ముమ్మరంగా సాగుతోంది. 1961-62 లో ప్రారంభించబడినవాటిలో మిగిలిపోయిన పనులతోపాటు ఈక్రింది అదనపు పనులకోసం 1961-62 బడ్జెటు అంచనాలో కేటాయింపు చెయ్యబడింది.

(i) లైను పరికరాలను కొన్ని వాటికి చెల్లింపులు, పునరావాస ఖర్చులు

(ii) కుడివైపు మట్టి డాంకు గట్టు వేయడం.

తెలంగాణా హైడ్రో థర్మల్ పథకం

తెలంగాణా హైడ్రో థర్మల్ పథకం, మూడు ప్రధాన ఉత్పాదక కేంద్రాలను, అంటే రామగుండం, హుస్సేన్‌సాగర్ థర్మల్ కేంద్రాలను,

నిజాంసాగర్ హైడ్రో థర్మల్ కేంద్రంతో కలిపి తెలంగాణా ప్రాంతంలో సమన్విత రూపంలో విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేయునట్టి పథకం. విస్తృత తెలంగాణా గ్రిడ్ ఏర్పడ్డానికి వీలుగా ఈ పథకం ప్రసార లైనులను విస్తారంగా వేయడానికి ఉద్దేశిస్తున్నది. ఈ పథకానికి మొదట్లో అయ్యే ఖర్చు రు 13 9 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది. పదవ సంవత్సరం వచ్చేటప్పటికి ఈ ఖర్చు రు. 18 57 కోట్లవరకు పెరుగుతుంది

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలమధ్య విద్యుచ్ఛక్తి బదలాయించుకోవడానికి వీలుగా తాడేపల్లినుండి హైదరాబాదుకు 132 కె వి. ఎస్. సి. లైనును రూ. 135 లక్షల ఖర్చుతో నిర్మించే విషయంకూడా ఈ పథకంలో ఉంది.

1961-62 బడ్జెటు అంచనాలో ఈ క్రింది పనులకోసం కేటాయింపులు జరిగాయి

(i) తాడేపల్లి నుండి హైదరాబాదుకు వేయబడిన కె వి. ఎస్. సి. లైనుపై మిగిలిపోయిన పనులు.

(ii) ప్రస్తుతమున్నట్టి ఉత్పాదకశక్తిని పటిష్టంచేయడంకోసం హుస్సేనుసాగర్, రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రాలవద్ద ఒక్కొక్క అదనపు బాయిలరును నెలకొల్పడానికి సంబంధించిన పనులు.

(iii) ఈ పథకం క్రింద తలపెట్టబడ్డ 33 కె వి, 11 కె వి లైన్లపై మిగిలిపోయిన పనులు.

(iv) నగరానికి సంబంధించి మిగిలిపోయిన పనులు.

శ్రీశైలం - నాగార్జునసాగరం జల విద్యుచ్ఛక్తి పథకం

ఈ పథకం తొలిదశలో, శ్రీశైలం విద్యుచ్ఛక్తి కేంద్రంవద్ద ఒక్కొక్కటి 1,10,000 కిలోవాట్ల శక్తిగల మూడు యూనిట్లను, నాగార్జునసాగరం వద్ద ఒక్కొక్కటి 50,000 ల కిలోవాట్ల శక్తిగల రెండు యూనిట్లను నెలకొల్పడానికి తలపెట్టింది. ప్రసారలైనుకయ్యే ఖర్చుతోసహా ఈ పథకానికి రూ. 49.77 కోట్లు ఖర్చు అవుతుంది. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ, మూడు ప్రాంతాల అవసరాలను తీర్చడానికి వీలుగా ఈ విద్యుచ్ఛక్తి కేంద్రాలు మధ్యగా నెలకొల్పబడ్డాయి.

ప్లానింగు కమీషనువారివద్ద ఈ పథకం పరిష్కారం పెండింగులో ఉండగా, దీనిలో తలపెట్టబడ్డ కలుపురోడ్లు, క్యాంపులు, కల్వర్టులు, నీరు, విద్యుచ్ఛక్తి సరఫరావంటి ప్రాథమిక పనులు 1960-61 వ సంవత్సరంలో ప్రారంభించబడి రూ. 15.00 లక్షల కేటాయింపు జరిగింది. ప్రాథమిక పనులు సాగుతూ ఉన్నాయి.

పైన తెలిపిన ప్రాథమిక పనుల్లో మిగిలిపోయిన వాటికోసం, నాగార్జున సాగరం జల విద్యుచ్ఛక్తి పథకం ప్రారంభ పనులకోసం, ప్రసార లైనుల పనులకు కావలసిన సామాగ్రిని కొనడంకోసం 1961-62 సంవత్సరం బడ్జెటు అంచనాలో కేటాయింపులు చేయబడ్డాయి.

కొత్తగూడెం థర్మల్ పథకం

ఈ పథకం రూ. 1,20,000 ల కిలోవాట్ల స్థాపకశక్తిని కలిగి ఉంటుంది. ప్రసార లైనుకయ్యే ఖర్చును కలుపుకొని ఈ పథకానికి రూ. 1,239.66 లక్షలు ఖర్చువుతుంది ప్లానింగు కమీషనువారు దీన్ని సాంకేతికంగా పరిష్కరించారు. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన ఒకటి ఉండడంవల్ల ఈ ఫ్యాక్టరీకి మొత్తం 45 మెగావాట్లు కావాలి కాబట్టి ఈ పథకానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఏర్పడింది మిగిలిన విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లోకి పంపించబడుతుంది భవనాల నిర్మాణం, అన్ని సౌకర్యాలతో కాలనీలు నిర్మించడం, ప్రసారలైనులు మొదలగు వాటికి సంబంధించిన ప్రాథమిక పనుల వంటి సివిలు పనులకోసం 1961-62 బడ్జెటు అంచనాలో కేటాయింపు జరిగింది.

రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రం విస్తరణ పథకం

(రామగుండంలోను, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోను విద్యుచ్ఛక్తి అవసరం చాల ఎక్కువవుతున్నందువల్ల) తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి వనరులను పెంపొందించడం కోసం రామగుండం వద్ద 60,000 కిలోవాట్ల శక్తిగల మరో అదనపు సెట్టును నెలకొల్పడానికి ప్రతిపాదించబడింది. ప్రసార మార్గానికి అయ్యే ఖర్చుతోసహా ఈ పథకానికి రూ 770.67 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా పవర్‌హౌస్‌కు పునాదులు, ప్రసారలైనులు, సబ్-స్టేషన్లకు సంబంధించిన విస్తరణలు, ప్రాథమిక పనులవంటి సివిలు పనుల కోసం 1961-62 బడ్జెటు అంచనాలో కేటాయింపులు జరిగాయి

చిన్న కేంద్రాలు

గోదావరీ, కృష్ణా కాల్వలలోను, తెలంగాణా ప్రాంతంలోని కొన్ని వాగులలోను లభ్యమయ్యే తక్కువ ప్రమాణం గల విద్యుచ్ఛక్తి వనరులను ఉపయోగించుకొనేలా చిన్న కేంద్రాలకు మూడవ ప్రణాళికకాలంలో రూ. 20.00 లక్షలు కేటాయించబడి ఉన్నవి. ఈ కేంద్రాలకు కావలసిన ప్లాంటు, యంత్రాలు స్వదేశంలోనే తయారుచేసినవి అయినందువల్ల ఇందులో విదేశీమారకం ఇబ్బంది ఏమీలేదు. స్థానికావసరాలను తీర్చడానికి సరిపోయేటంత విద్యుచ్ఛక్తిని పొందించవచ్చు. ప్రప్రథమంగా ఆంధ్రలోని శెట్టిపేట పథకాన్ని, తెలంగాణాలో

కుంతల పథకాన్ని ప్రారంభించడానికి తలపెట్టబడింది. దీనికోసం 1961-62 బడ్జెటు అంచనాలో కేటాయింపులు జరిగాయి.

గ్రామీణ విద్యుదీకరణతో సహా విస్తరణ పథకాలకోసం రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డువారికి అప్పు మంజూరీ క్రింద 1961-62 బడ్జెటులో రూ. 2,75,64,000 కేటాయించ బడ్డాయి.

విద్యుచ్ఛక్తి బోర్డు కార్యకలాపాలు

ఆంధ్రప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి విద్యుచ్ఛక్తి పంపిణీ సరఫరాలకు సంబంధించిన నిర్మాణం, నిర్వహణ పనులు అప్పగించబడ్డాయి ప్రధాన ఉత్పాదక కేంద్రాలకు సంబంధించినవి కాక ఇతర డీజల్ స్టేషన్లు ఏర్పాటుచేసి నిర్వహించే పనులుకూడ మండలి నియంత్రణ క్రిందనే ఉన్నాయి. పవరు ప్రాజెక్టుల పరిశీలన, నిర్మాణం, ఉత్పాదన మరియు ముఖ్య ట్రాన్సుమిషను లైన్లు ప్రభుత్వం వారి అజమాయిషి క్రిందనే ఉంచబడ్డాయి

2. విద్యుచ్ఛక్తి మండలియొక్క పెట్టుబడి ఖర్చు ప్రభుత్వం వారి గ్యారంటీతో ఆ మండలి బహిరంగ మార్కెటులో తీసుకొనే అప్పులద్వారాను రాష్ట్రప్రభుత్వంవారు ఇచ్చే అప్పుల ద్వారాను తీర్చబడుచున్నది. ప్రభుత్వంవారు ఇంతవరకు 1959-60 లో రు 476.35 లక్షల /మొత్తం మేరకును 1960-61 లో 170 లక్షల మొత్తము మేరకునూ అప్పులు యిచ్చారు. మరో రు. 30 లక్షల మొత్తం అప్పు మంజూరు చేయబడింది. వర్తమాన సంవత్సరంలో మండలివారు బహిరంగ మార్కెటులో ప్రభుత్వంవారి గ్యారంటీతో రు. 309.46 లక్షల మొత్తం అప్పు తీసుకొన్నారు

3. మండలియొక్క 1960-61 వ సంవత్సరపు సవరించిన అంచనాలో కేటాయించిన డబ్బు 1961-62 వ సంవత్సరపు బడ్జెటు అంచనా ఈ క్రింది విధంగా ఉంది :

		1960-61 సంవత్సరపు సవరించిన అంచనా	1961-62 సంవత్సరపు బడ్జెటు అంచనా
		(రూపాయలు లక్షలలో)	
పెట్టుబడి ఖర్చు	...	538.430	385 262
రెవిన్యూ ఆదాయములు	...	656.10	746 83
రెవిన్యూ ఖర్చులు	...	648.10	737.83

రెవిన్యూ ఖర్చులక్రింద సాధ్యమైనంత మేరకు, బహిరంగ మార్కెటులో తీసుకొన్న అప్పులపై వడ్డీ కొరకుకూడ కేటాయింపు చేయబడింది. మండలియొక్క సదరు అంచనాలు త్వరలోనే విధానమండలి ఉభయసభల సమక్షములోను ఉంచబడతాయి

4 మండలివారు 1960-61 లో 400 గ్రామాలకు (ఆంధ్రలో 300, తెలంగాణాలో 100 గ్రామాలకు) విద్యుచ్ఛక్తిని విస్తరింప జేయుటకు కార్య క్రమం రూపొందించారు అందులో 1960 డిసెంబరు ఆఖరువరకు 130 గ్రామాలు ఆంధ్ర ప్రాంతంలో 96 గ్రామాలు, తెలంగాణా ప్రాంతంలో 34 గ్రామాలు విద్యుదీకరించ బడ్డాయి. మిగతా గ్రామాలను విద్యుదీకరించడం 1961 మార్చి ఆఖరు వరకు పూర్తి అవుతుంది 1961 డిసెంబరు ఆఖరు వరకు ఆంధ్రప్రాంత ములో 2,223, తెలంగాణా ప్రాంతములో 410 మొత్తం 2,633 గ్రామాలు విద్యుదీకరించ బడ్డాయి

5. 1961-62 లో మండలికి లభ్యమయే రు. 385.262 లక్షల మొత్తంతో వారు ఆంధ్రలో 150 గ్రామాలకు, తెలంగాణా ప్రాంతంలో 25 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలుగుతూంది. తాము నిర్వహించడా నికి తలపెట్టిన కార్యక్రమం మేరకు వచ్చే సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణ కొరకు తమకు ఇంకా ఎక్కువ నిధుల కేటాయించవలసిందిగా మండలివారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు ప్రతి సంవత్సరం ఆంధ్రలో, తెలంగాణాలో 100 గ్రామాల చొప్పున విద్యుదీకరించ బడుతున్నాయని కూడ చెప్పవచ్చును

★